Saraswati Series No. 28

TALES

FROM

SANSCRIT DRAMATISTS

BY

KROTTAPALLI SURIAROW

(Reprinted from "the Saraswati")

FIRST EDITION

COCANADA

PRINTED BY S. RAYULU, AT THE BALASARASWATI PRESS,
AND PUBLISHED BY THE EDITOR "THE SARASWATI"

1902.

Price Rs. 0-12-0.



శ్రీమదుమారమణాయనమః.

సంస్కృతనాటకకథాసారము.

౧ మృచ్ఛకటికము.

శ్రీకరంబై పూర్వకాలమున నుజ్జయినీనగరంబు భాసిలుచుండెను. ఆపట్టణమును దనకు రాజధానిఁగాఁ జేసికొని పాలకుఁడను రాజు ప్రజాపాలనముఁ జేయు కాలమున నాపురమున బ్రాహ్మణవంశదీపకుఁడును సాగరదత్తపుత్త్రుఁడునగు చారుదత్తుఁడు (అర్థకల్య) వర్తకమున నమితమగు ధనమును సద్గుణముల నపరిమితయశమును గడించెను. ఎన్నఁడు నసత్యమాడఁడు. అడుగువానికి లేదనకయిచ్చుటచే ధనమంతయు వ్యయమయ్యెను. దానివలన నాతనికి దారిద్ర్యము ప్రాప్తించినది. ఎంతలేదవడిన నెండిలున్నేహితులు దూరముగఁ దొలఁగినను జారుదత్తుఁడు మహైశ్వర్యము ననుభవించు దినములలోఁ గామదేవాలయమున నాతనికీర్తియును గుణములును సౌందర్యమును దెలిసికొనినది మొదలు వసంతసేనయను వెలయాలుమాత్రము విడువలేదు.

ఒకనాఁడు సాయంకాలమునఁ జారుదత్తుఁడు జపతపాదులొనర్చి గృహదేవతలకు బల్యన్నములు వేయఁబోవుచు "నయ్యో పూర్వము నాయింటిముంగిళ్లను హంసలు కాచుకొనియుండునవి. ఇపుడీ గడ్డిలోని పురుగులు నేను వేయుబలులు తినవలసివచ్చెనుగదా" యని చింతించుచుండఁగా నతని వేడుకచెలికాఁడగు మైత్రేయుఁడువచ్చి "అయ్యా! మీహితుఁడగు జూర్ణవృద్ధుఁడు మీరు దేవయజ్ఞాదులు నివర్తించుకొనఁగానె మీకిమ్మని నా చేతికి జాజిపూవులతావులుగల వలిపెంపుటుత్తరీయము నిచ్చినాఁడు" అని దానినందిచ్చెను. అపుడు చారుదత్తుఁడు "మేలుగా బ్రదికినవాఁడు లేవడి ననుభవింపనోపఁడు. ఆహా! అంధకారమున దీపమును జూచినట్లు దడియందు సుఖము ననుభవింపనగునుగాని సౌఖ్యపడి దరిద్రము చేతఁ బీడింపఁబడుట కష్టము. అట్టివానిని జీవచ్ఛవమనక తప్పదు. దారిద్ర్యమునకు దాసుఁడగుటకన్న మృతినొందుటయే మేలని నాకుఁ దోఁచుచున్నది. ఏనుఁగు దౌడలనుండి మదము వెలువడు ఋతువంతయు జుమ్మని తుమ్మెదలు క్రమ్ముకొని యుంతఁ

నని మాటలాడుచుండఁగా రదనికయు మైత్రేయుఁడును బలులసమర్పించివచ్చుచు "నమ్మా రదనికా! నీభంగపాటును జారుదత్తునితో ననెదవుసుమా! దరిద్రమునం దవమానముగూడ దుఃఖకారణమగును" అని మైత్రేయుఁడు వెలిబుచ్చుచుండఁ జెప్పి చారుదత్తునిసమీపించి "యిదిగో వచ్చితిమనెను. అపుడాతఁడు మీరిప్పుడు వచ్చితిరిగదా! నాచేతియుత్తరీయమును రోహసేనునకుఁ గప్పుమనియిచ్చినఁ బుచ్చుకొన్న యామె యెవ్వ" రనెను. ఆమె వసంతసేనయని మైత్రేయుఁడు చెప్పెను. అంత నాచారుదత్తుఁ "డన్నా యీవసంతసేనకు నాయందలివలపు నావిభవనాశనమునఁ జేతులాడనివాని కోపమువలె నున్నది." అనుచుండ మైత్రేయుఁడు, శకారుఁడు గర్వముతో ననినమాటల నాతనికిఁ దెలిపిన నారాజ్ఞస్స్యాలకుని యవివేకమునకువగచి "వసంతసేనా! నాచేత నంధకారమునఁ బరిచారికాభావమున దూషింపఁబడితి" వని బతిమాలఁదొడఁగెను. వసంతసేన "స్వామీ మీరట్లన వలదు మీవలన నేను భూషింపఁబడితిని. దయయుంచి యీసువర్ణభాండమును మీయొద్ద దాఁచియుంచుఁడు. నాకడనున్నదో శకారాదిదుష్టులు నన్నువెన్నాడి వంచింపను దలంచుచుందురు. నేను తడవుగ నిచట నిలిచితిని సెలవిం" డని యానగను దనచెలికానికీయఁగా నాబ్రాహ్మణుఁడు "సువర్ణభాండమును దాఁపఁగల శక్తి యీమాజీర్ణగృహమునకు లేదుగదా" యనెను. అందుల కా వేశ్యకన్యారత్నము "మీగృహముయొక్క సిథిలాసిథిలతను బట్టి నేనివ్వలేదు. సత్పురుషులగుటను నేదాఁచికొంటి" ననెను. వసంతసేన రాత్రి యొంటిగా నింటికిఁ బోవలసివచ్చునని చారుదత్తుఁడు మైత్రేయునిఁగూడఁ దీసికొనివెడలి యామె నింటఁ బ్రవేశపెట్టి తనయొద్దనున్న సువర్ణభాండమును "మైత్రేయా రాత్రులయందు నీవును బగటిపూట వర్ధమానకుఁడును గోప్యముగ రక్షించుఁ" డని చెప్పి చేతికిచ్చి నడచివచ్చుచుండెను.

వసంతసేన తనయింటికడ నొకసమయమునం దేదియో యాలోచించుకొనుచుండఁగా మదనికయను పరిచారిక వచ్చి "ఏమమ్మా! దరిద్రుఁడయిన చారుదత్తుని యందు తగులమును గూర్చుకొంటి" వని సరసములాడుచుండ నందుల కామె "దాసీ! యట్లు తలఁపకుము. నిర్ధనుఁడఁ జేరనపుడుగాని వెలయాలను దాని యర్థమపార్థముగాదు. ఎల్లకాలమును దరిద్రము నే యనుభవింతురా" యనెను. అపుడు మదనిక "యాసానను నీప్రియుని మిషచెప్పి సువర్ణభాండమును జారుదత్తునియొద్దఁ బెట్టుటయే దరిద్రము తొలఁగుటకు సూచకముగనున్నది" అని యిట్లు వారిద్దఱును

ముచ్చట లాడుకొనుచుండఁగా సంవాహకుఁ డనువాఁడు జూదమాడి యొకనికిఁ బదివరా లోడిపోయి చావడిగుత్తయైనఁ దీర్పక పరుగెత్తి యొకపాడుదేవాలయము లోనికి వెనుక కడుగు లిడుచుఁ బోయి ప్రతిమాహీన మైనపీఠముపై విగ్రహమువలెఁ గదలక కూర్చుండి "అయ్యో! మాథురునితో జూదగాఁడు తఱిమికొని వచ్చు చున్నాఁడు. వారిద్దఱు నన్నేమి చేయుదురో! నేను పదివరా లెక్కడనుండి తేఁగలను." అని తలపోసికొనుచుండఁగా వానిని వెదకుకొనుచు నాగుడిలో వారు ప్రవేశించి యిటునటుఁ జీఁకటిలోఁ జూచి యిదిశూన్యాలయము గదా! యిందు విగ్రహము కనఁబడుచున్న దేమి? ఇది యొక కొయ్యబొమ్మ. కొయ్య గానీ ఱాయి గానీ మన కేల? యని దిగ్గరగ నని వారలోవారు సంవాహకుఁ డితఁడే యని సైగఁ జేసికొని కూర్చుండి సంవాహకునకు మరల జూదమాడ నభిలాష పుట్టింప నుద్దేశించి యందు పాచికలు దొర్లింపఁ బ్రారంభించిరి. పందెము వేసి పాచికలు వైచి నాది పందెము నాది యని వాదించుకొనుచుండఁగా సంవాహకుఁడు పీఠముమీఁద నుండఁ, యిదవఱ కెన్నియో దెబ్బలుతిని యెందఱికో యప్పపడి యెవ్వరికంటఁ బడకుండఁ బరువెత్తివచ్చి యీపాడుగుడిలోఁ జేరియు నారాడు నాటను జూచి నిలువలేక యావేశమున "రాజ్యముపోయిన రాజునకు ఢంకాధ్వని వినఁబడినపుడువలెనే సొమ్ముపోయిన జూదగానికిఁ బాచికలసవ్వడు వినవచ్చిన మనసు నిలువదు. ముక్కంతిలేని ద్రవ్యము నాశనముచేసితిని. ఎన్నఁడును జూదపుమాట తలఁపనని యొట్టుపెట్టుకొంటిని గాని నాకిక్కడవారినిఁ జూచి యూరకుండ బుద్ధికొలుపదు." అనియుఱికి "మీదియు మీదియును గూడ గాదు నాది పందె" మని వారిమధ్యకు వచ్చెను. అప్పు డాయిద్దఱు నితనిఁజూచియుమే యక్కడ నాడమొదలుపెట్టిరి గమనించి లేచి "దొరకినాఁడు పందెగాఁడు దొరకినాఁ" డని వానినిఁ బట్టుకొని "ఓరీ! మాపందెపు సొమ్ముఁ దీర్చివేయుము. ఈక్షణమే యిమ్ము" అని నిర్బంధముఁ జేయుచుండ "నుండుఁడయ్యా! కనికరింపుఁడు; నాకు వికారమెక్కుచున్నది" అని నేలఁగూలెను. అప్పు డాలెని టక్కరితనమును గని కొట్టి కట్టి "యిప్పుడు ద్రవ్యమంతయు నీయవలయును. లేకున్న నొకరిని బూఁటపడుమనుము. అట్లు కాకున్న నీ వమ్ముడుపడియైన నొప్పించుము." అని నడివీధిలోనికిఁ దెచ్చిరి. అంత నాసంవాహకుఁ "యిట్టివాళ్లు జూదమాడువార కండతికి రాఁగలవు గే. ఎన్నివిధముల నాలోచించినను నాకు ధనము నమకూడదు. కనుక నన్నెవ్వరైనఁ గొని కింకాసా మిచ్చెద రేమొ కనుఁగొనెదను.

ఓ నాగరికులారా! అయ్యలారా! నేను కాలుసేతులు పిసికి తలయంటి జలక మాడించువృత్తిని జీవించువాఁడను. సంవాహకుఁ డనువాఁడను. ఎవ్వరైనఁ బది వరా లీజూదరుల కిచ్చి నన్నుఁ గొనుండు! అయ్యో! ఎవ్వరును మాటలాడరు! మాచారుదత్తుఁడుగారి కైశ్వర్యనాశనము కలుగఁగానె నా కీట్టిదశ సంప్రాప్తమైనది!" అని నిలువఁగా నేమి మాఋణముఁ దీర్పుమని మాథురుఁడు బాధించుచుండఁ జతికలఁబడెను. ఆతని నాయిద్దఱుజూదరులును బట్టి యీడ్చుటకు మొదలుపెట్ట "రక్షింపుఁడు రక్షింపుఁ" డని మొఱవెట్టెను. ఆసమయమున దర్దురుఁ డను నొకజూదరి వచ్చుచు మాథురుని జూచి "యయ్యో! వీఁడు నాపూర్వఖ్యాతసఖుఁడు వీనిని జూచితినా సన్నేమనునో! ఎట్లు పోవుదు నన్నను వేఱుదారి లేదు. ఈబట్ట చాలు వెట్టుకొందమన్నను జిరిఁగినది. నాలుగుచెంగులును గట్టివి. నడుమ నేమియును లేదు. ఏమి చేయుదును; అయినను వానియెదుటఁ బడెదను. జూదిగాఁ డదృష్టవంతుఁ డైననో భూకాంతునివలెనే నిచ్చలును గంచులు మూటగట్టును. సింహాసన ముండదు కాని రెండవ రాజువాఁడే." అనికొనుచు సమీపించి "యీతని నేలకొట్టెదరు నాయెదుట? మీ పదివరాలును జలిదిమూటపాటి చేయి" వనెను. మాథురుఁ డాదర్దురునితో "నీ కంతతేలికగా నున్నది గాని మాకుఁ బదివరాలును ఎదివేలవలె నున్నవి." అని మాటలాడుచు సౌమ్యమ్మని సంవాహకుని ముక్కుమీఁదఁ గ్రుద్దిన రక్తము కాఱుచు మూర్ఛవడినట్లు క్రిందఁబడఁగా దర్దురుఁడును మాథురునితోఁ గలహము పెంచుకొని కొట్టుకొనుచు సంవాహకునితో మాథురుని కన్నులలో నిసుము చల్లి పాఱిపొమ్మని సంజ్ఞ చేసెను. అపుడు వాఁ డట్లు చేసి పరుగెత్తుచుండను. కన్నులు నులిమికొను మాథురుని విడిచి దర్దురుఁడు "నేనండఱితోను వైరము గు పెంచుకొంటిని, నేనెక్కడికిఁబోయినను లెస్సగానుండుట లేదు. నాచెలికాఁ డగుశర్విలకుఁడు, గొల్లపిల్లవాఁ డయినయార్యకుఁడు సిద్ధుఁడుచెప్పినట్లు ముందు మనకుఁ బ్రభు వగునని చెప్పె. చాలమంది యాతని నాశ్రయించుచున్నారు. నేను నచ్చటికే యేగెద" నని వెడలిపోయెను. అట్లు పరుగెత్తుచునంత నాసంవాహకుఁడు వసంతసేనయిల్లు చొచ్చి "అమ్మా నన్నుఁ గాపాడుము. శరణుచొచ్చితి" నని వేఁడెను. వసంతసేన "నీ వెవ్వఁడవు? నీ కెవ్వరివలన భయము గలిగిన" దనియడుగఁగా "నేను బూజ్యులైన చారుదత్తునికిఁ గాళ్లు పిసికి తలయంటి జీవించువాఁడను. జూదమాడి పదివరా లోడిపోతిని. నాయధికారికి దరిద్రము సంప్రాప్తముకాఁగా నాకెక్కడను బ్రవృత్తి లేకపోయినది. నావెను

కనే వారు దఱిమికొని వచ్చుచున్నారు.'' అని చెప్పినతోడనే యామె వీథితలుపు గడియవేయించి భయములేదనియాతని నోదార్చి పీఠముపైఁ గూర్చుండ నియోగించి యుపచారము చేయింపఁ బ్రారంభించెను. అప్పటికి సంవాహకుని మరలఁ బట్టుకొనవలెనని జూదగాండ్రు వెదకుచు నాతనిముక్కునుండి పడినరక్తపుజాడను వసంతసేనయింటియొద్దికి వచ్చి యిందుండు నని నిశ్చయించుకొని నిలువఁబడిరి. వసంతసేన చారుదత్తునిసేవకుఁ డని తెలియఁగనే "యాహా! గూళ్లు పెట్టికొనిన వృక్షము గాలిచేతఁ బడిపోయిన నలుగడలకుఁ బోవుపిట్టలవలెనే నాచెలికాని పనివాండ్రెట్లయిరి!'' అని విచారించి యొకయుంగరమును మదనికచే వీథిలో నిలిచినవారి కిచ్చి రమ్మనిపంప నామెవలన నాజూదరులానగనుబుచ్చుకొని సంవాహకునితో నింక మనకేల యని మరలిపోయిరి.

సంవాహకుఁడు వసంతసేనతో "నమ్మా! చారుదత్తుని సుగుణములు నేను దలఁచుకొనఁగా నన్నుఁగాపాడితిరి. ఆయనపేరు చెప్పుకొని బ్రదుక వచ్చును. మీమేలు మఱవను - ఇదివఱకు జూదమాడి నేనెన్నివిధములనో యవమానమును బొందితిని. ఎవ్వరు జూదగాఁడైన నిట్టిపాటులు తప్పక కలుగును. ఇఁక శాక్య శ్రవణకుఁ డను పేరుగల బౌద్ధసన్యాసి నై వాదము జెందిఋనీచులచే నిందింపఁ బడి తలవంపులుగా నుండమసలితినో దానికిఁబదు లెండఱు సత్పురుషులలోఁ బొగడఁబడుచుఁ దలయెత్తుకొని రాజువలె మసలువాఁడ నయ్యెదనో చూడుము - నన్ను, నాయిప్పటిపేరు, నెన్నటికైనను మఱవకుండుము. ఈ పనికి నన్ను వలదనకుము.'' అని యావలకుఁబోయి సన్యాసాశ్రమమును స్వీకరించి నడచుచుండఁగా ఖుంటమోడక మనువసంతసేనమదపుటేనుఁగు కట్లుత్రెంపుకొని యల్లరిచేయుచు వచ్చి తొండముతోఁ బట్టి నోటఁ బెట్టుకొనుచుండెను - జనులందఱును సన్యాసి మడసెనని గొంతెత్తి కేకలు వేయఁ గర్ణపూరకుఁ డను వసంతసేనపరిచారకుఁడు మొద్దుకఱ్ఱతో దానిని గొట్టి నోటిలోని పరివ్రాజకు నూడలాగుకొనియెను. అప్పుడా సాహసమును జూచి దారిని బోవుచున్న చారుదత్తుఁడు పూర్వమువలె ననికొని తనయొడలు తడవుకొని యేమియును నగలులేమింజేసి పైనున్న యుత్తరీయము నాకర్ణపూరకున కిచ్చి పోయెను. అంత నాపరిచారకుఁడు తన యజమానురాలి కడకుఁ జని యేనుఁగు నోటినుండి సన్యాసినివిడిపించుటఁ జెప్పి "యమ్మా! అసమయమున నెవ్వరో యొకపురుషుఁడు నాశౌర్యసాహసములకు మెచ్చి తనపైదువ్వలువ నిచ్చె'' నని చెప్పి యామెచేతిలో నద్దానినిడి మీకీవస్త్రాలంకారము తగి

యున్న దనెను. అది యావనిత చూచి "జాజిపూవులపరిమళము గొట్టుచున్నది చారుదత్తుని యానవాలిందున్నది - కాఁబట్టి దీని నాపుణ్యాత్ముఁ డిచ్చె నని తలఁచి తనయొడలినగను పారితోషికముగ నిచ్చి యాయన యెక్కడనుండె నని వాని నడిగెను. "అమ్మా యిప్పుడే రాజమార్గమునఁ బోవుచున్నా" రని యాతఁడు చెప్పఁగా మేడయెక్కి యామె చూడఁబోయెను.

ఒకనాఁడు రేభిలుఁ డనువానిసంగీతమును వినుటకుఁ జారుదత్తుఁడును మైత్రేయుఁడును బోయి కొంతరాత్రియైనవెనుక నింటికివచ్చి యడవికొమ్ముటేనుఁగు మడుఁగులో మునుఁగుచున్నపుడు కనఁబడు వాడిదంతపుఁగొనలవలెనే శృంగములు మీఁదికి వెలయఁ జందమామ క్రుంకుచుండ రెండుజాము లైనదని యెంచి పాదముల దూళి కడిగికొని నిద్రింపఁబోవునపుడు వర్ధమానకుఁడను పరిచారకుఁడువచ్చి "మైత్రేయా! రాత్రులయందు నీవుగదా సువర్ణభాండమును రక్షించువాఁడవు. ఇదిగో కొను" మని చేతికిచ్చెను. దానిని బుచ్చుకొని యాతఁడు లోపలబవంతిలో నిద్రించెను. శర్విలకుఁ డనునొకబ్రాహ్మణుఁడు వసంతసేనయొద్దనున్న మదనికయందు రాగము గలవాఁడై యామెను దాను స్వీకరింప నుద్దేశించి ద్రవ్యముకొఱకు విచారించి తనకు దేనియందు విశేషముగా నిపుణత కలదో యట్టి కన్నపుదొంగతనమువలన ధన మార్జించుట కెంచి చంద్రాస్తమయమయినవెంటనే దీపమాఱుపుపురుగును మొలను బెట్టుకొని కన్నము వేయునపుడు శరీరమునఁ బూసికొన్నచో నితరులకంటె నీవుపడ వనియు బాణములు మొదలయినవి గ్రుచ్చుకొన్నను బాధింపవనియును జెప్పి యోగాచార్యు లిచ్చినపసరు బరణిని సంగ్రహించి కత్తియొకటి చేతఁబట్టికొని బయలుదేఱి తన్ను దల్లివలెనే కాపాడుమని యంధకారమును బ్రార్థించి, కన్నపుదొంగతనము నిద్రించువారిని మోసపుచ్చుట కనుక కూడదని కొందఱు చెప్పుదురు. కాని యితరులకు దాస్యము చేసి జీవించుటకన్న నీస్వతంత్రజీవనమే శ్రేష్ఠమని నేమదలఁచెదను. అశ్వత్థామ నిద్రించువారినిజంపక మేలుకొనియున్నవారిని జంపెనా! యని యొకసాటి చూచుకొని యేగోడ నానినదో, యెవరియింటిగోడ త్రవ్వునపుడు చప్పుడుకాదో, యెచ్చటఁ జౌడుదుబ్లుచున్నదో, యేగోడటాళ్లుగాని యిటికలు గాని యూడుచున్నవో స్త్రీలెచ్చటనుండరో, యేవైపునఁ ద్రవ్వినఁ గన్నమింటిలోని వారి కగపడకుండునో యని వెదకుకొనుచుఁ బోయి తన శాస్త్రమునఁ జెప్పినట్లు తగియున్న చారుదత్తునియిల్లుసేరి చెప్పఁబడినట్టిలక్షణములే కాక యెలుకలుగూడఁ ద్రవ్వినందునఁ, గార్తికేయశిష్యు లగుచోరాచార్యులవారు "పండితోక్తు లున్నచోఁ

వెకలింపుమనియుఁ, బచ్చివైనఁద్రుంపుమనియు మట్టిగోడలను నాన్పుమనియు, బల్లకూర్పు గోడను బద్దలుచేయుమనియుం జెప్పియిచ్చి యున్నవారు బాలచంద్రునివలెను, బద్మము మాదిరిని, సూర్యునిరీతిని, నిండుకుండ పోలికను నాలుగువిధములుగాఁ గన్నముత్రవ్వుట యందు నాచమత్కారముచేతఁ బండితులకలగోడగనుక నాగురువుగూడఁ జూచి తెల్లపోవునట్లు త్రవ్వెదను నే నెవరియింటికిఁ గన్నము వేసినను నన్ను నిందించియును గన్నము త్రవ్విననేర్పునుమాత్రము పొగడుచునేవచ్చిరి." అనియనుకొనుచుఁ గుమారకార్తికేయులకును, గనకశక్తులకును భాస్కరనందనులకును నమస్కరించి కూరుచుండి కన్నము ప్రారంభించి యింటనుండి కొలదారముఁదెచ్చుట మఱచినందున పని యడ్డునని విచారించియు "బ్రాహ్మణునకు మహోపకారియగు జందెముండఁగా నాకు వగపేల? దీనిలోఁ గన్నముఁ గొలుచుకొందును, పాముకఱచెనా కట్టు కట్టుకొందును, దలుపుల యంతకలెత్తుదును, భూషణముల తిరుగుడుసీలలు త్రిప్పుదును." అని ధైర్యముతెచ్చుకొని యజ్ఞోపవీతముందీసి కన్నముయొక్క రూపమును సింహకుండవలెనుండఁ గొలిచికొనియుండఁగాఁ బాముతనింగఱచినది. వెంటనే జందెముతో నక్కడగట్టిగా బిగించికట్టి మందుతిని కొంతసేపుబాధపడి యది తగ్గినవెనుక మరలత్రవ్వి దీపపువెలుఁగు కనఁబడఁగా లోనికిఁబోవ సంశయించి చూచి యిద్దఱుపురుషులుమాత్రమే నిద్రించుచున్నట్లు తెలిసికొని లోనఁబ్రవేశించి ప్రాణరక్షణముకొఱకుఁ దలుపుతెఱువఁబోయి కిఱ్ఱుమని ధ్వనిచేయఁగలదని తలఁచి వెదకి నీళ్ళుతెచ్చి యంతకమీఁదఁబోసి చప్పుడుగాకుండ తీసి యానిద్రించువారి ముక్కులనుండిశ్వాసములొక్కమాఱు వెడలుటయును హెచ్చుతగ్గులు గాకుండ నొకసారిగాఁ దగ్గుటయును గనుఱెప్పలు మ్రానువడి నడుమనడుమఁ గదలకుండుటయు, మంచముకంటెను బొడవుగాఁగాలుసేతులు చాఁపుకొనఁబడి యుండుటనుగాంచి గాఢనిద్రయందున్నారని నిశ్చయించుకొని యిల్లంతయును వెదకి యేమియుఁగనఁబడక "యయ్యో! పెద్ద గృహమని ప్రవేశించితిని. దరిద్రునియిల్లైనది. ద్రవ్యమును భూస్థాపితముసేసెనేమో తెలిసికొనెదనని విత్తునాటిచూచి పచ్చికపట్టి పెరుఁగుటలేదు కాఁబట్టి భూమిలో ధనములేదని తిరిగి పోవఁదలఁచుచుండెను.

అంతట నానిద్రించియున్న యిద్దఱిలో నొక్కఁడగు మైత్రేయుఁడు సువర్ణభాండమును రక్షించుటయందైన భయముతో నిద్రించినందున నిదురయందెవ్వరో దొంగ కన్నము వేసినట్లు కలఁగని "యోస్నేహితుఁడా (చారుదత్తుఁడా) దొంగ యింటిలోఁబ్రవేశించిరి. కాన నీసువర్ణభాండమును నీవుపట్టుకొనుము. నీవు పుచ్చుకొనకుంటివా గోబ్రాహ్మణుల కోరికి భంగముచేసినంతయొ" ట్టని పలవరించెను. అదివిని శర్విలకుఁడు "ని

జముగా సువర్ణభాండమున్నదా? లేక నేను దరిద్రునియింటికిఁ గన్నముచేసినందులకు నన్ను వెక్కిరించుచున్నాఁడా?" యని చింతించి యాతనిని సమీపించి యంగవస్త్రమున ముడిచి తనదగ్గఱనుంచికొనిన నగనుజూచి యాతనింజంపఁదలఁచి "నావలెనే వీఁడును దరిద్రుఁడు. బ్రాహ్మణుఁడు, వీనినిఁ గష్టపెట్టరాదు. పలవరింతలుగాని నన్ను నిందించుట కాదు. కనుక నేనుబోయెదను." అని నడువఁబోయి "యితఁడొట్టుపెట్టుచున్నాఁడు గనుక ప్రతిగ్రహించెదను." అనిపట్టుకొనుచు "దీపమువెలుఁగున నన్నానవాలు పట్టఁగలఁడేమో; యీభద్రపీఠపుఁబురుగునుఁబంపి దీపమార్పించెదను" అని యట్లుచేసి "యయశమున బ్రాహ్మణవంశమును, దీపములేకుండ నీయింటిని నేనెంతచీఁకటిచేసితిని! న బ్రాహ్మణునిపుత్త్రుఁడను, బోగపుదానికొఱకుగదా యిట్టిసాహసము చేసితిని! ఒకరిని జేయిచాఁచి యడుగని మాతండ్రికిజన్మించి యీతనికిదిగో చేయి చాఁపుచున్నాను." అని తలుపుతీయుటకై తెచ్చిన నీళ్లవలన చల్లనైనచేతులతోఁ బట్టుకొనఁబోఁగాఁ "జేయి చల్లగానున్నదేమోయి" యని మైత్రేయుఁడడిగెను. అపుడాచేయి చంకలోఁబెట్టుకొని వెచ్చఁజేసి గ్రహించుచుండఁ "బట్టుకొంటివా" యని యాతఁడనిన "బ్రాహ్మణునికోర్కి నతిక్రమింపఁగూడదు గనుక పట్టుకొంటి" నని పుచ్చుకొనెను. మైత్రేయుఁడు "నాకు సరకులన్నియు నమ్ముకొన్న వర్తకునివలె నింక సుఖముగా నిద్రపట్టు" ననెను. శర్విలకుఁడు "మైత్రేయుఁడా! యీరాత్రియేగాదిట్లు రెండేఁడులు నిదురింపు" మని యీవలకువచ్చి "మదనికకొఱకెంతపాపముచేసితిని! పేదలోకము చేయవలసినదియుఁ జేయరానిదియుఁ గూడఁ దెలియనీయదు. దుష్కార్యమును జేయనేచేసితిని. దీనితో వసంతసేనయొద్ద మదనికను గొనెదను. రాజభటులకుఁ గానరాకుండఁ బోవలయును. నేనేలకానఁబడుదును. కనఁబడినచో నాకేమిలక్ష్యము. పిల్లివలెనడతును, లేడివలెఁ బరుగెత్తెదను. పామువలెఁ బ్రాఁకెదను. మాయవలె మాఱువేసము వేయఁగలను. నేను గుఱ్ఱమును జలముననోడయు నగుదును. కాఁబట్టి నాకేమిజడుపు?" అని నడిచిపోయి "పదివేలబంగారును గవిసెనబండియు శకారుఁడుగారంపి" రని తనతల్లియొద్దనుండి వర్తమానము దెచ్చినదాసితో "నోసీ! మాయమ్మతో నేను బ్రతికియుండుట తనకిష్టమేని యెన్నటికి నట్టిపనికి నన్ను నియోగింపవల" దని చెప్పుమని బదులుమాటఁబంపి చారుదత్తుఁడుగారిపటమును జూచుచు మదనికయు దానుబ్రియోక్తులాడుచున్న వసంతసేనగృహమునకు "మదనికకొఱకై ధనముఁ బోగుచేయఁదలఁచి యొకరియింటఁ బ్రవేశించి యందు పరిచారకులమాటలు విని పరువెత్తియు, సంకోచయింట స్త్రీలుండుటంబట్టి చోరనేరక యుం, వేఁగొకచో భటులచేఁజిక్కి చిక్కువడియుండ దదకట్టులో యీనగనుదెచ్చితిని.

నాకు మదనిక గనఁబడుటయెట్లు. నేనెట్లామెతో మాటలాడుదు" నని తలపోయుచు వచ్చి చేరుచుండఁగా వసంతసేన మదనికతోఁ "చారుదత్తుని పటమును శయనగృహమునందుంచి విసనకఱ్ఱను దె" మ్మని పంపఁగా నామె యాపనులనిమిత్తమందు వచ్చుచుండ నొకరినొకరుఁజూచికొని మదనికాశర్విలకులు మిక్కిలి యనురాగముతో మాటలాడుకొనుచుండిరి. అపుడింకను మదనిక రాదేమని వసంతసేన గవాక్షములోనుండి చూచి "వీరొండొరుల నన్యోన్యప్రేమతోఁ జూచుకొనుచున్నారు. నిశ్చలదృష్టితో మదనిక యాతని మనసారఁ జూచుచున్నది. మదనికనీతఁడు గ్రహింపఁదలఁచి వచ్చినట్లున్నది. కాఁబట్టి దీనిని నేను బిలువను." అని నిలువఁబడినది అపుడు మదనిక యాతని సంశయమును గనుఁగొని యెందులకనువుగానుంటివని యడిగెను. శర్విలకుఁడు "నీతో రహస్యమునొకదానిని జెప్పెదను విను నిన్ను మీవసంతసేన వెలకువిడుచునా?" యన మదనిక "యామె నే నీప్రసంగము తెచ్చినపుడు "నాకు స్వతంత్రముగలదేని వెలలేకయే యిచ్చెదనన్నది. ఓయీ! నన్నునీవు కొనుటకుఁ దగినద్రవ్యమెక్కడిది?" యనుడు నాతఁడు "పేదవడియుండుటను నీమీఁది యనురాగమునఁ జేసి యొకసాహసము నొనర్చితి" ననిన వసంతసేనయు మదనికయుఁ గూడ సందేహపడుచుండ నాబ్రాహ్మణుఁడు "సంశయమేల? సాహసమునగాని లక్ష్మియుండదు. అట్టని బ్రాహ్మణుల ద్రవ్యమును దొంగిలించలేదు. యజ్ఞధనముదేలేదు. నిద్రించు పసివాండ్రను దాదులుచూడకుండఁ గొంపోలేదు. ఏదియుఁ దగదని చౌర్యమునొనర్తును. నాయందు నెయ్యముచూపి నీకని యాదిపెట్టిచేయించిన యీనగను నీవుధరింపుము." అని సమర్పింప మదనిక "నేను వెనుక దీనింజూచినట్లున్నది. ఎవ్వరింటదెచ్చితి" వనిన "చారుదత్తునియింటనని చెప్పెను. వెఱచి మదనిక "నానిమిత్తమింతటి యకార్యమున కొడిగట్టితివా? వారియింట నెవ్వరినిఁ జంపలేదుగదా?" యనెను. "భయపడువానిని నిద్రించువానిని శర్విలకుఁడెన్నఁడునుఁ జంపఁ" డని యాతఁడనిన దైవమా బ్రదికితిమని మదనికయు వసంతసేనయు సంతసించిరి. అపుడు శర్విలకుఁడు "సద్వంశమునఁబుట్టి నీయందలి యనురాగమున నిట్లుచేసితిని. గుణముపోయినను మానమునుఁ బోఁగొట్టుకొందునా! ఇట్టి నన్నుగాదనుచున్నావా!" యనివేశ్యానిందనమొనర్చి చారుదత్తుని నోనాడి నడచుచుండఁగా "సేలపోయెదవు? అసంభావనీయముండఁగిని సెదవేల?" యనిమదనిక నిలిపెను. "సంభావనీయము గాకపోవుటేల?" యని శర్విలకుఁడన మదనిక "యీభూషణము మాయమ్మగారు చారుదత్తునియొద్ద దాఁచుకొన్నది" యనెను. అంతులకాతఁడు భయపడి "యిపుడు నేనేమిచేయుదు? ఎండయందుబడలి చెట్టునీడకుఁజేర నాకులన్నియుం రాలినట్లయినది"

యనుకొనెను. శర్విలకుని విచారముచూచి "అయ్యా! నాపలుకువిని యీనగను మరలఁ జారుదత్తునికిచ్చివేయుము. ఆతఁడు కోపగించునని తలంపకుము. చంద్రుఁడెప్పుడు నెండ కాయఁడు." అని మదనిక చెప్పెను. ఆబ్రాహ్మణుఁడాపనికి జంకుచుండఁగాఁ జాటునను న్న వసంతసేనయు నిదియే మంచియుపాయమని తలఁచుచుండెను. శర్విలకుఁడు తాను జేసినపనికి సిగ్గుపడి యుపాయాంతరము వెదకుచుండఁగా మదనిక "నీవట్లుచేయవేని మాయమ్మగారికే నేనాయనసంబంధివనిచెప్పి యొప్పించితివా నీవు దొంగవు కానేరవు. వస్తువామెకుఁజేరును." అనిచెప్పెను. అదిమంచిదని యతఁడు వసంతసేనయొద్దకు మదనికతోఁగూడఁ జని "మాయిల్లు శిథిలమైనది కాఁబట్టి యీనగనుదాఁచుటకు వీలులేదు. నీవేజాగ్రతచేయుము" మని చారుదత్తుఁడుగారు నీయొద్దికంపిరని చెప్పి యొప్పగింపఁగా నీ మాటలన్నియు వసంతసేన వినుచున్నదేగనుక పుచ్చుకొని సంతసించి "యయ్యా! శర్విలకా! యీనగనెవ్వరు నీకిచ్చెదరో వారికి మదనికనిమ్మని నాతోఁ జారుదత్తుఁడుగారు చెప్పిరి కాఁబట్టి నీవీమెను గ్రహింపు" మని యామెను గవిసెనబండిలోఁ గూర్చుండఁబెట్టి బుద్ధులుసెప్పి యాతనితోఁ బంపెను. వీరిద్దఱును బండితో వచ్చుచుండఁగాఁ "బాలకన్యపాలుఁడు సిద్ధునివచనములనుబట్టి గొల్లపిన్నవాఁడయిన యార్యకుఁడు రాజగునని తలఁచి యాతనినిఁ జెఱలోనుంపించెనని యెవ్వరోచెప్పుకొనుచున్న మాటలనువిని శర్విలకుఁడు బండివానితో "నాప్రియురాలిని రేభిలునియింట విడువుము. నేను నామిత్రునార్యకుని జెఱనుండి విడిపించుటకై పోయి వత్సరాజును యుగంధరుఁడు చేసినట్లుచేసెదను." అనిచెప్పెను. అపుడు వారెవ్వరెక్కడికిఁ బోవలయునో యక్కడికిఁ బోయిరి.

అక్కడఁ జారుదత్తునియింట రదనిక మేల్కాని గోడను గన్నముచూచి మైత్రేయునిలేపెను. ఆతఁడును జారుదత్తునిలేపెను. అందఱునుగలసి కన్నమునొద్దకుఁ జని దాని సొగసును బాగడి యిటికలను పైనుండి క్రిందికిఁ దీసినది తెలిసికొని చిన్నతలయును పెద్దకడుపునుబెట్టి చూచెనని యెంచి దుష్కార్యమునందలి పనివానితనమున కచ్చెరువడి "యిదియెవ్వరో పొరుగూరివాఁడు చేసియుండవలెను. లేదా నేర్చుకొను క్రొత్తవాఁడుకావలయును. లేకున్న నీయింటియొక్కస్థితియెఱుఁగఁడా" యనుకొనఁదొడఁగిరి. ఇంతవఱకెవ్వరికి ననుమానములేదు. చారుదత్తుఁడు "నాయింటికివచ్చినవాఁడెన్నఁడును వృథగాఁబోలేదు. పాపమువాఁడేమియుందొరకనికతమునఁ దాను తనతోడివారలతోఁ జారుదత్తునియింట శ్రమయేకాని ఫలములేదని చెప్పునుగాఁబోలును." అని వగవఁజొ

చ్చెను. అంతట మైత్రేయుఁడు "చారుదత్తుఁడా! దొంగ కేమియు నబ్బలే దని విచారింతువేమి. ఆపాడువాఁ డీయింట రత్నభాండమో సువర్ణభాండమో యుండు నని వచ్చినాఁడు." అని చెప్పి తనయొద్దనున్న సువర్ణభాండమును జ్ఞాపకమునకుఁ దెచ్చుకొని "చెలికాఁడా! రాత్రి బలిమాలి యొట్టుపెట్టి నిన్నుబుచ్చుకొమ్మని నీచేతికి సువర్ణభాండము నీయకపోతినా చోరుఁడు నిజముగా తీసికొనిపోవునుగదా! యనెను. మైత్రేయుని మాటకుఁ జారుదత్తుఁడు "నాతో నీలాటివసమయమున నెగతాళిమాట లాడకుము. నీవు నాకిచ్చినదే యెట్లిచ్చితివంచున్నా" ననెను. "నేనెన్నఁడు నసత్యమాడువాఁడఁ గాను. నీ చేతిలోఁబెట్టినపుడు చేయి చల్లగానున్నదేమని యడుగలేదా? యని మైత్రేయుఁడు చెప్పెను. ఆమాటలపై నాతఁడు వీనిమూలముననే సువర్ణభాండము పోయియుండునని తలఁచి "స్నేహితుఁడా మేలుచేసితివి. నేను బుచ్చుకొనలేదుగాని దొంగ యేదునకుండఁబోయినాఁ" డని యుత్తరముచెప్పెను. "అయ్యో! వరులసొమ్ముగదాయది" యని మైత్రేయుఁడనిన నాబ్రాహ్మణోత్తముఁడు "నన్నెవ్వరును, నిజమాడి దొంగలు హరించిరని చెప్పిన నమ్మరు. నీచులసాంగత్యమున్నదనియో పేదతనముననే నేదానిని సంగ్రహించుకొంటినవనియో లోకులెంతురు. ఆహా! ఇంతవఱకు నాయదృష్టము ద్రవ్యమునందేయుండెను. ఇంకఁ జారిత్రమునందుగూడఁ జేరినదిగదా! యనిదుఃఖింప మైత్రేయుఁడు "నేను మనచేతికిచ్చునపుడు సాక్షులెవరున్నారు. యెవ్వరిచ్చినా రని మొదకేతేదంటు" నని పలికెను. దానికాతఁడు "నేనట్లనఁగలనా! బిచ్చమెత్తియైనఁ దీర్చివేయుదునుగాని నానడతకు భంగముదెచ్చుకొందునా! అట్లయిన నేనెట్లు జీవింతు" నని వచించెను.

ఈవృత్తాంతమునంతయుఁ జారుదత్తునిభార్య ధూతాంబరదనికవలన నెఱిఁగి "యేమి యీదారిద్ర్యమహిమ! తామరాకుపై నీరువలెఁ బురుషులభాగ్యము చేసి యాడుకొనుచున్నది. నాపెనిమిటి చారిత్రమునకేమియు భంగమురాకుండినచోఁ జెప్పకుము. జనులందఱును నామగఁడు దరిద్రమునకులోనై యీవస్తువునపహరించె నందురుగదా! కానీ, నాపుట్టినింటివారిచ్చిన రత్నావళి నాయనకుఁ బంపెదను. పంపినఁ బుచ్చుకొనరుగదా!" అని విచారించి మైత్రేయునిఁబిలిచి తాను రత్నషష్ఠీవ్రతముఁ బట్టితిననియు నొకబ్రాహ్మణునికి దానముచేయవలయును గనుక నిట్లుచేసితినని చెప్పి యారత్నావళినిచ్చెను. అదితీసికొని చారుదత్తునియొద్ద కాతఁడేగి "చెలికాఁడా మీకు మంచిపెండ్లామున్నందులకు ఫలమిదిగో నని చెప్పి యొసఁగెను. దానికాతఁ "డిపుడు స్త్రీధనము నాకాధారమగుటచే నిజముగా నేనుదరిద్రుఁడను. అట్లుగాదు. నేను సమయానువర్తనముగల భార్యయు నీవంటిహితుఁడును గలిగియున్నందున పేదవాఁడనుగాను. అయ్యో! వి

త్త్రుఁడా! దీనినిఁగొనిపోయి వసంతసేనతో సువర్ణభాండమును మావస్తువునుగా నెంచి గొల్లుమును నమ్మకముతో జూదమాడి యోడిపోతిమి. కాఁబట్టి దానికిబదులు దీనినిఁ బుచ్చుకొమ్మని" చెప్పి యిచ్చిరమ్ము. ఈకన్నమును మరలఁ బూడ్పింపుము. లేకున్న నారులు నన్ను నింద్యించెదరని పలికెను. అపుడు మైత్రేయుఁడు "నెయ్యుఁడా! సువర్ణభాండమును మనము మాచూడనైన లేముగదా; తక్కువవిలువగలదానికై యెక్కువ వెలగల యీరత్నావళినిచ్చెదవా?" యనిన వాఁడు "మనకడ నేనమ్మకమున నామె యుంచినదో దానికిందగినట్లు విలువవెంచుకొనుచుండక యిచ్చుటలెస్సయగును. నీవు మాఱుమాటాడక యిచ్చిరమ్ము. అని" యొట్టుపెట్టి పంపించెను. అతఁడునడచి వసంతసేన గృహముఁజొచ్చి బహువిధవిచిత్రములతోఁ జూడఁదగియున్న యెనిమిదిద్వారములు దాఁటి పుష్పవనములోఁ గూర్చుండిన యావేశ్యాంగనను సమీపించెను. అప్పు డామె యాతనినిగౌరవించి క్షేమమడిగి యొకపీఠముపైఁ గూర్చుండఁబెట్టి "అయ్యగారిందులకే మిపనిమీఁద వచ్చి" రని యడిగెను. "సువర్ణభాండమును నీకును మాకును గల యన్యోన్యానురాగమువలన మాయదిగా నెంచి జూదమాడి యోడితిమి. అదియెవ్వరిచేతనో పడి పది. కాఁబట్టి యీరత్నావళిని నీవు పుచ్చుకొమ్మని నీతో చెప్పియిమ్మని చారుదత్తుఁడుగారు నన్నంపి" రని మైత్రేయుఁడు చేతికానగనిచ్చెను. వసంతసేన నవ్వియాతనితో "దొంగలెత్తుకొనిపోయినదానికి మాపరక్షణమునకై యిట్లుచెప్పినారా? నేనేల దీనిని గైకొందును?" అని పుచ్చుకొని "మామిడిపూవులు పలచఁబడినను తేనెచినుకులను చిలుకదా! నేనుసాయంకాలమునఁ దమదర్శనముఁ జేయవచ్చుచున్నానని చెప్పుము" అని యాతనిఁబంపి తానుఁగూడఁ బ్రయాణమగుచుండెను.

చారుదత్తుఁడప్పుడు కురియుచున్న వర్షమును వర్ణించుచుఁ గూరుచున్న పుష్పవనములోనికి "దుంపలోఁబుట్టనితామరతీఁగయును, వంచనలేని వర్తకుఁడును, దొంగిలనిబంగారుపనివాఁడును, పోరులేని యూరిరచ్చయును, లోభములేని గణికయు నుండదని పెద్దలుచెప్పుదురు, నేను బట్టుకొనివెళ్ళిన రత్నహారముకంటె నెక్కువవిలువగలది సువర్ణభాండముకుట్టకుఁగాఁబోలును సాయంకాలమున వచ్చెదనని చెప్పుమని నాయొద్దనుండి రత్నావళిఁ బుచ్చుకొన్నది" అనుకొనుచు మైత్రేయుఁడువచ్చి కనఁబడెను అపుడు చారుదత్తుఁడు వానింజూచి "నీవువెళ్ళిన కార్యము నెఱవేఱెనా" యని యడిగిన వాఁడు "వెలయాలుకఁగాఁ జెప్పులోని రాయివంటిది. కాని నొప్పియెత్తినపుడాతాయి తీసివేసినట్లే మనకు గష్టమువచ్చినవాఁడు దానినేలవిడువరాదు? సువర్ణభాండము విలువకు రత్నావళి విలువచాలదని యడుగుటకుఁగానోవు సాయంకాలమున నామె మీయొద్దకు

వత్తునన్నది. బోగముదియుఁ గాయస్థుఁడును భిక్షులును గాడిదయు నమ్మించిపొమ్మన్నా ను వారును గలచోట్ల దోషములు వెదకుకొననేల. కావున దానిని మిత్రుఁడా విడువు' మనెను. చారుదత్తు "డాగొడవయెందుకు గాని యేనమ్మకమున మనదగ్గఱ నామె దాఁచినదో దానికిఁ దగినట్లినగను మనమిచ్చుట యుక్తమ్రాఁతిగాదు. పరువెత్తు గుఱ్ఱములు కాళ్ళలో సత్తువలేనివాఁడు నిలిచిపోయినట్లు ద్రవ్యములేనివాఁడు సేనను విడిచియేయున్నా నులే, యిక్కడి కామె యాయూహతో వచ్చెనేని పరితుష్టిఁ బొందునులే" యనియెను. "చారుదత్తుఁడు వసంతసేనయందుత్కంఠతో నున్నాఁడు, నేను జెప్పినదానివలన లాభము లేదు." అనుకొనుచు మైత్రేయుఁడు కూర్చుండియుండఁగాఁ గుంభీలకుఁడనువాఁడు వసంతసేన యిందువచ్చుచున్నదని వర్తమానము చెప్పఁ జారుదత్తుఁడు నాకు మంచివార్తను జెప్పినవాఁడూరక యెన్నఁడును బోలేదు. కనుక నీవీయుత్తరీయమును గైకొమ్ము" అని యొకవస్త్రమాతనికిచ్చెను.

దర్శనమే ముఖ్యమయిన కోరికగాఁగల వసంతసేన వానయని సంశయింపక తడియుచు నేవచ్చి "యయ్యా! మీజూదగాఁడెక్కడనున్నాఁడని మైత్రేయునడిగి వృక్షవాటికయందున్నట్లాతనివలనఁ దెలిసికొని చారుదత్తుని సమీపించి "ద్యూతకరా నీకీప్రదోషము సౌఖ్యముగనున్నదా?" యనియెను. దానికాతఁడు "నీవువచ్చుటవలన సుఖకరమే" యనెను. చారుదత్తునకామె తానుదెచ్చిన సువర్ణభాండమును జూపి యిదియెక్కడిదోయన నవ్వుడతఁడును మైత్రేయుఁడును రదనికయు నాలోచించి యిద్దఱును సందేహించుచుండ రదనిక మనయింటఁ జోరులుసంగ్రహించిన దిదియే నని చెప్పెను. "దొంగ లెత్తుకొనిపోయి రనక జూదమునందోడిపోతి మనిచెప్పితిని. నిక్కముగా మనకిక్కడనే యగపడుచున్నదని సంతసింతి నీవు నాకు మంచిమాట చెప్పితివి గనుక నీయుంగరమును బుచ్చుకొమ్ము" ని చారుదత్తుఁడు రదనికకు బహుమానమిచ్చెను. అదిచూచి వసంతసేన నేనిట్టివాఁ డనియేకదా యీతని ననుసరించితి నంచు ముదమందెను. చారుదత్తుఁడు "ధనములేనివాఁడు మొదటఁ బుట్టకయే యుండవలయును. కోపప్రసాదములుఫలముఁ జెందని దరిద్రునిజన్మమేల?" యనెను. వసంతసేన యీరత్నావళిని మీరు మరలఁ బుచ్చుకొనుఁడని వేఁడుకొనిననాతఁడు మందహాసముతోఁ "బేదఱికమునం దీనినియందఱికి నవమానమును బుట్టింపకూడదు సుమీ" యనిచెప్పి లోనికి నామెతోఁ బోయెను అందఱును నిద్రింపఁబోయిరి.

తెల్లవాఱినతరువాతఁ జారుదత్తుఁడు మైత్రేయునితోఁ గూడఁ బుష్పకరండక మను నుద్యానవనమునకై పోవుచు వసంతసేనను గూటిబండిలోఁ గూర్చుండఁబెట్టి య

క్కడకుఁ దీసికొనిరమ్మని వర్ధమానకునితోఁ జెప్పెను. వసంతసేన తనయొద్దనున్న చేటితో "నీవీరత్నావళినిఁ దీసికొనిపోయి ధూతాంబకు నేనర్పించుకొంటినని చెప్పి యిచ్చి తమ్మింతలో నేనలంకరించుకొందు" ననియంపెను. ధూతాంబయొద్దకదియేగి యట్లంతయుఁ జెప్పగా నామె నాప్రాణనాథుఁడు నీకిచ్చినది నాకక్కఱలేదు. నాపెనిమిటియే నాకెక్కడలేనియలంకారము నగు ననిబోధించి తిరుగ నంపెను. ఇంతలో వర్ధమానకుఁడు బండిసిదెచ్చి దొడ్డిగుమ్మము తెక్కలతలుపునొద్దనిలిపి "వసంతసేన కింకను నాలస్యమున్నది బండిలోనిపఱుపు మఱచితినిగాన నదితెచ్చెదను. బండినిక్కడనేయుంచితి నా యెద్దులుబెదరును. కాఁబట్టి యిక్కడకుఁ దోలుకొనిపోయి మరల వత్తును." అని యఱిగెను. ఇట్లుండఁగాఁ జారుదత్తునికుమారుఁడు పొరుగింటివారిబిడ్డడు బంగారుబండితో నాడుకొనుటను జూచి తనకట్టిది కావలెనని యేడ్చుచుండఁగా దాదియైన రదనిక మట్టిబండినొకదానినిఁ జేసియిచ్చిన నది తనకక్కఱలేదని పట్టుబట్టిన నోదార్చుటకు వసంతసేన యున్నవైపునకుఁ దీసికొనివచ్చెను. ఆపిల్లవానిని గాంచి వసంతసేన 'నాయనా నీకు బంగారుబండినిఁ జేయించుకొందువుగానిలే' యనెను. దానికాతఁడు రదనికతో నీమె యెవ్వరని యడిగి మీయమ్మయేయని యామెచెప్పఁగా మాయమ్మయైన నొడలున నగలుండునా యనెను. దానికావేశ్యారత్నము జాలిపడి యొకనగను దీసి దీనితో బంగారుబండి చేయించుకొమ్మని యిచ్చెను. నేనుబుచ్చుకోను నీవేడ్చిపోదువని చిన్నతనపుమాటతో ననుచుండు వారోహసేనునితో నామె నేనేమియుననుకోను పుచ్చుకొమ్మనియెను. రదనిక యాబాలు నూఱడింపుచు దోడ్కొని వెడలిపోయెను.

అంతట రాజశ్యాలకునిమిత్తమైపోవు ప్రవహణమనుబండి రాజమార్గమునవచ్చుచుండెను. దారికడ్డుగాఁ బల్లెటూరిబండ్లుండి యందొకదానిచక్రమూడి బండివాఁడు చిక్కులుపడుచుఁ బ్రవహణమునుబోలు స్థావరకునిసాహాయ్యమునరమ్మనెను. స్థావరకునికా బండివానిపై దయగలిగి సమీపమునందుఁ జారుదత్తుని దొడ్డిగుమ్మముకడఁ దనబండిని నిలిపి చక్రమును ద్రిప్పుటలో వానికి సహాయముచేయుచుండెను. ఈనడుమ వసంతసేన యలంకరించుకొని సిద్ధముగా దొడ్డిగుమ్మముకడనున్నబండి వర్ధమానకుఁడు తెచ్చినదేయని తలఁచి లోనఁగూర్చుండి తలుపుమూసికొనియెను. స్థావరకుఁడువచ్చి బండియెక్కి నడపించుచు "నీబండి నాకెంత బరువుగాఁ గన్పడుచున్నదో! బండికిఁ జక్రముపెట్టుటయందాయాసపడినందున నిట్లున్నదనుకొనుచు దోలుకొనిపోవుచుండెను.

గోపాలదారకుఁడను నార్యకుఁడు చెఱలోనుంపఁబడెనని వినిన శర్విలకుఁడు కారాగృహపాటులనో ప్రవేశించి యచ్చటియధికారిని జంపి కాలిసంకెలలు ద్రెంచి యా

ర్యకునివదలించి నందున నాతఁడుముసుఁగుతోఁ బరువెత్తిపోవుచు రాజమార్గమునకురాఁగాఁ బట్టణమునం దార్యకుఁడు చెఱనుండి దూఁటెననియు నెందుండునో వెదకుండనియు రాజభటులు ప్రతిచోటను బరిశీలించుచుండ నాయదియార్యకుఁడు వినియెందుఁబోదు నేమిచేయుదునని చింతించి యాలుకుచు వసంతసేనయపుడే దొడ్డిగుమ్మమున స్థావరకుని బండినెక్కి పోయిన వెనుక మూయకుండిన గుమ్మమునుజూచి యాదారిని లోనికిఁబోయిడాఁగెను. అపుడు వర్ధమానకుఁడు బండిలోఁ బఱుపువేసి తిరుగఁ దోలుకొనివచ్చి యాగుమ్మమునొద్దనిల్పి వసంతసేననుబిలిచెను. ఆపిలుపువిని ముసుఁగుతోఁ గాలిగొలుసుగ లగలలాడ నార్యకుఁడు "సిద్ధుఁడుచెప్పినందున నాకురాజ్యమువచ్చునని వినిపాలకుఁడు నన్నుబందీకృతుంజేసెను. రావలసినది తానిట్లుచేసినంతమానునా! సిరివచ్చునెడ మోకాలొడ్డినవాఁగునా! తన్నుదుర్దశప్రాపింపకుండఁ జేసికొనఁగలఁడా! యీబండియూరి వెలుపలకుఁ బోవుచది గనుక నేనిందువసంతసేనవలెఁ గూర్చుందును. ముందేమి జరగిన జరుగును." అని పెట్టెబండిలోనెక్కెను. ఆకూర్చున్నది వసంతసేనయనుకొని యావర్ధమానకుఁడు తోలుకొనిపోవుచుండఁగా మార్గమధ్యమునఁ జందనకుఁడు వీరకుఁడను భటులు గోపాలదారకుఁడగు నార్యకుని వెదకుచు నీశకటమును సమీపించి బండివాని నెవ్వరిందుఁ గూర్చున్నవారు? బండియేవారిదని యడిగిన నాబండివాఁడు వసంతసేన కూర్చున్నదనియు బండి చారుదత్తునిదనియుఁ జెప్పెను. దానికిఁజందనకుఁడు చారుదత్తునియందలి నమ్మకమున బండిని దోలుకొనిపొమ్మనెను. వీరకుఁడు మాత్రము చారుదత్తుఁడెవ్వరు? వసంతసేనయెవ్వరు? లోనఁబరీక్షింపకుండఁ బోనీయఁగూడదని యాఁపెను. ఆసమయమునఁ జందనకుఁడు చారుదత్తుని వసంతసేనను వారియశము నెఱుఁగని వారువెన్నెలతోఁగూడిన చంద్రునిఁగూడ నెఱుఁగరనెను. అందులకు వీరకుఁడు చందనకా! మున్ను వారినెఱుఁగకపోలేదు. రాజనియోగము గనుక నిపుడు మాతండ్రినిఁగూడ నెఱుఁగను. నాతల్లిదండ్రులైనను దైయిద్దఱైనను గూటిబండినిఁజూడక విడువరాదు. కాఁబట్టి నీవందుఁజూడు మనెను. చందనకుడు నేను జూచినయెడ నీవుచూడవుగద? నీకునమ్మకముండునా యనెను. నీవును నేనును రాజభటులమేగనుక నీవు చూచినచో నేనుగాదు మనరాజుగారు కూడ చూచినట్లే యగును. అంతటఁజందనకుడు చూడఁబోవుచుండఁగా నార్యకుఁడు వీరునన్నుజూచినచో నేమిచేయుదురో! చేతిలోఁగత్తియైనను లేదు. కానీ సమయమువచ్చినా సింహబలుని భీముఁడు చేసినట్లె యొనర్చెదనని నిశ్చయించుకొని మరల నింతటిదాని కంతపని యేల యనికొనఁ దొడఁగెను. ఆభటుఁడులోనికిఁ దొంగిచూచెను. ఆర్యకుఁడాతనిశరణని యాశ్రయించెను. చందనకుఁడు నీకభయ

మిచ్చితి నని బండిదిగి చూచితినార్య—అని చెప్పఁబోయి యార్యవసంతసేన యిందున్నదనెను. ఆయసందర్భపు మాట కనుమానపడి నేనుం గూడఁజూడక తీరదని వీరకుఁడనఁగా నానమ్మకమేటఁ గలసినదా చందనకుఁడను నేను జూచిన నీవుగూడఁజూడవలెనా నీవెవ్వఁడవు! నీజాతిగుణములు పోనిచ్చుకొనవనెను. అప్పైవారిద్దఱు నొకరినొకరు నిందించుకొనిరి. వీరకుఁడు నేనుజూడకపోనీయనని పట్టుబట్టినఁజందనకుఁడు బండిలోనిపుడున్నవాఁడు నాస్నేహితుఁడగు శర్విలకుని ప్రియుఁడు. వీఁడుచూచెనా రాజుగారితోఁ జెప్పును. చెప్పినచో వీనినిదండింతురు. కాఁబట్టి కర్ణాటకలహముఁ బెంచెదనని నిశ్చయముచేసికొని నీవును జూచవయ్యా యనియాతఁడు బండియెక్కఁ బోవుచుండఁగాజుట్టుపట్టి క్రిందికిలాగి నేలఁబడవైచితన్నెను. అంచులకాతనికిఁ గోపమువచ్చి యధికారులయొద్దఁ జెప్పినిన్ను శిక్షచేయింతునని లేచిపోయెను. చందనకుఁడు బండిలోని యార్యకునకుఁ దనచేతిలోనున్న కత్తినిచ్చి బండితోలు వానితో నిన్నెవ్వరైన నడిగినఁ జందనకుఁడును వీరకుఁడును బరీక్షించిరని చెప్పిపొమ్మని చెప్పెను. బండితోలుకొని పోవుచుండఁగాఁ గొంతదూరమునఁ గనిపెట్టి శర్విలకుఁడు తనస్నేహితుఁడయిన యార్యకుఁడందున్నాఁడని నిశ్చయించి వెన్నాడిపోవుచుండినఁ జందనకుఁడు 'వీరకునితోఁ గలహము దెచ్చుకొంటిని రాజునకుఁ గోపమురాఁ గలదు గనుక నాసంసారముతో శర్విలకునిఁ గలసి యార్యకుననుసరించి యుండెద' ననిపోయెను. వర్ధమానకుఁడు చారుదత్తుఁడున్న తోటకిఁదోలుకొనిపోవుచుండఁగా లోనున్న యార్యకుఁడు కాలిసంకెలతో నడువలేక నెవ్వరికడుగకుండఁ గాకిగూటిలోఁ గోయిలవలెఁ బెరుఁగుచున్నాను. పురము వెలుపలకువచ్చితిని ఇంకదిగి పరుగున నెందేని బోదునా! నేనుబయిటనిల్చితినేని బండివాఁడు చూడఁడా? పోని, శరణాగతవత్సలుఁడైన చారుదత్తుని యొద్దకేపోయెదను, అని తలపోసికొనుచుండెను. అంతట వసంతసేనకై యెదురు చూచుచున్న చారుదత్తుని కడకా బండిని వర్ధమానకుఁడుతోలి బండిలోఁబఱుపు మఱచితిననియు, దానివలననింత యాలస్యమైనదనియుఁ జెప్పినిల్చెను. వసంతసేనను దింపవలెనని యాబ్రాహ్మణశ్రేష్ఠుఁడు వచ్చిచూడఁ నందార్యకుఁడుండి యయ్యా రక్షింపుమనెను. నీకునిర్భయమగుఁగాక యనియాతఁడు దింపి కాలిగొలుసు నూడలాగెను. మీయాజ్ఞలేకుండఁగనే మీబండియెక్కినందులకునన్ను క్షమింపుము. నేను పోయెదనని గోపాలబాలుఁడు వేఁడుకొనఁగా మీరట్లు చేసినందుకు మిక్కిలి యానందమైనది. పాలకుఁడు మిమ్ముఁగూర్చి పెద్దకట్టడఁ జేసియున్నాఁడు. మీకాలిగొలుసు నిప్పుడేతీసినందున మీకాళ్ళకొంత సుఖపడును. కనుక నీబండి మీఁదనెక్కి మీబంధుగులఁ గలయుఁబొండు, మీకుముందు మేలగును. నన్ను మఱవకుఁ

డనిచెప్పిపంపి తానును మైత్రేయుఁడును వసంతసేనకై నడచిపోయిరి.

జూదమువలన బుద్ధి తెచ్చుకొని బౌద్ధసన్యాసియైన శాక్యశ్రమణకుండు తనచీరు కావిదోవతుల నుదుకుకొనవలెనని శకారుని పుష్పోద్యానమునందలి బావియొద్దకుఁబోవుచుండఁగా నొక్కవిటుని వెంటఁబెట్టుకొని రాష్ట్రియుఁడువచ్చి యాతనిని ముటికిగుడ్డలందుదుకరాదు. పానయోగ్యమైన పుష్కరిణియందీమైలచింపుల నేలయుదికెదవని కొట్టి తిట్టి యెట్టకేలకు నీరుపాడుగాకుండునట్లుదుకుకొమ్మని యాజ్ఞయిచ్చి స్థావరకునితోనంతసేపయి చెప్పియుండఁగా నేలబండితీసికొని రాఁడయ్యెనని యాలోచింపుచుఁ గూరుచుండెను.

అపుడుబండి తారుమారుగా వసంతసేనయెక్కిన బండిని స్థావరకుఁడు తోలుకొని వచ్చెను. అచట రాష్ట్రియుని మాటలువినఁబడి వసంతసేన వీఁడునన్నేమిచేయునో! ప్రమాదమున నీశకటముపైనెక్కి యిందువచ్చితినని తెలిసి విచారింపుచుండ విటుఁడు దానిలోనికిఁదొంగిచూచెను. వసంతసేన నన్నుఁబోవుఁబోవుమని ప్రార్థించెను. దానికాతఁడు మిగులచిత్రము! ఆఁడులేడిపులినివెన్నాడి నట్లేమెయున్నది. అని తనలోననుకొని రాజ్యస్యాలకునితో నోయీ చచ్చితినిందు రాక్షసియున్నది. ఈబండిని విడిచి మనము నడిచిపోదము. అట్లయిన మన శరీరమునకు వ్యాయామముచేసినట్లు సుఖమిచ్చును. రాక్షసివలనభయమునుండదు. అనెను. అందులకా రాజుగారి బావమఱఁది నేను ప్రభువుగారి బావను గనుక నన్నుంవలుఁబోగడునట్లు హోయలుగా బండినెక్కియేవచ్చెద ననిన నయ్యావిషమునకు మందువైచినను కుదరదుగదాయని చింతించి నీకొఱకు వసంతసేన యిందువచ్చినదయ్యా యనిచెప్పెను. వసంతసేన యామాటలకు దిగులుపడుచుండగా శకారుఁడు నీదాసుఁడ నని కాళ్ళుపట్టుకొని యామెను బతిమాలినను ఆతని నామె కాలితోఁ ద్రోసివేసినది. శకారునకుఁగోపమువచ్చి యోసీ! నీవు బీదబాపనయ్యానునమ్మి మమ్మునిరసించినదానవు. మాబండిదిగుము. మాయెద్దులమెడలు నొప్పియెత్తును. అనిపలికెను. ఆమాటకు వసంతసేన చారుదత్తునే నమ్మియుంటినని నీవనిన ముత్తెమంతమాటయే నాకు మేనెల్ల నగలుదొడిగికొనినట్లయినది. నీవేమిచేయఁదలఁచిన నట్లుచేయుమనియె. ఇదిగో నిన్నిప్పుడె కొప్పుపట్టి క్రిందికీడ్చెదను. చూడుమని శకారుఁడన నట్లుచేయకుమని విటుఁడువారించి యామెనుడింపెను. వసంతసేనను జంపుమని విటుని ప్రోత్సాహపఱచిన శకారునితో నాతఁడు పట్టణమునకెల్ల భూషణమైన నిరపరాధినియగు నీమెఁజంపి పరలోకసముద్రము నెట్లుతరింతు నని విటుఁడొప్పుకొనఁడయ్యెను. స్థావరకునిఁ జంపుమన్న నాతఁడు నేనెన్నికానిపనులు చేయుటఁబట్టియో మీకుదాసుఁడనైతిని. ఇఁక నేనేమియు

నకార్యములొనర్పను. నాశరీరమునకు నీవధికారివిగాని చారిత్రమునకుఁ గావు కాఁబట్టి నన్ను నిర్బంధపెట్టకుమనెను. అపుడు శకారుఁడోరీ స్థావరకా నీవు పరలోకమునకు భయపడుచున్నావు. ఓయీవృద్ధుఁడా (విటుఁడా) నీవుకూడనధర్మమనుచున్నావు. నాకెందున నెవరివలనను భయములేదు. నేనేచంపెదను. అనిచెప్పెను. స్థావరకుఁడు పాఱిపోవుచున్నాఁడు. రాష్ట్రియుఁడు, విటుఁడు చూచుచుండెనా తన్ను వసంతసేనను జంపనీయఁడని వానినెంద్రైనఁబంపనెంచి, ఓయీముసలివాఁడా! నాచేతదెబ్బలుతిని యల్లవాఁడుపరుగెత్తుచున్నాఁడు వానింబట్టితెమ్మనెను. అట్లుగానేచేసెదనని యాతఁడావల కరిగి నన్నీపనిమీఁదనంపి వసంతసేనను మరణమునొందింపఁగలఁడువీఁడు. కాన నీచాఁటునుండి చూచుచుందునని యొక్కచోటఁ బొంచియుండెను. శకారునకు ననుమానము గలదు గావున నీముసలివిటుఁడెందో డాఁగియుండి నన్నీపనిజేయఁ జూచుచుండును గనుక యిఁకనొకయుపాయము చేసెదనని పూవులనుగోసి యలంకరించుకొని వసంతసేననుగూడ నీపుష్పమునుజూడు మాతీఁగలనుగనుము, వరాల మూటయిచ్చెదను, నీపాదములమీఁదఁ బడినదాసు నేలకైకొనవని యామెతో ననునయవాక్యములాడఁజొచ్చెను. దానికావృద్ధుఁడు సంతసించి, పోనీ, సరసములాడుచున్నాఁడు. చంపడులే యనిపోయెను. వసంతసేన పైవానిమాటలకు తలవంచి దుర్మదాంధుఁడా తియ్యమామిడినాశ్రయించి యిపుడు మోదుగుచెట్టునేల యనుసరింతు నని నిరసించినది. అందులకువాఁడు కుపితుండై దరిద్రు నేమని తలఁచుకొనుచున్నావు? నిన్నుజారుదత్తునిఁ గూడ నిప్డు భారతయుగమందు సీతను చాణక్యుఁడు చంపినట్లు మడియించెదనుజూడుమని కొట్టమొదలుపెట్టిన నోచారుదత్తుఁడా నీకువేయివందనములని వసంతసేన యఱచినది. మరలనాతనినేతలఁచుచున్నదని కోపించి యామెనాతఁడు కంఠముఁనులిమెను. దానిచేతనామె నేలఁబడి మూర్ఛవోయెను.

అపుడు స్థావరకుఁడును వృద్ధవిటుఁడును వచ్చుచుంటమజూచి రాజస్యాలకుఁడెదురు చని విటుని పాదములపైఁబడిన నతఁడనుమానపడి యామెను చావమోదెనని చింతించి వసంతసేనయేదియనెను. కొంచెము మర్మముచెప్పి తుదకుఁజంపితిననెను. అయ్యో యెంతపాపకార్యము చేసితివని నిందించి యీనేరములోఁ దనకేమైన మాటవచ్చునని వృద్ధుఁడు పాఱిపోవుచుండఁగా శకారుఁడాతనిఁ బట్టుకొని నీవుచంపినాయుద్యానవనమునఁబాఱవైచి పోవుచున్నావా యనినవ్వెను. నీనవ్వే నిన్ను శిక్షించునులే, ఓ వసంతసేనా! యెన్నిజన్మములెత్తినను వేశ్యతనువూనకుమని కేకవైచి విటుఁడు కలుషాత్ముండయిన యాతనిని విడిచి శర్విలకుఁడుఁ జందనకుఁడు నున్నచోటికిఁబోయెను. అ

కార్యముఁ జేసితివని దగ్గఱనున్న స్థావరకుఁడనఁగా నెవరితోనైనఁజెప్పునని తనయొద్ద నున్న యొక భూషణమునాతనికి శకారుఁడీయఁబోయెను. వాఁడుదానింబుచ్చుకొనఁడయ్యెను. అపుడు స్థావరకుని దనమేడమీఁదికిఁ దీసికొనిపోయి సంకెలలుతగిలించి వసంతసేన బ్రదికియున్నదేమోయని వచ్చిచూచి కదలకుండుటనుగాంచి చచ్చినదని యెండాకుప్పాల్లుప్రోగుచేసి మీఁదఁగప్పి సన్యాసికావిగుడ్డలుదుకుకొని వచ్చుచుండుటచే నాతనికిఁగనఁబడకుండ దాఁటిపోయి న్యాయస్థానమునకేగి యీనేనుచేసినపని నాపైఁబడకుండఁదప్పిపోవుటకు దరిద్రుఁడైన చారుదత్తుఁడు వసంతసేనను వస్తువులయందపేక్ష గలిగి చంపి నాయందుఁగల విరోధముచేత శవమును నాతోఁటలోఁబాఱవేసెనని యాతనిపై నేరమునిల్పిచెప్పెద నని యెంచి తిన్నఁగఁబోయి యధికారులు సభలోనికేగుదెంచి యెవ్వరయిన మనవులుచెప్పుకొనువారు గలరాయని యడుగనీతఁడువచ్చి తనదుస్తంత్రమంతయుఁజెప్పి నేనుజంపలేదని గొణుగుకొనసాఁగెను. దానిపైనధికారులనుమానించి ధనాపేక్షచేఁజారుదత్తుఁడు చంపెనని నీకెట్లుతెలిసినదని యడిగిరి. దానికాతఁడు మెడను నోసటను చేతులను శూన్యాలంకార సంజ్ఞలుకనఁబడుచున్నవని బదులుచెప్పెను. సరియనివారుచెప్పి యిట్టివిషయములు వాది ప్రతివాదుల మాటలవలనఁదెలియఁబడునవి వాక్యానుసారమని, యధికారుల బుద్ధిబలమువలనఁ గ్రహించునది యర్థానుసారమని రెండు విధములుగదా! కాఁబట్టి వసంతసేన తల్లినిఁబిలిపించి కనుఁగొందమని యామెనురప్పించి నీకూఁతురెందున్నదని యడిగిరి. చారుదత్తుని యింటనున్నదని యామెచెప్పెను. తరువాత శోధకునిఁబంపి యాచారుదత్తుని బిల్చుకొనిరమ్మనిరి. వాఁడువెళ్ళితీసికొని వచ్చుచుండఁగా దారిలో నాబ్రాహ్మణుఁడు నాబండియెక్కించి యార్యకునెందైన బంపితివని వినిరాయేమి! ఎందులకొఱకునన్నుఁబిలిచిరో! నాకుఁగానఁబడు దుశ్శకునములను బట్టిభయముకలుగుచున్నది. కానీ, సభకేపోవుచున్నానుగదా! యనుకొనుచు సభలోనికిఁజనెను. అతనిఁజూచి న్యాయాధికారులు సౌందర్యాదులు వర్ణించియొకపీఠముపైఁ గూర్చుండనియమించిరి. అపుడు శకారుఁడులేచి అయ్యలారా! మీరన్యాయముగస్త్రీని వధించినవారికిఁ బీఠమిచ్చి గౌరవించుచుండిరని యఱచికూర్చుండెను. ఆయధిపతులాచారుదత్తునితో నయ్యా! మీకువసంతసేన స్నేహితురాలాయనియడిగిరి. అగునని యాతఁడుత్తరముఁజెప్పి నాకెవ్వనితోవివాదమనెను. నాతోనని శకారుఁడులేచి నీవువసంతసేననుజంపి రత్నభూషణములుహరించి కళేబరమును నాయుద్యానవనమందు వదిలి యేమియు నెఱుఁగనివానివలె నడుగుచున్నావా! యనెను. నీతోనైనచోనాకుఁగష్టమే యనిబ్రాహ్మణవర్తకుఁడనుచుండఁగా నధికారులు వానితోనేమి,

మామాటలకుఁబదులు సెప్పుడు. వసంతసేన యెప్పుడెవ్వరితో నెందేగినది. యనియడిగిరి. ఇంటికేపోయినది. ఆసమయమున నేను జూడలేదు గనుక వివరమునుఁజెప్పఁజాలనని చారుదత్తుఁడనియెను. శవమును మాతోఁటలోఁబాఱవైచి, యింటికేగెనని చెప్పెదవేమని శకారుఁడడిగెను. అధిపతులు మూర్ఖుఁడా! శకారా! యాలజరగుమీ. చారుదత్తుఁడట్టి పనిచేసినట్లుతోఁచదు. సకలధనధాన్య రత్నాభరణాదులర్థులకిచ్చినవాఁడు స్త్రీనిధనాపేక్షచేఁ జంపునాయనిరి. వసంతసేన తల్లిలేచి దాఁచబెట్టికొన్న సువర్ణభాండమును దొంగలెత్తుకొనిపోగా చతుస్సముద్రసారభూతమైన రత్నావళిని నిన్ననిచ్చినయాతఁడు చలిదిముద్దపాటిచేయనినగలకై నాకూఁతును జంపెనాయని యేడ్చెను.

అపుడు చందనకునిచే దెబ్బలుతిని యధికారులతోఁ జెప్పుకొనుటకైవచ్చి మహాత్ములారా! చెఱసాలనుండి దాటిన యార్యకుని వెదకుచు చారుదత్తుని బండిమీఁద వసంతసేన యేగుచున్నపుడు బండిలోఁజందనకుఁడు చూచినవెనుక నేనుజూచెదనంటిని. ఆమాటకేవాఁడునన్నుగొట్టెనని మనవిచేసికొనియెను. నీవ్యవహారమును న్యాయమముందుచూతుముగాని గుఱ్ఱము నెక్కియుద్యానవనమునకుఁబోయి యెవ్వతెయైన నందువిపన్నురాలైయుండెనేమో చూచిరమ్ము. అనివీరకు నధికారులు పంపి చారుదత్తునితో నిజముఁజెప్పుమనిరి. అంతనావిప్రుఁడు పుష్పమువికసింపగనే తుమ్మెదలుచుట్టుకొనినట్లు దరిద్రమునన్నలమగనే యనర్థములెట్లుచుట్టుకొనినవో! పువ్వునుసేఁగవంచికొయువానినిజూచి బెదరువాఁడను నేనుబువ్వుసీవవంటియామె శరీరమునంటి శిరముపట్టుకొని బాధించితినన్న మీరునమ్మెదరా యనెను. శకారుఁడధికారులారా! మీరన్యాయముఁజేయుచున్నారు. నేరముచేసినవానికింకను బీఠమునిచ్చియున్నారు. అనినఁ జారుదత్తుఁడులేచి క్రిందఁగూరుచుండి యయ్యలారాయడయుఁడనెను.

ఆసమయముననే బంగారుబండిచేయించుకొమ్మని చారుదత్తుఁకొడుకునకు వసంతసేనయిచ్చినసగను దిరిగియామెకిచ్చి యుద్యానవనమునకేలరాదయ్యెనో కనుఁగొని రమ్మని చెప్పిపంపిన చారుదత్తుని హితుఁడు మైత్రేయుఁడు రేభిలుని వలనఁ జారుదత్తుఁడధికరణమండపమున కొందలకొంధటునితో వెళ్ళినాఁడని విని ముందక్కడికే పోయి చూచి తరువాత నగనిచ్చుటకు వసంతసేనయింటికిఁ జనెదనని యక్కడకేగి విచారముతోనున్న తనహితుని వలననంతయు నెఱిఁగి యింటికేగినదని యేలచెప్పలేదని యాతని కందించెను. అట్లుచెప్పినను నాయవస్థలనుబట్టి నమ్ముటలేదని చారుదత్తుఁడనిన శకారుపైఁగోపించి మైత్రేయుఁడు నిందించుచు మీఁదిరుజీకినవాతఁడు వినుండయ్యా! నాకుఁజారుదత్తునితో వివాదముండఁగ నడుమవీఁడు నిందించుచున్నాఁడు! అనిచెప్పితాను

ను గలహమునకాయితమై యొకరి నొకరు కొట్టుకొనసాఁగిరి. అంతట మైత్రేయు చంకలోనున్న నగమూట నేలఁబడినది. అదిశకారుఁడుతీసి యిదిగో వసంతసేననగ యీ తనిచ్చియుద్దాఁచెనని చూపెను. దానితో నంపటకును జారుదత్తుఁడే దోషియని దృఢమైన ది. అధికారులు మనువాక్యమునుఁబట్టి బ్రాహ్మణునిఁజంపఁ గూడదు. దండింపనుగూడ దు. ఈ నేలనుండి దూరముగాఁదఱుమవలెనని యున్నది. చారుదత్తువిషయములో మీ సె లవేమని పాలకరాజునడుగ నాతఁడు వసంతసేనను జంపినవానిని వాఁడుదొంగిలించిన వ స్తువులు వానికంఠమునకుఁగట్టి డిండిమవాద్యముతోఁ దీసికొనిపోయి కొఱఁతవేయుఁ డని యాజ్ఞ యిచ్చెను. ఆమాటకు వసంతసేనతల్లి నాకూఁతురు మృతినొందినది మరలరా దుగదా! దానికైయీతన్ని నేలచంపెదరు వలదని వారిం బతిమాలఁదొడఁగెను. శకా రుఁడుమిగుల నానందమున నోలలాడుచుండెను. చారుదత్తుఁడు పాలకరాజుగారిట్టి య న్యాయముఁజేయించి దుర్దశబొందుదురని విచారించి తనతోపాటు చావనున్న మైత్రే యుఁవారించి తనభార్యనుఁ గుమారునిఁదాను గొఱఁతవేయఁబడక మున్నుచూడవలెన ని మైత్రేయునితోఁజెప్పి వారిం దేఁబంపెను.

అంతట నిరువురుచండాలురువచ్చి చారుదత్తునిఁ దీసికొనిపోవుచుండఁగాదారి లో వానయు నుఱుములులేకయే పిడుగులునాలెను. అవిదుశ్శకునములని వారు తెలిసి కొనియు వాఁడుదానికిఁ జంపెను. వీఁనిశిక్షింపవలయును. అనుకేకలు వేయుచు సంప ఱను విచారింపుచుఁ జూడవచ్చినఁ దొలఁగుండు తొలఁగుండు, లోకులులెన్నడునక్షత్ర ములు రాలుటయు నావులీనుటయును మహాపురుషుని జంపుటయుఁ జూడఁగూడదం చుఁగొంతదూరమువచ్చి యక్కడ వీఁడువినయదత్తు పుత్రుఁడు చారుదత్తుఁడు ధనాపే క్షనుజేసి వసంతసేనను బాహుపాశబలాత్కారమునఁ జంపినట్లొప్పుకొన్నందునఁ బా లక మహారాజుగారితసంగొఱ్ఱున వేసితిమా ఇదిచూచినవారెవ్వరు నట్టిది చేయఁగ ని యానతిచ్చిరి. అందులకై దక్షిణదిక్కునున్న శ్మశానమునకుంగొంపోవుచున్నాముని చాటించిరి. చారుదత్తుఁడు వసంతసేన మరణమునకుఁ దనకష్టమునకు విచారించి య య్యో! నన్నుజూచియు నామిత్రులు బట్టలు ముఖమునకడ్డులుంచుకొంచు నెట్లుపోవు చున్నారో యనినగచి పాలకరాజునలెనే చండాలురైనను వీండ్రుజ్ఞానహీనులు నపరీ క్షకులునుగారు. కాఁబట్టి పరలోకార్థము నాకొడుకుముఖమును జూపింపుడని యడిగెను. అట్లయడిగినఁ జండాలురందుకు సమ్మతించి మైత్రేయుఁడువెంటఁ బెట్టుకొనివచ్చిన రో హసేనుం ధూతాంబనుఁ జూచిమట్టునుఁ గూడిన జనులను దొలఁగించి కుమారునెదుటి కిఁదీసికొనివచ్చిరి తండ్రియుఁ గొడుకు నొకరినొకరు కౌఁగిలించుకొనిరి. చారుద

త్తుఁడు తనతనయునితో నాయనా! నాకుఁబరలోకమందు దప్పికొనకుండఁ జేయుము. ముత్తెములఁగూర్పలేదు, బంగారుఁజేర్పలేదు, మణులు చెక్కలేదుగాని పితరులను దేవతలనుగూడ బ్రతికించు నిధి బ్రాహ్మణులకు వెలలేనిదగుసుమి! నీవు పుచ్చుకొమ్మని తనజందెమును దీసియిచ్చెను. అపుడు చండాలుఁడొకఁడు రారాయని చారుదత్తుని గద్దించి నడిపింపఁదొడఁగెను. రెండవవాఁడోరీ చారుదత్తుని గౌరవమునఁబిలువుము, రాహువుచేతఁబట్టుపడినను జంద్రుఁడు జనులకు పూజనీయుఁడేకదా! యనెను. రోహసేన కుమారుఁడు తలార్లతో మానాయన నెక్కడికిఁ గొంపోవుచున్నారు? అనియడుగుచు నేడ్చిన నాయనా! కొఱఁతయొద్దకేగుచున్నానని తండ్రిబదులు చెప్పెను. మాతండ్రి నేల చంపుచున్నారు. నన్ను జంపుడు. అనియఱచిన నావెట్టివాండ్రబ్బాయీ! ప్రభువుగారి సెలవుదాఁటుటకువీలులేదు. అని మైత్రేయుఁడు మొదలైనవారిమాటలకు నిలువక కొనిపోవుచు రెండుమూఁడుసారులు పైమాటలనేచాఁటిరి. దానినాసమీపముననే మేడమీఁదఁగట్టివేయఁబడిన స్థావరకుఁడు విని నారాయణ! చారుదత్తుఁడు వసంతసేనను జంపలేదు. నేనుగూటిబండిలోఁ బ్రమాదమునఁ గూరుచున్నదానిని శకారునియొద్దకుఁదెచ్చితి. అపుడాతఁడామె తన్నొడఁబడని కతమున బాహుపాశబలాత్కారమున జంపెనని కేకవైచి నామాటలెవ్వరికి నేను మేడమీఁద నుండుటవలన వినఁబడలేదు. సద్బ్రాహ్మణుఁడు, కల్పవృక్షమువంటివాఁడు మృతినొందుచున్నాఁడు. నేనుజచ్చినను లోటులేదు. వానిబ్రదికించితి నానాకు మోక్షము చేతిలోనున్నది. కాఁబట్టి ప్రాణములకాశింపక నెమ్మదిగా దానిమీఁదనుండి, దానిమీఁదనుండి యీకట్లతోనె ప్రాకిక్రిందికుఱికెదను. అనిబహుశ్రమపడియుఱికెను. గట్టిదెబ్బలుతగులలేదు. కట్లు తెగినవి. లేచియాజనసమ్మర్దములోనికిఁబరువెత్తిపోయి నాకు దారియిండులోనికిఁబోనిండు. అనిగట్టిగా నఱచుచు జరిగినసంగతి వారలతోఁజెప్పెను. అపుడు చారుదత్తుఁడాహా వీఁడెవ్వఁడు? ఎండిపోవుచేనుమీఁద ద్రోణమేఘముదిగినట్లు వచ్చినాఁడు. చావునకుజడియను. నాకీర్తితగ్గిపోవుచున్నదనియు; దురాత్ముఁడైన శకారుఁడు నిందించెనియు వగచెను. చాండాలురిద్దఱును స్థావరకునితో నీవునిజమాడితివనిరి. ప్రాణములుపోవుననియైనను జడియక కత్తిగోలుకులచేఁగట్టఁబడియును మేడమీఁదినుండియుఱికి యవిత్రెంచుకొనివచ్చినవాఁడనేలయబద్ధమాడెదనని యాతఁడుబదులుచెప్పెను. శకారుఁడేమో పెద్దధ్వని వినఁబడుచున్నదని వినికట్టియుంచిన స్థావరకుఁడు కానఁబడనందున నడలుచు వీథిలోనికివచ్చి చారుదత్తుని విషయమని తెలిసి శత్రుమరణముఁజూచిసంతసమున నచటికేగి యోకీ కుమారులారా! కుమా

రుసతోఁ గూడ వానిని జంపుమని చెప్పఁడు స్థావరకుని జూచి రారా నాయనా యింటికిఁ బోవుదమని బుజ్జగించెను. చీపొమ్ము, వసంతసేనను జంపి యీకల్పకసమానుఁడైన చారుదత్తునిపైఁ బెట్టితివా యని స్థావరక చేటుఁడు నిందించెను. నేనుజంపలేదు. సాక్షులెవ్వరని యాతఁడు చెప్పుచుండ సంస్థానుఁడప్పుడు నీవే చంపితివని యేడ్చి యీచేటుఁడే సాక్ష్యమిచ్చెనిరి. అందునకాతఁడు భయపడి మాటుపడిచికొని వీఁడువాయింట దొంగతనముచేసినందునఁ బన్నికట్టిపడవైచితిని. ఆకారణమున నిట్లనుచున్నాఁడు. అంతియెకాని వీనిమాటలు నిజమని నమ్మకుడు. అనిపైకి స్థావరకునిపై నింపమోపి చాటున నొక బంగారునగ నిచ్చి యూరకుండుమనెను. ఆవిప్రునికొరకు వాఁడంపటితో నయ్యా కనుఁగొనుండు నాకులంచమిచ్చి నోరుమూసికొనుమనుచున్నాఁడనెను. దానికా రాజాగారి శాలకుఁడది చూడుండియూరకగను దొంగిలించినందునకే నేనుగొట్టితిని. ఆనతప్పలో నఁబోచ్చెను. అనిసేనకుఁడు దైవమా నాసేవకావృత్తిననుసరించి యెవ్వరును నమ్మకున్నారు కాంబోలు నేననిజము నేచెప్పితినననెను. రాష్ట్రసామ్యులతుఁ డపుడులోంపటగానింకను జారుదత్తునిఁ జంపరేమి? యిదిగో కుమారుఁడుఁ గూడ నిక్కడ నేయున్నాఁడు వీనిస్థలము నొలిగించుచున్నాఁడనెను. చారుదత్తుఁడు కుమారునితో నాయనా వీనికి నీమూలముకూడఁగానుగుట్టుమున్నది. వీనియమ్మతోఁ గూడ నింటికిఁ బొమ్మనిచెప్పెను. చండాలులారనింతటఁ వధ్యస్థానముకడకుఁ గొనిపోయి చారుదత్తునిఁ జంపువంతునీది నీవియని పందెములాడుకొని నిశ్చయించుకొనలేక చీటులువ్రాసి చూచుకొని యనేకములను లెక్కలువేసికొని వారిలోనొకఁడను వీరకుని వంతని నిర్ణయముచేసికొనిరి. వీరకుఁడు నాయనా! నీవు రాజాజ్ఞనుబట్టి యెవరికైన వధింపఁ బోవునప్పుడు త్వరగా నాతనిఁ జంపక కొంతసేపుగడిపుటలాపముచేయుము. అని మాతండ్రి మృతినొందు నపుడుచెప్పెను. ఏలయన:— ఎవరైనసాధులు ధనమిచ్చినారని విడిపింతురు. ప్రభువునకుఁ గుమారుఁడు కలిగెనా సంతోషముచేఁ జెరలోనివారిని విడిపించి వధింపఁబోవువారిని మాన్పుదురు. ఏను గుఱ్ఱమైనా త్రెంచుకొనిపోవుచుండెనా యీసమయమునను నేకులనువిడుతురు. లేదా రాజులేమారుటవలన నొకప్పుడు వధ్యులందఱును విడుదలనొందుదురనియుఁట. కావునట్టి కొంతసేపుతాళెదను. అనియూరకుండి యంతఁ జంపఁబోచ్చి చారుదత్తా! రాజానుమతినిబట్టి మేమిది నొంటింపఁజేయుచున్నాము. కానీవు తలఁచికొనవలసిన వారినెల్లరఁ దలపోసి కొనుమని చెప్పెను. చారుదత్తుఁడు లేనభాగ్యవిహీనతయు వసంతసేనసంగతియుఁ దలపోసి యీ నేనెందునిలుతునని వారుచూపిన కొరత్తెక్కుచుండెను. అప్పుడారాజులారస్త్రీలు నయ్యా! ఆకసముకంటను నూర్యచంద్రులకే గ్రహాదోషములు గలుగుచుండఁగా మానవజాతికష్టములుగలుగుట కబ్బురమా! కొందఱు

దుచుండును. కాఁబట్టి నీవుధైర్యముఁ దెచ్చుకొమ్ము. అనిచెప్పెను. చారుదత్తుఁడది యా
లకించి వసంతసేనా ప్రియురాలా! యనుచుఁ గీర్తనశించుటకు వలె మరణమునకు నే
ను వెఱవనని చెప్పెను.

శకారుఁడు వసంతసేనను గొంతునులిమి యాకుఁబోల్లులో మాటుపఱిచి సన్న్యాసి
వచ్చుచున్నాఁడని భయపడి పరువెత్తి మొండిగోడ మాటున వెనుక మనభిక్షువంటన శా
క్యశ్రమణకుఁడు తనగుడ్డలునుకుకొని వచ్చుచు నొకచోట నీచెట్టు కొమ్మలకివి యా
ఱఁగట్టితినా క్రోఁతులు చించును. క్రిందఁబఱచితినా దుమ్ముపడును. ఈయెండాకుల
గుట్టమీఁదఁబఱచెదనని యెండనైచి నన్ను బరిపాలిచ్చి జూదగాండ్రనుండి తప్పించి
నది కొలఁదిగా వసంతసేనకేమి ప్రత్యుపకారము సేయుదునని యున్నాను. నేఁటికిని స
మకూడలేదనుకొనుచుఁ గూర్చుండి నాకొంతసేపై గాలిచేతనొకచోటికిఁ బోగుపడిన
యీ యాకులగుట్టమీఁద బట్టలెండవేసితిని. ఎండునంతవఱకు ధర్మవాక్య పారాయణ
ముచేసి కొందునని ప్రారంభించెను. అంతలో నాయాకులగుట్టలోఁ జప్పుడు వినఁబడి
తానుపడిబట్టలందుపై నూచిరంగున నెండాకుపట్లు కదలినని యూహించి మసలఁబఱిం
చుచుండ నొక్క ప్రక్కనుండి యొకస్త్రీహస్తము నాటిలోనుండి పైటికివచ్చినది. దా
నినా సన్న్యాసి చూచి వెనుక నీచేయి యెందో చూచియున్నాను. అనియాచొక్కాకులు
తొలఁగించినదానిలోనున్నది వసంతసేనయే! దప్పిగొనినట్లామె యభినయించినందున బా
విరొయ్యకుఁ బోవుట మిక్కిలి దూరమని శాక్యశ్రమణకుఁడు తనపడిబట్టలనే పిండినో
టిలోఁ బోసి దాహమునిచ్చెను. వసంతసేన కొంతసేపునకుఁ దెలిసిమూర్ఛదేఱ నవబట్ట
తో నామెకు విసరి యానవాలు పట్టలేకున్న యామెకుఁ దనసంగతి జ్ఞాపకముచేసెను.
వసంతసేన నావేశ్యభావముననుఁ బగనయియే జరిగినది. కానిమ్ము తినొంపనైతినని విచా
రింపఁజొచ్చెను. తాను సన్న్యాసియగుటచే నాతఁడు స్త్రీలను దాఁకఁగూడదు గనుక స
మీపమునున్న యొకతీఁగనువంచి యామెచేతికందియిచ్చెను. ఆతీఁగనుబట్టుకొని యా
మెలేచినది. తరువాత నామె నాతఁడింటికి దిగవిడువఁబంపుచు దమ్మని నెమ్మదిగా నడి
పించి తీసికొనివచ్చుచుండ నన్ను రాజమార్గమునఁ జారుదత్తుని గృహమునకుఁ గొనిపొ
మ్మని వసంతసేనయన రాదారిలోనికివచ్చి యెదుట గుమిగూడియున్న జనులకలకల
మువిని సన్న్యాసి యోవసంతసేనా! నిన్ను జారుదత్తుఁడు చంపినాఁడని నేరమాతనిపై
మోపి చంపఁజూచుచున్నట్లున్నదియన్న నయ్యో దౌర్భాగ్యురాలనగు నానిమిత్తమునఁ
జారుదత్తుని జంపఁ జూచుచున్నారా! అతనికెంతకష్టము వచ్చినది! వేగముగఁ బరుగె
త్తుము పరువెత్తుమని యామె యాభిక్షునితోఁ జరణములు తడఁబడ నక్కడకుఁ బో
వుచుండెను.

విటకుఁడు చారుదత్తుని నిలుపఁబెట్టి కత్తితో నఱుకఁబోఁగాఁ జేతిలోని కత్తి నేలఁబ

డినది. దాసిపోరనాఁడు చారుదత్తునికిఁ జావు లేదని నిశ్చయించుకొనియును రాజాజ్ఞనె ఱవేర్చుటకుఁ బ్రయత్నించుచుండఁగా భిక్షుకుఁడును వసంతసేనయును వచ్చి చంపకుఁడు చంపకుఁడు మాకారణముననే యింతటికష్టపాటీయనకువచ్చినది. అని యెలుఁగెత్తి యార్చిరి. అప్పుడుఁ జండాలురు సంతసించి బ్రాహ్మణుని జంపలేదని సంతోషపడి యజ్ఞశాలయందున్న రాజుగారితో నీసంగతి మనవిచేయుదమని నడువసాగిన శకారుఁడు భయపడి వసంతసేన జీవించి యున్నదని పరువెత్తఁ జొచ్చెను. అప్పుడా తలారులు రాజెవరు నేరము చేసిరో వానిని జంపుమనియెను గనుక శకారునే చంపుదమని పట్టుకొనఁబోయిరి.

చారుదత్తుఁడు నన్నుఁ గత్తిదూసి గొంతుకోయవలెనని యుండఁగా నెండినచేనుపైఁ బంటవాన పడినట్లు వధకంతరాయము గలిగించుటకు స్వర్గమునుండి దిగివచ్చిన దేవతయే కావలెననీమె కాకున్న వసంతసేన మృతినొందినదిగదా యెట్లిచ్చటికి రాఁగలదని సంశయించుచుండ నేనే పాపాత్మురాలనైన వసంతసేనను. అనినఁ గొంతెలుఁగున గాదని తెలిసికొని కన్నులనీరు గారుచేద్చుచు వక్షఃస్థలమందంబడియుఁ బడియచ్చి నాచావును తప్పించినది వసంతసేనయేయని చూచి ప్రియా సమాగమపు విలువ దెలుపలేను, చెలీ! నేనిప్పుడు కట్టుకొనిన యెఱ్ఱబట్టలో నీచాటింపు వాక్యములతోఁ బెండ్లికొడుకువలెనుంటిని. నీకీగూనత్తునకుఁ గారణమేమనిన వృత్తాంతమంతయు నామె తెలిపినది. ఈసన్యాసి యెవ్వరని చారుదత్తుఁడడిగిన సంవాహకునివృత్తాంతమును దెల్లముగాఁ జెప్పుచుండఁగా శర్విలకుఁడు సస్యగ్రమును బ్రోసికొనుచు నచ్చటికివచ్చి చారుదత్తా! మీయింటికిఁ గన్న ముద్రిశ్వ సువర్ణభాండమును దొంగిలించినవాఁడను. శర్విలుఁడను. నేఁడు దుర్మార్గుఁడగు పాలకరాజును నీప్రవహణమును నాటిబండిలోఁ గాలినొలుసులతో వచ్చినవలనఁ దనస్నేహితులను బంధవ్రులుఁ జేసిన యార్యకుఁడు యజ్ఞశాలయందుఁ గంపము జేగనచ్ఛేకినాఁడు. అని చెప్పెను సిద్ధవాక్యమువలన నన్యాయముగా జెయిలోనుంచఁబడిన నుదగోపజాలుఁడేనా యని చారుదత్తుఁడడిగి మిక్కిలి సంతసించెను.

శర్విలకుఁడు మీస్నేహితుఁడైన యార్యకుఁడు తననుజ్జయినీరాష్ట్రమునకుఁ బ్రభుత్వము వచ్చిన వెంటనే మీకు వేణాతటమందలి కుశావతియందు రాజ్యము ధారాపత్తముచేసి యిదియంతయు మీగుణోపార్జితమగు రాజ్యమని చెప్పెనని చెప్పి శకారునిఁ బట్టితెచ్చుట కాజ్ఞయిచ్చి శర్విలకుని మాటలోన వెక్కులుగట్టి చారుదత్తునెదుటకిఁ దెచ్చి తలారులు పెట్టి పీడింపుటకు సిద్ధమైరి. శకారుఁడెటుఁ జూచినను దన్నురక్షించువారు లేనందునఁ జారుదత్తునే శరణముఁగోరెను. చారుదత్తుని మెడలో వధ్యమాల వసంతసేన తీసి శకారుని మెడలోన వేసినది. అంతలు నీదుర్మార్గునిఁ జంపుదమనియు లోకములోనుంచినను తప్పనియు నెలుఁగెత్తి చెప్పిరి. శర్విలకుఁడు మొదలైనవారు మీరానతియిచ్చిన పీడింపఁబడివాఁడ్రయ్యెడి. సేనాపతి చెప్పిన [illegible] చారుదత్తుఁడు

డిగి వారింపఁబడినట్టె యున్న నట్లయిన శరణుఁజొచ్చినాఁడు గనుక నాయనను శూలినిఁబెట్టి యీతనిని విడువుండనెను. అప్పుడుశాకారుఁడును దలఁచుకొననిరీతిగా ప్రాణదానమునకు సంతోషపడి వారలకు మ్రొక్కి శకారుఁడు వారలచే విడువఁబడి పోయెను.

చారుదత్తుఁడు చచ్చెనని నిశ్చయించి ధూతాంబ పయ్యెదకొంగుపట్టి యేడ్చుచున్న రోహసేనుని విడిపించుకొని మండుచున్న జ్వాలజ్వాలలోఁబడ సిద్ధమయిన నీభర్త బ్రతికి యున్నాఁడని యెవ్వరుచెప్పినను వినుటమాని పిల్లవాఁడు విడువకున్న వానిని నోదార్చుచు నగ్నికుండమునఁ బడనున్నదని చందనకుఁడు వచ్చి శర్విలకునితోఁ దొందరగాఁజెప్పెను. వెంటనే శర్విలకుఁడు చారుదత్తునితో వసంతసేనతో నీసంగతిచెప్పియువ్వారిఁ దీసికొని పోవుచుండెను.

అచట ధూతాంబ కుమారా! నన్నుఁబోనిమ్ము. మీనాయనగారు వృగినొందిరిను నమంగళవాక్యము నేనువినఁజాలనుగనుక నాకడ్డురావలదు. అనిచెప్పుచుండ నేనునీవులేనియెడల బ్రదుకఁజాలను. అనియేడువసాగెను. మైత్రేయుఁడు బ్రాహ్మణస్త్రీలు జేలుగా నిట్లు చితినెక్కరాదు పాపమనిచెప్పుచుండఁ జెనిమిటి మరణముకంటె నిరైపాపముగాదనిచెప్పి యగ్గిలోఁబడబోవుచు దపనికాపిల్లవానినిఁ బట్టుకొమ్మనెను. దనాక నీకిట్టిపనివలదమ్మా యనినుందలించుటను విడక మైత్రేయుఁడుగారూ! మీరా రోహసేనునిఁ బట్టుకొనుండని చెప్పెను.

ఆంతటఁ జారుదత్తుఁడు వచ్చుచు నామాటలువినినందున నేనేయీపిల్లవానినిఁబట్టుకొందునని వచ్చి రోహసేనునెత్తుకొనెను. ధూతాంబ యూర్చ్ఛపడి ప్రాణనాథుఁడు బ్రదికివచ్చినాఁడని సంతోషించి నగ్గిఱకువచ్చెను. ఒకరి నొకరు కౌఁగిలించుకొనిరి. శర్విలకుఁడు పరమానందమున నోలలాడెను. వసంతసేన ధూతాంబ బ్రతికియుండుటచేనాప్రాణములు నిలిచినవని సంతసించెను.

చారుదత్తుఁడు భిక్షునిఁగని ప్రియుఁడని యడిగిన నాఁకిదియే ప్రియమని యూరకుండెను. స్థావరకుఁడు శకారుఁడే యీపనిచేసినవాని మేడమీఁదనుండి ప్రాణభయమునను లక్ష్యముచేయక వచ్చిచెప్పెను గావున వానికి దాస్యముతొలఁగించెను. చందనకునికిఁ బృథ్వీదండపాలకత్వమిచ్చెను. శకారునికి మున్నున్న పన్నులన్నియునుంచెను. శర్విలకాదులు శకారుని బంపుటయే మంచిదనిరి కాని చారుదత్తుఁడు శరణాగతుని జంపవలెను. నగరము ఋష్యమైనది. దాయలను ద్వేషింపఁ జెకలించితిని. శత్రుని దేశదానమునిచ్చెను. మునుపటికన్న నెక్కువ యైశ్వర్యమువచ్చినది. భార్యయు వసంతసేనయు జీవించిరి. ఇంతకన్న నాకుఁ బ్రియములేదు. అనిచారుదత్తుఁడుగారుసంతసించిరి. మహోత్సవముగనందఱును సంతసమున యింటికిఁబోయిరి. విశేషానందములో నార్యకమహారాజు పాలనముచే నుజ్జయినీ లోకము సుఖమునొందుచుండెను.

౨ ముద్రారాక్షసము.

పూర్వకాలమునందు మందాకినీతీరమునఁ బాటలీపుత్ర మను పురముండెను. అది బహుజాతిసమ్మిళితము నశోకోపవనము నగుటను భూమికిఁ దిలకాయమానమగుటను గుసుమపురమనియు దానికొక పేరుగూడఁ గలదు. ఆనగరము నందుఁ డనుమాఱుపేరు కల సర్వార్థసిద్ధియను రాజు పాలించుచుండెను. ఆతనికిబుద్ధిశాలియగు రాక్షసుఁ డనుమంత్రి కలఁడు. ఆరాజు సునంద యను రాజకన్యను మురయను శూద్రపుత్రిని బెండ్లియాడి సంతానములేక వగచుచుండఁ గొంతకాలమునకు బ్రాహ్మణశ్రేష్ఠుఁ డొకండు రాజసన్నిధికివచ్చెను. రాజాతని కెదురుగా వెళ్లి తీసికొనివచ్చి పీఠముపైఁ గూర్చుండఁబెట్టి పాదములు కడిగి యాపాదోదకముఁ దనభార్యల శిరములపైఁ జల్లెను. మురపైఁ బడిన నొకబిందువయే స్థానము బహుశక్తిశ్రేష్ఠలతో ధరియించెను. అంతుల కాలక్రమమును ప్రసవించెను. రాజపుత్రి యతిమానిని యగుటఁ బలవిధముఁ జనికిఁ తొమ్మిదిమంది పుత్రులను దౌర్భాగ్యభావముతోఁ గాల్చెను. బ్రాహ్మణుఁడు తనయభీష్టమును వెడసి యెంచటో నింబోయెను.

శీఘ్రకాలమున మురగర్భముఫలించి సర్వలక్షణయుతుఁ డగు నొక్కకొమారుఁ గాంచెను. ఆతనికిం జంద్రగుప్తుఁడను నామకరణముచేసి క్రియక్రమముగ వేదములు ప్రౌఢ కళావిద్యలన్నియు నేర్పించెను. తల్లిపేరుమీఁదుగ లోకులతని నాసంపక పెద్ద యగుచు వాఁడును పెరుఁగుచుండె సునంద గర్భవతియై పదియవమాసమున నొకమాంసపిండమును గనియె. రాజందులకు వ్యసనపడుచుండ నాకారవాణి నీవు విచారింపకుము, తొమ్మం డ్రుపుత్రులు జీవించియుందు గలరని చెప్పెను. అపుడు బుద్ధిశాలి యగు రాక్షసుఁడు గాంధారికవలె తలంపునకుఁ దా నా మాంసపిండమును తొమ్మిదిభాగములు చేసి వాని ఘటించి తైలద్రోణముల రక్షింపఁ గొన్నినాళ్లకుఁ దొమ్మండ్రుపుత్రులైరి. వారికి నవ నందులని నామకరణముచేసి లాలించి పెంచి సకలవిద్యాపరిపూర్ణులంజేసి ప్రాప్తయౌవనులైనపుత్రులఁ బిలిచి మంత్రులతో వీరిలోఁ బెద్దవాఁ డెవ్వఁడు? ఎవ్వనికి రాజ్యభారము నప్పగింపవలె? ననియడిగిన నమాత్యులు నిశ్చితకార్యులతోఁ జెప్పి వారిని రాజుగా వించి మౌర్యుని సేనాధిపతినిగా నొనర్చవలెనని. ఇదివిని మౌర్యుఁడు పెద్దవాఁడను నే నుండఁగ నన్ను సింహాసనమునకుం గావని యొక్క సాటైన నీయొక సేనాపతిత్వమిడు చుమన్నారు. నాకాదరాభావముతోఁ బనిలేదు. రాజులో నేమి, మంత్రులతో నేమి, మనసులతో నింటిలోనే ... [illegible] ...

తోఁ రాజా! తొమ్మండ్రలో నొకని రాజుఁజేసి తక్కినవారిని నాని క్రిందివారినిగాఁ గావింపుము. లేదా భూమిఁ దొమ్మిదిపాళ్ళుచేసి వాహన[illegible]కములను సరిగఁ బంచియి య్యుని చెప్ప నిదియంతయు రాక్షసుఁడు విని పీఁడు రాజపుత్రులకు హితునివలె [illegible] ప్రేమమును గలిగించుచున్నాఁడు. కనుక నే[illegible] నని రాక్షసులతో నీపుత్ర పురమువంటివే మఱియొనిమిది పురములు కట్టించి ధనాగారములు గజతురగాదికములు సమభాగములుచేసి శలాకాపరీక్ష (లాటరీ, లేక చీట్లువేయుట) చేఁ దేలినవానికి రాజ్యమిచ్చెద ననెను. మహామ్యుఁడు నందనవనముతో సమానమగు నుద్యానవనము పుష్పవ్రక్షా ములు నున్నది. నీవు పురముల నెన్నింటి నిర్మించినను యిప్పటి వంటి దానిని నిర్మింపలేవనిఁ [illegible]మానుఁడును, పెక్కుమాటలేల, యీపురము నీయుద్యానమును నాకునచ్చి నేరాజ్యము గోరనుగాని లేకున్న వనమునకుఁ బోవుదునని చెప్పెను. అప్పుడు మహామ్యుఁ డు వీరందఱిని సమానులనుగాఁ జేసి ప్రభువులనుగాఁ దొమ్మండ్ర నభిషేకింపుమని రాజుతో మనవిచేసె నాతఁ డిది సరిపడదని ప్రతిసంవత్సరము నొక్కొక్కని సింహాసన మెక్కింతు ననిన మంత్రులు మొదల నేపుత్రు నెక్కింతుమనిరి. పుత్రులు నేనా నేనా ముందు సింహాసనము నెక్కెదననిరి. అందులకై చీట్లువేసి దానిబలన దేలినవానికి మొదట ప్రభుత్వమిచ్చి [illegible] మిగిలిన యొకనుండైనను [illegible] చీట్లువేసి యందుఁ దేలినవాని కాయేఁట రాజ్యమిచ్చి యట్లే తొమ్మిది సంవత్సరములను తొ మ్మండ్రకుఁ బాలకులనొనర్చి మహామ్యుని నాయకత్వమును సేనాధిపతింగా నొనరించి వారివారి నాయకత్వములకు [illegible] రాక్షసుఁడు మొదలైన కొందఱను [illegible] [illegible] ముగనే యుండెను.

[illegible]

[illegible] భాగ్యము [illegible] నున్న [illegible] ఎందాదికొక్కఁ డు [illegible] సేనాధిపతిగా నుండుమాత్య[illegible] [illegible] గుణవంతులనియు [illegible] రాజ్యము [illegible] మంత్రులు [illegible] రాజ్యమందె [illegible] [illegible] [illegible]

గా అంగ రాజులు మంత్రులతోఁడను సహాయకుఁడైన పర్వతునితోఁ గూడి యుద్ధమునకుం చువాడుకి కలరు. ఇట్లుండ మంత్రులయాలోచనమున నొకసేవకుఁడు పరుగెత్తి వచ్చి భద్రభటుఁడను సేనాధిపతియొద్దకుఁ బోయి ప్రభువుగారు మంత్రియుక్తముగ మంత్రాలోచనామండపసులోనున్నారు, వేగముగ మిమ్ముఁ దోడి తెమ్మని నన్నంపిరని చెప్పెను. ఆతఁ డని జమేయను మాటలతోఁ బుత్రుల వెంటనిడుకొని భూబిలమున నాతఁడు ప్రవేశించెను. ఆ చ్చోటంతయు కామకోనియున్న రాజసేవకులు బిలముఖమున కావలికాచి యుండకుఁబో యిరి. బిలములోనివా రెంత వెదకినను రాజులుగాని మంత్రులుగాని యందుఁ గానఁబడ రైరి. నర్తించఁబోవువారు పూర్వమా ప్రకారము పెట్టుభోజనపదార్థములతోఁడి పా త్రములును దీపములును గలవు. అది దుర్మార్గులును మోసపుడోఁబ్బభటులునైన రాజకు మారులు చేసినపని యనియెంచి కాలనాశమునకు విగమము వలయుఁడు, మనయందుకు సమ పంపినయట్టి దుర్గమను సంపాదించినది, కాని కొంచెము మాకు బాధించుచున్నది, యింతయు నిప్పుడీయున్నయన్నము తిని వెనుకఁ దిండిలేక చచ్చుటకంటె మనకై చెఱయొక్క గృహ మును దీపముగా నూటయొక్కటిఁ బెట్టియున్నారు గదా! మనలో నొకఁడు ప్రతి దినము నొక పాత్రములోని భోజనము నొకప్రమిదలోని దీపముతోఁ గాచుకొనుచుండ నెప్పుడుగాని వెలువడుటకు నుపాయము కల్గినాఁ బ్రతుల నిగ్రహింపవచ్చునని తోఁ చి యిన్నపని సలిపించిరి. బాణముఖ్యుడై కడుముఖమునెల్లను నూరుకుండఁగఁ జేయువాఁడను చంద్రగుప్తుఁడు విశాఖతో నేనట్టి ప్రతిక్రియచేయుట కుపాయమునొకటి నేనే ప్ర యత్నించి చూచెదనని నిశ్చయించెను. తెల్లని రాత్రులు నుపవాసములు చేసి నందనీ యు పుత్రులు మతియు చంద్రగుప్తుని రాఁబోవునట్టి లోలోనఁ గుశ్చలము నేమియులేక యుండిరి.

మూఁడు మాసము లట్లు గడచిన పిమ్మట వంగదేశపురాజు కొల్లి యుండఁగ వాఁ నుల్లో నొక సింహమును బెట్టి బుద్ధిమంతుఁడెవ్వఁడు భేదింపకుండ సింహమును వెలుపలి కుఁదీయఁ గలుగు నని పత్రమిచ్చి " అఘిత్వా పంజరం సింహో భ్రాన్యతాం పంజరాన్ని హి " యనుమాటవ్రాసి దేశదేశములవెంటఁ గొంతమంది మనుజులనిచ్చి పంపించెను. ఏ దేశమున నెవ్వరుఁ దీయలేకపోయిరి. తుదకు నందపుత్రులయొద్దకుఁ జేరఁబడి యె వ్వరు దానిఁ గనిపెట్టలేకపోవుటఁ జూచి మాత్యకమునకు మంత్రివిచారము పు డుపుచ్చి చాణక్యుని మూలమున మాయుఁడు చంద్రగుప్తుఁడిప్పుడుండెనా దీనికిటువంటి కనిపెట్టును వాఁడని చెప్పితూచ్చిండెను. అదివిని దానిం బరీక్షించుటయందైన సంతోషము తో భూబిలమున నొక చెఱఁబడియున్నాఁడేమో వానిమూఁడవ రాజపుత్రులు బయటను లఁ బంపిరి. వాఁడు సుదంరమున్నాడని తెచ్చి లోనికిఁ బోయి చూడఁ జంద్రగుప్తుఁడు

మాత్రమె జీవించియుండెఁ జక్కినవారెల్ల మృతులైరి. ఈతఁడు బ్రదికియున్నను శక్తిలేక ప్రాణావశిష్టుఁడై యుండెను. రాజపరివార మాతనిం జూచి బైటికి రమ్మని పిలిచిరి. తనయూహ రావలయుననియే యైనను రానిచ్ఛలేనివానివలె నటించుచు నింతయు నావారు మృతులైరి, పాపాత్ముఁడనైన నాజీవనము లింకను నన్నువిడువవు, మీరు నాయుసురులు గొనుండు నన్ను జంపుఁడని యేడువసాగిన నచటకు నృపాలురేవచ్చి యోదార్చి రానమువానిని గార్యగౌరవముచే సిగ్గుమాలి పోయినవారికై వగచిన నేమిలాభము, మేము మీతండ్రులము కామా! నీకు భయములేదని బతిమాలి తీసికొనిపోయి తండ్రి యాస్తియంతయు నాతని కిచ్చి సేవ దేర్చి యొకనాఁడు సింహమున్న పంజరముం గనఁబఱచిరి. ఆచంద్రగుప్తుఁడు శిల్పశాస్త్రము బాగుగ నెఱిఁగినవాఁడగుటను నర్థశాస్త్రము తెలిసినవాఁ డగుటవలనను జక్కఁగఁ బరిశీలించి యింతజంతువును బోనులోనుండి వీరు చెప్పినట్లు బద్దలుగొట్టకుండఁ దీయుటకు వీలుపడదు. కనుక ద్రావ్యతాం అనఁగాఁ గరఁగించుట యనునర్థ మిక్కడ ననువుపడదు. తోఁకయాడించుచు నోరుతెఱచుచుఁ బంజరములో సింగము తిరుగుచున్నను గల్పితమైన కానచ్చును. ద్రావ్యతా మనుమాటకు ప్రవేశపఁ జేయుట యనునర్థము పొసఁగించి చూతమని యినుపకమ్మికాల్చి మృగరాజున కంటించిన నది మైనమగుట స్పష్టమైనది. అపుడు పంజరము వేఁగఁ గట్టించి క్రింద మంటఁబెట్టించిన నంతయుఁ గరఁగి వెలుపటికిఁ బంజరము బద్దలుకాకుండ వచ్చెను. అందఱు నచ్చెరువడిరి. సింగంపుబోను దెచ్చినవా రాతనిం బొగడుచుఁ దమ దేశమునకుఁ బోయిరి. వైరి శేషించినందులకు నందులు చింతించి చంద్రగుప్తునిచేత నాతని తండ్రికి నన్నలకుఁ బరలోకక్రియ లొనర్పించి యాతనికే యుద్యోగమిచ్చిన నద్దానివలన రాజ్యమునకు హానిగలిగించును, బ్రాహ్మణభోజనములు పెట్టించుటలో నియమించితిమా రాజ్యభంగమునకుఁ దగినవిషయము లాతనికి సంబంధించియుండవు. భోజనమునకువచ్చి యాపూట భుజించిపోవు బ్రాహ్మణులేమి రాజద్రోహము చేయు నీతనికిఁ దోడుపడుదురని యోజించి యాపనిలో నియమించిరి. తండ్రియు నన్నలుఁ జచ్చుటచే వైరము మనసులో రాఁజుచున్నందునఁ జంద్రగుప్తుఁడు తనకట్లు నందకుమారులను వంచించుటకు వీలగునా యని వగచుచుండెను.

ఒకనాఁ డాపురసమీపమున నొక తేజస్వి, సకలశాస్త్రపారంగతుఁడు నీతికోవిదుఁ డగు చాణక్యుఁ డను బ్రాహ్మణుఁడు భోజనమునకై యాచంద్రగుప్తుని యొద్దకే వచ్చుచుండ మార్గమునఁ దనకాలిలో నొక దర్భపుల్ల గుచ్చుకొన్నది. ఆకోపమున దానిని నిప్పపెట్టికాల్చి యాబూడిద నీటిలోఁ గలిపి లోనికిఁ బుచ్చుకొనుచుండెను. చంద్ర

గుప్తుఁ డడిమోచి నమస్కరించి స్వామీ! యిది యేమి యని యడిగెను. దర్భ నాకాలిలోఁ గుచ్చుకొని నాకపకారము చేసినందున మండ్చియుఁ గ్రోధము తగ్గక యిట్లు దాహముపుచ్చుకొంటి నని చాణక్యుఁడు చెప్పెను. మహాత్మా! నాకడుగ మనసగుచున్నది, మనుజులెవ్వరయిన నపకారముచేసిన నేమిచేయుదురని చంద్రగుప్తుఁ డడుగ బిడ్డా! నీవు నాబలిమి యెఱుఁగవుగాని సకల సన్నాహముతో నెత్తివచ్చిన రాజును గూడ నాబుద్ధిబలముచే నిట్లే పానము చేయుదు నని యాతఁడుచెప్పఁ జంద్రగుప్తుఁ డాతనిపాదములపైఁబడి, యార్యవర్యా! తమరెవ్వరో వినఁగోరుచున్నాఁడ నని వేఁడుకొనిన నేను సమస్తవిద్యలునేర్చిన చాణక్యుఁడను బ్రాహ్మణుఁడను. నందులు పెట్టుబ్రాహ్మణభోజనములపై వృషలుఁ (శూద్రుఁ) డొకఁడుద్యోగియై యున్నాఁడనియు నాతఁడు దొడ్డవాఁడనియువిని యంగుఁ బోవుచున్నానని చెప్పిన నేనేయావృషలుఁడను దయచేసి తమరు మానగరమును పావనముచేయుఁడు మీరాకవలన నంవకులము వర్థనమగుంగాక యని చంద్రగుప్తుఁడు మనవిచేయఁ జాణక్యుఁడు లజ్జించి బ్రాహ్మణజాతి చపలత వలన నెఱుఁగక నిన్ను వృషలుఁడంటిని, నీవు రాజపుత్రుఁడవు గదా! నాసిగ్గువాపుకొనుటకై నీకిష్టమైన వరమువేఁడు మిచ్చెదననిన నాతఁడు మహాత్మా! నన్ను వృషలుఁడని యెప్పుడును బిలుచుటయే వరము మీకింక నాయందనుగ్రహముకల్గెనేని తా మీయూరునుండి పోవునపుడు నాయింటి కొకసారి వచ్చి దర్శనమీయఁ గోరుచున్నానని చెప్పి ప్రసంగవశమునఁ దనతండ్రియు నన్నలు గతించిన వృత్తాంతమును వాక్రుచ్చెను. తరువాత స్నానజపాదులొనర్చుకొని చాణక్యుఁడు భోజనశాలలోనికిఁ బోయెను. చంద్రగుప్తుఁడు నాకీబ్రాహ్మణుని వలనఁ గార్యసాఫల్యము కావచ్చునని తలంచుచు భోజనశాలలోనికి రా వీలులేదు గనుక నింటికిఁ బోయెను. బ్రాహ్మణోత్తముం డాశాలయందు నలుదిక్కులను జూచి తూర్పుమొగముగాఁ దొమ్మిదిపీఁటలును వానికెదురుగ నొక్కపీఁటయు వేఱొకచోట వేయిపీఁటలు వరుసగను బెట్టియుండుటఁ జూచి యక్కడివారి నివి యెవ్వరెవ్వరికని యడిగెను. తొమ్మిదిపీఁటలు తొమ్మండ్రురాజులకు ననియు వానియెదుటిపీఁట యుత్తమబ్రాహ్మణునకనియుఁ దక్కినవి సాధారణ విప్రులకనియు వారు చెప్పిన నేనే సకలశాస్త్రపారంగతుఁడ నుత్తమవిప్రుఁడ నని యా యగ్రాసనమునఁ గూర్చుండెను. అంతట రాజపుత్రునవకము వచ్చియీ బాపఁడెవ్వఁడు క్రోఁతివలె నెగువపీఁటపై నెక్కెను. అని నిరసించిరి. క్రోఁతినో పందినో నాతో సమానమైన క్రోఁతిగాని పందిగాని యిందున్న నన్నే విద్యలోఁ గాని పరీక్షింపవచ్చునను చాణక్యునిఁ గాలద్రోసితులైన నందులు పీఁటమీఁదినుండి యీవలకు నెట్టిరి. దానికిఁ గనలి విప్రుఁ

డు దుర్మార్గులైన మిమ్ముల నందుల నిర్మూలము చేసిన వెనుకఁ గాని సిగముడి ద్రోసెప్పుడు విడిన నాజుట్టు ముడివైచికొనన ప్రతిజ్ఞ పట్టి యటనుండి చంద్రగుప్తుని యింటికిఁ బోయెను. రాజపుత్రులు బాపఁడా కలినోరి నట్లు ప్రేలినాఁడు కాని వీఁడు మనల నేమి చేయఁగలఁడని నవ్వుకొనుచు భోజనములు చేసిరి. ఎవ్వరికిని ముందు జరుగఁబోవు విషయము తెలియదుగదా! చాణక్యుఁడు మురాపుత్రు నింటికిఁ జూచి నందుల నెల్లఁ బట మార్చి నీకు రాజ్య మిచ్చెద నని చెప్పెఁ జన యభిప్రాయము నదియే కావున సంతసించి చంద్రగుప్తుఁడు నమస్కరించి మీశిష్యుఁడను నన్ను రక్షించుభారము మీయదియే యనియెను. అక్కడినుండి విప్రోత్తముఁడు తనయింటికిఁ బోయి తనస్నేహితుఁ డగు నిందుశర్మయను వానిం బిలిచి జరిగినవృత్తాంతము తెలియఁబలుచి యాతని క్షపణకవేషము వేయించి నందులను మోసపుచ్చుటకై పంపించెను.

క్షపణకవేషముతో నున్న యిందుశర్మ జీవసిద్ధియను మారుపేరుతో నందులయొద్దకుఁ బోయి వారడిగిన నేను గణితశాస్త్రి మంత్రశాస్త్రములందు గట్టివాఁడ నని చెప్పన బ్రాహ్మణులకును క్షపణకులకును వైరము గనుక మనకు బాపలు గెలుగఁ జేయు బ్రాహ్మణుని (చాణక్యుని) వంచించుటకై వీఁడు పనికివచ్చునని రాక్షసుఁడు [illegible] స్వారసను మనకును గలవైరకారణము నాతనితో నుడివెను. అప్పుడు జీవసిద్ధి, ఓయీ! రాక్షసా, జడిపించఁ బనిలేదు, విప్రుఁడేమి చేయఁగలఁడు! ధనమా, సైన్యమా, సైన్యమా, ఒక్కమంత్రబలంబున నభిచారహోమములు చేసిన నేమి ప్రయోజనము! వానికన్ననింటికి నేనక్కడినుండి ప్రతిక్రియలు చేయుచుందు నని నమ్మకము గలిగించి తానే యొకనాఁడు రాజునకు జ్వరము పుట్టించి, యిదిగో! చాణక్యుఁడు చేయు నభిచారము. దీని నిమిషములోఁ బోఁగొట్టెద నని తనచేతిలో నిడుకొంచె మొక్కసారి [illegible] యారోగ్యము నివారణ చేసెను. మఱి యొకనాఁడు వెఱ్ఱియెత్తించి యిదియు నా బ్రాహ్మణుఁడు చేసినదియే యని కొంచెము సేపు పేలించి తుంచెయాడించినంతలో మానెను. రాజు సంతసించి కొలఁదిలేని ధనమిచ్చిన నిస్పృహభావముతోఁ బరిగ్రహింపక పోవుచుండెను. దాని జూచి రాజులకును రాక్షసునకును మిగుల విస్మయము కలిగెను. ఒకదినమున నీగ్రామములో మార్యులమువాఁ డొకనియందుఁ గొన్నదోషములు కనుపట్టుచున్నవని చెప్పి రాజులచేతఁ జంద్రగుప్తుని నగరమునుండి వెడలఁ గొట్టించి యాతనితో నీవు పర్వతపురమున నుండుమనియు నచ్చటనుండు నందులకు స్నేహితుఁడైన శబరునితో స్నేహముచేయుమనియుఁ జెప్పెను. ఇచ్చట వీరితో మీస్నేహితుఁడైన శబరుఁడు చాణక్యునిచేత నడవిలో నభిచారహోమము చేయించుచున్నాఁడని చెప్పిన వీరు (నందులు) కోపించి

తాపాలనికిచ్చి జీతమునీయమనిరి. శబరునికిచ్చువేతనము నందులు తనమూలమున వానినాకు కిరాయని చంద్రగుప్తుఁడు తనపిత్రార్జితమైన ధనమువలన నాతనికిఁ దానునెలజీతమీయఁ దొడఁగినందున వారిద్దఱు నత్యంతహితులైరి.

చాణక్యుఁడు మ్లేచ్ఛరాజగు పర్వతుని యొద్దకిఁబోయి నన్నునందు లవమానపఱచిరి. ఆక్రోసముచేత వారిసంజంపి సగము నందరాజ్యము నీకిచ్చెదను. కనుక నీవునాకు సహాయుఁడవై వారిపై దండువెడలుమనిన నామ్లేచ్ఛప్రభువు తనతమ్ముఁడు వైరోధకునితోడను గుమారుఁ డగు మలయకేతువుతోడను నాలోచించి బుద్ధిశాలియగు నీచాణక్యునివలన నర్ధరాజ్యమిపుడు లభించును, క్రమముగాఁ జంద్రగుప్తుని తుచ్ఛగుణములవల నాసగమును మనకే రాఁగలదు. అని వారిలోవారూహించుకొని దురాశచే, మంచిది నీకుసహాయము వచ్చెదనని చాణక్యునితో సమాధానముచెప్పెను. చాణక్యుఁడు వానిని నమ్మించుకొని నందులకును దనకువిరోధమున్నట్లును వారిపై దాడివెడలుచున్నదియుఁ బైకిఁ దెలియనీయక వేఱొకనృపాలుఁడు తమకు శత్రువుండెనని వదంతిపుట్టించెను. చాణక్యుని వేగులవాండ్రీ సమాచారమును జీవసిద్ధియొద్దికి వచ్చి చెప్పిరి. వారివలన నప్పుడెకుఁ జాణక్యుఁడు యుద్ధమునకువచ్చు దినమును వేళయుఁ దెలిసికొని జీవసిద్ధిరండ కీనాటిని యొద్దకిఁ దిగి యాషాఢబహుళమున మొదటి జయవారమున మీశత్రుపక్షము వారికి జయకరముగాఁ గానఁబడుచున్నది. నాఁడు మీపైవిరోధులు వచ్చిరేని మీరెదుర్కొంటిరా వినాశనకరము సిద్ధము. ఈసంగతినీవు నాహితుఁడవు గనుక నీతోఁజెప్పితిని. ఎవ్వరికిని దెలియనీయకుము. నీవాదినమున రణమునకుఁ బోకుమని రహస్యముగ నేకాంతమున నానందునితోడ నట్లుచెప్పెను. చాణక్యుఁ డాజయవారమునాఁటికి పర్వతకుఁ దోడ్కొని యొక్కప్రక్కను శబరు చంద్రగుప్తు లొక్కొక్కప్రక్కను సేనలతో బలసిరాఁ బాటలీపుత్రము ను ముట్టడించెను. నందకుమారుల సేనయంతయు జీవసిద్ధిచెప్పిన మాటలవలన సన్నద్ధముకాలేదు. అప్పుడుసైన్యముతో రాజులును రాక్షసుఁడును వచ్చిచూడఁ గడుఁ జంద్రగుప్తుఁడున్న వాని యొద్దకు రాక్షసుఁడు పోయి నామంత్రితో నాఁడు నమస్కరించి రాజపుత్రుఁడవైనందులకుఁ గొంచెమైనను రాజ్యము రావలయునుగదా, యీన్యాయమెఱిఁగియుంచి పాలిప్పించితివా యుద్ధము మానెదననిన రాక్షసుఁడు నీవలననే యుంచితిని గనుక నిన్ను జంపించెదను. రణంబుసేయుమని యన రాజ్యభాగమివ్వని చంద్రగుప్తుఁడువినియెను. అట్లే రణము చేయుమని మంత్రియును రాజ్యభాగ మిమ్ము [illegible] పుత్రిని బూరిలోను శుష్కవాదములోనికి దిగి ప్రొద్దుపుచ్చుమంచు నింతలోఁ జాణక్య [illegible] పర్వతకును సైన్యమును [illegible] రాజపుత్రులపైఁ ముట్టిక వారిపై

లు నఱికిరి. అంతఁ బ్రౌఢమైన కలకలము విని రాక్షసుఁడా వాదము మాని యచ్చటికిఁ బోయి రాజపుత్రశవములను జూచి దుఃఖించుచు నగరము చొచ్చెను. చాణక్యుఁడును రాక్షసుని జంపక పట్టుకొని యెట్లయినఁ జంద్రగుప్తునకు మంత్రినిగా నియోగింపవలయునని యుద్దేశము గలిగి యందులకై యింకనే యుపాయము పన్నినను నాతఁడు దొరకఁడో యని యాలోచింపఁ దొడఁగె నందవంశము నందొక్కఁడు బ్రతికియున్నను దనప్రతిజ్ఞకు భంగము కలుగునని యింటిలోఁ దపము చేసికొనుచుఁ గూర్చుండిన సర్వార్థసిద్ధిని జంపఁ బ్రయత్నము చేయుచుండెను. అది విని భూమిలోనుండి వెలుపలకున్న సురంగము వెంట నాతఁడు వనమునకుఁ బోయినను జావుతప్పలేదు. తనకర్థరాజ్యము దొరకినదని సంతసించుచుఁ బర్వతకుఁ డింటికిఁ జనియెను. రాక్షసుఁడు పుష్పపురమున నున్నఁ దనపని యేమగునో యని తనభార్యను కుమారుని మిక్కిలి నమ్మకమును స్నేహమును గల చందనదాసుఁడను రత్నవర్తకునింట దాఁచి జీవసిద్ధిని వెంటఁ బెట్టుకొని వేఱొక కోటికిఁ దెలియకుండఁ జని యక్కడనుండి చంద్రగుప్తుని హింసించుటకై యొక విషకన్యను గావించి దానిని జీవసిద్ధి వెంటఁ బాటలీపురమునకుఁ బంపించెను. అపుడు చాణక్యుఁడు తన యంతరంగమిత్రుఁడే జీవసిద్ధి యగుటచేత నాకన్యకను బర్వతకుని యొద్దకుఁ బంపి యర్ధరాజ్యమాతనికీయవలసిన యవసరము లేకుండ మృతినొందించి రాక్షసుఁడే పర్వతకుని విషకన్యమూలమునఁ జంపించెనని కింవదంతి కలిగించి మలయకేతువును బట్టుకొనుటకై గూతని యొద్ద నమ్మకముగా నుండుమని భాగురాయణునకు మెలఁకువలు చెప్పి నీతండ్రిం జాణక్యుఁడే చంపినాఁడని చెప్పుమని యంపిన నామాటలవలన భయంపడి మలయకేతువు తనస్థానమునుండి భాగురాయణాదులతోఁ బాఱిపోయెను. అక్కడ నా చాణక్యుఁడు రాక్షసుని వలనఁ బంపఁబడిన వేగులవాండ్రను గనుపెట్టి దానికిఁ బ్రతివిధానము చేయించుచుఁ దనచారులవలన సంగతులు తెలిసికొనుచుండెను. రాక్షసుఁడు తనమీఁదికి వచ్చిన యపవాదము విచారించుచుఁ జేయఁదలఁచిన పని యర్జునిం జంపనుంచిన కర్ణుని శక్తిచేఁ గృష్ణుఁడు భీమసేనకుమారుం జంపించినట్లయినందుకు వగచి చంద్రగుప్తునిం జంపి మలయకేతువుతో నిన్ను రాజుఁగాఁ జేసెదనని ప్రతిజ్ఞ వట్టెను.

చాణక్యుఁ డొకనాఁడు నేను బట్టిన పంతము ననుసరించి నందులం జంపితిని. రాక్షసుని జంద్రగుప్తునికి మంత్రినిగాఁ జేయుటకు నాయీచేతిలోని కత్తిని విడువ నిష్టము లేదు. ఆహా! యేమి! రాక్షసునికి నందవంశముపై యభిమానము! నేను నందులఁ జంపినాను కోపముచేఁ దండ్రిచచ్చియున్న మలయకేతువును బురికొల్పి వృషలుని (చంద్రగుప్తుని) బరిమార్పవచ్చుచున్నాఁడని యొక వదంతి కలిగినది. కానీ; ఆహా! రాక్షసా!

యెవ్వరును ధనవంతు నాశ్రయించెదరు, నీవేమి కోరియో నాథుఁడు గతించిన నాకు
లముపైఁ బ్రేమను విడువకున్నావు; ఇట్టి వాఁడవగుటచేతనే నిన్ను వృషలునకు మంత్రి
ని జేయఁ దలఁచితిని, ప్రజ్ఞ లేనివాఁడు రాజున కెంతకూర్చువాఁ డైన నేమిలాభము!
ఇన్నికష్టములు నేను బడుచున్నను జంద్రగుప్తుఁడు సకలసౌఖ్యముల ననుభవించుచు
న్నాఁడు, రాజును నేనుఁగును గొల్చువా రెండ ఉన్నను నాహారమును దమకుదామె
తినఁగలసివచ్చె నని కుందుచుండుట కలదు అట్లుగా సుఖపడనిమ్ము అను కొను చుండ
నిపుణకుఁ డను వాఁడు యమపటము నొకచేతఁ బట్టుకొని యెందఱు దేవతలఁ బ్రార్థిం
చినను లాభములేదు యముని గొల్చుచున్నందులకే నాకేయాపదయు వచ్చుటలేదని
పాటలు పాడుకొనుచు వచ్చి గుమ్మముకడఁ జాణక్యశిష్యుని వలన నాపఁబడియు స
ర్వజ్ఞుఁడే మీగురువైనచోఁ జంద్రునకు విరోధు లెందఱో యడిగిరమ్మని యను మాట
లు లోననుండి విని చంద్రున కనుమాటలోఁ జంద్రగుప్తునకని యర్థముచేసికొని నేనుబం
పిన చారుఁడు కానలయు ననుతలంపుతో "లోనికిరా నీమాటలకు సమాధానము చెప్పు
వాఁ డిందున్నాఁ "డని చాణక్యుఁడు పిలిచిన నాతఁడు వచ్చి చంద్రగుప్తునియందు జను
లు మంచి యభిప్రాయమునే కలిగియున్నారు కాని రాక్షస పక్షపాతమున విరోధులు
గ నొక క్షపణకుఁడును శకటదాసుఁ డను నొక కాయస్థుఁడును గలరు. అనియొక
ముద్రయుంగరము నిచ్చి యిది యెక్కడిదని యాతఁడడుగ నేను యమపటమును బట్టు
కొని యింటింట సంగీతములోఁ దిరుగుచుండఁ జందనదాసుని యింటిలో నుండి యొ
క్క బాలుఁడు వచ్చిన నాతనిని లోపలకుఁ దీసికొనుటకై తలుపుచాటునుండి చేయి చా
చి వనిత యొక్కతె బాలునిఁ బట్టఁబోయిన నామె వ్రేలున వదులుగా నున్నందున
నూడి వాకిలినాయొద్దఁ బడెనని చెప్పిన సేవకుని మాటలవలన రాక్షసుఁ డీనగరము వి
డిచి పోవు నపుడు తనభార్యను బిడ్డను స్నేహితుఁ డయిన చందనదాసుని యింట
నుంచిపోయె నని యూహించి నిపుణకునిఁ బొగడి పంపి చాణక్యుఁడు రాక్షసుఁ డిఁక
నాచేతఁ జిక్కినాఁ డని సంతసించి చంద్రగుప్తునకు రాక్షసుఁడు వ్రాసిన శ్లోకయుత్త
రము వానువ్రాసి తనవ్రాఁత యందఱు నానవాలు పట్టెదరు కాన నెన్నఁడును వైది
కబ్రాహ్మణుల యక్షరములు బాగుగానుండవు శకటదాసునిచే దీనికిఁ బ్రతివ్రాయించి
యెవ్వరికినిఁ దెలియకుండ నిక్కడికిఁ దెమ్మనియు దీనివృత్తాంతము నేను స్వయముగా
నీతోఁ జెప్పెద ననియుఁ బై పేరు వ్రాయ నక్కఱలే దనియు జీవసిద్ధితోఁ జెప్పియం
పి యది వ్రాయించి యాతఁడు దెచ్చిన తరువాత నిపుణకుఁడు కొనివచ్చిన రాక్షసుని
ముద్రయుంగరముతో దానిపై ముద్రవేసి యాముద్రికతోఁ గూడ సిద్ధార్థకుఁ డను సే

వకుని చేతి కిచ్చి నీ వీరెంటినిఁ బుచ్చుకొని నన్ను జంపఁ బ్రయత్నించిన శకటదాసుని నేఁడు వధ్యస్థానమునకుఁ జంపఁ దెత్తురు. అపుడు నీవు పోయి తలవర్లకుఁ బొమ్మని సన్నచేసి కోపమువచ్చిన వానివలెఁ గత్తిదూసి వారిపైఁ గేకలు వేయుము జడిసినట్లు వలె వారు పరుగెత్తెదరు పిదప బంధనముక్తుంజేసి శకటదాసుని రాక్షసుకడకుఁ గొనిపొమ్ము నిన్నాతఁడు దానికై మెచ్చుకొనును నీవతనియొద్దనే యుండి వారు మనపై దండెత్తివచ్చునపు డీజాబును మలయకేతువున కందింపు మనిచెప్పి పంపించెను.

తరువాతఁ జాణక్యుఁడు శిష్యునిబంపి రాక్షసునిసంసారమును జందనదాసుఁడు తనయింట నుంచుకొన్నాఁడని తెలిసినది కనుక యాతనిం బిలిపించెను. అతఁడు చాణక్యుఁడు పిలుచుటచేఁ ద న్నేమి చేయునో యని తనయొద్ద నున్న రాక్షసుభార్యను బిడ్డను దన నమ్మిన చెలికానియింటికిఁ బంపి యిఁక బ్రాహ్మణుని వలనఁ దనకు మరణమైనను గారాగృహవాసమైనను భయము లే దనుకొనుచు నేరము చేయనివానికే చాణక్యదర్శనము భయంకరము నా కట్టివాఁ డపరాధినగుట నిశ్చయముగా నతని యొద్దికేగుట కష్టమే యని తలంచుచు వచ్చి నమస్కరించి కూర్చుండినఁ జాణక్యుఁడు కుశలము వర్తకముసంపలి లాభనష్టము లడిగి చంద్రగుప్తుని రాజ్యపాలనమును జనులేమనుకొనుచున్నా రని ప్రశ్నించిన జను లమితప్రియమునొందుచున్నారని యాతఁడు బదులు చెప్పెను. ప్రీతిగలలోకము నుండి ప్రభువులు ప్రతిప్రియముఁ బడయఁగోరుదు రని బ్రాహ్మణుఁడన దాని కర్థము చందనదాసుఁడు ధనమనుకొనియెను. ధనాశ సంగులకుఁగాని చంద్రగుప్తునకు లేదు; ఈతనికిఁ బ్రియము జనులు తనకిష్టములేని కార్యమును చేయకుండుటయే యని చాణక్యుఁడు నుడివెను. తృణము నిప్పుతోఁ బోరాడినట్లుగా నెవ్వఁడంతపని చేయఁ గలఁ డని సెట్టియన నీవే రాక్షసుని కుటుంబమును నీయింటఁ బెట్టుకొని మారాజును కాంతిని (తృణమగ్నినివలె) నెదురుకొనుచున్నా వని కోమటితోఁ విప్రుఁ డనియెను. రాక్షసుని భార్యయుఁ బుత్రుఁడును లేరని చందనదాసుఁ డనఁ జాణక్యుఁడు నీకేమియును భయములేదు విరోధులు తాము గ్రామమును విడిచి పారిపోవునపుడు స్నేహితులయింటఁ దమ సంసారమును విడిచి పోవుట వారితప్పు కాదు, కాని తమగృహముల నట్టివా రున్నపుడు రాజునకుఁ దెలుపకుండుట నీది తప్పనిన రత్నవర్తకుఁడు పూర్వముండినట్లును బ్రస్తుతములే నట్లును జెప్పిన నబద్ధమాడువారిని మారాజు సహింపఁడు చూడు పర్వతేశ్వరుని విషకన్యచేఁ జంపిన జీవసిద్ధినిఁ దలగొరిగించి దేశము వెడలఁగొట్టించెను నాకపాయము తేఁబోయిన శకటదాసుని శూలమునఁ బొడువఁ బంపెను, నిన్ను నట్లు చేయకమునుపె రాక్షసుని సంసారమును దెచ్చియిమ్మని చాణక్యుఁ

డు పలుక వ్యాపారి నాయొద్ద నుండి నపుడే నేనిచ్చెదు వాఁడను గాను లేనపుడె ట్టిచ్చెదను నీయిష్టము వచ్చినట్లు నన్ను జేయుము నావుడు "నోయీ! యొరుని యాలుబిడ్డలకై నీయాలుబిడ్డల నెందుకుఁ బోఁగొట్టుకొందువు, నామాట విను" మని యెంత చెప్పినను వినకున్న యాతనిం జాణక్యుఁడు సకుటుంబముగ బందెలో వేయించెను. నేను స్నేహితునివిషయమై బందెవడితిని గాని నా నేరమునకుఁగాదు గాన నాకేమిభయమని యాతఁ డాకట్టడిలోనె యుండెను. అంతట శిష్యుఁడు వచ్చి చాణక్యునితో శకటదాసుని సిద్ధార్థకుఁడు విడిపించుకొనిపోయె నఁట యనిచెప్పెను. వానింబట్టితెచ్చుటకు భాగురాయణునిం బంపు మని చెప్ప శిష్యుఁడు వోయి తిరుగవచ్చి స్వామీ! భాగురాయణుఁడె దో పాఱిపోయె నని చెప్పెను వీఁడుపోవుట మనలాభమునకే యనితలఁచుకొని భద్రభట పురుషదత్త డింగిరాతాదులతో భాగురాయణుం బట్టుకొంసని చెప్పఁబంపిన నందుపై నాశిష్యుండు వెళ్లి వచ్చి గురువరా వారు నాతనికంటె ముందుగ నెందో పోయి రని మనవిచేసెను. వత్సా! వ్యసనపడవలదు, పోయిన వారి నందఱిం బోనిమ్ము, పోఁ దలఁచినవారి నింక ను బొందెనుము, నాప్రాణములుమాత్రము నన్ను వదిలి పోకుండిన రాక్షసునింబట్టి చంద్రగుప్తునకు మంత్రిని జేయఁజాలుదు నని చాణక్యుఁడు చెప్పి శిష్యునితో లోనికిఁబోయెను.

రాక్షసుఁడు పాములవేసము మొదలగు ననేక వేషములతోఁ బలువురఁ బెక్కుతావులకుఁ బంపి చాణక్యచంద్రగుప్తులవేగు తెప్పించు కొను చుండెనుగాని నిష్ప్రయోజనమే యైనది. ఎన్నికృత్రిమములు చేసిన నన్నియుఁ జాణక్యునిచే హరింపఁబడినవి. కుసుమపురమును జంద్రగుప్త పర్వతేశ్వరులు కిరాతమ్లేచ్ఛసేనలతోఁ జుట్టుముట్టినఁ బురములోని వారికిఁ దోఁచకయున్నపుడు భూమిలోనుండియున్న బిలము వెంబడిని సర్వార్థసిద్ధి వనమునకుఁ బోయినను విషముముంచిన రేఁగుపండుచేఁ జంపఁబడెను. సేనలుప్రభువు లేనందునఁ జెదిరిపోయెను. భయమున మలయకేతువు పలాయనము నొందిన వెనుక నాతని పినతండ్రి యైన వైరోచకునిం దీసికొనివచ్చి యొద్దనుంచుకొని చాణక్యుఁడు నేఁడు చంద్రగుప్తుఁడు పురమునఁ బ్రవేశించును గనుక పురద్వారాదులు చక్కఁగ నలంకరింపలయు నని పరిచారకులతోఁ జెప్ప నదిముందుగనే విని రాక్షసుని సేవకుఁడు దారువర్మ మాఱువేసములో నుండి ద్వారముపైఁ గృత్రిమముగ రాళ్ళతో నొక యంత్రముపన్ని చంద్రగుప్తుఁ డాతోరణము క్రిందికి రాఁగనే పడఁద్రోయవలయు నని యుంచెను. పురి మలంకరించుట యైనవెనుక చాణక్యుఁ డాయుక్తిని గనుపెట్టి చంద్రగుప్తునితో సమానముగఁ బర్వతేశ్వరుతమ్ముఁడు వైరోచకుని సింహాసనముపైఁ గూ

ర్చుండఁ బెట్టి యభిషేకించి రాత్రి కోటలోనికిఁ బ్రవేశము చేయఁ బోవునపుడు చంద్రగుప్తుఁడు ధరించు నాభరణములచే నలంకరించి యాతఁ (చంద్రగుప్తై) డెక్కునే నుఁగ నెక్కించి యనేకులు వెంటరాఁ బురద్వారప్రవేశము చేయింప నాతఁడు చంద్రగుప్తుఁడే యని దారువర్మ దారుయంత్రముం బడఁద్రోయనుండ నానమ్మకమున నెయుండి చంద్రగుప్తుని యేనుఁగఁదోలుటకై కుదిరియున్న రాక్షసుని సేనకుఁ డగుబర్బరకుఁడు వానిం జంపుటకుఁ దనచేతికఱ్ఱలోని కత్తిని దీయఁబోయెను. అది తన్ను గొట్టుటకనుభయమున గజము చటాలున ద్వారము కడకు నడచిన దారువర్మకు గుఱి తెలియనందున నాయంత్రము బర్బరకుని మీఁదం గూల్చెను అంతలకు వగచి దారువర్మ తన యొద్దనున్న యంత్రసాధనమగు నినుపగుదియతోఁ జంద్రగుప్తుఁడేయని హస్తిపై నున్న వైరోచకుని మోది చంపెను. ఆఘోరమును గాంచుచున్న యితరు లంతట దారువర్మను ఱాళ్ళతోఁ గొట్టి చంపిరి వైద్యుఁడ నని చెప్పి చంద్రగుప్తునియొద్ద రాక్షససేనకుఁ డభయదత్తుఁ డుండి యొకనాఁడు మంచినీటిలో యోగచూర్ణము కలిపి దాహ మీయఁబోవ బంగారు రంగుగల యానీటిని గుర్తించి చాణక్యుఁడు గ్రుక్కఁడు నీ రాతనికే త్రాగుమని యిచ్చిన నావైద్యుఁడు మాఱుమాటాడ ననువులేక త్రాగి మృతినొందెను. మురాపాత్రుఁడు నిద్రపోవు నపుడు పొంచియుండి చంపుఁడని రాక్షసుఁడు పంపిన బీభత్సకుఁడు భూమిలోపలనుండి సురంగము త్రవ్వుకొని గదిలోనికిఁ బోయి యాబిలము నందె వేచియుండి భోజనాదికము నందేచేయుచుండఁ జాణక్యుఁ డాగదిలోనికి వచ్చినపుడు చీమలు కొన్ని మెతుకులు గోడలోనుండి తెచ్చుటఁ గాంచి యాతఁడా యిల్లు తగులఁబెట్టించినందున గాలధర్మము నొందెను.

ఇట్లన్నివిధములను బ్రాహ్మణునివలన మంత్రిరాక్షసుఁడు పరాభవమును బొందుచుఁ జనిపోయినరాజు తనయందుఁ గనఁబఱచిన గౌరవమునకై యెట్లయినఁ జంద్రగుప్తుఁ జంపి మలయకేతువునకుఁ బట్టము గట్టవలయు నని భగీరథప్రయత్నములు చేయుచు సాగక విచారింపుచుఁ బ్రయత్నము మానక భారమని శేషుఁడు భూమిని మోయుట లేదా! ప్రతిదినమును దిరుగుట తప్పదని సూర్యుఁ డాకసమును విడిచెనా! కాఁబట్టి నేను నెగ్గదని మిన్నకుండరాదని యోచించి యోయి చాణక్యుఁడా! సగపాలు రాజ్యమీవలసివచ్చునని పర్వతకుం జంపితివి, ఆయపవాద నాపైఁ బడవైచితివి లోకులమనములయం దదివాటుకొన్నది కానిమ్ము ఫలమువలనఁ దెలియకపోదు. అని నిందింపుచుఁ గూరుచుండ మలయకేతువు తనయొడలినగలు కొన్నితీసి యొకనిచే నీ వివి ధరింపుము, విచారముతో నున్నను నాభరణములు ధరింప దం

డుట యేల యని చెప్పి యంపిన విరోధులను జయించు పనికి నలంకరించు కొనుటకిష్టము లేకున్నను మలయకేతువు మాట నిరాకరింపలేక పుచ్చుకొని చాణక్యుఁడు జీవసిద్ధిని వెడలఁగొట్టుటయు శకటదాసుని శూలమున గ్రుచ్చఁబోవుటయు విని దుఃఖించుచుండ సిద్ధార్థకుఁడు శకటదాసుని జాణక్యుఁడు చెప్పినట్లు చేసి తన యొద్దికిఁ దీసికొనివచ్చుటఁ గాంచి మృతునింగాఁ దలంచు శకటదాసుఁడు మరల వచ్చుటకు సిద్ధార్థకుఁడే కారణ మని విని సంతసించి తనకడ కపుడే మలయకేతువు పంపిననగలను బహుమాన మిచ్చి తనయొద్ద నాతని సేవకునిగా నుంచుకొనియెను. తరువాత సిద్ధార్థకుఁడు నాయొద్ద నీనగలు దాఁచుకొనుటకు స్థలములేదు, వలసినపుడు కొనెదను గనుక యీమూటనుగట్టిగఁ గట్టిముద్రవైచెదను, నీవుదాఁచిపెట్టుమని తనయొద్దనే యున్న రాక్షసుని ముద్రయుంగరముతో ముద్రవైచి యిచ్చెను. ఆముద్ర తనపేరుతో నున్నందున రాక్షసుఁడు నీకిది యెక్కడ దొరకినది? యిది నాయది నీకేల నాకుపయోగించుచుండు నని యాతని నడిగి పుచ్చుకొని వస్తువులమూట పదిలపఱపించెను, బ్రాహ్మణునిచే దానముపట్టించి తెప్పించిన పర్వతకుని నగలను జాణక్యుఁడు రాక్షసునికి వర్తకులచే నమ్మించినందున నాతఁడుకొని తనవద్దను నుంచుకొనియెను.

చాణక్యుఁడు చంద్రగుప్తునితో నీవును నేనును వైరము గొనినట్లుండి నీవె స్వయముగాఁ బాలనము చేసికొను చున్నటుల లోకులందఱును దలంచు లాగున మసలుచుందుమేని బరతేశ్వరపుత్రునితో రాక్షసుఁడు మనపై నెత్తివచ్చును. మనమపు డాతనిం దేలికగఁ బట్టుకొనవచ్చు నని చెప్పి యొప్పించి దానికై ప్రయత్నము చేయుచుండెను.

నందులపాలనములోఁ గౌముదియను నొక మహోత్సవము జరుపఁ బడుచుండెను తాను రాజ్యమునకు వచ్చినతరువాతఁ బ్రజలీయుత్సవముఁ జేయకున్న సంతోషింపరను నూహతోఁ బురమునఁ జంద్రగుప్తుఁ డుత్సవ మొనర్ప నాజ్ఞ యిచ్చెను. చాణక్యుఁ డదివిని కల్లజగడమునకది కారణముగానుంచఁ దలఁచి యాయుత్సవము చేయ నీయఁడాయెను. వేడుక పురమున జరుగుట చూడవలెనని చంద్రగుప్తుఁడు తనసుగాంగమను మేడయెక్కను గాని యెందును సంపడిలేదు. అందులకుఁ దనగురువు గారె (చాణక్యుఁడె) కారణ మైనట్లు తెలిసికొని యాతనిం బిలువనంపి, అయో! నిజముగ భారమంతయు నాచార్యులు నాపైవేయులేదు, లేకున్నను నా కింత భారముగా నున్నది! వారియానతిపై నేనిట్లు చేయుచున్నను మహాపాతకమునకువలె జంకుగానున్నది. యని విచారించుచుండెను. అపుడు చాణక్యుఁడు కోపముతో నోరీ! రాక్షస! నే నవమానమునుబొంది నందుల సంహరం జంపి చంద్రగుప్తునకు రాజ్య మిచ్చితి నని నీవును జంద్ర

గుప్తుం జంపి మలయకేతువునకుఁ బట్టముగట్టఁ దలఁచుచున్నావా! అది వదలుము ప్ర
త్యక్షవైరము తప్ప నీవు మఱేమియుఁ జేయలేవు. అని దూషించుచుఁ గానీ వా సేవ
కులు పలువురు మలయకేతువుం గొలుచుచున్నారుగదా! రాక్షసునకు నమ్మకముగా
నావారు కొంద ఱక్కడ నున్నారుగదా! ఇఁక మేమిద్దఱమును లోకులకు విరోధ
భావమునఁ గనఁబడుట యొక్కటి మాత్ర మున్నది దానితో రాక్షసుఁడు నాచేతిలోఁ
జిక్కినవాఁడే యనుకొనుచు నచ్చటికి వచ్చెను. శిష్యుఁడు గురువునకు నమస్కరిం
చి యుండి కౌముదీమహోత్సవము నేల నిలిపివేసి రనియడిగెను. మనలోనుండి విడివ
డి భద్రభటుఁడు పురుషదత్తుఁడు డింగిరాతుఁడు బలగుప్తుఁడు లోహితాక్షుఁడు నను
వారు పేరాసలచే మలయకేతువు నాశ్రయించినారు వీరిని బ్రతివిధానములవలన మర
ల మనము చేర్చుకొనుట వలన లాభములేదు శిక్షించితిమేని పదివంకే నందాదుల
నెంపతినో శిక్షించినందుకే లోకులకు మనయం దయిష్టము కలిగినది గాన నట్లును వల
నుపడదు, ఇపుడు వీరిని మఱికొంత సేనను వెంటఁ బెట్టుకొని మలయకేతువు రాక్షస
ప్రోత్సాహముచే మనపైకి వచ్చుచుండఁగా మనము పండుగలు పబ్బములతోనుండి సే
నాసన్నాహము చేసికొనకుండఁ గూర్చుండఁ గూడదు, గనుక మాన్పించితి నని చా
ణక్యుఁడు చెప్పెను. ఇట్టియనర్థములకు మూలమైన మలయకేతువును మీరేల వెళ్లచంప
లే దని చంద్రగుప్తుఁడు ప్రశ్నింప మన మాతనిం బట్టి చంపితిమా యతని తండ్రియైన ప
ర్వతకుని మనమే చంపినామని యందఱుఁ దెలిసికొందురు విడిచితిమా యర్ధరాజ్యమీ
యవలసివచ్చు నని యుపేక్షచేసి రని మాత్రమె తలఁతురు కాఁబట్టి నేనావిషయమై
ప్రయత్న మేమియుఁ జేయలేదని చాణక్యుఁడు చెప్పెను. అది విని శిష్యుఁడు పోనిం
డు మనపట్టణముననే మొన్నమొన్నటివఱకు నున్న రాక్షసు నేలపోనిచ్చితి రని యడిగిన
నాచార్యుఁడు వాఁడు సాధారణుఁడు కాఁడు, మనకు దొరకఁడు దొరకెనేనియుఁ
దనకుఁదానె మృతినొందునుగాని యభిమానముగలవాఁ డగుటచే మనవలన హతుఁడు
కాఁడు చిరకాలమునుండి యాదేశమునకు మంత్రికావుటంజేసి తా నెక్కడనున్నను
నిముసములో నెక్కడ నేమి జరగుచున్నదియుఁ గనిపెట్టఁగలఁడు బలవంతమునఁ బ
ట్టుకొనుటకు ముందు మనవారి నెంపతినే బలియీవలయును గనుక యూరకుంటి
ని, ఒకవేళ బలాత్కారమునఁ బట్టుకొన్నచోఁ బ్రాణములు విడుచును, మనకిటకూ
డదు. అతఁడు గతించెనా యట్టి మంత్రి మరల మనకు లభింపఁడు అని చెప్పెను దా
నిపైఁ జంద్రగుప్తుఁ డట్లయిన నందఱికంటె రాక్షసుఁడే యుత్తముఁడు మీరింపతి
మారక విడివి పెట్టుట చూడ మీయశక్తి వెల్లడియగుచున్న దనఁ గోపము కలిగించుకొ

ని యామాటపై నీకురాక్షసుఁడే యుక్తముఁ డనితోఁచిన నీకత్తి యాతనకే యిమ్ము నాకక్కఱలేదని యాయుధము నక్కడవిడిచి దిగ్గన లేచి తనలో "నోరాక్షసుఁడా! నీవెంత ప్రయత్నము చేసినను మమ్ముఁ జెనకలేవు, నీవొనర్చెడు కార్యము నీకె ముప్పుఁ దెచ్చు" ననుకొనుచు నింటికేగెను. చంద్రగుప్తుఁ డట్లు తనగురువుగారి యాజ్ఞగైన వెనుకనే కోపముపుట్టుమాట లన్నను దానెంతో పాపము చేసినట్లు నొచ్చుకొనుచు నిజముగా గురున కపచారము చేసిన వాఁ డెట్లు బ్రతుకునో యని తలపోయుచు లోనికిం జనియెను.

రాక్షసుఁడు తానెన్నియత్నములు చేయుచున్నను నిష్ఫలములే యగుచున్నవని విచారించుచు శకటదాసుండును దానును గూర్చుండి యుండఁ బాటలీపురమునుండి కరభకుఁడు వచ్చి యమాత్యా నన్నుఁ జంద్రగుప్తుని యొద్ద వైతాళికుఁడుగాఁ గుదిరిన స్తనకలశునితోఁ "జంద్రగుప్తా! చాణక్యుఁడు నీయాజ్ఞలను సాగనీయ కున్నాఁడని శ్లోకపూర్వకముగాఁ జెప్పుమని చెప్పుటకై పంపిన యనంతరము నేనందుఁ జనియుండఁ జంద్రగుప్తుఁడు కౌముదీమహోత్సవమును జాటఁబంపఁ జాణక్యుఁడు వారించినాఁడు, ఆసమయమును గాంచి స్తనకలశుఁడు శ్లోకరూపమునఁ జాసంగతి విన్నవించినాఁడు, ప్రసంగవశమున మిమ్ముఁ జంద్రగుప్తుఁడు విశేషముగా స్తోత్రము చేసి యాతని నుద్యోగమునుండి తొలఁగించె నని మనవి చేసెను. అదివిని రాక్షసుఁడు చాణక్యుఁడు మఱచేతఁ జిక్కను నావుడు శకటదాసుఁ డంతియకాదు, నీకుభార్యాపుత్రులఁ గలసికొనుటయుఁ జందనదాసుని బందెనుండి విడిపించుటయుఁ గూడఁ గలిగె ననుమండు మలయకేతువు భాగురాయణుం డోడ్కొని రాక్షసుఁడు కార్యాలోచనములచే నిద్రతక్కువనై తలనొప్పితో నున్నాఁడని విని చూడ వచ్చి" కరభకుతోఁ గుసుమపురవార్తలు వినుచున్నందున మఱమెదుటఁ బడితిమా యనుగవలసిన మాటలు నిరాటంకముగా నడుగఁడు కనుక యీప్రసంగమైన పిదప వెళ్ళుదు" మని భాగురాయణునితోఁ జెప్పిచాటుననుండి యాతనితో "మిత్రమా! భద్రభటాదులు నాయొద్ద సేవకులైయుండియు నేల రాక్షసునిద్వారాగాక సేనాధిపతియగు శిఖరకునిగుండ నన్ను గొలుతుమని" రని యడిగిన బలశాలియుఁ దనగుణములకనుగుణమైన వాఁడును బ్రియుఁడు నగుటచే నట్లాతనివెంటఁ బమ్ముఁ గొలిచెద నానిరి దియునుగాక రాక్షసుఁడు మనకత్యంతప్రియుఁడైనను జంద్రగుప్తుఁడు చాణక్యుని విడిచియున్నాఁడు, రాక్షసునకుఁ జాణక్యునియందే కోపముగాని చంద్రగుప్తుఁ డనిన లేదు గనుక యీసమయమున రాక్షసుఁ డాతని సంధిగోరినఁ బూర్వమునుండియుఁ దనవారి కమాత్యుఁ డనుగౌరవముచే నంద్రగుప్తుఁడు చేకొనునేమొ

యనుభయమునకై యుండు నని భాగురాయణుఁడు చెప్పుచుండఁగా మలయకేతువు వినుచుండెను. అపుడు రాక్షసుఁడు, చాణక్యుఁడు తపోవనమునకుం జనునా లేక యెప్పటిప్రతిజ్ఞ నెఱవేఱుచుటకై యత్నించునా! ఏలతపస్సునకై యేగును! తన్నుబరిభవించినను కోపముతో నందులనందఱిని దునుమాడినవాఁడు తానిచ్చిన రాజ్యము నేలుకొను రాజు పరాభవించిన నేల యపౌరుషునివలె నడవికిఁ బోవును! అనిన శకటదాసుఁ డమాత్యా! చేసినప్రతిజ్ఞ నెఱవేఱలేదుగాన బహుకష్టములు పడినను పగ్గదను నభిప్రాయముతో నడవికిఁ జనుంగాని పంతము గొనఁ డని చెప్ప నట్లైకావచ్చును, నీవుపొమ్ము నేను మలయకేతువుం దర్శింపఁ బోయెద ననఁ జాటుననుండి వినుచున్నవాఁడు గాన పర్వతకపుత్రుఁడు నేనేవచ్చితి నని యెదుటికి వచ్చి నమస్కరించి యమాత్యా శిరోభారము తగ్గినదా యనియడిగెను. నీకు రాజ్యభారమును పైఁబడినపుడుగాని నాశిరోభారము వదలదని రాక్షసుఁడు కుమారా నీకచిరకాలముననే రాజ్యము లభించును, చంద్రగుప్తుఁ డిదివఱకెన్నఁడు రాజ్యముచేసి యెఱుఁగఁడు గాన సహాయములేక పాలింపలేఁడు. చాణక్యుఁడు వానినుండి తొలఁగినాఁడు కనుక పట్టణమునందలి నందులయం దనురక్తులై చాణక్యునకు జడియు చుండువా రిపుడు నిన్ను జేరెదరు. రాజుపై నొకకాలును మంత్రిమీఁద నొక్కపాదమును వైచియుండు రాజ్యలక్ష్మి మంత్రితొలఁగుటచే నొంటికాలున నిలువలేక క్రిందఁబడును. అనుభవములేని రాజు ప్రెగ్గడను వెడలఁ గొట్టి నోటిలోనుండి స్తనమునూడఁ దీయఁబడిన పసిబిడ్డవలె దుఃఖింపక మానఁడు కాఁబట్టి మన మిప్పుడే సేనలను గొనిపోయితిమా పురజనులు నందపక్షపాతులు నీవు, వీరుఁడవు, చంద్రగుప్తుఁడు క్రొత్తగ నేలనేల వచ్చినవాఁడు నపరిచితుఁడును గనుక జయము నీయదియే యని జ్యోతిష్కులఁ బిలువుఁడన మొదటనే యపశకునసూచకముగ క్షపణకుఁడు (జీవసిద్ధి) వచ్చి యయ్యా! నీవడుగు ప్రశ్నకు వేళమంచిది కాదు గనుక కుసుమపురముపై దండెత్తిననేని జయింపలేవని చెప్పెను. వేఱొక సాంవత్సరికు నడిగితెలిసికొందము గాక యనుకొనుచు నందఱుం దమతమ విడిదలకుం బోయిరి.

బసలో మలయకేతువు కూర్చుండి భాగురాయణుఁడు చెప్పినట్లు రాక్షసుఁడొకవేళ చేయునేమో యను సందేహము నన్ను బాధించుచున్నది, నమ్మకము కలవాఁడైనను నమాత్యుని నేనెట్టివాఁడని నిశ్చయింపలే కున్నాను, ఈ విషయమై భాగురాయణునే యడిగెదనని లేచి యాతనియొద్దకై నడచుచుండెను. అక్కడ భాగురాయణుఁడు "ఆహా! చాణక్యుని నీతిచిత్రము భగవంతునివలె నదృశ్యమైనది, ఆయన సెలవు ప్రకారమే మలయకేతువునకు హితుఁడనుగా నుంటిని, ఇఁక వానిని మోసపుచ్చు దినము

లు సమీపించినవి. నమ్మినవానిని మోసపుచ్చుట కష్టము! ప్రభునియోగము దాఁటుట యంతకంటెను గష్టము! అనుకొనుచు నొక్కచోఁగూర్చుండిన మలయకేతువు నచ్చోట విరోధుల దగ్గఱనుండి చారులు పురమునఁ బ్రవేశించి తమతమచేయుపనుల నెఱుంగకుండ వలయునను తలంపుతో మలయకేతు వుండుపురములో భాగురాయణుఁ డెవ్వరుగాని యింతకుమున్ను క్రొత్తవారీయూరు చేరువారు నీగ్రామములోనుండి బైటియూరుపోవువారును నాముద్రను బొందనిది పోఁగూడదని యాజ్ఞచేసియున్నందున నామిఁవమీఁదఁ దనకార్యము నిర్వహించుకొనవలెనని జీవసిద్ధిక్షపణకవేషముతో నక్కడకువచ్చి ముద్రయడిగెను. "నీవురాక్షసునిపనిమీఁద నరుగుచున్నావా" యనిభాగురాయణుఁ డడుగఁగాఁ జెవులు మూసికొని "నే నాతనిపే రెక్కడ వినఁబడదో యక్కడకుఁ బోవుచున్నా" ననియెను. ఏమి నీకాతనియందింతకోప మనియాతఁడడుగ నాతనిపై నాకుఁ గోపములేదు నేనొనర్చినపనులకై నేను సిగ్గుపడుచున్నానని జీవసిద్ధిచెప్ప నావృత్తాంతమేమని భాగురాయణుఁ డడిగిన "నదియంతరహస్యము కాదుగాని నీతోఁ జెప్ప వలనుపడ" దను నాపురుషుని మాటలకు "నీవు చెప్పవేని ముద్రను నీకు మేమివ్వ" మనిన జీవసిద్ధి తానువచ్చినపనియు నది తెలుపుటకే కనుక నిఁకఁ జెప్పకపోనేల యనిభయపడినవానివలె నటించుచు "నయ్యా చెప్పెదఁ జెప్పెద" నని యిట్లనియెను:—అయ్యా! వినుము మొదట మేమిద్దఱము మిక్కిలి స్నేహితులముగా నుండఁగా నాచేతనతఁడు విషకన్యను బెట్టి పర్వతేశ్వరునిఁ జంపించినాఁడు. ఆకారణమున నేను రాక్షసస్నేహితుఁడ నని నన్ను జాణక్యుఁడు పురము వెడలఁగొట్టించినాఁడు. మరల రాక్షసుఁ డిప్పుడింకొక పనిని జేయింపఁ దలఁచినాఁడు. దానిచే నే నీలోకమునుండియే వెడలఁగొట్టఁబడెదనని జడియుచున్నాను, అని. అదివిని భాగురాయణుఁ డోయీ! సగపాలీయవలసివచ్చునని పర్వతకుని జాణక్యుఁడు కాదా చంపించినది? యనియడుగఁగాఁ బాపమా బ్రాహ్మణుఁడు విషకన్య పేరేవినలే దని యతండు బదులుచెప్పెను.

మలయకేతువు తనతండ్రి యేనాఁడో చచ్చినను వీనిమాటలవలననాఁడె చచ్చినట్లు తలఁచి "రాక్షస! మిత్రుఁడవనినీపై సకలభారముంచ మమ్ముసుఖమున ముంచితివి. నీవు నిజముగ రాక్షసుఁడవే" యని కన్నులు కమరింప భాగురాయణుఁడు తనలో నీతఁడు రాక్షసునిఁ జంపఁ బోవునట్లగపడుచున్నాఁడు చాణక్యునియభిప్రాయమదికాదు, కనుక వారించెద నని, కుమార! కొంచెమునేపు కూర్చుండుము కొన్నిసంగతులు చెప్పవలయును, సర్వార్థసిద్ధి యపుడు జీవించి యున్నందున నాతనికయిష్టుఁడను బంధుగు ఘాతకుండు బలియుఁడు నగుటచే సమయమును బట్టి రాక్షసుఁడు మీ

తండ్రిఁ జంపెను ఇపుడు ప్రభువుగా నీవుండుటచే నీయందు నట్టిమనసు నేకలిగియుం డును. కనుక మనకార్యము కొనసాగునంతకు నాతని నేమియుం జేయకుము పనితీరిన వెనుక నీయిష్టము వచ్చినట్లు కావింపు మని చెప్పఁ జీవసిద్ధి సంతసించుచుఁ బోయెను.

చంద్రగుప్తచాణక్యుల వైరము విని రాక్షసుఁడు సేనలను బోగుచేయుచుండె ను. ఆతరుణము నెఱిఁగి సిద్ధార్థకుఁడు తాను ముద్రవేసి దాఁచిన నగలను సంగ్రహిం చుకొని చాణక్యుఁ డిచ్చినయుత్తరముం బట్టుకొని మలయకేతువు నొద్దకు రానెంచి భాగురాయణుని ముద్రలేకయే యెందో పోవువానివలె నాతఁడున్నపురము నడుమనే చ నుచుండ భటులు వానింబట్టి భాగురాయణమలయకేతువులకడకుం దెచ్చిరి. ఏలము ద్రలేకుండ నేగెదవని వారడుగ రాక్షసుని కడనుండి చంద్రగుప్తునియొద్దకుఁ గొనిపో వుచుండు జాబునందలి కార్యగౌరవమున నని వాఁడుత్తరమిచ్చెను. ఆయుత్తరమును వారువుచ్చుకొని ముద్రచెడకుండ విప్పి చదువ నందులో నెవ్వ రెవ్వరికి వ్రాసినది మాత్రములేకుండ సూచనగాఁ "దాము నాపగవానిం జెరచి సత్యము నిరూపించిరి, నేఁ జెప్పిన యాసైన్యగురికి నన్నై దయచేయుటకు నిశ్చయులకిందు వారమానమాటలఁగ డవకు, తామంపిన యాభరణములందినవి, శుభసూచకముగాఁ గొన్నంపితిని కొన్ని మాటలితఁడు మీతోఁ జెప్పు" ననియున్నది. దీనిసత్యమేమనిన భయమునటిం చుచుండు సిద్ధార్థకుంగొట్టిరి. దెబ్బలుసహింపఁ జాలక యటునిటు నెగుచుటలోఁ జంకనుండి నగలనుంగిందికి జారవిడిచెను. అవి తీసి రాక్షసముద్ర దానిపైనుండుటఁ గాంచి నోటి మాటలుగ నీతో రాక్షసుఁడేమి చెప్పె నని బాధించి యడిగిరి. బాధస హింపలేకపోయి వాఁడు నిజమును జెప్పినట్లై "అయ్యా! వినుఁడు, చిత్రవర్మ, సిం హనాదుఁడు; పుష్కరాక్షుఁడు, సింధుషేణుఁడు, మేఘనాదుఁడు నను నైదుగు రు రాహితులు, మీయందు నమ్మిక గలవారు, మీరు మలయకేతువును జంపిన మొదటి ముగ్వురికిని నాతని రాజ్యమీవలయును, దక్కిన యిరువురకును గజాశ్వసైన్య మిప్పింపవలయును, వారికోరికలివి యని రాక్షసుఁడు చంద్రగుప్తునికి విన్నవింపు మనియె" నని వాఁడు చెప్పెను. దీనిపై నలుకయగ్గలమై మలయకేతువు రాక్షసుని బి లువనంపెను. ఆతండును సేనలను సిద్ధముచేసి మలయకేతువులోఁ జెప్పనేగఁ బ్రయా ణమై యతఁడిచ్చిన నగలను దానొకరికిచ్చియున్నందునఁ జాణక్యుఁడంపిన వాని యొద్దఁ గొనిన నగలను ధరించి, యేలపిలువనంపెనో యని సంశయముఁ గలిగియుండు రాజకుమారుని కడకువచ్చి తనలో భీతి సేవకులకు సహజముగానుండును, కాని రాజద్వ సమున నొక్కింత హెచ్చగునని భయపడుచుండె మలయకేతువు సిద్ధార్థకుఁడు తెచ్చి న జాబునగపఱచెను. దానిఁ జదివి రాక్షసుఁడు సిద్ధార్థకుని దీనిపత్త్రంపితిమేనియు

ను. వాఁడు మంత్రివరా నన్ను వీరు బాధించుటచే రహస్యమును దాఁపలేక పోయితి న నియెను నేను నీతో నేమి రహస్యమును జెప్పితినని రాక్షసుఁ డడుగఁగా నీవు చెప్పలే దుగాని బాధఁ దాళఁజాలక తోఁచినట్లంటి ననియతఁడు నుడివెను.

రాక్షసుఁడు మలయకేతువుతోఁ "కుమార! విరోధులిట్లుత్తరములు ముద్రలు పెక్కులు కల్పింతు" రనిన "నెన్నియైన వైరులు చేయుదురు దాని నటుండనిమ్ము, శక టదాసుని కైవడి వ్రాఁతయుఁ బర్వతకుఁడు ధరించునవి నీకొఱకై రాజకుమారుఁ డంపిన నగలను నా కెవరు సృష్టించిరా?" యని భాగురాయణుఁడు చెప్పి వేఱొక మిషపైనొక యు త్తరమునకు మాఱుగ శకటదాసుచే వ్రాయించి తెప్పించి యా రెండు లేఖలను సంపఠించెను ఆ వ్రాలు శకటదాసునివే యనుటకు సమ్మతించి యలంకారములు నేనొక సంతోషసమ యమున సిద్ధార్థకునకుఁ బహుమాన మిచ్చితిని, అతనికి స్నేహితుఁడుగానున్న నాయొద్ది వాఁ డైన శకటదాసుఁడు వ్రాసినది గనుక జాబు నేను వ్రాసినట్లె యొప్పుకొనవలయునని రా క్షసుఁడు పలికెను. నా తండ్రి యొడలి భూషణములు నీకుఁ బంపితిని, నీవు వానినొక సే వకునకమ్మితివి, కొన్ని యుత్తమముంపఁ గూడక నీవంపిన యాభరణములకు వీనికిని భేదమే మని యాపకశేషముగానున్న భూషణములనంటి మలయకేతువు పల్కెను. నేనివి వర కులయొద్దఁ గొంటినని రాక్షసుఁడు చెప్పిన రాజపుత్రుఁ "డివ్వియును మా తండ్రివియే, కాని మునుపిచ్చిన విరోధులు నా నగలు సంగ్రహించి యమ్మించిన నమ్ము వెలవెట్టి నీవు కొనుచున్నావా" యని కోపింప దైవమా యిదియును జాణక్యుని కృత్యమేనా! యని రాక్షసుఁడు విచారించి శకటదాసుని యెడల నాకుంగల ప్రేమకు నాతఁడిట్లు చేసి యుండవలసినదే! యని యాలోచింపఁదొడంగెను.

పిమ్మట నుబంధి నాజనకుని మడియించి నాకు మిక్కిలి కూర్చువాఁడవలె నటించె దవు నిన్నే నమ్ముటకు నాకువలనులేదని మలయకేతువు పలుక "రాజపుత్రా! యీవిషయ ము దైవమునకు బాగుగఁ దెలిసియుండు"నని యా రాక్షసుఁడన దైవమునకంటె జీవసి ద్ధిఁ జక్కఁగ నెఱుఁగు యను మలయకేతువు మాటలను హరిహరీ! యీతఁడు (జీవసిద్ధి యు) ను జాణక్యసేవకుండేనా! యని రాక్షసుఁడు వగవసాగెను. ఇట్టిమేఁకవన్నె పు లులతో నొకరిపైకేగుట నాకుఁ దగదు నీవును నీ చెలికాండ్రును బోయి చంద్రగుప్తుఁగూ డి నాపైఁ బడుడు, నిన్ను మంత్రినై నేనొక్కఁడనె చంపెదనని పర్వతకుని కుమారుఁడు రాక్ష సుని విడిచి నోటిమాటలుగా సిద్ధార్థకుఁడు చెప్పినవారిలో మొదటి ముగ్గురుఁ దానేలు రాజ్యము కోరిరిగాన వారిని నిసభూమిలోనఁ బాఁతించి, గజాశ్వకత్వముం గోరుకొ న్న యిరువురు నేనుఁగులచేఁ ద్రొక్కించి చంపెను. రాక్షసుఁ డప్పుడు "హా! మిత్రనష్ట మున్ను గురువారిఁ జూడ నా వల్ల నష్టము గలిగెనా! నేనిఁకఁ బరాజయమున కేగవల

యున్నఁ గ్రోధశాంతి కాలేదు, యుద్ధముచేసి చత్తునఁ జందనదాసుని చెఱనుండి వి
డిపింపక యట్లుచేయలేను, విరోధిని గూడుట మంచిదేమొ యనిచింతింపఁ బౌరుష
హాని యగు నేమిచేయుదు నని వగచుచుఁ బోయెను సిద్ధార్థకుని నగలతోఁ విడిచి
రి. రాక్షసుపైఁ గోపమువచ్చిన యనంతరము మలయకేతువు నిజానిజములు తెలిసి
కొనలేని మూర్ఖుఁడని చావగామిగిలిన రాజలోకమాతనిని విడిచి చంద్రగుప్తుని సపరి
వారముగ నాశ్రయించెను. పాటలీపురము రాక్షసుఁడు చెలికానింగాపాడుటకై మాఱు
వేసమునఁ జొచ్చెను చాణక్యుఁడీఁక నెట్లయిన రాక్షసునిం దేలికగాఁ బట్టుకొనన
చ్చు ననియెంచి చందనదాసు నిపుడు కొఱ్ఱవేయించు చున్నామని వదంతికలిగించి
మా వానిరక్షించుటకై యమాత్యుఁడు వచ్చునని యుక్తిచేసి, సిద్ధార్థక సమిద్ధార్థకుల
కుఁ జండాలవేషమువేసి, చందనదాసుని వెంటనిడుకొని వారిని శ్మశానస్థలమునకుఁ
బొమ్మనియానతిచ్చె యీవృత్తమును రాక్షసున కెఱింగించుటకై యొక నిపుణుఁడగు
వానిం బంపె వాఁడు చాణక్యుని నీతియు యుక్తులును రాక్షసునినంటివానికే తెలియ
కున్న నింక నెవ్వరికి బోధయగునని కొనుచుం బోయె రాక్షసుఁడు పూర్వము నందులు
విహరించిన స్థలములను దిలకించి విచారించుచు జీర్ణోద్యానమున ముసుఁగు వెట్టుకొని
హా! రాజ్యమన్యులపాలైనది, రాజునందలి భక్తిం బోనాడి యందఱు వేఱొకనిం జేరి
రి, నేఁ జేయఁ జూచినపనులు నిష్ఫలములయ్యె, నేను వలలేని యట్టివలె నుంటిని, గుల
ము నాశమునందినను నా స్నేహము భూపాలునిపై నుండి విడువదు, ఐతి నేను చంద్రగు
ప్తుని గూడుదు నని యవినీతుఁడు మ్లేచ్ఛుఁడు నగుమలయకేతువు తలంచెను, అని తల
పోసికొనుచు నందెవ్వరైన నగపడినఁ జందనదాసుని స్వస్థాంత మడుగవలయునని తి
రుగుచుండఁ గాంచి యెదుట నొక చెట్టునకు ఉరిపోసికొని చచ్చుటనవలెఁ బ్రయ
త్నింపఁగా రాక్షసుఁడు సమీపించి నావలె నీకునింత దారుణముచేయ నేలవలసివ
చ్చె నని యాతని నడిగెను. స్నేహితుని కపాయమువచ్చె నపుడిట్లేకదా చేయవలసినది
యని యాపురుషుఁడు చెప్పెను. రహస్యము గానిచోఁ గొంచెము నాకుఁ దెలుపుమని రా
క్షసుఁ డడుగ నెచ్చెలిమృతుఁడగునపుడు నేనాలస్యముగ బ్రతికియుండి నీతో నేలచె
ప్పుచుఁ గూర్చుండ వలయును. కాలహరణముచేయక నేనుఉరిపెట్టుకొందును నన్ను మా
టలాడింపకు మని యాతఁడు త్వరపడుచుండ నాకంటె నెక్కుడు సహృద్వ్య
సనము గలిగియున్నాఁ డీతఁడని విచారింపుచు నాతో నీవిషయమును దప్పక చెప్పవ
లయు నని రాక్షసుఁడు నిర్బంధింప నాతఁడు చేయవలసిన పనియు నదియే గనుక యి
ట్లయిన వినుము:—చందనదాసుఁ డను రత్నవర్తకుని ప్రియమిత్రుఁడు విష్ణుదాసుఁడు
నాకత్యంతస్నేహితుఁడు, రాక్షసుని బిడ్డను భార్యను జందనదాసుఁడు దనయింట నుం

చుకొన్నాఁడని, చాణక్యుఁడువిని వానినివధింప వధ్యస్థానమునకుం బంపఁగనె యా విప్రునియొద్దికి విష్ణుదాసుఁడు చని యార్యా! నాసర్వస్వమును బుచ్చుకొని చందనదాసుని విడువుమని బతిమాలిన మాకు ధనాశలేదు, రాక్షసకుటుంబము నప్పగించినగాని విడువమనినందున జందనదాసుండు కడతేఱునను వగపుతో విష్ణుదాసుఁ డగ్నిప్రవేశము చేసిప్రాణమొందెదనని యెందోఁచనినాఁడు, ఆయశుభవార్త నాచెవిం బడకుండ నేనును మరణము నొందవలయు నన్నిఁకఁ బలుకరింపకు మని త్రాడునరిగమెడం దగుల్చుకొనఁ బోయిన రాక్షసుఁడు మిత్రుఁడా! చందనదాసుఁ డిప్పటి కింకను బ్రతికియుండునా? యిదిచెప్పుమన వధ్యస్థానమునకుఁ దీసికొనిపోయియు నింకను రాక్షసకుటుంబ మెక్కడనున్నది చెప్పుమని బలవంతపెట్టుచున్నారని యతఁడు చెప్పిన నట్లయిన నేఁగత్తిగొనిపోయి వధ్యుని రక్షించెద నీవీఘోరప్రయత్నము మాని విష్ణుదాసు నగ్నిప్రవేశమునుండి తొలఁగింపుమని యమాత్యుఁడు నుడివెను. అంతట నతిత్రాకృవదలి యాతఁడు స్వామీ! చర్యనుబట్టి యెంచగా మీరమాత్యరాక్షసునివలెఁ దోఁచుచున్నారు, కొంతకాలముక్రిందట శకటదాసు నెవ్వరో కత్తిచేఁగొని కొఱ్ఱయొద్దికి వచ్చి విడిపించుకొని పోయినది మొదలు పరులెవ్వరుగాని సాయుధులైవచ్చినఁ బట్టుకొండని చాణక్యుని యుత్తరువుకావునచే నిన్ను గత్తిని జూచిరా రాజభటులు పట్టుకొందురు" అనిపురుషుఁడు పలికెను నాథా! చాణక్యుఁ డొనర్చుకృత్యములు నిక్కముగ నిశ్చయింప లేకున్నాఁడను! ఏమైనను గానిమ్ము నేనాలస్యము చేసిన మిత్రుఁడు మృతుఁ డగుట నిక్కము గనుక నేనిపుడు బోవుదు నని వెళ్ళెను. పురుషుఁడు నెందోచనియెను. చండాలవేషముతో సిద్ధార్థకసమిద్ధార్థకులు చందనదాసుని వెంట నిడుకొనిపోవుచు "చూడుండు లోకులు! స్నేహితునిపైఁ గనఁబఱిచిన ప్రేమకు ఫలమిదిగో! రాజున కిష్టములేనిపని నొనర్చి యిట్లయినాఁడు, ఇప్పుడైన రాక్షసకుటుంబము దెప్పించి యిచ్చిన వీని విడుతురు" అని చెప్పుచుండిరి. వెంట వచ్చు భార్యను బుత్రుంగాంచి సెట్టి నేను జెలికాని కార్యముకై చంపఁబడి స్వర్గమునకుఁ బోయెదను, కాని పాపమొకటిగాని నేరముగాని చేసినవాఁడనుగాను, బిడ్డనింగొని నీవింటికిం జనుము నన్నాటంక పెట్టకు మని బతిమాలుకొనెను. నాథా! నీవు గ్రామాంతరమేగుచున్నాననని విడిచెదనుగాని లోకాంతరమునకు బోవుచుండ నెట్లాటంక పెట్టకుందును, నీతోడ నేనును వత్తునని యామె యేడ్చుచుండెను. లోకజ్ఞానమెఱుఁగని పిల్లవానిం బెంచుటకు నీవును నేనుగూడ లేకున్న నెట్లు కనుక నీవుండుమని యాలిం బేహాని యోదార్చుచుండెను ఘాతకులు చందనదాసుం బట్టి కొఱ్ఱపై నెక్కింప సిద్ధముగానుండ సెట్టికొడుకు మా నాయనను బ్రతికింపరా? మానాయనం బ్రతికింపుఁడని యేడువ నంతలో రాక్షసుఁడు

వత్సా! బెదరకుము నేనిదిగో రక్షించెద నేడువకు మేడువకు మని వచ్చెఁ జం
దనదాసుఁడు మిత్రుఁడా నీప్రతిజ్ఞ లన్నియు నేమయినవి, యిట్లువచ్చితివే యని యడి
గిన రాక్షసుఁడు హితుఁడా! నన్నుఁ గందింపకుమని చండాలురతో నోరీ! నేనెవఁడు
వచ్చితి నని చాణక్యునితోఁ జెప్పుఁడు. అనవుడు నొకఁడు చందనదాసునొద్దఁ గా
పుండి యొకఁడు రాక్షసుని జాణక్యుని కడకుం గొంపోయెను. రాక్షసుఁ డచ్చటి
కిఁబోయి యహో! మనములో రాఁజుచున్న కోపాగ్ని చేసీతని సుగుణములు నాకు నెఱుం
చినవి కావుగాని గుణములకు రత్నాకరమువంటివాఁడుగదా యీచాణక్యుఁడు! అ
నికొనియాడుచుండఁ జాణక్యుఁడువచ్చి నీకొఱకు నేనును జంద్రగుప్తుఁడును రాత్రిం
దివములు నిద్రాహారములు మాని వెదకుచుంటిమి నమస్కరించెద నేను జండాలస్ప
ర్శగలవాఁడను నన్ను దాఁకకుము రాక్షసుఁ డనఁగ, నోయీ! వారు మాలవారందు
కారు, నేనొనర్చిన యంత్రముగా యిది వేఱుకాదు, శకటదాసున కేమియుం దెలి
యదు. నీకు వనములోఁ గనఁబడినవాఁడు నాఁటి వాఁడు నగలు, భూషణములు,
నిన్ను మంత్రినిగాఁ జేసికొనఁగోరి నేను గావించిన పనులు; అని చాణక్యుఁడు చెప్ప చంద్ర
గుప్తుఁడు వచ్చి యాతనికి నమస్కరించెను. తెలిపినలరాజునకు బహిరాశ్వాసిన
మంత్రివలన సంపదా దేనియును లేదని రాక్షసుఁడు చెప్పినఁ జాణక్యుఁడు సత్యహా
మునఁ దాయుధమును దాల్చి చంద్రగుప్తుని సచివ నేలుకొనఁ దలఁచితి వనకొంటి , ని
వును వచ్చితివి కాఁబట్టి చందనదాసుని ప్రాణములు రక్షింపఁ దలఁచితివేని యీపూ
యుధముం గొని చంద్రగుప్తున కభయమిమ్మనఁ జేయునదిలేక కత్తి యందుకొని యభయ
మిచ్చెను. అంతట భాగురాయణాదులు మలయకేతువుం గట్టితెచ్చి యీతనిఁ నేమిచే
యుటకు సెలవని యడుగఁ జాణక్యుఁడు రాక్షసుఁ డానతిచ్చినట్లు చేయుఁడు, నా
వుఁడు నాతఁడు నేనీతనితోఁ గొన్నిదినములు ప్రేమగానుంటిని గనుక చంపవలదనఁ
జంద్రగుప్త చాణక్యులు మలయకేతువు నాతని రాజ్యమునకుఁ బంపి తండ్రిసింహాసనము
నెక్కించిరి. రాక్షసస్నేహితుఁ డగుటచేఁ జందనదాసు నంతఃపురముపై నధికారి
ని గావించి యిదివఱకుఁ జంపఁబడిన వారుగాక మిగిలి కారాగృహములో నున్నవారి
కి, రాక్షసుఁడే మనకు హితుఁడు కాఁగాఁ దక్కినవారితో నేమిపని యని యందఱికి
స్వేచ్ఛయిచ్చిరి. రాక్షసుని సహాయమునఁ జంద్రగుప్తుఁడు రాజ్యమును హాయిగాఁ బాలిం
చుచుండఁ జాణక్యుఁడు తనపంతము చెల్లినందున సంతసించుచును బ్రహ్మనిష్ఠాపరతంత్రుఁ
డైన జపతపంబు లొనర్చుకొనుచుండెను.



3 మాళవికాగ్నిమిత్రము.

శుంగవంశస్థుఁడైన పుష్యమిత్రుఁ డనురాజు పూర్వకాలమున మగధరాజైన బృహద్రథునికి సేనాపతిగా నుండి యాతనిం జంపి మంత్రియగు మౌర్యునిఁ జెఱఁబెట్టి రాజ్యమెల్లఁ దానె కొని విదిశాపురమును రాజధానిగాఁ జేసికొని యేలుచుండెను. అతఁడు తనకు ముద్దిమి రాఁగా కుమారుఁడైన యగ్నిమిత్రునకు రాజ్యమిచ్చి తాను దైవధ్యానమునఁ గాలముగడపుచుండెను. ఇట్లుండియు నొక్కొక్క విషయమునఁ బుత్రునకుఁ దనకును సరిపడక వేఱుండెను. అగ్నిమిత్రుఁడు తండ్రివలన లభించిన భూభారము నప్రమత్తుఁడై వహించి ప్రజారంజకముగ నేలుచుండెను. ఈతనికి ధారణియను పట్టపుదేవియు నిరావతి యనుభోగస్త్రీయును గలరు. ధారణియందు వసుమిత్రుఁ డనుతనయుఁడు, వసులక్ష్మియను పుత్రికయుఁ గలిగిరి. ఆధారణీదేవికిఁ దక్కువజాతివాఁ డగువీరసేనుఁ డనుతమ్ముఁడు కలఁడు. అగ్నిమిత్రుఁ డాతనికిఁ గొంతసేనయిచ్చి దుర్గాధిపతినిగా నియమించెను.

విదర్భరాజైన యజ్ఞసేనునిపినతండ్రికొడుకు మాధవసేనుఁడు తనభార్యను సోదరియైన మాళవికను మంత్రియగు సుమతిని నాతనిచెల్లెలు కౌశికిని మఱికొంతపరివారమును వెంటఁబెట్టుకొని యొకనాఁ డగ్నిమిత్రునితో సంబంధము చేయవలయునని వచ్చుచుండ యజ్ఞసేనుఁడు వానిని ముట్టడించెను. ఆముట్టడిలో మాధవసేనుఁడు భార్యాయుక్తుఁడై పట్టువడినందున వారినిఁ గారాగృహమునఁ బెట్టెను. సుమతి యాయుపద్రవమునుండి తొలఁగించి మాళవికను దీసికొని చెల్లెలితో మిగిలిన సేనను గూర్చుకొని యగ్నిమిత్రుని యొద్దికి రావలెనని వచ్చుచుండఁ మార్గములోఁ గిరాతులచేఁ జెదరఁగొట్టఁబడెను. సాహసమున సుమతి యెదిరించెను గాని వారిచేతిలోఁ బ్రాణము నొందవలసివచ్చెను. కౌశికి భయవిహ్వలయై మూర్ఛవోయెను. తక్కినవా రెక్కడెక్కడికో చెదరిపోయిరి. కిరాతులు మాళవికను దెచ్చుకొని పోయిరి. వీరసేనుఁ డాకన్యను వారివలనఁ గొని యక్కగారికి వినోదార్థము పంపెను. కౌశికి తెలివివచ్చి యన్నగారికన్నియుఁ జెప్పి కాషాయవస్త్రములఁ దాల్చి పరివ్రాజికావేషముతో పండితకౌశికియనుపేర ధారణీదేవిని నాశ్రయించి పురాణకథలచే నామెను వినోదపెట్టుచు గౌరవముగా దినములు జరపుచుండెను. మాళవికను ధారణీదేవి గణదాసుఁడనునాట్యాచార్యుచే నాట్యము నేర్పించుచు భర్తకంట నామెను బడనీయక రహస్యముగా నుంచెను. రాణి యిరావతికి హరదత్తుఁడను నాచార్యునిచే నృత్యము నేర్పించుచుండెను. పండితకౌశికికి మాళవిక సద్వంశమందుఁ బుట్టిన దని తెలియును గాని గోప్యముగా నుంచెను. మాళవిక కాషాయవస్త్రముదాల్చి యోగినివలె నున్నను కౌశికి యని యెఱుఁగునుగాని బైటఁబెట్టలేదు

అగ్నిమిత్రుఁడు తనయొద్దికి రాఁబోవు మాధవసేనుఁడు చెఱఁబెట్టఁబడినది విని యజ్ఞసేనునియొద్దకు 'మీపినతండ్రికొడుకు నిట్లుచేయుట మంచిదికాదు, నాతో సం

బంధము చేయవలెనని యున్నాఁడట, నన్ను గూర్చి యాతనిని జెఱనుండి విడువవ లయు' నని వ్రాసియంపిన 'నేనంగీకరింగాని మీ రెఱుఁగనిదిలేదు, మాళవిక యెందో తే లిపోయినది, వెదకించెదను, మీవద్దఁ బందెలోనున్న మా మౌర్యమంత్రిని విడిచినఁగాని తిరా నే నీతని విడిచెద' నని యజ్ఞసేనుఁడు మాఱుజాబు పంపెను. దానిపై నగ్నిమి త్రుఁడు వలిగి వీరసేనునిచేత 'యజ్ఞసేనుఁడు నూతనముగా నధికారమునకు వచ్చినవాఁడు గాన గ్రొత్తగా నాటిన చెట్టువలె వేఱునాటియుండఁడు కావున బట్టి యాతనిం బట్టికొని రమ్మ ని యానతిచ్చె. ధారిణియొకనాఁడు తనయొద్ద మాళవిక నిల్చియున్నట్లును మిగిలిన పరిచారకు లు చుట్టును గొలిచియుండినట్లును పటము వ్రాయించి దానిని చిత్రశాలఁ బెట్టుకొని చూచు చుండియుండెను. అపు డగ్నిమిత్రుఁ డక్కడకు వచ్చి ముచ్చటలాడుచుఁ బటము ను గాంచి 'దేవీ! నీసమీపమున నున్న యీచిన్నది యెవ్వ' రని యడిగెను. దేవియట యిష్టములేక ప్రసంగాంతరమునకై [illegible] బాల్యస్వభావమునఁ [illegible] వసు లక్ష్మి యీమె మాళవిక యని చెప్పివేసెను. అప్పటినుండి మాళవిక [illegible] గోప్యము గా రక్షింపఁబడుచుండెను. పిమ్మట అగ్నిమిత్రుఁడు తనవిదూషకుని వెంటఁగొని గౌతము ని బిలిచి పటమునందుఁ గనఁబడిన మాళవికను ప్రత్యక్షముగాఁ జూపింపఁగల యుపా యము చెప్పుమని యడుగ నాతఁడు హరదత్తగణదాసులయొద్దకేగి 'మీ యిద్దఱిలో నెవ్వ రధికు' లని ప్రశ్నించెను. 'నాకంటె హరదత్తుఁడు సమానుఁడు కాఁడని యొకఁడును, నాకంటె నీతఁడు [illegible] [illegible] ఘనుఁడు కాఁ డని యొకఁడును [illegible] నాట్యశాస్త్రమును [illegible] [illegible] మనవిచేసికొనిరి. రాజది గౌతముఁడు చేసిన [illegible] యనుగ్రహించెను. 'నాట్యాచార్యు లారా! [illegible] [illegible] [illegible] [illegible] యని [illegible] వాద మాయిద్దఱిం జెప్పి న్యాయమును విచారింపు మని కోరిరి. [illegible] 'నేను [illegible] [illegible] దేవి పక్షపాతము చేసినట్లుండును గనుక [illegible] [illegible] ము నున్న ధారిణియు [illegible] [illegible] యని వారిని పంపించెను. [illegible] [illegible] నము [illegible] మెప్పుకొను [illegible] దేవి [illegible] [illegible] ను వయసునందును గణదాసుఁడే [illegible] [illegible] [illegible] శాస్త్రము చెప్పవ వచ్చుటకుఁ దగ్గును. అగ్నిమిత్రుఁడు యోగినితో 'పూజ్యా! మీవిద్యయు నం దుఁ బక్షపాతులము, మధ్యస్థురాలవు నీవు వీరి వివాదమును దీర్చి [illegible] [illegible] లో నిర్ణయింపు' మనెను. 'రాజనగరము సమీపమున నుండఁగాఁ [illegible] [illegible] పరీక్ష చేసినట్లు నీయుకుట నేను [illegible] [illegible] [illegible] [illegible] గాని [illegible] చార్యులను [illegible] [illegible] [illegible] [illegible] [illegible]! [illegible] [illegible]

నే నాయందలిసిరిగి, ఎక్కువపండితుఁడైనను బోధించుటయం దసమర్థుఁడుగున్న, బోధనాశక్తి బాగుగనున్నవారికిఁ బాండిత్యములేకుండవచ్చును గనుక మీరు మీరు నేర్పియున్న శిష్యురాండ్ర బరీక్షింతు మని నిశ్చయించెను. ధారిణి మాళవిక క్రొత్తగా నేర్చుకొనుచున్నందున నెగిరిట్లు పరీక్షయిన్వలేకపోవునేమో యనుభయమునందుండి 'యొకవేళ నేర్చుకొనువారు తెలివితేటలులేనివారైనయెడల నదియును గురునిలోప మేనా!' యని యడుగ 'నది నిజమే శిష్యులను జేర్చుకొనుటలోఁ గూడ గురుని తెలివితేటలు బయల్పడు' నని కౌశికి చెప్పెను. గణదాసుఁడు దేవితో 'నమ్మా! నీవు సమ్మతించి నన్నొప్పింపవలయును, ఎన్నిదినములో కాలేదు గనుక నే మాళవికను బరీక్షచేయించినచో నా సామర్థ్యము వెల్లడియగు' నని ప్రార్థింపఁగా నదియంతయు రాజు మాళవికను జూడుటకై చేసిన యత్నమని గ్రహించి కోపముతో నామె మొగము త్రిప్పుకొనియెను. 'దేవీ! నీవు కోపగించిన నన్నవమానముపాలు చేయుదు' మని గణదాసుఁడు వేఁడుకొనిన పిమ్మట పరివ్రాజిక 'నయము నందు గణదాసుఁడు పెద్దగాన ముందతని శిష్యురాలైన మాళవికను బరీక్షింతము' నావుడు పరిమితభూషణములతో మాళవికను దీసికొనివచ్చిరి. ధారిణి 'నాథా! మీరిట్టి నేర్పు రాజ్యకార్యములలోఁ గూడఁ జూపిన బాగుండు, నని' కోపవిన్యాసములు విడనాడుము దొరకక్కరేఁ గదఁ బడుచుటకై నాదించుట యొక్క పెద్దనను గదా, నేనందేమియు నెఱుఁగ' నని రాజూరడించుచు గౌతమప్రేరితుఁడై మాళవికను జూచుచు నుబ్బూటలూరఁజొచ్చెను. శర్మిష్ఠచేసిన కృతియొకటి మాళవిక నభినయింపఁగాను 'హృదయమా! యీప్రియుఁడు దుర్లభుఁడు, కాన నీవీయాశవిడువుము, ఏమి! నాయెడమకన్ను అదరుచున్నది! మరల నీతని నెట్లు చూడఁగలను, నాథా! నన్నుఁ బరాధీనురాలనుగా నెఱుఁగు' మను నర్థముగల పాటను జక్కఁగ మాళవిక యభినయించిన రాజు దాని యర్థగాంభీర్యమునకు మఱింత విహ్వలుఁ డాయెను. పిదప మాళవిక యెడమచేయి నడుమున నంటఁబెట్టి కుడిచేయి క్రిందికి వ్రాల్చి క్రిందికిఁ జూచుచు నిల్చెను. పండితకౌశికి 'నేను జూచినంతవఱకు నర్థానుగుణముగ నవయవములయం దభినయము కనఁబడినది, నిర్దోషముగ లయలోనికిని పాదవిన్యాసము కూడియున్నది, సామిరింతయును లే' దని చెప్పిన నగ్నిమిత్రుఁడు 'నాకు స్వపక్షమునందుఁగల గౌరవము పోయెననియెను. గణదాసుఁడు నాతనిపక్షము ననుమోదించెను. మాళవికను గురునితో నాట్యశాలలోనికిఁ బనుపని యాజ్ఞయిచ్చి తానుజూడవలసిన పంతియౌ కాన రాజు హరదత్తునితో 'నిపుడు నిను రేపు పరీక్షింతుము' మని మిషచెప్పి భోజనమున కేఁగెను. పరివ్రాజికవలన గణదాసుఁడే యన్నివిధముల నధికుఁడని తేలినపిదప రాజేంద్రుఁడింక మాళవిక మరల నెప్పుడు కనఁబడునో యని వగచి గౌతమునితో

నింకొకమా ఱావనిత కనఁబడు నట్లు చేయుమని చెప్పెను. ఇరావతి యొకప్పు డగ్నిమిత్రు నుద్యానవనమునందుఁ బొదరింట విహరించుటకై రమ్మని నిపుణిక యనుతన దాసిచే వార్తయంపియుండె నదివిని, గౌతముఁడు పూఁతపట్టకున్న యశోకమున కిపుడు దోహదము చేయుటకై వెళ్ళవలె నని తలంచు ధారిణీదేవినుయ్యాల మీఁదినుండి తనచపలత్వమునఁ బడఁద్రోసెను, కాలునొప్పియెత్తి యామె పూలతోఁటకుఁబోవలనుపడక తనకాలియందెలు మాళవికకిచ్చి 'నీవు కాంచనాశోకమునకు దోహదము చేసిరమ్ము, అయిదుదినములకుఁ బూఁతపట్టెనా నీయభీష్టము తీర్చెద' నని చెప్పి వకుళావళిక యనుచెలిని జతయిచ్చిపంపెను అప్పుడావకుళావళిక యొద్దకు గౌతముఁడు వచ్చి 'నేను రాజుగారిం దీసికొనివచ్చి యశోకవృక్షము కడనున్న పొదలో దాఁచియుంచెదను. నీవు మనరాజు మాళవికం బాగుగఁ జూచుటకుఁ దగిన వీలు చేయు' మని చెప్పి యేగెను. దేవియిచ్చిన యందెలు నాసమయమునఁ గాళ్ళకుఁబెట్టుటకుఁ బారాణి యుఁ బట్టుకొని వెనుక వకుళావళిక మెల్లఁగ వచ్చుచుండె మాళవిక ముందు నడచుచుండెను. గౌతముఁడు 'నీకొఱకిరావతి యుద్యానమునఁ గాచుకొని యుండును గావున నక్కడికిఁ బోవుదము ర' మ్మని విరహతాపమునవాడి యిరావతి యేమనుకొనునో య' ని యనుమానపడురాజుం దీసికొని పోయి యా యారామములోఁ బ్రవేశపెట్టెను. ఇంతలో మాళవికయొక్కతెవచ్చి 'హా! యెదుటివానిమనస్సు కనిపెట్టలేక వెఱ్ఱిదాననైతిని, రాజుకృపయ యెట్లున్నదో, ఈబాధ మన్మథుఁడు నాకెంత కాలము పెట్టునో! నేనీసంగతి చెలులతోఁ జెప్పుటకు సిగ్గుపడుచున్నాను' అని యాలోచించుకొనుచున్నయామెం గౌతముఁ డగ్నిమిత్రునకుం గనఁబఱచెను. అతఁడతిసంతోషముతోఁ జూచుచుండెను. వకుళావళిక యంతటవచ్చి కాళ్ళకు లత్తుక (పారాణి) పెట్టి తడియార్చి దేవిగారి పాదనూపురములు తొడిగి 'చెలీ నీవిప్పుడు ప్రభువుగారి పజ్జకు నేగుదానివలె నుంటి' వనిన 'నోసీ నేనేమియు నెఱుఁగను, నీవేలయిట్లనెద' వని మాళవిక మరుగుపఱపఁగా 'నమ్మాయి! నీవు చెప్పకున్నను నీయవయవములు చెప్పవా' యని చెలికత్తియామెకుసమాధానము చెప్పెను. 'దేవివలని భయమున నేనేమియుఁ జేయలేకున్నా' నని మాళవిక యనవుడు, 'సఖీ! తుమ్మెదలు మూగునని పువ్వుల నలంకరించుకొనరా, కావున నీవు భయము విడిచి యాయత్నము చేయుము నేను నీకు సాహాయ్యము చేసెద' నని చెలియోదార్చినది. 'అయ్యో! దేవి నాకీయలంకారము నేల చేయించినది. ఇది మరణాలంకారమా వివాహాలంకారమా! అయిదునాళ్ళలోఁ బుష్పింపకున్న నన్నేమిచేయునో' యని మాళవిక విచారింప 'సఖీ! రాణినీకిది కారణము లేనిదే యానతీయదు, పూయునెడల నెట్టిగుణములేనిదికాన నీకేమి దోషము

కార్యమాది దేవియాజ్ఞ నెఱవేర్ప లేచి యశోకముం దన్నుమని వకుళావళిక చెప్పెను. మాళవిక యవస్థయు వకుళావళిక యుపదేశములును గాంచుచు వేదననొందుచు రాజుగారుండ నిరావతి నిపుణికను దీసికొని యాశైపునకై వచ్చుచుండగా రాజు చూచియును మాళవికయందుఁ గలయనురాగమున తామరతీఁగలపైనున్నయాసచే మొసలిబాధ లక్ష్యముచేయని యేనుఁగువలె నిశ్చింతుఁడై యుండెను ఇరావతి మాళవికను జెలికత్తెను దూరమునుండియె చూచి యనుమానపడి సమీపముగావచ్చి దేవిగారి యాజ్ఞయని విని పొంచిచూచుచుండెను మాళవిక యెడమకాలితో వృక్షముం దన్నినది. అది గౌతముఁడు చూచి 'మగువలారా! రాజిక్కడ నుండఁగనే దేవికిఁ బ్రియమైన చెట్టును దన్నితిరా' యని బెదరించుచు రాజుతోఁ గూడ నక్కడకు వచ్చెను. ఇదియు నిరావతియు చూచుచునేయున్నది. మాళవిక తొందరపడుచుండ వకుళావళిక 'ప్రభువా! దేవియనుమతిపైఁ జేసినందున నీచిన్నది నిర్దోషి క్షమింపు' మని తానుమ్రొక్కి యామెచే మ్రొక్కించెను. అట్లయిన నీయందుఁ దప్పులే దనిచేయిపట్టుకొని యామెను లేవఁదీయు రాజుం జూచి యిరావతి గౌతముని తంత్రమువలన వకుళావళిక యీమె నీకార్యమునకుం ద్రిప్పినది; ఎంతటి విరాగికైనను సమయానుగుణమైన యుపదేశము కోరికిఁ బుట్టింపకమానదు; అని కోపముతోఁ జాటుచాటున సమీపమునకు వచ్చుచుండెను. వకుళావళిక మాళవికం దీసికొని ధారణీదేవితోఁ దాము నెఱవేర్చిన దోహదముం జెప్పఁ బోవుచుండ, రాజు 'బహుకాలమునుండి యీవృక్షమువలె సంకురములేని నాశరీరమునకుఁ గూడదోహదముచేయు' మనిన మాళవికనడుచుచుండఁగా నిరావతి 'మాళవికా! యట్లుచేయుము, వృక్షముపువ్వులనే యిచ్చునుగాని యీభూపతి ఫలములను గూడ నీయఁగలఁడు' అని చటాలున వారిలోనికి వచ్చెను. అందఱును గలవరపడిరి. వకుళావళికం జూచి యిరావతి నీవుమంచిపనిచేయుచున్నావసి, మాళవికతో, నీవీయనయిచ్చఁదీర్పుమనిన వారిద్దఱు నందుకు మేమెవ్వార మనిచెప్పుచు నావలకుఁ జనిరి రాజుంగాంచి 'నిన్నునమ్మి వేఁటకాని సంగీతమును నమ్మిన మృగమువలె మోసపోయితిని, నీకిట్టి సంతోషసమయమిది యని తెలిసియున్న నేను భంగము చేయువానం గానని యిరావతి కోపము నొందిన 'ప్రాణనాయకీ! నీవువచ్చుట యాలస్యమైనందున వీరితో మాటలాడుచుంటినే గాని వేఱుకాదని రాజు బతిమాలుచున్నను వినక యంతిపురమునకుఁ బోవుచుండ నొడ్డాణమూడి కాళ్ళకుఁ జిక్కుకొన దానిపైఁగోపించి పాదములపైఁ బడు నాథునాకాంచికతోఁ గొట్టి యలుకమానకయే యేగెను.

ఉయ్యాలమీఁదినుండి పడినప్పటి కాలునొప్పి యెట్లున్నదని కనుఁగొనుట కిరావతి దేవియొద్దికేగినపుడు 'మనప్రాణనాథుఁడేలరాఁడే' యని ధారణి యడిగెను ఆసంమక

నిపెట్టి 'దేవీ! యింకను మన ప్రాణనాథుఁ డేమిటి?' యని జరిగినసంగతి యడిగియును నామెతో నిరావతి చెప్పెను. అందుకు రాణి మాళవికను వకుళావళికను సంకెలలు వగిలించి పాతాళగృహమున వేయించి తనవ్రేలనున్న సర్పముద్రయుంగరముఁ జూపినంగాని వారిని విడువవలదని మాధవిక యనుదాని కాజ్ఞయిచ్చి యచటఁ గావలియుంచెను. ఈవృత్తాంతమగ్నిమిత్రుఁడు విని గౌతమునితో 'నన్నుగూర్చి వీరికి సంభవించిన చెఱవిడువలయును ఉపాయమేమి' యని యాలోచింపఁగా నాతఁడు దానుజేయుతంతము నంతయు జెప్పి 'నేనువచ్చునప్పటికి దేవి యొద్ద నీవుండు' మనియెను. కాలునొప్పిచే మంచముమీఁదనుండి కౌశికచేఁ గథలువినుచున్న ధారిణియొద్దకు రాజేగి కూర్చుండెఁగా గౌతముఁడు మొగలిముళ్లతో చేతిబొట్టనవ్రేలిమీఁద గీచికొని జందెమును గాట్టఁబెట్టుకొని వడవడ వడంకుచు నక్కడికివచ్చి 'రాజా నేను దేవిపూజార్థమునకు రిక్తహస్తములతో రాఁగూడదని నిమ్మపండొకటి తోఁటలోఁ గోయఁబోఁగా వృక్షదేవత పామై నన్ను గఱచినది, నేను బ్రదుకను, పుత్రశోకములో నుండు మాతల్లిని రక్షింపుము; అనియేడువసాగెను. తనవలన నీతనికిట్టి యపాయము వచ్చెనని ధారిణి విచారింపఁ దొడఁగెను. రాజిట్లేగి యున్నాఁడు కావునఁ బాముకఱచినచోట గాట్లుగాని యాయంగమునఁ జీరివేసిగాని గంటులోనుండి నెత్తురుతీసిగాని విషముఁ బోఁగొట్టవలయును గాన వేగమున విషవైద్యుఁ డైనధ్రువసిద్ధియొద్దకుఁ దీసికొని పొమ్మని యూనాథ్రమెఱిఁగిన జయసేనను తోడిచ్చి పంపెను. పోవుచు గౌతముఁడు 'యమ్మా! నేను చచ్చిపోవుదును, రాజుగారి సేవకుఁడనైనందున నీయెడల నేను జేసిన నేరములను నీవు క్షమింపు' మని ధారిణిం బతిమాలుకొని యూవలకు వచ్చి జయసేనతోఁ జెప్పి 'దేవియొద్ద నీళ్ళకుండలోవేసి విషము దిగ్గించుట కొక్కడైన సర్పముద్రయుంగరము వైద్యుఁడు కావలె, నను మన్నాఁడని చెప్పించిన నామె యిదిగో నాయొద్దనే యున్నదని తీసిన వెనుక నాకునుదలఁ దెచ్చి యిమ్మని గౌతముఁడు చనిపోవునను భయముతో నిచ్చెను. దానింగొని పాతాళగృహమునకు గౌతముఁ డేగి 'జ్యోతిష్కులు ప్రభువుగారికిఁ గ్రూరగ్రహబాధగలిగినదని చెప్పినందునఁ జెఱలో వారిని విడువుఁడని రాజుగారి యానతియైన దని దేవి చెప్పె, నదె యుంగరము గానఁ బట్టుకొనుఁ' డన మాధవిక వారిని విడిచినది; తరువాత జయసేనపోయి యుంగరము ధారిణీదేవికి చూపించి విషము దిగినదని యామెచేతనే చెప్పించి తాను మాళవికను వకుళావళికను సముద్రగృహములో నుంచెను. జయసేన రాజునకిదియెఱింగించుటకై 'దేవా! మంత్రియైనవారలొక కార్యవహారముగూర్చి యాలోచించుటకై దర్శనమియ్యఁగోరు చున్నాఁడని మనవితోఁ జెప్పఁగా దానిపై రాజిటకువచ్చి తెలిసికొని సముద్రగృహమునకై పోవుచు గౌతముని సాహసమును

క[illegible] జూచి యామెతనిం గలసికొని సంతసించుచుండెను. చంద్రిక యను నిరావతి పరిచారిక యచటఁ బువ్వులుగోయుచుండఁగా దానికై భయపడి యొకకిటికి చాటున దాఁగి వారిద్దఱును మాళవికను వకుళావళికలను జూచుచుండిరి. ఇరావతి పాదములమీఁదఁ బడినను రాజును లక్ష్యము చేయకుండు నట్లున్న పటము నా గృహములో మాళవిక చూచి యిట్టివాని నే నేల వలచితి, ఈమె పాదములమీఁదఁ బడిన [illegible] చున్నాఁ డని నిర్దయుఁడైన రాజునుగూర్చి గాంచి కోపగించుచుండఁగా, నతివా! పటములోని వానిపై నేల యలుకపడవు? ప్రస్తుతమీ దాసుఁడను నేనిందుంటి, నని యగ్నిమిత్రుఁడు మాళవిక యెదుటకు వెళ్ళి సిగ్గుపడుచున్నయామెతో ముచ్చటలాడసాగెను. పుష్పములఁ గోసికొనిపోయి చంద్రిక యిరావతితో రాజుగారు సముద్రగృహప్రాంతమున నున్నట్లు [illegible] పుడు వెంటనె యిరావతి నిపుణికతోఁ దనపాదములమీఁదఁ బడి [illegible] ప్రార్థింపవలెనని యప్పటకు వచ్చుచుండఁగా [illegible] ప్రేమను బట్టి వకుళావళికను మాళవికను [illegible], [illegible] రాజుగారికిఁ బ్రియము చేయుటకై [illegible] చుచుంటివి [illegible] మీమాటలకు నేను గాదన నెంతటిదాన, [illegible] మాళవికయు సందేయముందెను. [illegible] గాఢమైనది. ఆమెనుజూచి [illegible] గౌతముండు [illegible] దీర్ఘక్రోధమేల? నిన్న [illegible] యిరావతి నోదార్చుచుండెను. అ[illegible] జూచి వసుల[illegible] యేడ్చుచున్నది ప్రభువుగారు రావ[illegible] జనియెను. [illegible] వారివారి స్థానములకుఁ [illegible] భయపడుచుండెను. ఇరావతియొ[illegible] బంపునప్పటికే యంముందు మాళవికయు [illegible] గౌతముని కృత్యమని రాణి తెలిసికొని [illegible] యశోకము మాళవిక నేసి[illegible] మెతో [illegible]చేసెను. ఆమాటలపై సంతసించి [illegible] మాళవికను [illegible] పండితకౌ[illegible] యా[illegible] మాయయిందెను. గౌ[illegible]

ముని వెంటనిడుకొని రాజకడకువచ్చి ప్రత్యక్షమున నిర్భయముగా నున్న మాళవికం
జూచి సంతసించుచుండెను. అగ్నిమిత్రునాజ్ఞప్రకారము యజ్ఞసేనునిఁబట్టుకొని మాధవ
సేనుని వీరసేనుఁడు విడిపించెను. తరువాత మాధవసేనుఁ డిద్దఱుస్త్రీలనగ్నిమిత్రునకుఁ
గానికపంపి నెమ్మదిమీఁద తాను దర్శనమునకు వచ్చుచున్నానని వార్తపంపెను. ఆస్త్రీ
లు నశోకవృక్షముకడ నున్న రాజునొద్దకు వెళ్ళిరి. ధారణిం జూచి రాజు వీరిలో నీకెవ్వరిష్ట
మని యడుగ నామె మాళవిక! వీరిలో నెవ్వరు నీకిష్టమని యడిగెను. 'మాళవికా!' యనవి
నినతోడనే యాస్త్రీలిరువురు రాజపుత్రీ! రాజపుత్రీ! యని మాళవికకు నమస్కరిం
చి వారుముగ్గురు గన్నీరు పెట్టుకొనసాగిరి. అందఱు నాశ్చర్యము నొందుచుండిరి
నరపాలుఁ డపుడు మగువలారా! మాళవికను మీ రెట్లెఱుఁగుదురు? అని యడిగిన
నయ్యా! యీమె మాధవసేనుఁడను మారాజు చెల్లెలు. అని మనవిచేసిరి. ధారణీదేవి
మంచిగంధపుకఱ్ఱ పాదుకలక్రింద నుపయోగించినట్లు మాళవికను నేను దాసినిగాఁ
జూచితి నని వగవఁజొచ్చెను. అపుడు పండితకౌశికి మాళవిక చిన్నతనమున నొకసిద్ధుఁ
డీమె యేఁడాదివఱకు దాస్యమనుభవించి పిదప మంచివరుని బెండ్లియాడు నని చెప్పి
యున్నందున నీయేఁడు కాలము నిక్కడ జరగుట యుక్తమని యిట్లు రహస్యముగ
నుంచితి నని తనయొక్కయు మాళవిక యొక్కయు సకలవృత్తాంతముఁ జెప్పెను. ఈ
మాటలతో కౌశికని గూడ నానవాలుగట్టి యాచెలు లిరువురు సంభాషించిరి.

విదర్భదేశమును వరదానదికి దక్షిణభాగమును మాధవసేనుఁడు నుత్తరభాగము
యజ్ఞసేనుఁడుఁ బాలించుకొనునట్లగ్నిమిత్రుఁ డుత్తరవు చేసి యెప్పటిరీతిని వారివారి
రాజ్యములలో వారిని స్థాపింపుమని మంత్రితోఁ జెప్పెను. తరువాత యజ్ఞశాలలో
నుండి యగ్నిమిత్రుని తండ్రి కుమారా! నే నశ్వమేధము చేయుటకై చిరంజీవి నా
మనుమఁడు వసుమిత్రుని రాజకుమారులం దోడిచ్చి గుఱ్ఱము వెంటఁ బంపితిని దారిలో
ననేకులు యవను లెదిరించి గుఱ్ఱమును బట్టుకొనఁగా నందఱి జయించి తెచ్చినాఁడు.
నేనిపుడు దీక్షలో నుంటిని. కాఁబట్టి నీవు రోషముమాని భార్యాజనసహితముగ రావల
యు నని శుభలేఖ వ్రాసి యంపెను. అది రాజు చదివినంతట నందఱు సంతసించిరి.
ధారణీదేవి తనభర్తతోఁ బ్రాణనాథా! నాకుమారుఁడు విరోధులను జయించి సుఖ
ముగా వచ్చినాఁడని చెప్పినన్ను సంతోషపెట్టిన నంకులకు మీరేబహుమానము పుచ్చు
కొందని మాళవికను జేతికందించెను. అగ్నిమిత్రుఁడు సిగ్గుపడుచు నాబహుమానముం
బ్రతిగ్రహించి యానందమునొందుచు నిరావతి తానుచేసిన యపచారమునకై ప్రా
ర్థించిన ననుగ్రహించి కౌశికియును మాళవికయు నిచ్చట నున్నటుల మాధవసేనున కుత్త
రము వ్రాసి తండ్రిచేయు యజ్ఞము చూచివచ్చి చల్లఁగఁ బ్రజలఁ బాలించుచు భార్యలను
సమానగౌరవమునఁ జూచుచు సుఖముండెను.



౮ మాలతీమాధవీయము.

ఒకప్పు డమాత్యులైన భూరివసుఁడు దేవరాతుఁడు ననునిద్దఱు తమచిన్నతనములో నొక్కబడియందు విద్యనేర్చుచుఁ "పెద్దవార మైనపుడు మన మిరువురము వియ్యమందవలయు" నని యనుకొనుచుండిరి. ఆసమయమునఁ గామందకి యనుయోగిని సౌదామిని యను శిష్యురాలితోఁ గూడి పలుతావులు తిరిగి విద్యాభ్యాసమునకై యచ్చటికి వచ్చి వారి సహవాసము చేయుచున్నందున వారిద్దఱు నామెతో "నమ్మా! మేము మాసంతానములకు సంబంధము చేసికొనుటలో నీవు సహాయురాల వైయుండి నిర్వహింపవలయు" నని చెప్పిరి. పిమ్మట విద్యావంతులై వయసురాఁగా భూరివసుఁడు పద్మావతీపురమురాజునొద్దను దేవరాతుఁడు కుండిననగరమున విదర్భరాజు నొద్దను మంత్రులైరి. కాలక్రమమున దేవరాతునకుఁ గుమారుఁడు కలిగెను. వానికి మాధవుఁ డని నామధేయము. పిదప భూరివసునకు మాలతియను కూఁతురు పుట్టెను. అంతనుండి కామందకికి మాలతియం దత్యంతప్రేమము కలిగి పాలువిడచినది మొదలు తానె తల్లివలెఁ గాపాడుచుండెను. దేవరాతుఁడు భూరివసునకుఁ దమచిన్ననాఁ డనుకొనిన మాటలు జ్ఞాపకము చేయుటకై నీతిశాస్త్రము నేర్పుట కనుమిషపెట్టి మాధవునిఁ బద్మావతికిఁ బంపించెను.

పద్మావతీపురాధిపతితో నతని నర్మసఖుఁ డైననందనుఁడు తనకు మాలతినిచ్చి వివాహముచేయునట్లు భూరివసునితోఁ జెప్పుమని యొకనాఁ డనఁగా రాజు తనమంత్రిని నీకూఁతును నందనునకిమ్మనియడిగెను. మాధవునకిచ్చుటయం దిష్టముగల నేర్పరియైన భూరివసుఁడేమియుఁ గఠినముగా నిరాకరింపక దేవరవారి కన్యకాజనము విషయమున దేవరవారే స్వతంత్రు లనియెను. దీనిమర్మమును గనుపెట్టక బాహాటముగా రాజప్పుడు తనమాటకు మంత్రిసమ్మతించె నని రాజు తలఁచెను. మాధవునకు బాల్యము నుండియు మకరందుఁడను నమాత్యనందనుఁడు ప్రాణస్నేహితుఁడై యుండెను. మాలతికి నందనుని చెల్లెలు మదయంతికయు లవంగిక యనువారికాంతయు నత్యంతమిత్రురాండ్రై యుండిరి. వృద్ధురాలైన కామందకికి బుద్ధరక్షిత యనుచెలికత్తెయు నవలోకిత యను నింకొక శిష్యురాలును గలరు. మాధవుని చెలికాఁ డగు మకరందునకును మాలతిచెలియైన మదయంతికకును నన్యోన్యము వలపు గలిగియుండెను మాధవుని చేటికఁ డగు కలహంసునకు బౌద్ధాలయపరిచారకురాలైన మందారిక యనునది ప్రియురాలై యుండెను.

ఒకనాఁడు మాలతీమాధవులకును మదయంతికామకరందులకును వివాహము చేయుటయందు నిపుణులగు కామందకి తనశిష్యురాలైన యవలోకితను పిల్చి నీ వట్టియు

మాధవునకును మాలతికిని బరస్పరసమావేశము కలుగునట్లును బ్రియము ఘటిల్లునట్లును జే యవలయు ననియు జాగ్రతగా మాలతియభిప్రాయమును గనిపెట్టవలయు ననిచెప్పి బుద్ధరక్షితతో నీవనుక్షణమును మదయంతికతో నుండి మకరందుని వివాహమాడు ప్రయత్నము చేయవలయు నని చెప్పి యుండెను. సౌదామిని చాలనాళ్ళక్రిందటనే కామందకి యొద్దనుండి శ్రీశైలమున మంత్రప్రభావమున నాశ్చర్యకరకార్యములు చేయుచుండినదై కాపాలికావ్రతము చేయుచున్నది. ఆశ్రీశైలముమీఁదనుండు నఘోరఘంటుఁడనువాఁడొకఁడు పద్మావతీనగరము సాఁపున నున్న శ్మశానములో కరాళికిఁ గ నరబలి యిచ్చుటకై సమయము వేచి మంచివారిం గొనిపోవుటకై మంత్రసాధన చేయుచున్నాఁడు. వీనికిఁ గపాలకుండలయను శిష్యురాలొకతె కలదు. ఆది శ్రీశైలమునుండి ప్రతిదినము నక్కడికి వచ్చుచుండెను.

కామందకి నియోగించినప్రకారము నవలోకిత మాలతియొద్దకిని మాధవునొద్దికిఁ దిరుగుచుండి మకరందునితోఁ గూడ మాధవుని భూరివసునియింటిప్రక్కదారిమార్గమునుండి దినదినముఁ బలుమారు నడిపింపఁ జొచ్చెను. మదయంతికాలవంగికలతోఁ గూడ మాలతి యామార్గమునఁ బోవుచున్న మాధవునిం జూచుచు మనసు గలిగి వానినొక పటములో వ్రాసికొని యానందించుచుండెను. ఆపటమును లవంగిక యెట్లయిన మాధవునియొద్దకిఁ జేరునట్లు చేయవలయు నని మందారిక చేతికిచ్చెను. ఇకన్నాఁడు మందారిక తనప్రియుఁడైన కలహంసునకు దానిం జూపెను. మదనోద్యానములో మన్మథపూజోత్సవములు చేయ మొదలిడి యవలోకిత యుద్యానవనమునకు సఖులతోఁ గూడి వచ్చినయొంటి మాధవుని గొంచెము ముందుగనే యక్కడికిఁ బోయి యుండుమని చెప్పెను. మాధవుఁ డుద్యానమునకుఁ బోయి యొక్క పొగడచెట్టుక్రిందఁ గూర్చుండి యావృక్షమునుండి రాలినపుష్పములను దండగ గ్రుచ్చుచుండఁగా నాఁడే యనుకున్నట్లు సఖులతోఁ గూడ మాలతివచ్చి యుద్యానమునఁ జూచి పుష్పాలు కోసికొనుచు నటునిటుఁ దిరిగి మాధవుని సక్షియుక్తముగాఁ జూచుచు నానందమును బొందసాగెను. మాధవుఁడు మాలతినిఁ గాంచినకోలాహల కలవాఁడైనందున నామెను జూచుచుఁ జూడనియట్ల చూచునట్లు పూలదండను గ్రుచ్చి కంఠమున వేసికొనియెను. మాలతి తిరిగి యింటికిఁ బోవునపుడు లవంగిక చెలులతోఁ గలిసికొనక ఘోరముగాఁ [illegible] మాధవుని సమీపమునకు వచ్చి స్వామీ! మీరాయాకరము ప్రక్కన [illegible] ది! అందలికనుమ [illegible] చేసిరి [illegible], [illegible]

చెప్పఁగా నామె వృత్తాంత మంతయుఁ దెలిసికొని తనమెడలోని పూలదండను లవం గికకేతి కిచ్చెను. అదిపుచ్చుకొని యావారకాంత పోయి మాలతికిచ్చెను.

పిదప మకరందుఁడు మాధవునికడకు వచ్చికూర్చుండి జరిగిన వృత్తాంతమంత యు వినుచుండఁగా మందారికయొద్దనున్న మాధవునిపటము కలహంసుఁడు గ్రహించి మాధవునియొద్దకు వచ్చి చూపి మాలతి వ్రాసిన దని చెప్పెను. ఈమాటతో మాధవునికి మాలతియందు విరాళి మెండై వలవంత వేఁగుచుండఁగా మకరందుఁ డూఁగార్చి నీవంతకుఁ గారణమైన యాయువిదను (మాలతిని) గూడ నీపటములోనే నీవు వ్రాసి సంతసింపుమనిన నెట్టకేలకుఁ జేయివడఁకఁ గన్నులు బాష్పములచేనిండ మాలతీప్రతిరూపము నక్కడ లిఖించి క్రింద నిట్టి యర్థము గలపద్యమును గల్పించి వ్రాసెను. చంద్రకళ మొదలైనవి పెక్కులు మరలమరల మనసును రంజింపఁజేయునవి కలవు గాని నాకుమాత్రము యీజన్మమున కెల్ల నంతోపకరమైనది మాలతీముఖదర్శన మొక్కఁడియే యనివ్రాసిన మకరందుఁ డాచిత్తరువు లిఖించుటయందును జిటికెలోఁ బద్యముఁ గూర్చి వ్రాయుట యందును గలనేర్పునకుఁ బొగడుచుండెను. అప్పుడు తనయొద్దనుండు పటమునుగొని కలహంసుని వెంబడించి వచ్చుచున్న మందయానయగు మందారిక యక్కడకు వచ్చి నాపటమును నాకిమ్మని పుచ్చుకొని యందు మాధవుఁడు వ్రాసిన మాలతీప్రతిరూపమును జూచి తీసికొనిపోయి లవంగికతోనిదిచెప్పి మరల నామె కాఫలకము నిచ్చివేసెను. మకరందుఁడు మదనోద్యానమున జరిగినచర్య కామందకితో నంతయుఁ జెప్పెను.

లవంగిక పొగడపూవులదండయు మందారిక యిచ్చినపటమును బట్టుకొనివచ్చి యొంటిగా మేడమీఁదనున్న మాలతికిచ్చెను. తన్నుం జూచుచు నత్యాసక్తముగా మాధవుఁడు గ్రుచ్చిన పూలదండ నత్యాదరముతోఁ గంఠములో వేసికొని చిత్రఫలకమున మాధవునిరూపమును తనరూపమును గాంచి యానందమునొంది క్రిందవ్రాయఁబడియున్న పద్యమును జదువుకొని హా! మాధవా! నిన్ను దర్శింపని మానవతులే మేలు చేసికొన్నవారు, నిన్ను నేను జూచినమాత్రమున సౌఖ్యము కలిగినది, పిదప దారుణసంతాపమునకుం గారణమైనదని పరితాపమ్మునందఁ దొడఁగెను. మేడమీఁదనుండి వీక్షింపబోవువానిని జూచినపుడె పట్టలేని విరాళిం దూలిన దుర్ధ్యానములో సమీపమునకుఁ బోయి చూచుటవలన నెంతటిమన్మథవేదన నొందినుందునో చెప్ప నలవిగునా! ఈవిషయము నామె తల్లిదండ్రు లెఱుఁగరు. కీర్తియు నిప్పలలోఁ బా రవిచింతించుచుండి సుగుణవంతుని మాధవున్నేమి చెప్ప వేఱు పాయము లేవని కుందుచుం

డు మాలతిని లవంగిక యుపశమనవాక్యములచే ననునయించుచు నీసంగతి తల్లిదండ్రులతోఁ జెప్పఁదలఁచుచుండఁగాఁ గామందకి యవలోకితం దీసికొని యక్కడకు వచ్చెను. లవంగిక బోధింపఁగా నపుడు మాలతి యోగినికి నమస్కరించి యమ్మా! మీకుఁ గుశలమా యని ప్రశ్నించెను. భూరివసుఁ డన్నమాటపై రాజు నందనునకు మాలతినీయనున్నాఁ డనువార్త విని మనసువ్యాకులముగా నున్న యాయోగిని సంసారులతో స్నేహముచేసిన సన్యాసుల కుశలమడుగవలయునా సంసారులతో సంబంధమే కలిగించుకొనకుండిన వారిసంబంధబాంధవ్యములెట్టివిచేసికొనిన మాకేవిచారము లేకపోవును గదా! యని సందిగ్ధపుమాట లాడెను. దానివలన మాలతి తదభిప్రాయమును దెలిసికొని యమ్మా! మీరేలవిచారింతురు. నాతండ్రికి రాజుం బ్రసన్నుఁ జేసికొనుట ముఖ్యముగాని నందనుఁడు కురూపి యైననేమి వృద్ధుఁడైన నేమి, నేనేమైన నేమి. ఇంతకు నావిధి యిట్లున్నది. అని వగవఁ దొడఁగెను. లవంగిక తల్లీ! మాలతిని బ్రదికింపుమని ప్రార్థింపఁగాఁ గామందకి యోసీ! వివాహఘటనము దైవాధీనము, నానలననేమున్నది, మున్నెన్ని వివాహములలో నొకరికీఁయఁదలఁచిన కన్యలు వేఱొకరికి భార్యలగుట మనము వినలేదు, మాబోఁట్లుపదేశింపఁ జనదుగాని యీపనులు సాహసైకసాధ్యములని గ్రహింపుమని చెప్పెను. అపుడవలోకిత యమ్మా! మాధవుఁ డిక్కడ వేదనపాలైయున్నాఁడు మనమిక్కడ నాలస్యముచేయరాదు పోవలయు ననఁగా నా కామందకి లేచి మాలతితోఁ జెప్పి బైలు దేరెను. లవంగికతో మాలతియును మేడ దిగి లోనికిఁ జనియెను.

ఒకనాఁడు సౌభాగ్యవ్రతనిమిత్తమై మాలతిని తల్లి శంకరాలయమునకుఁ దీసికొనిపోనున్నదనియెఱిఁగి కామందకి యక్కడికేఁగి మాలతితో నీశ్వరాలయోద్యానములోఁ బువ్వులు గోసికొనివత్తము రమ్మని లవంగికతోఁ గూడ నామెను వెంటనిడుకొని యందుఁబోవుచు మకరందునిచే మాధవుఁ డక్కడకు వచ్చులాగున వార్తయంపెను. మాధవుఁడు వీరికన్న ముందుగ నచ్చోటికేఁగి యుండఁగా మాలతీలవంగికలు కామందకితో వచ్చి పూలు గోయుచుండిరి. అపుడాయోగిని మాలతిని పుష్పములు గోయుటవలన నలసితివి రమ్మని చేరఁబిల్చి కూర్చుండఁ బెట్టికొని రహస్యముగా సమీపముననున్న మాధవుఁడు వినునట్లు నిన్నుఁ బరిణయ మాడుటకై మాధవుఁడు మిగులవిరాళిఁ జెందుచున్నాఁడు; అతనిప్రాణములు నిలువవేమో యనునను మానము కలిగియున్నదని చెప్ప లవంగిక విని యమ్మా! మాధవునికంటె నెక్కుడు సంతాపాలగుచున్న దని మాలతియవస్థ యంతయుఁ జెప్పుచుండఁగా మాధవుఁడువిని

యానందసాగరమున నోలలాడుచుండెను.

ఇంతలో బుద్ధరక్షిత పరుగెత్తుకొని వచ్చి రక్షింపుఁడు రక్షింపుఁడు మా చెలి యైన మదయంతిక బంధువులతోఁ గూడ మదించి బోను బద్దలు గొట్టుకొని బైటఁబడిన పెద్దపులి బారి కగ్గమయ్యెనని యఱచెను. మాలతీ లవంగికలు తొట్రుపడిరి; మాధవుఁడు వేగ బైటికివచ్చి పులియెచ్చట నున్న దని కేకలిడెను. మాలతి సంతోషమును భయమును గదుర నాతనిం జూచుచు లవంగికతోఁ జెలీ! యీయన క్రూరమృగముకడకుఁ బోఁడుగదా! యనిచెప్పి భయపడసాగెను. కామందకి మాధవుని యొద్దకి వచ్చి నిలువఁబడి పులివంకఁ జూచుచుండఁగా మదయంతిక పులికి సమీపించెను. మాధవుఁడు తాను దూరముగా నుంటిని మదయంతిక యొద్దికి పులిచేరినది యెట్లగునో యని యులికిపడుచుండె; రాజగృహములో మాలతిని నందనకిచ్చి వివాహముచేయుట నిశ్చయమైనవార్త విని యీయుపద్రవవార్త మాధవునితోఁ జెప్పవలెనని యీశ్వరాలయము దగ్గఱకు వచ్చుచున్న మకరందుఁడు చూచి పులితోఁ గలియఁబడి పోరి చంపి మదయంతికను విడిపించి తనపరాక్రమమును జనులు పొగడుచుండ నామృగము గోళ్ళచే నిండ గాయములుపడి యొడలు తెలియక నేలఁబడియెను; మదయంతిక గూడ నతనిం బట్టుకొనియెను. అదిచూచి కామందకి మాలతిని మాధవుని లవంగికను దీసికొని యచ్చటికిఁ బోయెను. స్నేహితుఁడు మూర్ఛపడినది చూచి మాధవుఁడును సొమ్మసిలి నేలవ్రాలెను. తక్కినవారు కామందకిని వీరిని బ్రతికింపుమని వేఁడుకొనిరి. మాలతి మాధవుని బట్టుకొన్నది. కామందకి కమండలూదకమును మాధవమకరందులపైఁ జల్లి వారి నుపచారములను మాలతీమదయంతికలచేత విసరించుచుండెను కొంతసేపటికి వారును తెలివిఁ జెందిరి. మకరందుఁడును మాధవుఁడు నొకరి నొకరు కౌఁగిలించుకొనిరి. మదయంతిక బుద్ధరక్షిత యిదివఱకుఁ దనతో నప్పుడప్పుడు వర్ణించిచెప్పుచున్న మకరందుఁడు తన్నుం గాపాడినందులకును బులిచే దెబ్బలుతిని జీవించియున్నందులకును సంతసమును బొంది యెక్కుడుగా ననురాగము వృద్ధిపొందఁ గన్నులార దగ్గఱనుండి చూచుచుండెను. కామందకి మకరందునితో వత్సా! దైవవశమున మదయంతికను రక్షించితి వని పొగడి మాధవునితో బిడ్డా! నీవు మాలతికిఁ బ్రీతిదానము చేయుమనఁగా నవ్వా! నాప్రియమిత్రుఁడు క్రూరమృగము గోళ్ళచే వ్రణితగాత్రుఁడై శరం గాంచి మూర్ఛిల్ల నాప్రాణములు దేర్చిన యీమెకు నేను బహుమానముగా నధీనుఁడ నైతినని మాధవుఁడు మనవిచేయ నింతకంటె ముఖ్యమేమున్నదని యందఱును సంతోషించుచుండిరి. ఇంతలో నొకపురుషుఁ డెక్కడనుండి వచ్చి దేవా! రాజుగారు నాయందు

దయయుంచి మాలతిని నాకొసఁగినారు కావున వారిని సంభావించుటకు నీవు వేగము గ నింటికి రావలయు నని నీయన్న నందనుఁడు నీతోఁ జెప్పు మనియె నని మదయంతిక తోఁ బలికెను. అపుడు మకరందుఁడు మాధవా! నేనీవర్తమానమ్ము నేమందు విని నీ తోఁ జెప్పుటకే వచ్చుచున్నంత నావ్యాఘ్రము వాతఁ బడనున్న మదయంతిక యొద్దకుఁ బోవలసివచ్చె నని నుడివెను. మదయంతిక చెలీ! మాలతి మనమిరువురము నొక్క నాఁటలోఁ బుట్టి పెరిఁగితిమి, నీవిపుడు మాగృహమునకు కలంకారవు వగుచున్నావని యామెఁ గౌఁగిలించుకొనియెను. కామందకి, నీకు మాలతి వదినె గా నైనందులకు సంతో షింపుమని పైకిఁ దేటపడ నీక మదయంతికతో నెకసక్కెము లాడ నామెయిదియుం తయు నీ యాశీర్వచనప్రభావమని యొగినిం బొగడి బుద్ధరక్షితా, రమ్ము మనము రా జుగారిని గౌరవింపఁ బోద మని పిలువఁగా మకరందుని మరల నెప్పుడు చూచెదనో యనుకొనుచుం బోయెను

మాధవుఁ డీవార్త విని హా! మృణాళతంతువువలె నున్న నాయాసనేఁటి తోఁ దెగినది; విచారించిన నేమిఫలమని నిట్టూర్పు విడుచుచుండఁగాఁ గామందకి వత్సా! యిది జరగదు. రాజుగారి కొమరులకన్యలపై నధికార మెక్కడిది? భూరివసుఁడు నిజకన్యకాజనముపైఁ బ్రభువులకు స్వాతంత్ర్యము కల దనినదాని కర్థమిదియే: నిజకన్యక లలోనిదా యీమాలతి? కావున నందనునకు మాలతి నిచ్చుట కధిపతికేమి స్వాతంత్ర్య మున్నది. నీవు ధైర్యముతో నుండుము, నేను నాజాగరితలోనె యుంటిని. నాప్రాణ ములు ధారవోసియైన మిమ్మిరువురను గూర్పక మాననని చెప్పెను. మకరందుఁ డిమ్మా! చిన్నవార మైనమమ్ము రక్షించుటకు నీదే భారము! ఓపికతో మాయెడఁ బ్రసన్ను రాలవు కమ్మని మనవిచేసెను. ఇంతలో రాణిగారి సెలవైన పని యొకఁడు వచ్చి చె ప్పఁగా మాలతి కామందకి వెంట మాధవుని దిరిగి తిరిగి చూచుచుఁ జనియెను. మాధ వుఁడు నాకీజన్మ మింతటితో సరి, సెలవు! మకరందుఁడా! నీవు ప్రాణమును రక్షిం చినందుకు మదయంతిక నిన్నే కాని యొరులఁ గామింపదు, మనము వరదాసింధుసంగమ మున స్నానముచేసి పోవుదము రమ్మని మకరందుఁ బిల్చుకొని పోయెను.

కామందకి యోదార్పునను దనకు మాలతి దక్కదను నిరాశతో మాధవుఁడు ఘోరఘంటుఁడు మంత్రసాధనము చేయుచున్న కరాళశక్తియాలయము కడ నున్న శ్మశానములో, భూతములకు నరమాంసమమ్ముచు మాలతిం దలపోసికొనుచుండెను. ఆ ఘోరఘంటుఁడు తనశిష్యురాలైన కపాలకుండలతో నేను మ్రొక్కుకొన్నరీతి నీదేవి కుపహార [illegible] పద్మావతీనగరములో నున్న యొకకన్యకారత్నముం దెచ్చి [illegible] చె

స్వ(గా నామె పోయి మేడమీఁద నిద్రపోవుచున్న మాలతి నెత్తుకొనివచ్చెను. ఆ మాలతికి వధ్యచిహ్నములుగల వేషము వేసి యఘోరఘంటుఁడు దేవతార్చన చేయుచుండఁగా మాలతి హా! తల్లీ నన్నిన్నిదినములు పెంచితివి నేటితో నీకు నీకంటె కనపడ నని యేడువసాగిన మాధవుఁ డాకంఠస్వరము విని యానవాలుపట్టి యేమిది! మాలతి యిక్కడికేల వచ్చినదిఁ ఇంకొకమాఱు చూడఁ గలిగితినని యిక్కడికిఁ బోవునప్పటికిఁ బూజచాలించి యఘోరఘంటుఁడు కత్తిదూసి దేవీ! నీకు మొక్కుకొనట్టి కానుక నిచ్చుచున్నా నని మాలతిమెడ దెగనఱుకఁబోఁగా మాధవుఁ డుండుముండుము పాపాత్మా! యని యువెత్తున నుఱికి యాతనిచేతిలోని కత్తిఁ బట్టుకొనియెను అప్పుడు మాలతి నాథా రక్షింపుమని యాతనిం గౌఁగిలించుకొనియెను. నీవె ట్లిప్పటికి వచ్చితి వని వారొకరి నొకరడిగికొని దైవవశమున కద్భుతపడుచుండిరి. ఇంతలో మేడమీఁద నిద్రించుచున్నమాలతి కనఁబడక వెదకికొనుచుండఁగాఁ గామందకి దివ్యదృష్టిం జూచి యఘోరఘంటుఁడు మాలతిం గరాళీదేవాలయమునకుం గొనిపోయినాఁడు, వీరానుడై యిట్లు ముట్టడివేయుఁడని వెదకువారలతోఁ జెప్ప వారందఱు నక్కడికి వచ్చి మాధవుఁడు మాలతిని వారికప్పగించి యఘోరఘంటునితోఁ బోరి చంపెను.

ఆ పిదప నందనుం బెండ్లికొడుకుం గావించి రాజుగారు భూరివసునియింటికిఁ దర్లిరానుండిరి. కామందకి మాలతినిఁ బెండ్లికూఁతుం జేయుటకు ముందు కులదేవతకు మ్రొక్కింపవలయునని మిక్కిలి లవంగికతోఁ గూడ నామెను గుడిలోనికిం గొంపోవుచు, మకరందునితోఁగూడ మాధవుని గర్భాలయములోనికి ముందుగాఁ బనియుండు మని చెప్పెను ఆ ప్రకారము మిత్రులిరువురు గర్భాలయములో నొక్కచోట నుండిరి. వివాహవేషములో నేనుఁగు నెక్కి మాలతి యాగుడి దగ్గఱకు వచ్చి లవంగికాకామందకులతో దిగిన ప్పటి, కొకఁడు పళ్ళెములో వివాహోచితమైన నగలు చీరలు పట్టుకొని వచ్చి కామందకి కిచ్చి యమ్మా! రాజుగారీనగలను మాలతి కలంకరింపవలయు నని సెలవిచ్చి రని చెప్పి పరియుని యామె నమస్కరింప మరలనేగెను. కామందకి, లవంగికా నీవు మాలతిం దీసికొని దేవళములోనికిం బనుము నేను వీఁడు తెచ్చిన నగలను పరీక్షించుచూచి వెనుక లోనికి వత్తునని యనె. అట్లు లవంగిక లోనికేగి పువ్వులు పసుపు కుంకుమ మాలతికిచ్చి దేవిని బూజింపుమనిన, "నాకీ నన్నేల బాధపెట్టెదవు, దుర్దైవమైనని యెట్లు జరుగుని, కాఁబట్టి యీపనివలన నాయాసమే కాని నామనస్సునకు సంతోసము లేదు, నీవు నాప్రాణసఖివి, నాయందు దయగలదాన వైతివేని మాధవుని ముఖమిం కొకసారి నాకు చూపు" యని లవంగికం గౌఁగిలించుకొని నవ్వుఁ గూర్చియున్న దా

రుఁడైన యాతనిచేతను గృశింపకుండఁ జేయుము, నాప్రాణము నాకాంతతో యిప్పటి పెండ్లివారేఁగాఁ దలంచుకొనిన బయిపుగాఁ దోఁచుచున్నది, నన్ను రక్షింపవలయునని యామె పాదములయొద్దఁబడి కన్నులు నీరుగ్రమ్మ చూపుకనఁబడకుండ నుండఁగా మకరందునితోఁ గూడి యామాలతి చెప్పు వాక్యములు వినుచు నాకారముం గాంచుచు సంతసించు మాధవునికి లవంగిక తనదగ్గఱకు రమ్మని సంజ్ఞ చేసెను. వెంటనే మాధవుఁడు లవంగిక యున్న స్థలమునకు వచ్చి నిలిచెను. లవంగిక దూరముగాఁ దొలఁగెను. అపుడు మాలతి లవంగికయే యక్కడ నున్నదను నూహతో మాలతి సఖీ యిదిగో నీకు నమస్కారము, నన్ను గరుణింపు మనుచుండిన నెమ్మదిగా మాధవుఁడు నీవేమి యాయాసమునొందెదవు? లేచి ప్రేమతో నన్నాలింగనము చేసికొమ్మనియెను. త్వరగా మాలతి లేచి నన్ననుగ్రహించితివి గదా యని కౌఁగిలించుకొని ప్రాణనాథునితో నిప్పుడాస లుడిగిన దని మనవిచేయుము మాతనిచే గ్రుచ్చఁబడిన యీబొగడదండ నామారుగాఁ జూచుకొనుచు నీకంఠమున నెల్లప్పుడు ధరింపుమని తనమెడలోని పూదండఁదీసి మాధవుని గళమున వేసి ముఖమువంకఁ జూచి సిగ్గుపడి లవంగికా నన్ను మోసపుచ్చితివా! యనిన మాధవుఁడు సఖీ నీవేమన నీవు మూచుకొంటివి గాని నాను లజవిని గనుపెట్టలేదుగదా! యనియెను. కన్యకలయాచారమునకు విరుద్ధముగా నుం జేయఁగూడ దని సంశయించు మాలతియొద్దకపుడు కామందకి వచ్చి బిడ్డా! యీతనికొఱకు నీవును నీకై యీతఁడును బలుసంతాపము లగుచుండి యిపు డీమౌనమేల? మాధవా! యీకన్యం బరిగ్రహింపు మని పాణిగ్రహణము చేయించి యన్యోన్యానురాగముతో వర్థిల్లుఁడని దీవించి సదుపదేశము చేసి, మకరందునకు మాలతీవస్త్రమై రాజు పంపించిన వివాహాలంకారములతో మాలతివలె వేసము వేసి, పెండ్లికూఁతలపై మాలతివలెఁ గూర్చుండ నియోగించి మాధవుని మాలతిని మీరిక్కడనుండి నడిచి యాతోఁటకావలనున్న చెఱువునకు సమీపమునఁ గల మాయాశ్రమవనములో నుండుడు, వివాహసన్నాహ మక్కడ యవలోకితచేఁ జేయఁబడుచున్న దని యంపెను. మకరందునకు మాలతీవేషము వేసి కామందకి నేర్పుగా నందనునికిఁ బెండ్లి చేసినది. గృహప్రవేశార్థము నందనునియింటికిఁ బెండ్లికూఁతుం దీసికొనివచ్చిరి పిదప కామందకి చేయవలసినపని బుద్ధరక్షితాలవంగికలతోఁ జెప్పి తనయాశ్రమమున కేగెను. నాఁటిరాత్రి శయ్యపై నుండి నందనుఁడు మాయామాలతి నెంత బతిమాలినను సమ్మతింపనందునఁ గొంతరాత్రి గడచిన పిదప లవంగికయు బుద్ధరక్షితయుఁ దప్ప నందఱుఁ బగలు చేసిన యుత్సవమునం బడలి గాఢనిద్రపోవుచుండఁగా "నీకు వ్యథావాలు చిన్నదనమున నె యుంచెద

కావున నీ వింగిలించిన నొక్కని కోపగించి యెవరికిం దెలియకుండ గృహము వెడలిపోయెను. అది కనిపెట్టి బుద్ధరక్షిత మదయంతిక యొద్దకు మెల్లగఁ బోయి నందనుఁడు మాలతిపైఁ గోపించి లేచిపోయినాఁ డని చెప్పి మనము మాలతికి బుద్ధులు చెప్పవలయును, రమ్మని యాపడకటింటిలోనికిఁ బిల్చుకొని వచ్చెను. వారిరాక చూచి మాటలాడకుండ ముసుఁగుఁ బెట్టుకొనియుండుమని గుమ్మమునొద్దఁ గాచుకొనియున్న లవంగిక మకరందునకు బోధించెను. మదయంతికతో బుద్ధరక్షిత యక్కడకు వచ్చి చెలీ! మీయన్న కోపగించిపోయినందునఁ గలఁతనొంది వేదనచే నలసి మాలతి యిప్పుడు నిద్రపోవుచున్నట్లున్నది యని ముసుఁగుఁ బెట్టుకొన్న మకరందుని మదయంతికకుం జూపి యామె లేచువఱకు నీవీ మంచముమీఁదఁ గూర్చుండుమని దానిపై నాసీనురాలిం జేసెను. అప్పుడు మదయంతిక బుద్ధరక్షితా! మాయన్న చిన్నవాఁడును మంచిచెడ్డలు తెలియనివాఁడును గాఁడు; ఏదియో తగినంత కారణము లేక యెట్లు కోపగించెడు; మాధవునకు నీమెయం గలసంబంధమేమైన నెఱిఁగియుండవచ్చును; నాఁడు పులియోరిలో మూర్ఛపోయినమాధవుని నాశ్వాసించుటకై యీమె కౌఁగిలించినది; ఇట్టి దేమైన నతఁడు విని యుండవచ్చునని మాలతిపై నేరములు చెప్పుచుండ, లవంగిక మాచెలిపై నేరములేదు. నూతనస్నేహము బల్లించెదా! మాధవుని గాచెద యేలయొ తెలుప, నాఁడానీవృత్తాంతమా, బుద్ధిపోయినప్పుడు కౌఁగిలించుకొన్న దెంతటిదో యెఱుఁగవా! యని లోలోన నవ్వుచు నెత్తిపొడుపుగా ననియెను. ఆమాటపై మదయంతిక మకరందునిపై నానుదాటి యహహా! యతఁడు మంచివాఁడు తనప్రాణముం దెగ బుడిచేయుచు నన్ను రక్షించినాఁడు; అతఁడు నావాఁడు నన్నుగాపాడినవాఁ డని యూరుపుపుచ్చి వేడ్క నభినయింపసాగెను. లవంగికయప్పుడు మకరందుఁడు కొంతకే గదా నీమీఁదఁ బడ నొంచుచున్నాఁ డనిన నోసీ మాలతి యెవరిచ్చిన ట్లభినయించితిఁ గాని వేఱు కాదని మదయంతిక మూర్ఖురాలుగాఁ బలికిన "నీవు నాయొద్ద దాపరికము పెట్టకుము, ఇక్కడున్నమనము పనిమొక్కటియే కావున నీవు మకరందునియం దిట్టి యభిప్రాయమును గలిగి యుంటివి" యని బుద్ధరక్షిత నీయభిప్రాయమును మకరందుఁడు ముసుఁగులో నుండి విని సంతోషించునట్లు పలికించెను. బుద్ధరక్షిత యప్పుడు నీవు నాయందు నమ్మకము గలదాన వైనయెడల నొకవేళ మకరందుఁడు నిన్నునొడఁబఱచిన నీవేమి చేసెదవో చెప్పుమని మదయంతికను నడిగినఁ జిన్నఁగాఁ నామాటల కానందించి

యాతనికి స్వాధీనురాలనయ్యెద నని సంతసించుచుఁ జెప్పి చెలికత్తెలు, మాయన్నను వెంట బతిమాలి యిక్కడికిఁ దీసికొని వత్తు నని లేవఁబోయెను. మకరందుఁడు ముసుఁగు తీసివేసికొని యామె చేయిపట్టుకొనియెను. సఖీ మాలతీ లేచినావా! యని మదయంతిక యాతని పునకుఁ జూచి భయపడిన నీవేల బెదరెద వని మకరందుఁడు ఁ దోదార్చెను. నీ నిమిత్తమున నీమె పటుపరితాపమునఁ గుందుచున్నది గాన దీనిం బరిగ్రహింపు మని యాతనికామె నొప్పగించి బుద్ధరక్షిత మనమిపుడు మాలతియున్న చోటికిఁ బోవుదమని మాలతియు నిట్లే తనపంతమును నెగ్గించుకొన్నదా యని మదయంతిక యడుగఁగా నౌనని యామె చెప్పెను. అంతట నచ్చటికిఁ బెరటిదారిని వీథినిఁబడి పోవుచుండఁగా నారక్షకభటులు మకరందునియం దనుమానముగలిగి పట్టుకొనిరి. ఇంతలో మాధవునిచే నందనునింట నేమి జరుగుచున్నదో తెలిసికొనుటకై పంపఁబడిన కలహంసుఁడు కాతరపడుచున్న బుద్ధరక్షితాదులంగలసికొని వారిని వెంటఁబెట్టుకొని మాధవుఁ డున్న తావునకుఁ ద్వరగాఁ దీసికొనిపోవుచుండెను.

అట స్మశానములోఁ జెలువుగట్టఁబడియున్న రాతిపలకపై మాధవుఁడు మాలతియు నవలోకితయుఁ గూర్చుండియుండిరి. ప్రణయకలహముచే మాలతి మాధవునితో మాటలాడక మౌనముబూని యుండఁగా నామెను మాటలాడింప మాధవుఁడు నవలోకితయుఁ జమత్కారముగాఁ బ్రయత్నించుచుండిరి. ఆవిధోరణిలో నొకంగనిమాట రాఁగా మాలతి యేడువఁ జొచ్చెను. ఏల యేడ్చుచున్నావని నాథుఁడడుగ నా నాప్రాణసఖియగు లవంగిక ప్రత్యూహమునఁ బడియున్నది. ఇంకను నామూలమున నేమి చిక్కు నొందుచున్నదో యని దుఃఖించుచున్నా నని చెప్పెను. నందనునింట జరుగుచున్నవిశేషములు తెలిసికొనవచ్చుటకుఁ గలహంసునిఁ బంపియుంటిమిగదా! యింతలోనే నే విచారమేల యని మాధవుఁడు పలికి యవలోకితం గని మనమకరందునకు మదయంతికాలాభము కలుగుటకైన సందియముకలదా యనియడిగెను. మనబుద్ధరక్షితయునట నిపుణముగా నందునఁ జేసిన ప్రయత్నము చేయుచుండ మదయంతికాలాభము కలుగుననుటకు సందియమే మని యవలోకిత పలికెను.

మకరందునకు మదయంతిక లభించె నని చెప్పి వారికి నానందముఁ [illegible] యుగమని పరస్పరానురాగముతో [illegible] గా [illegible] మాధవుఁడు [illegible]

చప్పుడు వినవచ్చుచున్నదనఁగా మాధవుఁడు ముందుఁ జూచి కలహంసుఁడదె వచ్చుచున్నాఁ డని పలికెను. మాలతియుఁ గలహంసుఁడు వచ్చువైపునకుఁ దేఱిపాఱఁ జూచి కలహంసుని వెంబడించి వచ్చుచున్న మదయంతిక నానవాలుపట్టి యదిగో! మదయంతికా లాభమునకైన యానందాతిశయము మీకుఁగలుగుచున్నదని మాధవు నుద్దేశించి పలికెను. అందుల కాతఁడు సంతసించి తనకాశుభవార్తఁ దెల్పినవారికి వకుళమాలను బహుమానము నిచ్చెదనని నుడివియున్నాఁడు కావున నాప్రకారముగా నా పూలదండను సంతోషపూర్వకముగా నామె మెడయందు వైచెను. పిమ్మట బుద్ధరక్షితరాక నవలోకిత లక్షించి బుద్ధరక్షిత తనప్రయత్నమును బాగుగాఁ గొనసాగించినదని పలికెను. అంతట మాలతియును దనప్రియసఖి యగు లవంగికకూడ వచ్చుచుండఁ గాంచి యదిగో నాప్రాణసఖి లవంగికకూడ వచ్చుచున్న దని యానందముతో నుడివెను.

ఇంతలోఁ గలహంసుఁడు మదయంతిక బుద్ధరక్షితాలవంగికలు తత్తరపాటుతో నచటికి వచ్చిచేరిరి. అపుడు కలహంసుఁడు తప్పఁ దక్కినవారు మాధవునితో రక్షింపవలయు రక్షింపవలయు మకరందు నారక్షకభటులు ముట్టడించిరి; ఈకలహంసుని వలన మేము మిమ్ముఁ జేరఁగలిగితి మని విన్నవించిరి. కలహంసుఁడు స్వామీ! తమ వాతెఁ గలకలము వినఁబడినది, కొంతసేన వచ్చి యారక్షకభటులను గలసికొన్నట్లు తెలియఁజేసెనని చెప్పెను అపుడు మాధవుఁడు మదయంతికతో నీకు క్షేమమా! నీవు మాయింటి కలంకారమవైతివి గదా! యని బుజ్జగించి మీ రెవ్వరును భయపడకుఁడు నిజనఖరవిదారితమహోగ్రకూరశార్దూలుఁడగు మామకరందుని నెందఱు ముట్టడించినను నాతనికింతయు హాని కలుగనేరదు. అయినను నేను నాచెలికానికి సహాయముగా నేగెదనని కలహంసు వెంటఁ గొనిపోయెను. ఈవృత్తాంతమును గామందకికిఁ దెలియఁ జేయుఁడని యవలోకితా బుద్ధరక్షితలను బంపి లవంగికతో మాధవునకు విరోధులమీఁదికి జాగ్రతగా దుముకవలసినదని వార్త చెప్పిపంపి మదయంతికయు దానుగొంతసే పటఁకూర్చుండి యుండె, లవంగిక యింకనురాదే, ముందుకుఁబోయి చూచివచ్చెద నని మాలతి కొంచెము చెట్లలోనికి నడువఁగా నదివఱకుఁ దనగురువైన యఘోరఘంటుని జంపి తన్నవమానపఱచిన మాధవున కేమి యపకారము చేయుదునా యని వెదకుచున్న కపాలకుండల యామె యొంటిపాటున నుండుట గాంచి యాకాశమున కెత్తుకొనిపోవుచు నీ

వెంతయేడ్చినను సరే నిన్ను విడువక శ్రీపర్వతముమీఁదికిం గొనిపోయి ముక్కముక్క-
లుగాఁజేసి చంపి మాధవుని కెగ్గుసేయక మాన నని బెదరించుచుఁ బోయెను. నేనొక్క-
తె నక్కడ నేల మాలతియొద్దికే పోయెద నని మదయంతిక లేచి ముందుకు నడచుచుం
డఁగా లవంగిక వచ్చినది వారుభయులును మాలతికై వెదకిరి గాని యెక్కడను గనఁ

నందనుని వివాహమున కడ్డువెట్టెననియు మదయంతికం గొనియె ననియు రా-
జు మిగులఁగోపించి యతనిం బట్టుకొనుటకై సేననంపియు వారువారు చేయుచున్న
యుద్ధము మేడమీఁదినుండి వెన్నెలలోఁ జూచిచూచి తనసేన మాధవసహాయుఁడైన
మకరందుని పరాక్రమమునకోర్వక కకావికలగుటకు సంతసించి మాధవమకరందులఁ
బిలిచి వారి వారి కులమును జన్మమును విని సంతుష్టుఁడు మిగులసంభావించి బహుమానము
లొసఁగి పంపెను

పిదప వారిద్దఱు తోఁటలోని దమదమ ప్రియురాండ్ర దమజయవార్తఁ దెల్ప
నుత్సాహముతో నాపూఁదోఁట కరుదెంచుచుండిరి. అపుడు మదయంతికాలవంగికలు
కనఁబడి మాలతియెందో పోయెనని చెప్పిరి. [illegible] కామందకి
యొద్దికేగినదేమొ యని యచ్చటికిఁజని యక్కడను లేమిని నడవులఁబడి పోవుచు వి-
లాపించుచు లేడులు నెమిళ్ళులోనగు జంతువులను మబ్బులను నెవఁబడిన వానినెల్ల నో-
పిలుచు మఱచి మాలతి యెందుఁబోయెనని యడుగుచుఁ బిచ్చివానివలెఁ దిరుగుచుఁ దుదకు
బృహద్రోణిపర్వతముమీఁదికిఁబోయి నిశ్చేష్టుఁడయి మాధవుఁడు పడిపోయెను. పిద
దుఃఖము నాపుకొనలేక మకరందుఁడు నేను మాధవుని కంటె ముందుగ ప్రాణమొ-
డెదను, నేనితని దుఃఖమును జూడజాలను; ఈపర్వతముమీఁదినుండి ప్రవహించుచున్న
టంకాపగనదిలోఁ బడి ప్రాణము విడుతునని సిద్ధపడుచుండెను. అప్పుడు సౌదామిని శ్రీశై-
లపర్వతముమీఁద నభ్యసితమంత్ర ప్రభావముతో నుండి కామందకి యొద్దను ఘోరఘంటుని తె-
లిగి యున్నదిగావున మాలతిం గొనివచ్చిన కపాలకుండలం జంపి మాలతి నక్కడనే యుంచి
యామె యిచ్చిన పొగడదండ నానవాలుగాఁ బట్టుకొని దివ్యజ్ఞానముచే వారును మకరందు-
లు బృహద్రోణిపర్వతమున నుండుట తెలిసికొని యక్కడకు వచ్చి ప్రాణములొదలు మకరం-
దుని యుద్యమమును మాన్పి నవమాధవుని స్థితిఁదెల్పి యక్కడకామెను దేనను గనీ
పిలువవచ్చెను [illegible]

పినాను మాలతియూ యు దిక్కులు జూచుచుండ సౌదామిని యూపొగడపువ్వులదండ చేతియిచ్చి వసంగతి యంతయుజెప్పి మాలతిబ్రతికియుండిననిన శుభవార్త బాగుగాఁ దెలియఁజెప్పి తనమంత్ర ప్రభావమున మాధవుని మాలతినుంచినచోట కే కొనిపోయెను. అంతలను మకరందుఁడు నర్బుతపడుచు నుద్యానవనములోనున్న కామందకీ మదయంతికాదుల కీవార్త చెప్పవలయునని బయలు దేఱె. మాలతి లేదను విచారముతో కామందకియు మదయంతికయు లవంగికయుఁ జిన్న నాఁటినుండియు జరిగినచర్య జ్ఞప్తికిఁ దెచ్చుకొని యేడ్చి యేడ్చి మనమతిఁదిలోఁ బడి ప్రాణములు పోఁగొట్టుకొనుచుండగా నక్కడకువచ్చి వారికిమాలతీ మాధవులు బ్రతికియున్న వార్తయు యోగినీప్రభావమును దెలిపెను. ఇంతలో భూరివసునకు మాలతికానఁబడని వార్త తెలిసి నందనుఁడు రాజును బాదములపైఁబడి యోదార్చినను శాంతినొందక శివాలయముకడ నగ్నిగుండమునఁ బడుచున్నాఁడని గ్రహించి మాలతీమాధవులను గామందకయొద్దకుఁ దెచ్చుచున్న సౌదామిని యంతలో నప్రత్యక్షమై యక్కడికాతనినివారింపఁ బోయెను. భూరివసుఁడే గ్నిలోఁ బడఁబోవుచున్నవాఁడను కలకలమువిని మాలతి హా తండ్రీ నానిమిత్తమై నశోకనకరమును నగ్నిపాలుచేయకుము నిర్గలేనివానను నేను బ్రతికియే యున్నానని కేకవేసియూర్ఛిల్లెను చేతులమీఁద వేసికొని మాలతిని నెమ్మదిగాఁ గామందక యొద్దకైవారున్నచోటికి మాధవుఁడు కొనివచ్చెను. అప్పటికి సౌదామినియు నక్కడికివచ్చి కామందకకి నేనమ్మ శ్రీపర్వతశిష్యురాలనైన సౌదామిని నని చెప్పుకొనఁ గామందక యామెంగౌఁగిలించుకొనియెను పిదపఁ దాను గపాలకుండలను జంపిమాలతియొద్ది పొగడపూలదండ యానవాలు దెచ్చి మాధవుని మకరందుని బ్రతికించుట భూరివసుని ఘోరప్రయత్నము మాన్పుట మొదలన్ని వృత్తాంతములు చెప్పినది. మాలతియంతటఁ దెలివినొంది యెంతనిద్దదవోయితినని లేచి చెల్లెమ్మని పిలుచు కామందకి పాదములపైఁ బడియెను. లింగ్యాలిసంతోషముతో రాజుగారు భూరివసునకు మాధవుఁడు గుణములను సద్వంశమును విద్యయుంబరాక్రమమును గలవాఁడు నీకుఁదగిన యక్కఁగయల్లుఁడౌనని స్నేహితుఁడు మకరందుఁడు నట్టివాఁడేకావున మాధవునకు మాలతిని నందనుఁడు సమ్మతించినాఁడు కావున మదయంతికను మకరందునకు నిచ్చి పెండ్లిసేయుమని జాబు వ్రాసెననియు నది మాధవునకుఁ జూపుమని భూరివసుఁడిచ్చినదియుఁ దెచ్చి సౌదామిని యాయుత్తరమును గామందకి కిచ్చెను. దానిం జదివి

నతోడనె యానందమును మహానందమును బొందిరి. అపుడవలోకితయు బుద్ధరక్షితయు గలహంసుఁడును నృత్యగానములొనర్చి చొక్కిరి. సౌదామిని వలన నింతశుభము నకుఁ గారణమైనదని యెల్లవారు నామెనుబొగడి యిట్టిమహానుభావురాలును శిష్యురాలునుగాఁ గాంచిన కామందకి మహాత్మురాలని స్తుతించిరి. నిరాటంకముగా మాలతీమాధవులకు మదయంతికామకరందులకు వివాహసౌభాగ్యములు జరిగెను. ప్రజలందఱు నత్యంతానందమునొందిరి.



౫ రత్నావళి.

భరతవంశస్థుఁడు వత్సరాజనునామాంతరముఁగల యుదయనుఁడను నృపాలుఁడు కౌశాంబీనగరమును పాలింపుచు నవంతీశ్వరపుత్రి వాసవదత్తయను పట్టపుదేవివలన సకలసుఖములననుభవించుచుండెను. ఈసత్పరిపాలకునకు సమర్థుఁడైనమంత్రి యౌగంధరాయణుఁడను వాఁడుకలఁడు. రత్నములకు మిక్కిలి ప్రసిద్ధికెక్కిన సింహళద్వీపాధిపతి వాసవదత్తకుఁ బినతండ్రి. అతనికి రత్నావళి యనుకూఁతురు జన్మించినది. ఒకసిద్ధుఁ డామెనుజూచి యీకన్య నెవ్వరు పెండ్లి చేసికొందురో వారికి సార్వాధికారము వచ్చునని చెప్పియుండెను. అదివిని యౌగంధరాయణుఁ డెట్లయినఁ దనరాజున కామెను బెండ్లిచేయవలెనని యెంచి సింహళప్రభుని యొద్దకుఁబోయి నీపుత్రికనుదయనున కిమ్మని యాచించెను. వాసవదత్తకు సవతిసంభవించు ననునూహతో రత్నావళి నిచ్చుటకు సింహళేంద్రుఁ డిష్టపడలేదు. పిదప బాభ్రవ్యుఁ డనుకంచుకిని వాసవదత్త మృతినొందె నని చెప్పియక్కడకుఁ బంపించెను. దానిపై సంబంధము దూరమగు నను తలంపున రత్నావళిని దనమంత్రియైన వసుభూతితో బాభ్రవ్యునివెంట నొకయోడమీఁద నుదయనునియొద్దకు సింహళప్రభువుపంపుచుండఁగా సముద్రమధ్యమున నోడపగిలిపోయినది రత్నావళి సముద్రతరంగములలోఁ గొట్టుకొనిపోవుచుండఁగా కౌశాంబీనగర వర్తకుఁడు సింహళద్వీపమునుండి వచ్చుచుఁ జూచి పట్టుకొని మెడలోనున్న రత్నహారముచేత నీమె యెవ్వరో గొప్పయింటి బిడ్డయను తలంపున మంత్రియైన యౌగంధరాయణునకిచ్చెను అతఁడాకన్య నదివఱకెఱిఁగి యున్నందున నుదయనుఁ డంతఃపురమున కేగినపుడు చూచుటసంభవించు నని యెంచి యతనికిం దెలియకుండ రత్నావళిని వాసవదత్తకు సమర్పించెను. రాణియాకన్య తనపినతండ్రికూఁతురని యెఱుఁగదు కావున సముద్రములో దొరకినందున సాగరికయను పేరుఁబెట్టి తనకడనుంచుకొనిప్రాణనాథునకుఁ గనఁబడకుండఁ గాపాడుచుండెను.

వాసవదత్త వసంతోత్సవములలో నుద్యానవనమునందుఁ దనకుఁ బ్రియమైన రక్తాశోకవృక్షము క్రింద మన్మథుని స్థాపించి పూజింపఁ బోవుచు నప్పటికిఁ దాము దయచేయవలసిన దని వత్సరాజునొద్దకు మనవిపంపి తానును చెలికత్తెలును జనికత్తెలును వెంటరా సాగరిక పళ్ళెమునిండఁ బూజోపకరణములు పట్టుకొని కూడవచ్చుచుండ నా చెట్టుక్రిందకువచ్చి యింతకాలము నుండి నాపతికిఁ గనఁబడకుండ నీసాగరికం దాఁచి యిపుడేల యొంటఁ బెట్టవలయు ననివిచారించి "సాగరికా! నీవు పానమత్తురాండ్రైన పరి

చారికలయొద్ద గోరువంకపిట్టను బెట్టివచ్చితివి, కావున పళ్ళెమిక్కడనుంచి నీవక్కడకు వేగముగఁ బొ"మ్మని చెప్పి సాగరికను బంపివేసెను. అంతటరాజును దనవేడుకచెలికాఁడైన వసంతకుని వెంటఁబెట్టుకొని రక్తాశోకము దగ్గఱకు వచ్చెను. రాణి రాజున కెదురేగి తీసికొనివచ్చి పీఠముపైఁ గూర్చుండఁబెట్టి సంతోషముగా నుత్సవము గావించి మన్మథునితోఁ బాటు తత్సమానుఁడైన తనపతికిఁ గూడఁ బువ్వులతోఁ బూజచేయుచుండెను.

రాణి యానతిపై సాగరిక నగరులోనికిఁ బోవుచు మాతండ్రిగారియూరిలోని మన్మథోత్సవములకును నిక్కడికిని భేదమేమో చూచి తరువాత పిట్టకొఱకుఁ బోవచ్చునని యొకపొదలోనుండి తానును మన్మథరూపము నొక్కడాని నక్కడనుంచి పూజించుటకై పూవులుగోయుచు నావైపున దేవి రాజును బూజించుట చూచి 'ఆహా! మాయూరిలోఁ గామదేవుని ప్రతిమను బూజించుచువచ్చిరి, ఇక్కడికిఁ మదనుఁడు సాకారముగావచ్చి పూజఁ గొనుచున్నాఁడు' అనిసాగరిక వింతపడి యోదేవా! నీదివ్యసందర్శనము నాకుఁగూడ దయచేయుమని యప్పటినుండియే యర్చించి యాలనియాకృతిచే మనసుచలించి విరహావేశమై యాచోటువిడిచిపోఁ జాలక చూచుచుండెను. ఇంతలో వైతాళికుఁడు "వత్సరాజా! సాయంకాలమైనది, దర్శనమునకై నానాదేశాధిపతులు సభలోనికి వచ్చియున్నా"రని హెచ్చరించెను. వత్సరాజను మాట వినతోడనె సాగరిక తన్నితనికే యిచ్చుటకుఁ దనతండ్రి యంపియున్నాఁ డనునంశము జ్ఞప్తికివచ్చినంతట నలవిగానిమోహమావరింపఁ బట్టి యెవ్వరును జూచుటకుముందే యప్పటినుండి పోయి యొకచిత్తరువు వ్రాయుపలకయు లేఖినియుఁ జేతఁబట్టుకొని కదళీగృహములోనికిఁ జని కూర్చుండి "హా! హృదయమా! నీవాదర్శపురుషునియం దాసక్తుఁడవు! పుట్టినప్పటినుండియు నెడబాయని నన్ను విడిచి యొక్కరూపము చూచినంత మాత్రమున నెవానినేల యాశ్రయించెదవు!" అని కన్నీరుపెట్టుకొని యతని ప్రతిరూపమును జిత్తరుపలకపై వ్రాసి చూచుకొనుచుండెను. చాలసేపయి తనచేతికి గోరువంకనిచ్చి యింకనువచ్చుటలేదని సుసంగత సాగరికను వెదకుచుఁ బంజరము చేతఁబట్టుకొని యచ్చటికివచ్చెను. సుసంగత చూడకుండవలయు నని పటమును దాఁచెనుగాని యది బలవంతముగఁ బుచ్చుకొని చూచి "సఖీ! యీనీవు వ్రాసిన వారెవ్వ"రని యడిగెను నేఁటిమదనమహోత్సవములోఁ బూజింపఁబడిన మన్మథుఁడని సాగరిక బదులుపలికెను. రతిలేకయుండ మన్మథుఁడు రాణింపఁ డని సుసంగత తూలికపుచ్చుకొని యక్కడనె సాగరికను [illegible] వ్రాసెను. [illegible]

ఛీ! సుసంగతా నన్నిందేల వ్రాసితి"వని సాగరిక యడుగ నీవెట్టి కాముని వ్రాసితివో వానికిఁ దగిన రతియైయుండుట న్యాయము గనుక నేనిందు నిన్ను వ్రాయవలసివచ్చెను, నన్నితరస్త్రీనిగా భావించి నాయొద్ద నీ రహస్యములు దాఁపవలదని బుజ్జగించి యుద యనుని యందామెకుఁ గల యనురాగమును దెలిసికొనియెను. నాకు లజ్జ యధికమగుటచే భయపడుచున్నాను. నీవెవ్వరితోడ నీసంగతి చెప్పకుమని సుసంగతనామె బతిమాలుకొనెను. నీవంటిసుందరికి నట్టివానిపై మనసు తగులుట తప్పులేదు, నేనెవ్వరియొద్దను జెప్పను గాని మనదగ్గఱనున్నశారిక బహుగ్రహణశక్తికల దగుటచే మనమనుకొన్నవి పరులున్నచోటఁ గూడ మాటలాడునేమొ యని సుసంగతయనుమానించి విరహతాపమున నలందురుచున్న సాగరికకుఁ దామరాకులు లేఁతచివుళ్ళు దెచ్చి శయ్యాపఱచి దానిమీఁదఁ బరుండఁబెట్టి శీతలోపచారములు చేయుచుండెను ఉపచారమొనర్చఁగొలఁదిఁ దాపమెక్కుడై "సఖీ! దుర్లభపురుషానురాగమున వచ్చుఫలమిదియే, నాకిఁక మరణముతప్ప వేఱులేదు, నీవేలయాయాసపడెద"వని చెలినివారించుచు సాగరిక పొరలుచుండఁ గోటలోని పెద్దకోఁతి గొలుసు తెగ్గొని యంతఃపురములోనికిఁ జొచ్చుచున్నదని యలబలముపెరిఁగి జనులు తత్తరపాటునొందుచుండిరి. అదివిని సుసంగత యటుఁ జూచునప్పటి కావానరము కదళీగృహమువైపునకు వచ్చుచున్నందున సాగరిక నామెబోధించి తొందరగాఁ జిత్రఫలకమును శారికాపంజరమును దీసికొనమఱచి యదియావలకుఁ బోవునంతకుఁ జీఁకటిచెట్లమఱుగునకుఁ దీసికొనిపోయెను. సాగరికకుఁ జిత్రపటము మాటజ్ఞప్తికివచ్చి సుసంగతతోఁ జెప్పునప్పటికిఁ గ్రోఁతి పంజరములోని పెరుగన్నము దినవలెనని మూత తెఱచినందున పక్షియెగిరిపోవుచున్నది. అది యెక్కడనైన నిలిచి పరులకడఁ దమరహస్యముఁ బలుకునేమొ యనుభయమునఁ జిత్రఫలకమును విడిచి దానిం బట్టుకొనవలెనని యిద్దఱును బోవుచుండిరి.

శ్రీకంఠదాసుఁడను నొకఁడు చెప్పిన దోహదముచే నకాలమున రాజుగారు పెంచునవమాలిక రాణిగారు ప్రియముగాఁ బెంచుదానికంటె మిక్కిలిగాఁ బూసినందున నదిరాజుతోఁ జెప్పవలయునని తోఁటలోనుండి వసంతకుఁడు వచ్చుచుండఁగా నుదయనుఁడు నిపుణికచే దేవియొద్దకు నవమాలికను జూచుటకు రావలసినదని వార్తనంపి యావైపున కొక్కఁడును వచ్చుచుండెను వసంతకుఁ డప్పుడతనిఁ గలసికొనియెను. తానింకను జూడకున్నను జూచినట్లె సాగరికను ముందుఁ జూచుటవలనఁ గలుగుఫలమును దెల్పురీతిని "వలపులు గొలుపుచుఁ గుసుమాయుధావస్థను బూనియున్న యీలతకూనను నేను జూచుటవలన దేవికిఁ గోపము గలిగించినవాఁడ నగుదునను దోహ

దవిశేషమున కచ్చెరువడుచు చెలికానింగూడి నడచుచుండ నొక్క చెట్టుమీఁద గూటిలో నుండి పాఱిపోయిన గోరపిట్ట సాగరికా సుసంగతలు మాటలాడిన వన్నియుఁ బలుకుచుండెను. ఆపలుకు లెవ్వరిపై వలపుగలిగి యేస్త్రీయన్నదో యని వారిద్దఱు నక్కడ నిలువఁబడి వినివిని యందులో నిపుడు జరగిన మన్మథోత్సవమునఁ బూజింపఁబడిన మన్మథుఁడనుమాటవలనను, జిత్రఫలకము మీఁద నెట్టి మన్మథుని వ్రాసినావో యట్టివంటి రతీదేవిని వ్రాసితి ననుమాట వలనను రాజాలోచించి యెవ్వరో కాంతతనప్రియుని సాంగత్యమభిలషించి చిత్రఫలకమున వానిని వ్రాసియుండును; ఆకన్య యెవ్వతై యుండునో యని వసంతకుఁతోఁ జెప్పెను. ఉత్సవసమయమునఁ బూజింపఁబడినవాఁడవు నీవే! ఎవ్వరోకాంత తనప్రియునిసాంగత్య మభిలషించిన దని నీవు మర్మముగాఁ బలుకనేల నాసంగత్యమే యభిలషించెనని స్పష్టముగా నేల చెప్పరాదని వసంతకుఁడు చేతులుతట్టి కేకలు వేయగా పక్షిపలుకుటమాని యెగిరిపోయెను. అదిమఱలఁ గదళీగృహమువైపునకె యెగురుచున్నందున వారిద్దఱు దానివంకనె చని యరికనఁబడనందున విశ్రమార్థము కదళీగృహముం బ్రవేశించిరి. అందుఁ బద్మపత్రములతో వేసిన శయ్యం గాంచి యుదయనుఁడు విరహావేదన నెవ్వతెయో యిందు శయనించె నని చూచుచుండు సమయమున పక్షిపంజరము కనఁబడినది దానివలనవారు క్రోఁతివలనఁ దఱువఁ బడినందున శారికపాఱిపోయినట్లును గూటిలోనున్నపుడు తనసమీపమున నున్న చెలులిద్దఱు పలుకుకొనిన మాటలిదివిని యిచ్చటికెగిరివచ్చి పలుకుచున్నదనియు నెంచుచుండఁ జిత్తరువుపలక కానఁబడినది. అందు వ్రాయఁబడిన పురుషుఁడు తానే కాని తనసమీపమున వ్రాయఁబడిన కన్యయెవ్వరో యని విస్మయమొందుచు హృదయమున నామెయాకారముఁగాంచి రాజుసంతసించుచుండెను.

గోరువంక తమమాట నెవరియొద్దనైనఁ జెప్పిపోవునని భయపడుచు దానిని బట్టుకొన నెంచిన సాగరికా సుసంగతలదికనఁబడక విసిగి చిత్రఫలకమైనఁ బోకుండఁ దచ్చుకొందమని కదళీగృహమువంకకు వచ్చి పటములోని సుందరినిగూర్చి రాజును సఖుఁడును ముచ్చటించుకొనుట విని యామెను సుసంగత యొకపొదలోనికిఁ గొనిపోయినది పటములోని వనితను బ్రత్యక్షముగాఁ జూడవలయు నని తనరూపమును వర్ణించు రాజునకై సాగరిక సంతసించి ధైర్యము తెచ్చుకొనెను. అనురాగాధిక్యముచే యుదయనుఁడు పరవశుఁడై యసంబద్ధాలాపము లాడఁ జొచ్చెను అప్పుడు సుసంగత 'సఖా! నీవేవస్తువుకొఱకిక్కడకు వచ్చితివో యావస్తువు నీముందేయున్నది, కొనుమ' ని రాజునను నర్మములోఁ జిత్రఫలకమును దెలుపునట్లు సుసంగత పలుక నామె గ్రహియిం

చి నీనిపుణభాషణములు నాకర్థముకావని యందునుండి వెళ్ళఁబోయెను. ఆమెను ని లిపి సుసంగత తానే వెళ్ళి చిత్రఫలకము తెచ్చెదనని వెళ్ళగా రాజుచూచి నేనిందున్నాననినీకెల్లులుకపడినదని యడిగెను. నీవిండుండుటయేకాదు చేయుచున్న చిత్రఫలకవృత్తాంతము మొదలు సర్వమును దెలిసినది, నేనిపుడే యేగి దేవిగారితో మనవిచేసెదనని బెదరించెను. నిజముగా నదియట్లుచెప్పునని భయముతో బహుమాన మీయఁబోయెను. కాని యదిపుచ్చుకొనక, స్వామీ నేనూరక యట్లంటిని, చిత్తరువులోఁ దమ సన్నిధానమున సాగరికను వ్రాసినందులకు నాపైఁ గోపగించియున్నది, కావున నామెను మీరూరడింపవలయునని మనవిచేసెను ఆమెయెందున్నదని యాదరముతో నడిగి సుసంగతతోఁ బోయి వత్సనృపాలుఁడు సాగరికం గాంచెను. చిత్రఫలకమును వసంతకుఁడు పట్టుకొనెను. సాగరిక ‘సఖీ! యీచిత్తరువుబల్ల నా నీవు తెచ్చినదని సిగ్గును భయమును గదురఁ జనసాగిన ‘రాజా కోపగించినయీమెను జేయిపట్టుకొనిశాంతపఱచు’మని సుసంగత దెల్ప నాతఁడు పట్టుకొని ‘ప్రియురాలా! పరిజనముపై నింత కోపమేల చేసెదవు’? అని యోదార్చెను. వసంతకుఁ ‘డీమె కోపమునకు రెండవవాసవదత్త’యనుటకుగా ‘కేవలము వాసవదత్త’యన ‘వాసవదత్తవచ్చుచున్నద’ను భయముతో రాజు సాగరిక చేయివదలెను. ఆస్త్రీలిరువురును నావలకుఁ బోయిరి. అంతలో నిజముగనే వాసవదత్త కాంచనమాలయను పరికత్తె ముందునడువగా నకాలములోఁ బూఁతపట్టిన రాజుగారి పూలచెట్టుకడకు రాజాజ్ఞపైనచ్చుచుండెను. ఉదయనుని మాటధ్వనివిని కాంచనమాల ‘దేవీ! ప్రభువువారు మీరాక నిరీక్షించుచుఁగదళీగృహములో నున్నట్లున్నారు ర’మ్మని యక్కడికిఁ గొనిపోయెను. దేవి నాథునకు నమస్కరించి దోహదవిశేషముచేఁ బూవులుబాగుగాఁ బూసినదాయని యడిగెను. రాజుపటమునుగప్పిపుచ్చుమన వసంతుఁడు దానింజంకలోఁ బెట్టుకొనియెను. ప్రాణేశ్వరీ! నీవురాలేదని నేనింకను వెళ్ళి చూడలేదని యేలిక యనినమాటలలోనె గ్రహించి నాథా! మీముఖవికాసము వలన లెస్సగాఁ బూచినట్లు నేనునమ్మితినిగాన నేను రానని రాణి పలుక వసంతకుఁ డట్లయిన నీవు మాకోడిపోయితివని చంకలుగొట్టుకొనఁగాఁ జిత్తరువుక్రిందఁబడినది. దానిని గాంచనమాల దేవికిఁ గనఁబఱచినందున నామానవతికాపలకను జూడఁగనె యధిక కోపము వచ్చెను. ఏమనుటకును ప్రభువునకు వలనుపడక ‘దేవీ! కోపగింపకుము వసంతకుఁ‘డెవ్వఁడుఁదనకుఁదానై తనపటమును వ్రాసికొనలేఁ’డని పలుకఁగాఁ బంతెగించినన్ను వేఁట్లువ్రాసి నామనస్సులోఁ దోఁచినట్లు క్రొత్తరూపము నీప్రక్కను వ్రాసితిని. ఇట్టి కన్యను మున్నెన్నఁడు మేము చూచియుండలేదని వేఁడుకొనెను. కాని క్రోధమెచ్చగు

టవలన వాసవదత్త నాకుదీనిని గాంచినంతనుండి శిరోవేదనగానున్నది. నేనింటికిఁబోయెద నని రాజు కొంగుఁ బట్టుకొనినను నిలువకుండ నేగెను. ఆమె క్రోధశాంతిచేయుట తప్పనాకితరోపాయములేదని రాజును వెడలెను.

వాసవదత్త చిత్రఫలక వృత్తాంతమును బట్టి సాగరికను జాగ్రతగాఁ గాపాడుమనిసుసంగతతోఁ జెప్పిదానికిఁ దానుధరించు కోకలు నాభరణములిచ్చి తాను గోపగించి వచ్చిన పిమ్మట నాథుఁడెట్లున్నాఁడో యని కాంచమాలను జూచిరమ్మని పంపెను. అది తిరిగివచ్చునప్పటికి రహస్యముగా వసంతకుఁడుసుసంగతతో సాగరికమీఁదివిరాళిచే రాజు చిక్కులనొందుచున్నాఁడు కావున నెట్లయిన నామెను రాజునకుఁ గనఁబడు సాధనము చేయుమనికోరెను. తనకుదేవియిచ్చిన యాభరణములు వస్త్రములతో సాగరికకు వాసవదత్తరూపమువేసి తాను గాంచనమాలావేషము ధరించి నేఁటిసాయంకాలము మాధవీలతామండపములోనికి సాగరికను దీసికొనివచ్చెదను నీవందు రాజును దోడితెమ్మని సుసంగత యుపాయము వసంతకునితోఁ జెప్పుచుండెను. ఈమాటలు విని దేవియొద్దికిఁ జని కాంచనమాలచెప్పెను. సాగరికను దలఁచుకొనుచున్న రాజు కడకు సంతోషముగా వసంతకుఁడు వచ్చి సుసంగత సాయంకాలము సాగరికను దీసికొనివచ్చువిధము చెప్పి మాధవీలతామండపమున కాతనిందోడ్కొనిచని చీఁకటిపడ నున్నపుడింకను సుసంగత యేమిచేయుచున్నదో కనుగొని వత్తునని చిత్రశాలాద్వారముకడకు వచ్చెను. వసంతకుతో సుసంగత చెప్పుచున్నమాటలు కాంచనమాల వాసవదత్తతోఁ జెప్పినందున నతిక్రోధమున రాజునొద్దకు దేవిరావలయునని కాంచనమాలతోఁ గూడ నక్కడకువచ్చుచుండెను. వారిద్దఱిని రాజసఖుఁడుజూచి కాంచనమాలను సుసంగతయను భ్రమతో నీవు సాగరికకు దేవివేషము సరిగా వేసినావని పొగడి రండని వారిని రాజునొద్దకు గొనిపోయి 'సఖుఁడా సాగరికను గొనివచ్చితి' నని యెను సాగరికయెక్కడెక్కడనని యుదయనుఁడు వేగిరపాటుతో వాసవదత్తను జూచి సాగరికా ప్రియురాలా! యుడికియున్న నాహృదయమును జల్లంబడఁ జేయుమని వాసవదత్తను వేఁడుకొనియెను. నాథునిమనస్సు కాంతపైఁ మరలినందులకు వగచుచు వాసవదత్త [illegible]చియుండి యుండి నాథా నీకిప్పుడు ప్రపంచమంతయు సాగరికామయమై కనఁబడుచున్నదా! యని తనమేలి ముసుఁగు దీసి నిలువఁబడఁగా రాజన్నభీతిభయములచేఁ [illegible]ట్టఁబడి యేమియుఁ దోఁచక ప్రియురాలి పాదములమీఁదఁబడియెను. నీమనస్సు [illegible] యెఱింగియు నీపైఁ గోపమువహించుట యేలయని యక్కడనుండి బతిమాలుచున్నను నిలువక వాసవదత్త కాంచనమాలతో నంతిపురికేగెను.

తరువాత వాసవదత్తావేషమును ధరించిన సాగరిక బైటఁదేటి నేనిక్కడ నేమిచేయుదును. దేవిగారిదివినిరా పరాభవము తప్పదు, కావున నేనీలతాజాలములో నీచెట్టునకురిపెట్టుకొని మృతినొందుట యుక్తమైన పని యని మాధవీలతామండపము ప్రక్క దీఁగెలు ముడివేయుచుండఁగా వసంతకుఁ డాచప్పుడువిని రాజుతో మిత్రుఁడా! సప్త్వాంశభవయగుటచే దేవి పాదములపై నీవు వ్రాలినపుడు నిరాకరించి వెళ్ళియును నిన్ను బ్రసన్నుని జేసికొనుటకు మరల వచ్చుచున్నట్లున్నది, ఏదో కాలిచప్పుడు వినఁబడుచున్న దని బైటికివచ్చి వెనకి లతాపాశమును గంఠమునకు దగుల్చుకొను మాఱువేషముతో నున్న సాగరికను వాసవదత్తయనిశంకించి 'రాజా! దేవి యిక్కడ ప్రాణత్యాగము చేయుచున్నది త్వరగా ర'మ్మని పిలిచెను 'దేవీ! యింతటిసాహసమేల చేయవలయునని' రాజువారించెను. 'నేనుపరాధీనురాలను గావున నను వారింపకుము, నాకిట్టిసమయమింకొకప్పుడు దొరకుట దుర్లభ'మని సాగరిక వేఁడుకొన మాటలచే నామెను సాగరికయని గుర్తుపట్టి లతాబంధనమును దెంపి బాహువులుగముచాచి యామె కంఠాశ్లేషము గావించి సఖుఁడా! యిదినాకు మేఘములేనివర్షమువంటిదిగా నున్నదని హాయింబొందుచుండెను. అకాలవాయువువలె వాసవదత్త యిప్పుడిచ్చటికి రాకుండెనా నీపున్నెమై యగునని వసంతకుఁడు పలుకుచుండ నాథుని బ్రసన్నుఁజేసికొనుటకై వాసవదత్త సాలుఁగక్కడకు వచ్చి రహస్యముగ వారాడుకొనుమాటలు వినుచుండెను నరపాలుఁడు సాగరికతో నాప్రేమయంతయు నీయందేయున్నది సప్త్వాంశభవయగుటచే వాసవదత్తకు సేవచేసెదనుగాని యామెయెడలఁ గనఁబఱచుప్రేమము కపటప్రేమమని విని రాణి మేలు నాథా మేలనుచు నెదుటికివచ్చి యింతలో సర్వవృత్తాంతమును గ్రహించెను. దేవీ! వేషసాదృశ్యమునకు నేను మోసపోతినని రాజు మ్రొక్కెను. వసంతకుఁడు 'అమ్మా! నీవురిపెట్టుకొనుచున్నావని భ్రమపడి యాతని బిలిచిన వచ్చినాఁడు గాని మఱేమియు నెఱుఁగ'డని యామెను ప్రార్థించెను. వసంతకునివలన నీపని జరిగినదని కినుకపుట్టి యురిపెట్టుకొన సాగరిక ముడిచిన తీఁగలతో వాని జెక్కలుకట్టించి వసంతకుని ముందునడిపించి సాగరికను సంతఃపురమునకుఁ గొనిపోయి యుజ్జయినికిఁ బంపినట్లు వదంతిపుట్టించి యెవరికిఁ దెలియకుండ నంతఃపురములో సంకెలలు వేసి పదిలపఱచి రాజమిత్రుఁడని గౌరవముతో వసంతకుని మరల విడిచిపంపెను. లనకిఁక జీవించుటయును నాసలేనిదై సాగరిక సుసంగతచేతికిఁ దనమెడలోని రత్నహారము నిచ్చి యెవనైన నొకబ్రాహ్మణున కిమ్మని నియోగించెను. ఆబ్రాహ్మణునకిత్తు

సుసంగతి [illegible]

తపించు వసంతకుఁ డగపడినందున సాగరిక నితరదేశము పంపుట చెప్పి నీవీహారమును
బుచ్చుకొమ్మని యిచ్చెను. విచారించుచు నాహారము నాతఁడు పుచ్చుకొని యోసీ!
యిట్టి విలువగలనగ సాగరిక కెక్కడిదని యడిగెను. నేనీవిషయమే యడుగగా నిపు
డావృత్తాంతమేల యెత్తెదవని విచారింప సాగినది, యేదో గొప్పవంశమందు జన్మించిన
ది కాకపోయిన నిట్టివి దొరకునా యని సుసంగత చెప్పి పోయెను. వసంతకుఁడు త
న ప్రియమిత్రునికడకుఁ బోయి తన్ను విడిపించినదియు, సాగరికను బరదేశము పంపుట
యు మనవిచేసి సాగరికావియోగమునకు దుఃఖించు సమయమున నూరటమునకై యు
పయోగించునని తనయొద్ద నున్న రత్నహారము నిచ్చెను. దానివలన నతఁడు గొంతవఱ
కు నూరడిలి తనకన్నుల యెదుట నెపుడు నాసరము కనఁబడునట్లు వసంతకుని కంఠ
మునఁ దగిల్చెను.

వింధ్యదుర్గమున నున్న విరోధియగు కోసలరాజును జంపవలయు నని రుమణ్వం
తుఁ డనునాతనితో సేనయిచ్చి యిదివఱకే వత్సనరపాలుఁడు పంపియున్నాఁడు. ఆరు
మణ్వంతుఁ డాచోటికిఁ బోయి రాజాజ్ఞానుసరణముగఁ గోసలేంద్రుం ద్రుంచి సం
యవర్మయనువాని రాజునుజేసి గాయములతోనున్న యేనుఁగుల గుఱ్ఱములను గాల్బ
లమును మెల్లగానడపించుకొని వచ్చుచున్నాఁ డన్న వార్త విజయవర్మయనునతఁ
డువచ్చి యేలినవాని యొద్దమనవిచేసెను ఈవార్త చెప్పినయతనికి బహుమానమి
ప్పించుటకు మంత్రియొద్దకానతిఁ బంపెను. మంత్రి బంధములలోనున్న సాగరికను
రాజునకుఁ గనఁబడు నట్లుచేయునుపాయ మాలోచించి వాసవదత్త పుట్టినింటియూరు
నుండి సంవరణసిద్ధియను నైంద్రజాలికుని బిలిపించి తనవాఁడని గారవించునను నూ
హతో నతనిని దేవియొద్దకుఁ బంపెను రాణి రాజుగారి యొద్దకా సంవరణసిద్ధి
నంపెను. వాఁడు సభలో రాజుతో నేను భూమిపై స్వర్గమును గగనమునఁ జెట్ల
ను నీళ్ళలో నగ్నియు మొదలయిన చిత్రములఁ గనఁబఱచెదనన నాప్రదేశము క్రొత్త వా
రు లేకుండఁజేసి వాసవదత్తనుగూడ రప్పించి యింద్రజాలవిద్య నుదయనుఁడు
చూచుచుండెను.

ఇంతలో నాఁడు సముద్రములో నోడ బద్దలయినపుడు తమకు దొరకిన యొ
క పలక పట్టుకొని దైవవశమున నొకయొడ్డు చేరిన సింహళేంద్రమంత్రియగు వసుభూ
తియు యౌగంధరాయణుఁడు పంపిన బాభ్రవ్యుఁడును గోసలరాజును జయించి వ
చ్చు సేనను గలిసికొని వచ్చిరి. మంత్రి వారినిద్దఱిన్నరనాథుని యొద్దకు 'నేను గా
ర్యశేషము ముగించి దర్శనమునకు వచ్చుచున్నాను, ముందుగాఁ దమరీయిరువురకు

దర్శన మీయవలయు' నని మనవితో నంపెను. వీరక్కడికి పరికారము వచ్చినవెంటనే యింద్రజాలమును గొంతసేపు నిలుపుచేసి యుదయనుఁడు కాంచనమాలతో నింతవఱకుఁ జూచిన విచిత్రముల కచ్చెరువుపడి బహుమానమిప్పించుమని సంవరణసిద్ధిని మంత్రియొద్దకనపెను.

యౌగంధరాయణుఁడు వసుభూతియు భాభ్రవ్యుఁడును రాజు దగ్గఱ సింహళేంద్రుని వృత్తాంతముచెప్పెదరు గావున సాగరికను బైటఁ బెట్టవలయునని సంవరణసిద్ధితోఁ జెప్పెను. వసంతకుని మెడలోని రత్నహారము నానవాలుపట్టి రత్నావళి యొక్క హారమిందేల వచ్చెనని సంశయించుచుండిరి. వత్సరాజు వసుభూతినుద్దేశించి మంత్రిపుంగవా! సింహళేంద్రునకుఁ గుశలమే యని యడిగెను. వసుభూతియు భాభ్రవ్యుఁడును విచారించుచు జరిగిన తమవృత్తాంతమును మనవిచేయ రాజు విషాదమున మునింగెను, వాసవదత్త చెల్లెలేమయ్యెనని యేడువసాగెను. ఇంతలో నిది కనుపెట్టి యింద్రజాలికుఁడంతఃపురము మన్నిజ్వాలలచేఁ గప్పివేసెను. లోకులకు మేడలమిద్దెలు సర్వపదార్థములు తగులఁబడుచున్నట్లు గాన్పింప రాజు శుద్ధాంతములో వాసవదత్త యపాయమును బొందుచున్నదని విచారింప సమీపమున నున్న దేవి నాథా నేనిందున్నాను గాని కాళ్ళకు బంధముచేసి సాగరిక నంతఃపురిలో విడిచి యుంటి నామెను గాపాడుమని యొగ్గెను. సాగరిక కట్టియాపద తటస్థమైనందులకుఁ దత్తరపడి సాహసముతో మంటలోనుఱికి సాగరికయున్నవైపునకు సాహసముచేయకుమని యెంత యడ్డుపడినను నిలువక పోయి కట్లచేఁ గదలలేక 'యింతటితో నాకష్టమంతయుఁగును, అగ్నిహోత్రుఁడు నాయందు దయచేసినాఁ' డనిసంతసించు సాగరికను బట్టుకొని యతిప్రేమముతోఁ గంఠముఁ గౌఁగిలించుకొని యొక్కింతసేపు కన్నులుమోడ్చి విప్పిచూచునప్పటికద్భుతముగా నెక్కడిమంటలక్కడ నడఁగినవి. సాగరిక నీవలకుదయనుఁడు తెచ్చెను. వసుభూతి యామెను వసంతకుని మెడలోని హారమును జూచి రత్నావళి యని గుర్తించి రాజా! యీకన్య యెక్కడిదని యడుగగా వాసవదత్త యౌగంధరాయణుఁడు సముద్రములో దొరకినదని నాకిచ్చినాఁడు, ఆకారణముననె సాగరిక యనిపిలువఁబడుచుండె' నని చెప్పెను. రాజు నాకుఁ దెలియకుండ నీవిట్లు మంత్రిదేవి కేలయిచ్చెనని యనుకొనఁదొడఁగెను సముద్రములో దొరకిన దను మాటవలన నామె రత్నావళియని నిశ్చయముచేసికొని వసుభూతి 'రాజపుత్రీ రాజపుత్రీ! నీకీదు వచ్చెనా' యని సాగరిక యొద్దకి వెళ్ళెను. 'అహో! మంత్రీ వసుభూతీ! యి [illegible]

త్నావళి' యనిన తెల్పినందున 'హాచెల్లెలా! కఠినహృదయముగల నన్నాలింగనముచేసి కొమ్మని కౌఁగిలించుకొని ప్రాణనాయకా! నేనాచరించిన క్రూరకర్మమునకు నాకు మిగుల సిగ్గుగా నున్నది, కావున నీమె బంధములను వదలించుమని కోరెను. రాజట్లు చేసి మంత్రి తనకుఁ దెలియనీయక యిట్లొనర్చిన దెందులకోయని యాలోచింపఁ జొచ్చెను.

అపుడు మంత్రి 'నావలననే రాజుగారికి పత్నీవియోగమును దేవికి సపత్నీప్రాప్తమునైనను సార్వభౌమత్వము ప్రభువునకు లభించుననిగదా యింతపనిచేసితిని రాజునకుఁ దెలియకుండ నొనర్చిన యీపనులకై క్షమాపణవేఁడుకొనుట తప్ప నాకు వేఱుపాయము కనఁబడదు; అని తలపోసి దేవా! నన్ను క్షమింపవలయు నని యెదుటికివచ్చెను. వత్సరాజు 'మంత్రీ నీవేమియపరాధముచేసితివి! నిన్ను క్షమింపవలసిన దెందుల' కని యడిగెను. ఆసమయమునుగాంచి 'ప్రభువరా! రత్నావళి పుట్టినపిదప సిద్ధుఁడు చెప్పినవాక్యమునందు నాకు నమ్మకమెక్కుడై సార్వభౌములు తామగుదురుగాక యని యింతటికిన్ని కష్టములు తెచ్చిపెట్టినాను, బంధములలో నున్న రత్నావళి యీవలికివచ్చినగాని వసుభూతి చూచుటతటస్థింపదు గావున సంవరణసిద్ధిచే నంతఃపురమున నగ్నిపుట్టినట్లు జాలముగావింపించితి నని మనవిచేసెను. వాసవదత్త యాతనియభిప్రాయము కనిపెట్టి 'మంత్రీ! ప్రత్యక్షముగా నీమెను రాజునకిమ్మని నాతోనేల చెప్పకపోయితి' వనిపలికి చెల్లెలా! నాతోడఁబుట్టువ వయినందులకు ఫలమనుభవింపు మని చేరఁ బిల్చి 'రాజా! యీరత్నావళిని గ్రహియింపుము' తల్లి దండ్రులు దూరదేశమున నున్నారను మాట నాచెల్లెలికి లేకుండ నేలుకొమ్మని తనపెనిమిటి చేతికొప్పగించెను. రాజునుమహానందముతో సమ్మతించి పట్టమహిషియగువాసవదత్తనువలె రత్నావళినిగూడఁ జూచుచు సకలమహీచక్రమును నిర్వక్రముగఁ బాలింప జనులు సుఖముగ నుండిరి.



౬ నాగానందము.

విద్యాధరవంశమునందు జీమూతకేతుఁ డనురాజు కలఁడు. అతనికి ముసలితనము రాఁగా భార్యతోఁ గూడఁ దపోవనమునకుఁ బోవుచుఁ దమయం దధికప్రేమమును భక్తియు నుగలిగిన కుమారుఁడైన జీమూతవాహనునకు రాజ్యాభిషేకము చేసెను. జీమూతవాహనుఁడు రాజ్యమేలుచు వనమునందుండు తలిదండ్రులఁ గనుటకై ప్రతిదినమును స్నేహితుఁ డయిన యాత్రేయుని వెంటఁ బెట్టుకొని పోవుచుండును. ఇట్లుండ నొకనాఁడు తన్ను దర్శింపవచ్చిన కుమారుం గాంచి తపశ్శాలియైన జీమూతకేతుఁడు 'నాయనా! ఇంచలి కందమూలఫలాదులు సరిపడినవి కనుక మలయపర్వతమున నొక పర్ణశాలను నిర్మింపుము.' అని సెలవిచ్చెను. ఆమాటను శిరసావహించి జీమూతవాహనుఁడు మలయపర్వతమునకై యేగుచుఁ గూడ వచ్చునాత్రేయునితోఁ 'చెలికాఁడా! ఈసంసారము నాశనసహితమైనదియు ననురాగముతోఁ గూడినదియు యౌవన మశాశ్వతసౌఖ్యమిచ్చునదియు నని యెఱిఁగియుఁ దల్లిదండ్రుల సేవించి యందువలన నిష్టఫలముఁ బొందుదునని యిట్లు చేయుచున్నాఁడను.' అనియెను. అందులకాతని హితుఁడు 'రాజా! ఐనవారిసాయాసమున నిఁకనో యిఁకనో మేనులు చాలించుకొననున్న వీరితో నీకేమి? స్వేచ్ఛగా నీవు రాజ్యమును భోగము ననుభవింపు' మని చెప్పిన జీమూతవాహనుఁడు 'నాకుఁ దండ్రియొద్దఁ గూరుచుండిన సౌఖ్యము సింహాసనమున నున్నను నుండదు, తండ్రిపాదము లొత్తుసౌఖ్యమును జనకుఁడు తిని విడిచిన దానిం దినుసుఖమును నాకు రాజ్యమువలన గలుగవు. జననీజనకులను వదలితినా రాష్ట్రము నాకెంతయో బరువుగా నుండును' అనిచెప్పెను. ఆత్రేయుఁ డాపలుకులకు సంతోషిల్లి 'నీవన్నది సరియే కేవలరాజ్యభోగవిషయమునకే నేను జెప్పలేదు, నీవురాజ్యభారమునంతయు నీమంత్రిపై నుంచి యిందు నందుఁ దిరుగుచుంటివా నీవిరోధియగు మతంగుఁడు నీకు రాజ్యము దక్కనీయఁడు. నీమంత్రియొక్కఁడు నాతని నణఁపలేఁ' డని మనవిచేసిన నావిద్యాధరవంశభూషణుఁడు 'నెయ్యుఁడా! సమస్తమును భ్రమపఱిచి యేల్చడకి మేలును గూర్చ వచ్చితిని. నీవనినట్లు మతంగుఁ డంతపనిఁ జేయునేని నంతకన్న నేమున్నది! మాతండ్రియాజ్ఞ చొప్పున నాచేత నొకరికీయఁబడదు కాని నేనందులకు సంతసింపుమనే యుంటి' నని నడుచుచు మలయగిరి నెక్కెను: జీమూతవాహనుఁడు కొడికన్న నెటులనైనఁ దనకుఁ గోరిక యేదియు లేకున్నను దానచేఁ గార్యసాఫల్య మగునని పెద్దలు చెప్ప నాఁటియుండిలి గౌరవమున నుండి ముందొకయాశ్రమమును జూచు

చుఁబోవుచుండ నాత్రేయుఁడు కొంచెముదూరమున వీణానాదము విని యాతనితోఁ జెప్పెను. ఇద్దఱు నాధ్వనినిఁ బట్టి యచ్చోటునకుఁ గుతూహలమున నరుగుచుండ నక్కడ నొకగౌరీదేవాలయము ముందు వీణను బుచ్చుకొని చెలియగు చతురికతోఁ గూర్చుండి వాయించుచున్న కౌశికుని కూఁతురు మలయవతియను కాంతను జూచి సమీపమునకుఁ బోవుటుచితము గాదని వినుచు దూరమున నుండిరి.

అంతఁ గొంతసేపునకుఁ జతురిక మలయవతితోఁ 'చెలియా! ఎంతసేపు వాయించినను దేవికి నీయం దనుగ్రహము రాలేదు. ఎంతకాలమునుండి కన్యాత్వమున నీ వారాధించిన నీమెను దయ కలుగుటలేదు నీచేతులు నొప్పియెత్తును గాన నీవు వాయింపకుము' అనియెను. ఆపలుకులకు మలయవతి 'చతురికా! నీ వట్లనకుము. దేవిసన్నిధిని నేనెంతవాయించినను జేతులు నొప్పియెత్తవు. ఆయాసముండదు. ఇప్పుడే నాకు స్వప్నమునఁ దేవి గోచరించి నాతో 'మలయవతీ! నీయారాధనకు మెచ్చితిని త్వరలో నీకు విద్యాధరచక్రవర్తి పెనిమిటి కాఁగలఁడని దేవి చెప్పెను' అనియెను. 'అట్లయిన నీ కోర్కియే తీర్పఁబడినది. ఇది స్వప్నమే గాదు. నీవు మేలు సమీపించు నున్నదని చతురిక యానందించుచుండఁగా జీమూతవాహనుఁడు నాత్రేయుఁడు నామె కన్యయగుట మాటలవలనఁ దెలిసికొని తాము సమీపమునకుఁ బోవుట దోషము గాదని తలఁచియు సిగ్గున నావలకేగునేమో యనుకొని శంకించిరి. కాని యాత్రేయుఁడు రాజును దేవీసన్నిధానమునకని యాలయమునకుఁ గొనిపోవ నెంచి యారేఁడు నేనిప్పుడు సన్న్యాసినై పనిసను బలవంతముగఁ జేయిపట్టుకొని తీసికొనిపోయి మలయవతితో 'అమ్మా! చతురిక పలికిన ట్లిది నిజముగాని స్వప్నముగాదు సుమీ' యనెను కాంతయు సిగ్గుఁజెందియుండ. అది గనుఁగొనినందు మలయవతి 'బోటీ! యీమహాత్ముఁ డెవ్వఁడో తెలిసికొనుము' అని చతురికకు సైగం జూపెను. చతురిక 'అమ్మా! దేవి నీకొసంగిన వాఁడీతఁడేమో' యనియెను. మలయవతి యంతట నాతనిను జూచి లజ్జాధీనయై 'నే నియెదుట నుండఁజాలకున్నాను. మఱియొక స్థలమునకుఁ బోవుదము' అని యచట సాగిన నాత్రేయుఁడు మలయవతితో 'అమ్మా! మీయాశ్రమమునకు వచ్చిన యతిథులను మాటలతోనైన గౌరవింపక పోయెదవేమి? మీయాచార మిట్టిదియేనా?' యనిపలికెను. అంతటఁ జతురిక తనలో నీమె దృష్టి యిక్కడనే యున్నది సిగ్గున నిక్కడికిఁ బోవుచున్నది.' అనుచుండి 'ఆర్యా! యీతఁడెవరని మాట లాడించుటగా నున్నది. నీకొఱకుఁ బూజించుట యింతకు నిదె తగవు సన్నిధి

[illegible]

శింప నందుఁ గూర్చుండఁబెట్టి 'రాజా! మీరిచ్చట విశ్రమింపుఁడు. మీకు స్వాగత మిచ్చుచున్నదానను.' అని చతురిక వారలనిరువుర నొక్కచోఁ గూరుచుండఁ జేసెను. అప్పుడు మలయవతి తనచెలిమికత్తెతో 'ఓచతురికా! యిట్లుచేయకుము. ఎవ్వరైనఁ దాపసులు చూచిరా నన్ను నీతిలేనిదని చెప్పఁగలరు' అనుచుండ నొక తాపసుఁడు మలయవతిని దండ్రిసెలవుపై మధ్యాహ్నస్నానమునకుఁ బిలిచికొనఁబోవ గౌరీదేవాలయసమీపమునకు వచ్చి యచటి బూడిదెయందు చక్రరేఖలుగల యడుగుజాడలను జూచి యివియేవారివో! యని తలపోసికొనుచుఁజని యామెసమీపమున నున్న రాజుంగనుఁగొని 'యీయనవే యీచక్రరేఖలుగల యడుగులు. విద్యాధర చక్రవర్తిపదమును గైకొనుటకైన నీతఁ డర్హుఁడే' ని యూహించుకొనుచు వారిని సమీపించి మలయవతికి తండ్రియానతిఁ జెల్పెను. మలయవతి తండ్రి యానతి జవదాఁటుటకుఁగాని జీమూతవాహనుని సౌందర్యమును జూడకుండుటకుఁగాని యిష్టములేక మనస్సంకటపుఁబాటులూనుచు నక్కడినుండి పోయెను. రాజును జెలికానితో నెంచేసి యేగెను.

కౌశికుఁడు తనకూఁతురు మలయవతికిఁ దగినవరుని వెదకుచు విద్యాధరవంశమునందలి ప్రసిద్ధుఁడగు జీమూతకేతుని కుమారుఁడగు జీమూతవాహనునకే యియ్యఁదలఁచి యాలోచించి తనకుమారుఁడగు మిత్రావసుఁ బంపుచుఁ 'గుమారా! జీమూతవాహనునికడకు నీవేగి నాచెల్లెలగు మలయవతిని నీవు పెండ్లిచేసికొనుమని కోరుము. అతఁడిప్పుడు మలయవత్యాశ్రమమునందనే యున్నాఁ'డని చెప్పెను. తండ్రిసెలవు ననుసరించి మలయగిరికాతఁడు చనియెను. ఇంట మలయవతి తనయన్న విద్యాధరకుమారునికడ నుండి యింకను రాలేదని యెదురు చూచుచు జీమూతవాహనునిపై విరహమునఁ దాళఁజాలక తనపరిచారికతో 'నోసీ! పూలుగోయుటచే నాకాయాసముగా నున్నది. కనుక నన్ను నీవుద్యానవనము నందలి లతాగృహమునకుఁ దీసికొనిపొమ్ము.' అని యామెతోఁ గూడ నడచుచు 'నో హృదయమా! గౌరీగృహముకడ నీవాఁడు సిగ్గుపడి మొగము వెనుకకుఁ ద్రిప్పి యీవలకువచ్చి యిప్పుడాయనం గూర్చి యలజడిఁ బడియెదవు, నిన్నేమందు' నని దారిచూపుచున్న దానిని వదలి యాలయమువంకకుఁ బదచోదఁగాను. అదిమాని పరిచారిక 'యోయమ్మా! పుష్పవాటికయునకుఁ గొంపొమ్మని చెలితాగృహమునకై యేగెదవు! నీవిటురమ్మా' యనెను. తనయభిలాషము దేవగృహముకడనుండుటచేఁ దానే లజ్జించి యాయువిదతో లతావాటికకుఁజని కూర్చుండి 'యింకను నాతాపము తగ్గుటలేదు. ఓమన్మథుఁడా! నీకన్నఁ జక్కనైనవాని

నేమియుం జేయలేక నాఁడుదానిని నన్ను బాధించెదవా' యనుకొనుచుండెను. అంతఁ జతురికవచ్చి మలయవతితో 'నమ్మాయీ! నీ సంతాపమునకు నీకు దేవియిచ్చిన వరమునకు దృష్టాంతముగ వెంటనే నీకంటఁ బడిన మన్మథుఁడే కారణము. నేనే చతురిక నైతినా యాతనికిం గూడ నిప్పుడీయవస్థఁ బట్టింపకుందునా' యనెను. అందులకు సంతసించి మలయవతి తా నాదేవాలయముకడకు జీమూతవాహనుఁడు వచ్చినప్పుడు మాటలచేతనైన నతని సంభావింపనికారణమున నాయనకుఁ గోపము వచ్చనేమో యని విచారించుచుండఁ జతురిక యెట్టులైన నిచ్చటికా మహాపురుషుఁ దేక యీయామె పరితాపము తగ్గదని యోజించుచుండె.

జీమూతవాహనుఁ డంతటఁదాను గౌరీనిలయముకడఁ జూచిన మలయవతినే మనస్సున నుంచుకొని నిద్రించుటచేత స్వప్నమునం దొక్కయువిద మలయవతిం బోలినదే తనపైఁ బ్రణయమునఁ గోపగించి లతాగృహమునఁ జంద్రకాంతశిలపైఁ గూర్చుండి తన్ను నిందించుచు విచారించుచున్నట్లు కనఁబడి నిద్రఁదెలిసి పొదరింట నింకనామె యుండు ననునభిలాషతో నక్కడకే పోవవచ్చుచుండఁగా నాత్రేయుఁడు చూచి యాతనిమనస్సునందలి విరహవేదనమును గనిపెట్టి వేఱుమాటలతో 'స్నేహితుఁడా! తల్లిదండ్రులను బూజించి యింతవేగముగా నెక్కడికేగుచున్నా' వనెను. తనస్వప్న వృత్తాంతమును జెప్పి మలయవతి యున్న పూవుటీరము వైపునకుఁ జేయిచాఁచి యీయామెయే—అని సగము చెప్పి స్వప్నమునం దేనంద్రకాంతపుఱాతిమీఁదఁ గూర్చుండి యాచిన్నది నన్నుపాలంభించినదో నేనక్కడికేపోయి కొంచెముసేపు కూర్చుండవలెనని వెళ్ళుచున్నాను. కాఁబట్టి నీవునురమ్మ' ని జీమూతవాహనుఁడు నడచుచుండెను.

అక్కడనిజముగానున్న మలయవతియుఁ జతురికయు నెవ్వరోవచ్చుచున్నారని ధ్వనివిని చాఁటుచాఁటుగ నింకొకపొదమాటునకుఁ బోయి వీరిని జూచుచు నాకన్నెలిద్దఱును నిలువంబడిరి. కొంతసేపు చూచి చతురిక మలయవతితో 'నమ్మా! ప్రాణనాథుఁడే యీతఁడని చెప్పెను. అదివిని యొడలు నడఁకఁ దొట్రుపడుచు 'నేనిక్కడనుండలేను' అనియామెనడువఁదొడఁగినఁ జతురిక 'యీరక్తాశోకము మఱుఁగుననున్ననిన్నెవ్వరుఁ జూడరుండు' మనియిద్దఱు నక్కడఁ గూర్చుండిరి. మలయవతి యటులీవలకు వచ్చిన తరువాత నాత్రేయునితో విద్యాధరకుమారుఁడు ప్రవేశించి స్వప్నములోఁ గనఁబడిన కన్నెనెన్నుచు 'నీపలకమీఁద నామెకూర్చున్నది గనుక నేనును దానిమీఁదనే కూర్చుండును' అనికూరుచుండెను. మలయవతి యది విని 'యోసీ! యామెయనుచున్నాఁడు గదా యెవ్వరో' యనెను. మనము చాఁటుననుండి వారిని

జూచుచున్నటులనే వారును మనలను జాఁటునుండి చూచుచు నవ్వుచున్నారేమో యని చతురిక చెప్పను 'ప్రణయమునఁ గోపించిన దనుచున్నందున నేనుగాదని నిస్పృహతో మలయవతియుండఁ జతురిక 'తల్లీ! స్వప్నవృత్తాంతమును జెప్పుచున్నాఁడు. కలలోఁగానఁ బడిన దానవు నీవే' యనియూరడించెను. జీమూతవాహనుఁ డామెరూపమును ధ్యానించుచు నాచంద్రకాంతశిలయందే చక్కఁగాఁ బటమును వ్రాసి వినోదించుచుండినంత నాతని చెలికాఁడు 'నీకంటియెదుట నాయింతిలేకున్నను సరిగా వ్రాసితివి. మిక్కిలివింతగానున్నది' యనెను. జీమూతవాహనుఁడు రెండర్థము లిచ్చునట్లు 'సఖుఁడా! దీననాశ్చర్యమేమి? తలఁపుతోఁ గూడ నాకన్నుల యెదుట నిలిచి యామె హానాంగియుండుటచేతనే చూచి వ్రాయఁ గలిగితి' ననె. మలయవతి యాపలుకులు తనపరముగా నర్థముఁజేసికొని సంతసించుచు నన్నగారేమి శుభవార్తఁ దెత్తురో చూతమని చతురికతో వెళ్ళుటకై యత్నించుచుండ నామిత్రావసువే తనతండ్రిగారు జీమూతవాహనుఁడు చక్కనివాఁడని తానెఱుఁగును గనుక గూఁతునీయఁదలఁచి యాతని యభిప్రాయమునడుగవలయునని పంపిన నారాజకుమారుని వెదకికొనుచుఁ బొదరింటనున్నాఁడని విని యందుఁ బ్రవేశింపఁ బోవ నాత్రేయుఁ డావిద్యాధరునితో 'సిద్ధయువరాజైన మిత్రావసువు నీయొద్దకు వచ్చుచున్నాఁడు కనుక నీయఱఁటాకుతోఁ జంద్రకాంతశిలపై నున్న పటముఁ గనఁబడకుండఁ గప్పుమనియట్లుచేయించెను. ఆయువరాజంతటవచ్చి నమస్కరించి తనతండ్రి యానతిపై నీకునాచెల్లెలినిచ్చి వివాహముచేయుదునని యె. జీమూతవాహనుఁడు సిగ్గుపడియును 'సిద్ధకౌశికుల యానతిమీఱరాదు, కాని నేనిదివఱకొకయంగనను బ్రేమించుచుండుటచే మీచెల్లెలిని బరిగ్రహింపఁజాల' నని తాను గౌరీదేవాలయముకడనప్పుడు చూచి యిప్పుడు విరహవేదన నేమవతికై పడుచున్నాఁడో యామెయు నీమెయు నొక్కరుగావను భ్రమతోఁ బలికెను.

ఈమాటలువినుచున్న మలయవతి మూర్ఛవోయెను. చేటికయోదార్చుచుండెను. ఆత్రేయుఁడు మిత్రావసునితో వివాహవిషయమై యీతఁడు స్వతంత్రుఁడుకాఁడు తండ్రిగారి నడుగుమని చెప్పినందున నతఁడు 'తండ్రిగారియానతిదాఁటఁజాలఁడు వారినేను సమ్మతిపఱచెదను, నామాటలువినని కారణమునఁ బిదపయీతఁడు పశ్చాత్తాపమునొందుననుకొనుచు గౌర్యాశ్రమమున నున్న జీమూతకేతుని యొద్దికేగెను. అన్నగారి ప్రార్థన నిరాకరించిన జీమూతవాహనునిపై మలయవతి నిరాశచే తనచేటిని 'అన్నగారువెళ్ళుచుండిరేని మనము బోవలయును గానఁజూచిర'మ్మని మిషపెట్టి యావలకుఁబంపి యతిముక్తలతలుఁబెట్టుకొని ముడివైచి 'ఓగౌరీ! ఈపుట్టున నాయందు నీక

నుగ్రహము రాలేదు, ముందటిజన్మమునసైన నిట్టి కష్టములు నాకుఁ బెట్టితి' వని కిం తమున దగుల్చుకొనుచుండఁగా మనస్స్థిమితములేని మలయవతి యొంటిపాటున నేమి చేయుచుండెనో యను ననుమానము గలచేటి వేగముగ మరలివచ్చుచు మఱుగునుండి చూచి 'అయ్యా! రక్షింపుము! మాచెలి ప్రాణము పోఁగొట్టుకొనఁజూచుచున్న' దని కేకవేయ జీమూతవాహనుఁడు పువ్వుటీరము వెలువడి వచ్చి యామెను జూచి తాను స్వప్నమునఁ గాంచినదియు నీమెయు నొక్కరే యగుట కచ్చెరువడి 'పువ్వులుగోయు నాయాసపడు నీహస్తమిట్టి కఠోరమున కెట్లు శక్తురాలైన' దని తీఁగెలనుండి చేయివద లించినట్టుకొనిన 'నాచేయి విడువుఁడు, మరణము నొందుటకుఁగూడ మిమ్మువేఁడుకొ నవలెనా!' యని విదిల్చికొన 'హారములఁ బూనించుటకుఁ దగిన నీకంఠమున దీఁగెలు తగిలిం చి యపరాధియైన యీహస్తమును నేనువిడువ' నని యుండెను ఆత్రేయుఁడు మలయ వతి చేటిక 'నీమె తెగింపునకుఁ గారణమే' మని యడుగ 'మీసఖుఁ డెవ్వరితనో మన స్సునందుంచుకొని నాచెల్లెలినిచ్చెదనని ప్రార్థించిన యామె యన్నగారిని నిరాకరిం చినందున' నని యదిపలికెను విశ్వావసుని పుత్త్రిక యీమెయని తెలిసికొని చంద్రకళ సంభ్రమములోఁ గానిపుట్టదని రాకుమారుఁడు సంతసించుచుండెను ఆత్రేయుఁడు నా చెలికాఁ డీమెను నిరాకరింపలేదు, మిత్త్రావసువు ప్రార్థించిన దింకొకచిన్నదాని కొఱకని యట్లు చెప్పినాఁడు. అనుమానమేల? ఇతఁడు వ్రాసిన చిత్త్రపటమును జూచి తివా మీచెలియెడ మాహితుఁడు నిరపరాధియని తేటపడు ననుచుండ చేయివిడపించు కొనఁబోవు మలయవతిని విద్యాధరకుమారుండు 'నేను శిలాతలమునఁ వ్రాసిన పటమును జూడకుండ విడువనని' తీసికొనిపోసాగెను. అంతలో నక్కడికి వెళ్ళి పనప యరఁ టాకును దీసివేసి పటము నాత్రేయుఁడు చూచెను. తనరూపే యందు వ్రాయఁబడి యుండుటకుఁ బొడమిన సంతోషమును మలయవతి తనచేటికకుఁ గనఁబఱచెను. అప్పు డాత్రేయుఁడు 'మీయిరువురకును నిట్లు గాంధర్వవివాహమైనది. యెవ్వతెయో యీ వైపునకు వచ్చుచున్నది కావున చేయివిడువు' మని తనసఖునితోఁ బలుకనతఁ డట్లొనర్చెను.

పిమ్మట మిత్త్రావసువు జీమూతకేతునితో నాచెల్లెలిని నీకొమారునకుఁ బెండ్లిచే యుటకు సమ్మతింపుమని యొడంబఱచినందున వివాహముహూర్తము నిశ్చయించి వి శ్వావసువు మంగళస్నానార్థము మలయవతిని బిలుచుకొనిరమ్మనుటచే నొక్కతె య క్కడకు వచ్చి చేటితోఁ గూడ మలయవతి నింటికిఁ గొనిపోయెను. సంతోషముతో జీ మూతవాహనుఁడు తండ్రియొద్దికి ప్రియసఖునితోఁ గూడఁ జనియెను. సలక్షణము

సంతోషపూర్వకముగ వివాహమైన పిమ్మట నుద్యానవిహారాదులచే మనసున కానంద
ముకలిగించుకొనుచు వధూవరులున్నయంత మతంగుఁ డనురాజు జీమూతవాహనుని
మంత్రుల నెట్టి రాజ్యముఁగొనియెను. అపుడు మిత్రావసువు 'బావా! నాకు సెలవిచ్చి
తివా మతంగు సంహరింతు నన నీకేల యట్టిశ్రమ! యదియునుగాక పరోపకారమున
కై నాప్రాణములీయనున్న నేను మతంగుని మృతినొందింప నిన్నుఁ బంపఁజాలను, నే
నాలోచించి చెప్పెద నని జీమూతవాహనుఁ డప్పటికిఁ దగుమాటలు చెప్పియుంచి
యొకనాఁడు తనవెంట మిత్రావసుంగొని సముద్రము చూడఁబోయి యక్కడఁ గూ
ర్చుండి యీప్రదేశము సమస్తకార్యములకు ననువుగానున్నది గాని పరోపకారముచే
యుటకు మాత్రము వలను లేనందున వ్యర్థముగాఁ దోఁచుచున్నదిగదా యనుకొనుచుం
డెను. అంతనెదుటఁ దెల్లనిగుట్టలుచూచి 'బావా! శరన్మేఘములచేఁ గప్పఁబడి హి
మవత్ప్రదేశమువలె నీమలయసానువు లెంతభాసిల్లుచున్నవో' యనెను. మిత్రావసువు
పాముల యెముకలుగాని మలయసానువులు గావనెను. అదివిని జాలిఁగొని యిట్లొక్క
చో నాగములకు సంహరణమేలకలిగె నని జీమూతవాహనుఁ డడుగ గరుత్మంతుఁడు
ప్రతిదినము నాగలోకమునకుఁ బోయి పాముల నెత్తుకొని వచ్చి యిక్కడఁ దిను
చుండెను. ఇట్లుండ వాసుకి 'గరుడుఁడా! నీయొక్క వేగమునకు నాకాశమునకు
వెఱచి యనేకులు మృతినొందుచున్నారు. కొన్నిదినము లిట్లున్నఁ బాతాళము నాశన
మగును దానివలన నీకాహారము గూడ దొరకదు కావున నీకొఱకు నిత్యము నొక్క
ని భూలోకమునకుఁ బంపెదను, వానిఁదిని తృప్తినొందుమనిన నాతఁడు సమ్మతించెను;
తత్కారణమున నీయెముకల గుట్టలు పర్వతములవలెఁ బెరుఁగుచున్నవని మిత్రావసు
వు పల్కెను. 'అయ్యో! వాసుకి రెండువేలనాలుకలలో నొక్కనాలుకయైన నొక్క
ని రక్షించుటకుఁగా నన్ను దినుమని పలుకఁ జాలినది లేకపోయెనా! ఎంత యుత్తమ
నశ్వరములైన యీదేహమునకై లోకములో నెంతెంత పాతకములు చేయుచున్నా
రు. ఆహా! ఉపద్రవములకు వచ్చిన యాపదయందు నాశరీరమునిచ్చి యొక్కఁడీనమునై
నఁ గాపాడుదునేమో యని యెంచుకొనుచుండఁ బ్రతీహారియొక్కఁడు వచ్చి నూతన
వధూవరులకు దీపప్రతిపదుత్సవమున నేనైన బహుమానము లిచ్చుటకై చేయవలసిన
కార్యములున్నవని గావున నిన్ను నాయనగారు రమ్మనుచున్నారని మిత్రావసుని బిలిచె
ను. అప్పుడాతఁడు 'బావా! నేనువచ్చెదను. నీవేమో నాటంకరహితముగా యిచ్ఛ
[illegible] శీఘ్రముగా రమ్మని చెప్పిపోయెను.

[illegible]

కాహారముగాఁబోవలసిన వంతువచ్చిన యొక్క శంఖచూడుఁడను సర్పమునుగొని యొక వాసుకి భటుఁడెఱ్ఱపంచెలచాపను జేతఁబట్టుకొని యక్కడికి వచ్చుచుండెను. శంఖచూడుఁడు తనతల్లి కొకఁడే బిడ్డఁడు. ఆహేతువుచే వృద్ధురాలైన నాగమాత హా! కొడుకా! శంఖచూడ! నిన్ను నేనెట్లు మఱతును నాయేకపుత్రుఁడే తనకాహారముకావలయునా! హా! గరుడుఁడెంతనిర్దయుఁడో? యనియేడ్చుచు వెనుకవచ్చుచుండెను 'అమ్మా! యేల యేడ్చెదవు! దాదివలె జీవుల ననిత్యతకనిపెట్టుకొని యుండును. ముందనిత్యతయును దరువాత మాతయును గాన నశాశ్వతమైన నాదేహమునకు నీవు దుఃఖింపకుము నీవిచారమునాకు బాధనుగలిగించుచున్నది నీవు వెనుకకు మరలిపొమ్మని శంఖచూడుఁ డోదార్చుచుండ భటుఁడువధ్యశిలయొద్దకుఁ దెచ్చి యెఱ్ఱబట్టలిచ్చి వీనిని ధరించి యీరాయి యెక్కుము పక్షిరాజు నిన్నాయెఱ్ఱబట్టల యానవాలునపట్టి తినును, ముసలిదానితో మాటలాడుచుండుము ప్రభువుగారి యానతిని మఱవకుమని చెప్పి పోయెను. 'అయ్యో! నాగలోకప్రభువైన వాసుకియే నాకొడుకును రక్షింపలేక పోయెను. పరులెవ్వరింకరక్షింపఁజాలుదురని యేడ్చు నాగమాతం గాంచి జీమూతవాహనుఁడు భయపడినవాని బంధువులచే విడువఁబడి చావసిద్ధముగానున్న వీనిని రక్షింపలేనిచో నాజన్మమెందులకని విచారించి 'నేను నేను రక్షించెద' నని వారియెదుటికి వచ్చెను. గరుత్మంతుఁడే యక్కడికి వచ్చెనను భయమున వృద్ధురాలు కొమారునిపై వస్త్రముతో ముసుఁగువేసి 'అయ్యా! వాసుకిచే నీకాహారముగాఁ బంపఁబడినదానను నేనే నన్ను భుజింపు మనియెను. శంఖచూడుఁ 'డమ్మా యీతఁడు పక్షీంద్రుఁడు కాఁడు నాగకులభయంకరమైన ముఖముగల యాతఁడెక్కడ సౌమ్యమూర్తి యగు నీతఁడెక్కడ! కావున నీవు భయపడవలదనెను. 'అమ్మా! యీయెఱ్ఱవస్త్రములు నాకిమ్ము! వానినిగట్టుకొని గరుడునకాహారముగా నేను బోయి నీకుమారుని రక్షింతునని జీమూతవాహనుఁడడుగ 'నాయనా! పక్షిరాజునందుఁగలభయముచే లోకమెల్లనుగరుడమయముగా నేనుదలఁచుచున్నాను! నాకు శంఖచూడునకంటెఁ బ్రియుమైన పుత్రుఁడవు నిన్నేలచంపుకొందును తండ్రీ!' యని నాగమాత యేడువసాగెను. 'మహాత్మా! నీసాహసమున కేనేమని పొగడుదును! నన్నురక్షించుటకు నీజీవమిచ్చెదనన్నది నాకుఁ జాలును, నావంటి పాపపుర్వులు పెక్కులుపుట్టును జచ్చునుగాని నీయట్టి సత్పురుషుఁ డొకఁడు గల్గుట యరుదు కావున నన్నాటంకపెట్టక గరుడునకాహారముగ నన్నుఁ బోనిమ్మని శంఖచూడుఁడు జీమూతవాహనుం బ్రార్థింప 'నోయన్నా! చిరకాలమునకు లభించిన యీప్రాణరక్షణావకాశము నాకు దక్కనిమ్ము, నీ

ఇష్టము రావలదని విద్యాధర కుమారుఁడు బతిమాలెను. 'నావంశమును నేను మలినము చేసికొనను, నీకు దయగలిగెనేని నేను మృతినొందిన పిదప మాయమ్మను రక్షింపు' మని శంఖచూడుఁడనెను 'నీవు బ్రతికి యుంటివా మీయమ్మ బ్రదుకును గావున నీవుండి నన్ను వధ్యశిల యెక్కనిమ్మని జీమూతవాహనుఁడు చెప్పుచుండ 'గరుడుఁడు వచ్చు వేళ యైనది నేను త్వరపడవలెను, తల్లీ! నీవు విచారపడిగి యింటికిఁ బొమ్ము నేను దక్షిణగోకర్ణేశ్వరు నాలయములోనికేగి వచ్చెదనని శంఖచూడుఁడు దక్కనసెలండిపోవఁ దల్లియు నేడ్చుచు నేగెను.

అంతలో నొక భటుఁడు వెదకికొనుచువచ్చి 'రాజపుత్రా! మీయత్తగారింటి జనములు నీకును మలయవతికిని కుసుంభవస్త్రములు కట్టనిమ్మని సెలవిచ్చిరి కావున వీని ధరింపుమని చెప్పియిచ్చిపోయెను. వానిని ధరించి జీమూతవాహనుఁడు 'నేను మలయవతిం బెండ్లాడినందులకు నేఁటికి సఫలమైనది! తలవనితలంపుగా నీబట్టలు నాకు మేలుచేసెను! శంఖచూడుఁడు దేవాలయమునుండి రాకముందే వధ్యశిలయెక్క వలయు' నని యెక్కి పరుండి 'యాహాహా! యిప్పటి సౌఖ్యము పరిమళవంతమగు మలయవతి దేహ మంటినను గలుగలేదు, తల్లిఒడిపైఁ గూడ నింతయుత్సాహము లేదని సంతసింపుచుండ గరుత్మంతుఁడు వేగముగ వచ్చుచుండెను. [illegible] రక్తవస్త్రముఁ గప్పుకొని ప్రతిజన్మమునందు నాదేహ మిట్లే పరోపకారియగుఁ గాకయని యుత్సాహము చెందుచుండఁ [illegible] వచ్చి వానిని [illegible] కొనిపోయెను. అప్పుడు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] జీమూతవాహను [illegible] [illegible] [illegible] [illegible] తలంపు [illegible].

[illegible] గరుత్మంతుఁడు వచ్చువేళయైనను [illegible] [illegible] [illegible] [illegible] [illegible] పిశాచుఁడు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] బోయి [illegible] [illegible] [illegible] బోయి [illegible] [illegible] తెలిసికొని [illegible]

చూచి మాంసమును రక్తమును గలసిన యొక శిరోరత్నము వారిపాదముల దగ్గఱఁ బడుచుండుటఁగాంచి "యిది యెవ్వరిదైయుండునో దీనిం గాంచిన నాకు దుఃఖకారణము గలుగుచున్నదనియెను. అందఱును దానిం గనుఁగొనుచుండఁ దల్లి "యిది నాబిడ్డఁది కాదుగద! యని కలతనొంద మలయవతి యుమ్మలింపసాగెను. ఇదిగరుత్మంతుఁడు వచ్చి పాములన్నాకాశమునకెత్తుకొనిపోవు సమయము గాన నేపాము శిరమునుండియో యిది పడియుండును దీనికై మీరువగవకుఁ డనిచెప్పి సునందుఁడు వారిప్రేరణము మీఁద నత్తవారింటికి జీమూతవాహనుఁడు వచ్చెనేమో చూచిరాఁబోయెను, ఈమణి నాగులదా జీమూతవాహనునిదా యను సంశయమున వారు మువ్వురు నచ్చటనుండిరి. అప్పటికి దక్షిణగోకర్ణేశ్వర దేవాలయములోనికేగిన శంఖచూడుఁడు తిరిగివచ్చి వధ్యశిలమీఁద నెత్తురుగాంచి "యయ్యో! నేను పాపాత్ముఁడను నానిమిత్తమై పరునిప్రాణములు బోఁగొట్టితినిగదా యని తన్నుదాననిందించుకొనుచు జీమూతవాహనుఁడు పక్షిరాజునకాహారమైనట్లు నిశ్చయించినే నక్కడక్కడఁబడిన రక్తపుజాడలను బట్టి నేను వానిపోయినచోటికే పోయెదనని దుఃఖించుచు వారివైపునకు వచ్చెను. వానింగాంచి ఈవచ్చువానినడిగిన మనయనుమానము తీఱఁగలదు; అయ్యో! నాహృదయమునందున్నట్లుగలెనే వీనిముఖమునను గలఁతవొడమి యున్నదేలనో దైవమేమిచేయనున్నాఁడో వీఁడెవ్వఁడో మొగమెఱ్ఱవాఱ వచ్చుచున్నాఁడు వీనిదే యీచూడామణి కావచ్చునని వృద్ధదంపతులు తలఁచి యేడ్చుచున్నకోడలిని "వత్సే! నీయాకారము వైధవ్యమును భరింప'దని యోదార్చి నీవెవ్వరని శంఖచూడు నడిగిరి. ఆలస్యముచేసినవాఁ దారివెంటఁబడిన నెత్తురుపై ధూళిపడి ముందుమార్గము తెలియదుగావున వీరియొద్ద నిట్లుచెప్పి పోయెదనని నేను శంఖచూడుఁడను నాగుడను నాకొఱకొక విద్యాధరకుమారుఁడు గరుడునకుఁ దన ప్రాణము లిచ్చినాఁ డని చెప్పిపోసాగెను. అంతట మనపుత్రుఁ డేకా నిచో నింతటిసాహసముచేయుఁ డని దంపతులును నాయూహ నిశ్చయమే యైనదని మలయవతియు నేడువఁ జొచ్చిరి. "అయ్యో! దుర్భాగ్యుఁడను వీరికీవార్త చెప్పి దుఃఖపెట్టితిని, విషధరుని నోటినుండి విషముగాక వేఱొకటి వెలువడదుగదా నన్ను గాపాడిన వానికి మంచి మఱుమేలు గావించితిని, ఇప్పుడు నేను జచ్చుటమేలా వీరినోదార్చుట మంచిదా యని యెంచి వారినాశ్వాసించుచుండెను. అట్టికొడుకు వ్యర్థుఁడైనందులకు వారగ్నిప్రవేశమునకై ప్రయత్నించుచుండ మలయవతి నాథశిఖతో సహగమనము సేయుదానుగాన నాథుని చూడామణి యుంచెనని [illegible]

సాగెను. అపుడు శంఖచూడుఁడు 'నాయనా! అమ్మా! అమ్మాయీ! మీరిట్లు తొందరపడవలదు నాగకులమువాఁడు కాఁడని తెలిసికొనెనేని నాగవిరోధి జీమూతవాహనుని విడిచిపెట్టునేమో వెదకుదమురండని శాంతపఱుప 'దైవవశమున నొకప్పుడట్లై కావచ్చునుగాని యగ్ని చేతియందుంచుకొని వెదకుటమంచిది గాన పర్ణశాలలోనియగ్ని తెచ్చెద'మని వారు మువ్వురుఁ బ్రాణములపై నిరాశతోఁ బోయిరి. శంఖచూడుఁడు జీమూతవాహనుని వెదకుటకై మలయపర్వతమెక్కెను.

అక్కడ గరుత్మంతుఁడు విద్యాధరకుమారు నెదుటఁ బెట్టుకొని 'యిదివఱకెందఱినో చంపితింటినిగాని యిట్టివింత యెన్నఁడును లేదు, ముట్టిపోటునకీతఁడు సంతసించుచున్నాఁడు! నరములుకొఱికిన బాధఁ జెందఁడు! చూడఁగా నీతఁ డెవ్వఁడో పరోపకారియై యుండును, కావున వీనినింక నేను దినను. అని యూరకుండఁగా 'స్వామీ! నాశరీరమున నింకను మాంసమున్నది భక్షింపు'మని యాతఁడు బతిమాలెను. 'నీశరీరమునుండి నేను రక్తమాంసములు తీసితినిగాని మాటలవలన నారక్తమాంసములు మరలతీయుచున్న నీవెవ్వ'రని పక్షిపుంగవుఁ డడుగఁగా 'నాఁకలిగానున్న నీవు నావిషయమై వినఁ జాలవు కావున నామాంసమును దినినతరువాత నీతోఁ జెప్పెదను భక్షింపు'మని జీమూతవాహనుఁడు చెప్పెను. అది విని శంఖచూడుఁడు 'పక్షినాథా! సాహసముచేసి చంపకుము నీకు మేఁతగా వాసుకి పంపినవాఁడను నే'నని యెదుటఁబడియె. తన ప్రయత్నమున కాటంకముగా శంఖచూడుఁడు వచ్చుచున్నాఁడని పరోపకారి యైన యాకుమారుఁడు వ్యసనపడఁ జొచ్చెను. మీయిద్దఱును నెఱ్ఱబట్టలను ధరించిరి మీలో నెవ్వరు నాగవంశము వారో నిశ్చయింపఁ జాలనను గరుడునకు శంఖచూడుఁడు తన యాకారము గనఁబఱచెను. నీవు సర్పమ వైనచో నీతఁ డెవ్వరని గరుత్మంతుఁ డడుగ నాతనివృత్తాంతము నతఁడు చెప్పెను. నేనెంతపాపముచేసితిని వీనికీర్తి హిమాలయమందర సోమమలయాచలములపైఁ జారణులు పాడుచుందురుగదా వీనిఁ జంపఁ జొచ్చితినని నాగవిరోధి చింతించెను. జీమూతవాహనుఁడు 'శంఖచూడా! నీవేలయింత వెఱచుచున్నావనఁ 'గుమారా! భయకారణములేదా! నీవు పన్నగాశనునకు హారమై నన్ను బాతాళము కంటెను గ్రిందికిఁ ద్రొక్కివైచితివి!' అనిచెప్పెను. ఇట్టి పాతకము చేసిన నాకగ్నిలోఁ బడిప్రాణములు విడుచుటకంటెఁ బ్రాయశ్చిత్తములేదు, నేను మృతినొందెదనని గరుడుఁడగ్నికై చూచి పర్ణశాలలోని యగ్నిఁగొని జీమూతకేతుఁడు భార్యను గోడలిం గొని నచ్చుచుండ వారినగ్నియడుగవలెనని యుండెను. తల్లిదండ్రు

లందు వచ్చుచుండుటఁ గాంచి జీమూతకేతుఁడు 'శంఖచూడా! మాయమ్మ నాశిరము ను జూచినఁ దుఃఖించును గావున నీవస్త్రముతోఁ గప్పు' మనియెను, వారుముగ్గురు న చ్చటికి వచ్చిచూచిరి. వారిలోఁ దండ్రి 'బిడ్డా! నీకొక్కరిని బ్రతికించుటకై ముగ్గురి ని జంపుట మంచిదని తోఁచినదా!' యని యేడువసాగెను. కోడలి నత్త యూఱడించు చుండెను.

ఇంతటి యపకారము వీరికిఁ జేసి వీరియెదుట నుండఁజాలను గనుక స ముద్రములోని బడబానలమునఁ బడి చచ్చెదనని గరుడుఁడు పోవఁ బోయెను జీమూతవా హనుఁడు 'ఓగరుడుఁడా! నాతల్లిదండ్రులకు నేను మ్రొక్కవలెను నీవిక్కడనె క్షణకా లము నిలుమని యాఁపఁ గరుడుఁడు చేతులు జోడించుకొని మోకాళ్ళమీఁద నిలిచియుండెను. అప్పుడు జీమూతకేతుఁడు వృద్ధురాలైన తనభార్యను గోడలిని 'మీరేడ్వకుఁడు నాబి డ్డకు ప్రాణములున్నవి, నేవటనిచలించఁ బక్షిపుంగవుఁడు చేతులుజోడించి వానియెదుట నున్నాఁ'డని యూరార్చెను శంఖచూడుఁడు గొంచెమాశగలవాఁడాయెను అంతట నాయనా మాయమ్మను గౌఁగిలించుకొమ్మని వృద్ధమాతయును మంచమ్మ మలయవతి యా తఁడు నానాథుఁడని నామాటన్ను నమ్ముఁగాలఁబడెనని విచారించుచున్నయామువా వారి యొద్దకు లేచి రాఁబోయి క్రిందఁబడి కుమారుఁడు మూర్ఛపోయెను. వానింగాంచియే డ్చుచున్నగాను శంఖచూడుఁ డూఱడించుచుండె గరుత్మంతుఁడు తనఱెక్కలతో వాని కి విసరుచు వెనుకముందు లాలోచింపక నేను జేసిన కార్యమునఁ గలిగిన ఘోరమిదిగ దా! యని దుఃఖింపసాగెను. జీమూతకేతుఁడు లేచి దవ్వుకొని కొడుకుఁ జూచి బ్రదికియుండుట తెలిసికొని భార్యతో మహానుభావుఁడు ధైర్యముతో నున్నాఁడు నీవు విచారింపకుమనెను; 'అమ్మా! కీడుతొలఁగిపోవునుగాక, నేనేమనుకొనుచున్నానో నీవు ను మానుమని కోడలినోదార్చుచు తనకుమారుని శిరము చూచి 'ఓపుత్రా! హాహా తనయుఁడా! నవయౌవనశోభగల నాబిడ్డని శరీరము నెత్తురు గాఁ దెచ్చుచిచ్చెను. అప్పు డు కుమారుఁ'డమ్మా! యెముకలను చర్మముతోఁ జేసిన మానవశరీరమునకు శో భయెక్కడిది? నీవు చింతింపకుమనియెను. గరుడుఁడు కుమారా! నేనొనర్చిన పాప మునకుఁ బ్రాయశ్చిత్తము సెలవిమ్మని తండ్రిని ప్రార్థించెను. జీమూతకేతుఁడు 'ప క్షికులనాథా! ప్రాణిహింస యింకఁ జేయకుము, నీవిదివఱకుఁ జేసినదానికై పశ్చాత్తా పమును బొందుము, జీవులకభయదానమొసఁగి పుణ్యము గడించి పాపమును బరోసంగ ములఁ బడిన యుప్పుకండ్లవలెఁ గరఁగింపుము' అని చెప్పెను. నేఁటినుండి జీవహింసం

ఇదేయును నాగకులము నిర్భయముగా నెల్లెడవిహరించునుగాక నాగాంగనలు మీకీర్తి ననవరతము గీతప్రబంధములఁ బాడుదురుగాక యని గరుడుఁడు పలికెను. సంతోషముతో జీమూతవాహనుఁడు శంఖచూడుని 'మీయమ్మ సంతోషించుటకై యింటికిఁబొమ్మ' నియెను. పిదప విద్యాధరకుమారుఁడు శరీరమున బాధవోడమికందున నేను మాటలాడలేకుంటిని, చెవులు వినరాకున్నవని మెల్లఁగఁ బలికి యూరకుండెను. అపుడు పలువురు పలువితముల నేడ్చుచుండఁ దల్లి 'దేవతలారా నా కుమారుని కమృతమిచ్చియైన బ్రదికింపరాదా' యని యేడ్చిన 'చక్కఁగా జ్ఞాపకము చేసితివి, నేనిపుడు స్వర్గమున కింద్రుని గూర్చి యమృతము దెచ్చి యీతని కిదివఱకు నావలన జచ్చిన పాములను గూడ బ్రదికించెద'నని గరుత్మంతుఁడు చనియెను.

ఎట్లును కుమారుఁడు జీవింపఁడను నూహతో వృద్ధదంపతులు 'శంఖచూడా! మీయన్న యొంటిగా నుండలేఁడు దాసులతోఁ జితిపేర్చుమన్నను వానియొద్దకుఁ బంపుమని కోరిన నేనుమీతోడనె వత్తును మీయాజ్ఞ దాటనని చితిపేర్చుచుండఁ బ మలయవతి 'కాంతా! నాకు విద్యాధరచక్రవర్తి పట్టమహిషియగునని వరమిచ్చి మంగళాగ్ర్యంబులను గావించి యమ్మ మాటతప్పినదా' యని విలపించెను. అపుడు పార్వతి వచ్చి జీవితాంకితా నీకీసాహసము వలదని చితి నెక్కనీయక మాన్పి' మలయవతీ! నేను ప్రసన్ననైనాఁగాని' జీమూతవాహనుని యొద్దకేగి కుమారా! నీసాహసమునకును పరోపకారమునకును మెచ్చితినని లెమ్మని సెలవిచ్చిన వెంటనే యాతఁడు లేచి పార్వతికి నమస్కరించెను అందఱునామె పాదములపైఁ బడిరి. అపుడు మింట మేఘములు లే వానఁ గురియుచుండెనని వారాశ్చర్యపడ భవాని! గరుత్మంతుఁడు తానుజంపిన పాములను బ్రదికించుటకై యమృతము గురిపించుచున్నాఁడని చెప్పెను. ఎమ్ములగుట్టలన్నియుఁ బాములై చల్లించిన యమృతమును తమవికట రెండునాలుకలతో నాకుచు సముద్రమునఁ బడిపోయెను.

అపుడు పార్వతి నీవొనర్చిన సాహసమునకిది చాలదు. ఇదిగో నీకు విద్యాధర చక్రవర్తిపదము నిచ్చితినని యభిషేకించి యీ బంగారుచక్రములుగల తేరును నాలుగుదంతములుగల తెల్లయేనుఁగును వెల్లగుఱ్ఱమును మలయవతియు నెప్పుడును నీయొద్ద నుండునని చెప్పియిచ్చి యింక నీకేమికోరిక యున్నదని యడిగెను. అమ్మా! నీదయవలన శంఖచూడుఁడు జీవించెను. చచ్చిన పాములన్నియును మరలఁ బ్రదికెను. గరుడుఁడు

జీవహింసమానినాఁడు నాతల్లిదండ్రులుసంతసించిరి దుర్మార్గమున నేనులేనిసమయమున నామంత్రినిద్రోసి నారాజ్యముకొనిన మతంగుఁడునాకువశమయినాఁడు నాకునీదర్శన లాభముకలిగినది. అయినను మంచివానలతోఁగూడి భూమిఫలించునట్లును మిత్రులతోఁగూడి పుణ్యాత్ములు వర్ధిల్లునట్లును వరమిమ్మనికోరిన నట్లగుంగాకయని యంబ యంతర్ధానమునొందెను. అందఱుసంతసించుచు స్వస్థానములకేగిరి.



౭. ప్రియదర్శన.

వత్సదేశమును బాలించుటచే వత్సరాజను పేరుపొందిన యుదయనుఁడు పరాక్రమముచే న్యాయముగఁ బాలనము చేయుచున్నంత నుజ్జయినీపతి యగు ప్రద్యోతుఁడు వానిం బంధించి చెఱలో వైచెను. ఆసమయముననే కళింగుఁ డనురాజు దృఢవర్మనృపాలుని నీకూఁతురు ప్రియదర్శనను నాకిమ్మని కోరెను. కాని నేను వత్సరాజునకుఁ దప్ప నితరులకీయననినందునఁ గళింగుఁడు కోపించి యావత్సరాజు చెఱలోనుండుట తెలిసికొని దృఢవర్మను దనకారాగృహమున వేసెను. పిమ్మట నుదయనుని మంత్రి తననిపుణతచేతఁ బ్రద్యోతనపుత్రికయైన వాసవదత్తకు బంధనములలో నున్నతనప్రభువు (వత్సరాజు) చే వీణావాద్యము నేర్పునట్లేర్పాటుచేసెను. నాకూఁతురు బాగుగ వీణవాయింప నేర్చినయెడల విడిచిపెట్టెద నను ప్రద్యోతనుని వంచించి సాహసమున వాసవదత్తను హరించి వత్సరాజు బంధమునుండి తప్పించుకొని తనయింటికిఁ జనియెను. అంత దృఢవర్మని కంచుకి యెట్లులైనఁ గళింగుని బారినుండి తప్పించి ప్రియదర్శనను వత్సరాజకడకుం జేర్పవలయునని యామెం గొనివచ్చుచు మార్గమధ్యమున నరణ్యాధిపతి యగు వింధ్యకేతుఁడు తనప్రభుస్నేహితుఁ డనునమ్మకముతో నతనియొద్దనుంచి యగస్త్యతీర్థమునకు స్నానమునకుఁ బోఁగా వత్సరాజు నాజ్ఞచే విజయసేనుఁడు వింధ్యకేతుని దుర్గము నాక్రమించి పట్టుకొని సపరివారుఁ డగువానిం జంపి యతనితో నాతనిభార్యలు సహగమనము చేయ నొక్కతె యింటనేయున్న ప్రియదర్శనను వింధ్యకేతుని కుమార్తె యనునూహతోఁ గొనిపోయి వత్సరాజు నెదుటం బెట్టెను. ఉదయనుఁ డాకన్యను వాసవదత్తకడ 'కీమెను నీచెల్లెలివలెఁ గన్యకోచితమైన విద్యాబుద్ధులు నేర్పి వివాహసమయమున మాకుఁ దెలియపఱచవలయు' నని పంపించెను. అక్కడ నాకన్యక యారణ్యిక యనుపేరఁ బెరుఁగుచుండెను. వాసవదత్తయొకనాఁడుపవాసవ్రతముననుండె నామెయందలి విరహమున వినోదార్థము రాజు ధారాగృహోద్యానమునకుఁ జెలికాఁ డగువసంతకునితోఁ గూడ నేగి యచ్చటిరామణీయకములఁ గాంచుచుఁ బ్రొద్దుపుచ్చుచుండెను. అపుడు రాణి యగస్త్యార్ఘ్యమునకుఁ బుష్పములు తెమ్మని యిందీవరికయను పనికత్తెనుఁ గొలనిలోని పద్మములను దెచ్చుటకారణ్యికను నదటికిఁ బంపెను. ఆరణ్యిక తనవృత్తాంతమును నొరులకుఁ జెప్పని దగుటచే 'నేనిట్టిదాన నని వీరికిఁ దెలియఁ జేయకపోవుటచేత నొకరిచేతఁ బనులుచేయించు నేను పరులు చెప్పఁగాఁ జేయవలసివచ్చెను ఇది నేనాత్మహత్యచేసికొనని దోషముకాని వేఱుకాదుగదా' యని విచారించుచుఁ గొలనిగట్టునను వచ్చినప్పటికిందీవరిక వచ్చికలసికొనియెను. వారిరువురిసంభాషణమును జాటునుండి రాజు విని యామె వింధ్యకేతునికూఁతు రని తెలిసి సంతసించుచుండెను. ఇందీవరిక పూవులు కోయఁ గొంచెము దవ్వుగా వెళ్ళినపిదప ఆరణ్యిక కొలనిలో దిగి ప

ద్మములు కోయుటకు మొదలుపెట్టి తుమ్మెదలు ముఖమున మూగి తొందరచేయఁగా 'ఇందీవరికా రమ్ము నన్ను రక్షింపు' మని కేక వేసి కన్నులు మూసికొనెను. అపుడు పొదలో దాఁగియున్న రాజు వసంతకప్రేరితుఁడై మాటాడకుండ దగ్గఱకుఁజని చేయిపట్టుకొని తుమ్మెదల బెదరించుచు 'నీముఖము పద్మమను శంకచేఁ దేఁటులు మూఁగినవి భయపడకు' మనియును పలుకులాలకించి యిందీవరిక కాదని కన్నులు తెఱచి చేయి విదిలించుకొని సఖీ! రక్షింపు మని కేక వేసెను. అంతవసంతకుఁడు 'అమ్మా! సమస్త లోకమును రక్షించు వత్సరాజే నీయొద్దనుండఁగా నిందీవరికనేల పిలిచెద' వనిపలుక నతఁడు తన్ను దనతండ్రియిచ్చెదనన్న యువయనుఁడు గదా యని తలంచుకొని హృదయమున మదనాగ్ని రాఁజవెట్టుచు సిగ్గుతోనిలువఁబడినంతట నిందీవరిక వచ్చుచుండెను. దానింజూచి రాజు వసంతకుని గూడి యదిచూచెనా రాణితోఁ జెప్పునను భయమునఁ జాటుమార్గమున నింటికిఁ జనియెను. పూలుకోసికొన్న తరువాత నాస్త్రీలిరువురు నంతిపురికిఁబోయిరి. దేవియొద్దనున్న సాంకృత్యాయని యను పరివ్రాజిక వత్సరాజు ప్రద్యోతనుని చెఱలోనుండి వాసవదత్తకు వీణ నేర్పిన ఘట్టము నాటకముగా వ్రాసినది. దానిం దేవి యొకనాఁడు చూడఁ దలఁచి యారణ్యకకుఁ దన వేషమును మనోరమయను దానికి వత్సరాజు వేషమును వేయించి యాడించి చూచుచుండఁ గొలనిలోఁబద్మములు గోయుచు చూచినరాజునందుఁ గలమనసుచేఁ బరవశురాలై సరిగా నారణ్యక యభినయింపలేదు. దానికిదేవి కోపించి మఱునాఁడు మరలఁ బక్కినభాగమును బ్రవర్తింపించి చూడఁదలఁచి నందున 'నిన్నటివలెఁ గాక నేఁడు శ్రద్ధగా నటింపుమని యారణ్యకతోఁ జెప్పవలయు' నని మనోరమ యామెను వెదకుచు నుద్యానవనములో విరహవేదనఁ బడుచున్న యారణ్యకకడకు వచ్చి చాటునుండి రాజునుగూర్చి పలుకుకొను మాటలనువిని రాజుగారియం దామె మనసుంచుటయు నాయన యచ్చటఁ జేయిపట్టుకొనుటయుఁ దెలిసికొని యెదుటఁబడి సఖీ! సందేహింపకుము నీహృదయ మనురూప పురుషుం గోరుచున్నదని యూరార్చి తాప నివారణమునకై తామరాకులు గోసి మీఁదవేయుచుండెను. అప్పటికి రాజు మరల నెట్లైన నొక్కసారి యారణ్యకను జూడవలయు ననియుఁ గనఁబడకున్న నాచిన్నది తాఁకినందునఁ జల్లనైన తామరపత్రములైనఁ గొనితెమ్మనియుఁ బంపిన వసంతకుఁడు వెదకుకొనుచు నంతఃపురములోఁ గనఁబడలేదుద్యానవనమున నుండునని తలఁచి యక్కడకు వెళ్ళి 'యెక్కడను గానరాదు. ఆమె స్పృశించిన తామరాకు మాత్రము నాకెట్లు తెలియు' నని తిరుగుచుండెను. మనోరమ యతని వసంతకుండని యెఱింగి యారణ్యకకుఁ జెప్పి రాజుగారికామెయందుఁ గల యనురాగమును దెలిసి 'వసంతకా! నేను దెలిపెదను రమ్మ'ని పిలిచి యాచెలి యవ

స్థనిసికిం గాఁబడెను. వసంతకుఁడు దానువచ్చినకార్యము నెఱవేఱునని సంతసిం చుచుండ నారణ్యక తనమీఁది పద్మదళములఁ దీసివేసి సంతోషముగా లేచికూర్చుం డెను. ఇట్టి యీమెను నాసఖునితోఁ గరగ్రహణమెట్లు చేయింపఁ గలనని వసంతకుం డు పలుకఁగా మనోరమ 'నేఁడు మేమాడఁబోవు నాటకములో నుదయనుని వేషము నేను ధరించెదను, గాఁబట్టి రాజుగారువచ్చి తమవేషము తామే తాల్చెదరేని కాఁగ ల' దని యుపాయము చెప్పెను. ఈయాలోచన మంచిదని వసంతకుఁడు రాజునొద్ద కుఁ జనియెను మనోరమ తదుచితవర్తనకై యామెంగొని పోయెను.

సాయంకాలమున నాట్యశాలయొద్దకు సాంకృత్యాయనితో వాసవదత్త వచ్చి యక్కడనున్న యారణ్యకకుఁ దననగల నిచ్చి తనతండ్రి నలగిరియను నేనుఁగును బ ట్టుకొన్నపుడు మెచ్చి వత్సరాజున కిచ్చిననగలను మనోరమకు నిచ్చి వేషములు వేసి కొనిరండని పంపి కూర్చుండెను. పిమ్మట నారణ్యక వాసవదత్తారూపమును దాల్చి కాంచనమాల వీణచేఁగొని కూడరా నచ్చటకు వచ్చి కూర్చుండి వత్సరాజింకను రాలే దేమని యడుగుచుండఁ గంచుకి వచ్చి 'రాజపుత్రీ నీవీణావాద్యమును నాయనగారు వినెదము కావున శీఘ్రముగా నుండుమని సెలవిచ్చినారు. ఇపుడేవత్సరాజుం బంపెద'న ని చెప్పి పోయెను. రాజువేషమును దాల్చుమనోరమ తాను వసంతకునితోఁ జెప్పి పం పినను రాజు రానందులకై చింతించుచుండ నతఁడు తన చెలికానితో వచ్చి తా నా యలంకారములను దొడిగికొని యారణ్యక 'కాంచనమాలా! వీణను వాయించి తన్మానందపెట్టినయెడల నుదయనుని విడిచిపెట్టెద నని నాయనగారు చెప్పినారా! ఆ ట్లయిన సంకెను నాథుఁడు రాఁడే' మని యడుగుచుండ 'నాయాచార్యత్వమున వా సవదత్తచే వీణవాయింపించి ప్రద్యోతుని సబంధుకముగా నాశ్చర్యమున ముంచి వా. సవదత్తను హరించెదననుకొనుచు వచ్చెను. అపుడు నాట్యము చూడవచ్చిన వాసవ దత్త నిజముగాఁ దనభర్తయే యనునూహతో లేచి 'నాథా! వందనములనియెను. ని జముగా రాణితన్ను గుర్తుపట్టెనని రాజు సంశయించెనుగాని సాంకృత్యాయని 'అమ్మా! యిది నాటకము; మనోరమ యట్లు నటించుచున్నది తొందరపడవల'దని యూడిగించుట వలన ధైర్యము తెచ్చుకొనియుండఁగా వాసవదత్త నేను నాపతి బంధనములలోనుండి నపుడు నేర్చికొంటిని గావున నిపుడు మనోరమకు పుష్పదామముతో సంకెలవేయు మని యాప్రకారము చేయించెను. పిదప కాంచనమాల రాజా! నీశిష్యురాలిపీఠము మీఁదనే నీవునుగూర్చుండు దోషములేదని కూర్చుండఁబెట్టి యారణ్యకచే వీణవా యింపించెను. చాలసేపు వాయించినందున నామెచేతులు నొప్పియెత్తి యలసినదిగావున వడఁకుచున్నయామెహస్తమును బట్టుకొమ్మని కాంచనమాల యన రాజుస్పృశించెను

ఆరణ్యక సిగ్గుచే చేయి వదిలించుకొని కాంచనమాలా యిక్కడనుండి నీవు లేచి పొమ్మని కోపించెను. అదిచూచి వాసవదత్త 'అమ్మా! సాంకృత్యాయనీ! నే నపుడు పతియర్ధాసనమునఁ గూర్చుండలేదు. మీ రెక్కువఁగాఁ బెంచి వ్రాసినారని పలుక నాటక మిట్టులుండుటయే లెస్సయని సాంకృత్యాయని యనునయించెను. నీకు నేనుండుట సమ్మతము కాదేని వెళ్ళెద నని కాంచనమాల పోఁబోయిన నారణ్యక వెళ్ళకు మిదిగో చేయి యిచ్చుచున్నానని రాజునకు హస్తమిచ్చినంతనె నిరువురును బరవశులైరి. వాసవదత్త యీయసత్యమును నేను గనుఁగొననని లేచి యిది గాంధర్వవిధి కావున నడుమ రసభంగముచేసి పోకు మని సాంకృత్యాయని యాఁపినను నిలువక పోవుచుండెను.

మనోరమయు వసంతకుఁడును జిత్రశాలలో నుండి నాట్యము చూచుచుండినంత వసంతకునికి నిద్రవచ్చి పరుండెను. అది యిందీవరిక చూచి వాసవదత్తతో 'అమ్మా! వసంతకుఁ డిందు నిద్రించుచున్నాఁ' డనెను. ఇట్లయిన రాజుగారు నిక్కడనే యుందు రని వచ్చి దేవి వానిని లేపెను. వాఁడు మనోరమా! నా చెలికాఁడు నాట్యము చేసి వచ్చినాఁడా లేదా యని పలవరించెను. నాట్యముచేయువాఁడు రాజైనయెడల మనోరమ యెక్కడనుండెనని దేవి యనుచుండ నిద్రఁబోయి వసంతకుఁడు కార్యముచెడఁదీసినాఁ డని వగచి యెదుటికి వచ్చి 'అమ్మా! నేనేమియు నెఱుఁగను, నా యుద్దియలంకారము లీతఁడు పుచ్చుకొని రాజునకిచ్చి నన్నిక్కడ బలవంతముగా నిల్పినాఁడు నేనెంతయేడ్చి యఱచినను మృదంగాది వాద్యముల ధ్వనులసందడిని నెవ్వరును నా మొఱ వినిపించుకొనలేదని యదితప్పించుకొనియెను. రాణి కోపముతో రాజునొద్దకుం జని 'నాథా! మనోరమ యనునూహతో మీకు బంధము వేయించితిని, క్షమింపుఁ' డని కట్లువిప్పి 'యారణ్యకా! నిన్ను భర్తగా ననునయించుచున్నారు కావున నీవు కోపముడుగు' మని యాతని సమీపమున కామెను దెచ్చుచుండ రాజు నన్ను క్షమింపవలయు నని వేఁడుకొనినను క్రోధావేశమున లక్ష్యముచేయక యేగి యారణ్యక నేనేమియు నెఱుఁగనని ప్రార్థించుచున్నను వినక యామెను బంధించి యంతఃపురమున వైచెను. నాటకము వ్యత్యస్తముగాఁ బరిణమించినదని సాంకృత్యాయని వెళ్ళెను.

మనోరమ బంధనములలోనున్న యారణ్యక విరహముచే జీవితమునందలి యాసలేక యున్న నౌదాస్యము వసంతకునిద్వారా రాజునకీవర్తమాన మంపెను. ఇంతట దృఢవర్మభార్యయు వాసవదత్త పెద్దతల్లియు నగు నంగారవతి వాసవదత్తకు నీ పెదతండ్రి కళింగుని చెఱలో నుండఁగా సమర్థుఁడగు నీ పెనిమిటి సమీపమున నుండియు విడిపింపకున్నాఁడు నీవైనను నాతనితోఁ జెప్పకుండుట తగునా యని యుత్తరము వ్రాసెను. అది కాంచనమాల చూచుకొని దీనిం బదిలికొన్న దేవి దుఃఖించును, రాజుగారి

వృత్తాంత మామె కెఱుఁగనీయరా దని యాజ్ఞాపించి యున్నారు. అని నిశ్చయించు కొని లేఖను గనఁబడకుండఁ జేయయత్నించుచుండ దేవి దానిం గాంచి యదియే మని బలవంతమున లాగికొని చదివి దుఃఖించుచు సాంకృత్యాయనిం బిలిచి లేఖలోని సంగతి చెప్పి 'అమ్మా! నానాథునకు నాతోనే పనిలేనపుడు నాపెదతండ్రితో నేపని యుండును, నే నెఱిఁగియున్న నుపేక్షచేయుదానంగానని మాతల్లి తెలిసికొనకుండ నాకిట్లు వ్రాయుట యామెకుఁ దగునా!' యన సాంకృత్యాయని 'బిడ్డా! రాజును విని యుండిన నుపేక్ష చేయువాఁడు కాఁ' డని యోదార్చుచుండెను. అంతటఁ గోపగించిన దేవిని ప్రసన్నురాలిం జేసికొని యారణ్యికను విడిపించుటకు వత్సరాజక్కడకు వచ్చెను. విచారించుచున్న దేవి వానిం జూచి పీఠముమీఁదనుండి లేచియాతనికిం బీఠముచూపి క్రిందఁ గూర్చుండెను. ఏల నీవు క్రిందఁ గూర్చుంటివని రాజును నేలమీఁద నేకూరుచుండి 'దేవీ! నన్ను నేనొర్చిన పరాకై క్షమించి కోపమువీడుము నీవేల యిట్లేడ్చుచున్నా'వని ప్రార్థించిన 'మీరుసుఖులై యున్నారు, ఏడ్చువారిని మఱింత యేలయేడ్పించెదరు, మీమీఁద నెవరు కోపగించి'రని వాసవదత్త పలుకఁగా సాంకృత్యాయని 'రాజా! యీమెకు నీపైఁ గోపములేదు; అంగారవతి వ్రాసినయుత్తరమువలన నీమె విచారించుచున్నది'యని చెప్పెను. అపుడు వత్సనరపాలుఁడు నేనీసంగతి యింతకుముందే విని తగిన విధానము చేయ నియమించితిని, దేవిని సంతోషపెట్టుటకంటె నాకుఁ గావలసినది లేదనుచుండ వాసవదత్త సంతసిల్లునట్లు విజయసేనుఁడు కళింగుని సంహరించి దృఢవర్మను వదలించి రాజ్యమున నిల్పి ప్రియదర్శికను వింధ్యకేతునింట విడిచి కానక వెదకు కంచుకితోఁ గూడ నక్కడకు వచ్చి యిరువురును వారికి నమస్కరించిరి. దృఢవర్మ కంచుకి వాసవదత్తతో దేవీ! నీపతి వలన మాప్రభువు మరల రాజ్యమున నిల్పఁబడెనని మనవిచేయఁ నాతఁడు తనయొద్దకు మున్ను పెదతల్లిగారంపిన బొమ్మలు తెచ్చినవాఁడగుటచే రాణియానవాలుపట్టి సంతసించెను. అప్పుడు వసంతకుఁడు రాజు పొంగునట్లుగా 'నమ్మా! యీసమయమున వీణనేర్చుకొన్నందులకు రాజుగారికి గురుపూజ నాకు బ్రాహ్మణసత్కారము, నారణ్యికకు బంధమోక్షణమును గావింపవలయు నని నవ్వుచు విన్నవించెను. సాంకృత్యాయనియు నాకన్యకను బంధించినందున నేమిలాభమని విడిపించెను. పిదపకంచుకి రాజుతో నాకురాజ్యమిచ్చిన మీకు నాప్రాణము లర్పించితిని గాని మీకీయఁదలఁచిన నాకూఁతురు ప్రియదర్శన యేమయ్యెనో కనఁబడనందులకును మీసంబంధము దూరమగుచున్నందులకును వగచుచున్నాను. అయినను వాసవదత్తాసంబంధముచే నావిచారముడిగితి నని మాయేలికకు మీకడ విన్నవింపుమనియె నని పలుక వాసవదత్త కంచుకీ నాచెల్లెలే మైనది యని యడిగెను, నేనిక్కడకుఁ దీసి

కొనిరావలయునని యెంచి కొనివచ్చుచు మార్గమధ్యమున వింధ్యకేతునింటనిడితి నాతండు విరోధులచే హతుఁడయ్యె నాఁటినుండి ప్రియదర్శన కనఁబడలేదని చెప్పి కంచుకి విచారింప నంత మనోరమ 'యమ్మా! ఆరణ్యిక ప్రాణాపాయమున నున్నదని' చెప్పవచ్చిన వాసవదత్త 'రాణీ! ప్రియదర్శన వృత్తాంత మేమైన వింటివా' యని యడిగెను. నేనెఱుఁగనుగాని చలిదిదిను మిషతో విషము దిని యారణ్యిక విషవేగమున బాధపడుచున్నది రక్షింపుమని మనోరమ మనవిచేయ 'నయ్యో! లోకులు నన్ను నిందింతురు కావున నాగలోకమునుండి గ్రహించిన విషవైద్యనిపుణులగు భర్తగారిక్కడనే యున్నారామె నిక్కడకుఁ దీసికొనిరమ్ము. ఆరణ్యికావృత్తాంతము వలనఁ బ్రియదర్శనయందలి దుఃఖమును మఱచితిని. అని యామెనక్కడకు రప్పించెను. దృఢవర్మనికంచుకి యారణ్యికం గాంచి 'యమ్మా! యీకన్యయెక్కడిది' యనియడుగ నది వింధ్యకేతుని కూఁతురని దేవి చెప్పెను. వింధ్యకేతునకు గూఁతురెక్కడిది! ఈమె ప్రియదర్శనం బోలియున్నది! నిశ్చయముగఁ బ్రియదర్శనయే! హా! మందభాగ్యుఁడనని నేలఁబడెను. నాథా! నాచెల్లెలిని రక్షింపుమని రాణికోరిన నతఁడు 'మనోరమా! తెలివిగానున్నదేమొ యడుగు' మనియెను. 'సఖీ! నీకు జ్ఞప్తియున్నదా' యని యామెయడుగ నిట్టిసమయమునఁ గూడ మహారాజాగారగపడరే మని సగము చెప్పి కన్నులు మూసెను. చెల్లెలా! మహారాజాగారిక్కడనే యున్నారు, నీకున్న బాధయేమి? నేనునీకొనర్చిన యపకారమునకై మాటలాడవా! దైవమా! ప్రసన్నుఁడవు కమ్మని యామెపైఁబడి దుఃఖింపసాగిన రాజు వసంతకప్రేరితుఁడై నీరు మంత్రించి విషవేగము తగ్గించెను. లేచి ప్రియదర్శనకూర్చుండి రాజుం జూచి సిగ్గుపడియున్న యామెకడకు కంచుకి వచ్చి రాజపుత్రీ! యిదె నీతండ్రిగారి కంచుకి యని యొగ్గెత్తెను. ప్రియదర్శన వానిం జూచి 'హా! కంచుకీ! హా నాయనా! అమ్మా! యని యేడ్చినఁ గంచుకి 'అమ్మా! నీతండ్రి మరల రాజ్యమునకు వచ్చెను. అందఱును క్షేమముగా నున్నారని' యోదార్చెను. వాసవదత్త చెల్లెలిని కౌఁగిలించుకొనియెను. వసంతకుఁడు 'దేవీ! వైద్యునిబహుమానము మఱవవల' దనిన 'నేను మఱవలేదు, వైద్యరత్నమా! యిదిగో నాచెల్లెలిహస్తము బహుమానముగొను' మని బహుకష్టమున నీవు ప్రసన్నురాలవైతివి, దీనితో నేమిప్రయోజనమని సంశయించు రాజును మాతండ్రిచే నీకిదివఱకే యీఁబడిన యీమెను నీవువలదన్నఁ దప్పదనినఁ బ్రతికూలముచేయఁ జాలక బహుమానమును బరిగ్రహించి దృఢవర్మ మరల రాజ్యమున స్థాపింపఁ బడియెను, నీవు నాపైఁ గోపముడిగితివి, కావున నేమియుఁ గొఱఁతలే దనిసంతసించి రాజు వాసవదత్తాప్రియదర్శనలతో సుఖంబుండెను.

౮. విద్ధసాలభంజిక.

భూమి కలంకారం బగునుజ్జయినీపురం బేలువిద్యాధరమల్లుం డనురాజు త్రిలోకసుందరి యగురత్నసుందరి యనుభార్య యందలివాల్లభ్యంబున రాజ్యతంత్రంబులు వదలి సర్వదా తదధీనుండై యుండ భాగురాయణుం డనునతనిమంత్రి తనయొడయనికు స్వస్వసము మాస్పుటకుం దగినయోజ యోజించుటకు మేనయల్లుండగు సోమవత్సుండను దానను నిర్జనప్రదేశమునం దుండఁగ నంతకమున్న దేశములవృత్తాంతము లరయఁగ నంపిన చారులలో నొకడు వచ్చి యిట్లు విన్నవించె. దేవా! లాటదేశాధిపతియగుచండవర్మకు మృగాంకావళి యనునొకకూఁతురు గలదు. దాని బెండ్లాడినవాఁడు సార్వభౌముం డగు నని యొకముని వరంబొసంగెనఁట! ఆరాజువంశస్థు లందఱు నేకసంతతివా రగుదు రనుతొల్లిటిశాపంబునం గుమారులు లేనివాఁడు రాజ్యము శత్రుక్రాంత మగునని తలంచి యాచండవర్మం డక్కన్నియను మృగాంకవర్మ యనుపేరితోఁ గుమారుం డనియే రహస్యభేదంబు గాకుండఁ బెనుచుచున్నవాఁ డని వచింపఁగ విని మావాలో సోమవత్సుం డిట్లనియె, మన మొఱంగియైన నక్కన్నియ నిటకు రప్పించి రాజునకుం బామెయందును లగ్నంబొనరించి రత్నసుందరియందలిప్రేమ నొకింత పాఁతుకవలించితిమేని క్రమముగఁ జక్కఁ బడు నని చెప్పఁగ భాగురాయణుండును దనుపాయంబునకు సంతసిలుచుఁ జండవర్మ రత్నసుందరికిఁ బినతల్లిమగఁ డగుటయుఁ గొంతయాలోచించి మృగాంకావళి నుజ్జయినీపురికిఁ దోడ్కొనిరాఁగల పన్నిక యొకటి మనంబునఁ బన్నికొని రత్నసుందరికడకుంబోయి యి ట్లనియె.

అమ్మా! నీపినతల్లిపెనిమిటి యగుచండవర్మునితో యుద్ధ మొనర్పఁ గొందఱు శత్రువులు సన్నద్ధులై యున్నారు మనదెసనుండి తత్సాహాయ్యార్థము కొందఱు సైనికుల నంపించుట యావశ్యకము కావునఁ గొంతపరివారమును బంపుచున్నాను. కానికాల మెటువోయి యెటు వచ్చునో మీపినతల్లికుమారునిమాత్ర మిటకుం దోడ్కొనివచ్చి మనగృహంబున సురక్షితముగాఁ గాపాడవలయు నని నాయభిప్రాయము మనవిఁ జేసిన రత్నసుందరియు వెంటనే కమ్మవ్రాసి యంపింది మృగాంకావళిని రప్పించి మంత్రి యింటనె సంరక్షించు మని నియోగించెను. మంత్రియు నారహస్యము లేనకును దన మేనయల్లునకుం దక్కఁ దక్కినవారికిఁ దెలియకుండ నమ్మృగాంకావళిం దనయింట నుంచుకొని భావ్యర్థానుకూలముగ రాజున కొకపడుకటిల్లు కట్టించెను. ఆపడుకటింటి గోడలమధ్యమునందు మనుష్యులు దిరుగుటకుం దగినంతయంతరాళప్రదేశముంచి దానఁ గంటుకకీలిమున్నగు నాట లాడుసాలభంజిక లమర్చి మఱియు ననేకచిత్రంబులచే నలంకరించి యటనుండి తనయింటికడ కొకప్రచ్ఛన్నమార్గం బనుసంధించె.

ఇది యట్లుండ విద్యాధరమల్లుం డొకనాఁ డాకస్మికముగ రాజ్యభ్రష్టుఁడై తన్న శరణు చెందవచ్చిన కుంతలేంద్రునికూఁతు రగుకువలయవతిఁ జూచి దానియందు మనంబు నిలిపి దానిం బెండ్లా[illegible]కుఁ దగినయత్నమును మిత్రుం డగుచారాయణుని

ద్వారమునఁ జేయించుచుండుట రహస్యముగ దాసీముఖంబున రత్నసుందరిని యక్కన్నియను రాజునకుఁ దెలియకుండఁ దనపినతల్లికొడుకనుకొను మృగాంకావళికిఁ బెండ్లి చేయుటకుం దగినయత్నంబులు సేయుచుఁ దనకప్రియముఁ జేయఁ దలపెట్టిన చారాయణబ్రాహ్మణుని వంచింపఁదలఁచి యొకనాఁ డాముసలిపాఱునిం బిలిచి యిట్లనియె. మనమృగాంకవర్మగారి పురోహితుం డగు శశిశృంగునకు మృగతృష్ణయందు జనించిన యంబరమాల యనుకన్నియను మీకిచ్చి వివాహము చేయవలయు నని యావధూవరులకుఁ దలంపు. నేఁటిదినముననే వివాహముహూర్తము తదుపకరణము లన్నియు నాయత్తపఱిచితి ననఁ జారాయణుండును జంకలు దాటించుకొనుచు రాజునొద్దికిం జని నాకు నేఁటిదినమున దేవిగా రొకకన్నెను బెండ్లిచేయుదు ననిచెప్పిన రాజుగా రా వృద్ధబ్రాహ్మణినా యనిపరిహసింపఁ గాదు కాదనుచు నా బాలికతలిదండ్రులపేరును గులగోత్రములను వక్కాణించెను. దేవియుఁ బరిచారికలలో నొకని కాదంబవేసము వేసి మేఖల యనుదానితో నుపవనంబునకు కుట్టికవచ్చి రాజు చారాయణునితోఁ గర్వాకపుంజమను కదళికాకుంజమం దుండు పొంచి యచటికిఁ గురంగిక యనుపారిక నంపించెను. రాజును జారాయణాపరాధము సహింప వాఁడయు దేవిమాట కడుగు దాఁటలేక మిత్రునితోఁ గూడ నచటికి విచ్చేసెను. దేవియు మేఖలఁ జూచి యల్లుఁడు గారి మొగముఁ జూచితివా యయ్యెడ నది ముగ్గుబుట్టవంటి తెల్లనితల పయికత్తి మిగులఁ జక్కనివాఁ డని సంతసించెను. పిదప నామాయాకన్యకను జారాయణునకును. బెండ్లిచేసిరి విదూషకుండును వధువుతో సప్తర్షిమండలమున నరుంధతినిఁ గనుఁగొంటివా యనిపలుక నమ్మాయాబాలిక చూచినవాఁడనైతిననఁగా 'వెక్కి నాచూచినదా నైతిను' మఱి నవవధువు నిజరూపము బయలువెట్టినంతఁ జారాయణుఁడు మేఖలను రత్నసుందరిని నోటికిరానిమాట లన్నియు నని కుపితుఁడై యటనుండి కదలి కదళీకాకుంజంబునం దూఱికూర్చుండెను. దేవియుఁ దానొద్దనుండియుఁ జారాయణునిచేఁ దిట్టించె నని రాజుపైఁ గోపగించి కోపాగారముఁ జేరెను. రాజును చారాయణునొద్దకుం బోయి తానామాయాకృత్యములో లేనని చెప్పి యొప్పించి యనునయించి మరల మేఖలకుం దేవికిని దగినపరాభవముఁ దప్పక చేయుద మని విగతకోపునిఁజేసి ప్రొద్దుగ్రుంకుడు సమయోచితకృత్యంబుల నెఱవేర్చుకొని శయనాగారంబునకుం బోయి రత్నసుందరీవిరహితుండై శయనించెను.

మంత్రియగు భాగురాయణుండును రాజుగారికి మృగాంకావళీదర్శనముఁ జేయించుట కిదియే తఱి యనితలఁచి మంత్రివేదిని యగు కళావతి యనుదాసిం బిలిచి మృగాంకవర్మని నిజచరితంబుఁ జెప్పి యిట్లనె. కళావతీ! నేఁటిరాత్రి మృగాంకవర్మ మృగాంకావళిం జేసి యీదారిని రాజుగారిపడుకటింటి గోడలలోపలికిం బోయి రత్నసుందరీవిరహితుండై శయనించియున్న నృపతిమెడలో నీముత్యాలహారంబు వేయిం

చి యతఁడు పాణిగ్రహణంబుఁ గావించిన రత్నసుందరికి వెఱతు నని యింతమాత్రపు నిపించి మరల గోడలోపలనుండి యిచటికిం దోడికొనిరమ్ము. నీకుం దగినపారితోషిక మిచ్చెద నని చెప్పఁ గళావతియు భాగురాయణుం డుపదేశించినప్రకారంబున సర్వం బును నెఱవేర్చెను. రాజును ప్రభాతమున వందిమాగధస్తోత్రపూర్వకంబుగా మే ల్కాంచి యథార్థముగ జరిగినవ్యాపార మంతయు స్వప్నంబుగా భావించి యంతకు మున్న ద్వారమున వేచియున్న చారాయణుంగాంచి యిట్లనియె. మిత్రమా! నేఁటిరా త్రి యద్భుతం బగుకలఁగంటిని. త్రిలోకైకసుందరి యగునొకపదాఱుసంవత్సరముల బాలి క యెదుటం బొడసూపి తనమెడలో నున్నముత్యాలహారము నా మెడలోఁ దగిలించె. నేనును కౌతూహలంబుతోఁ గరగ్రహణం బొనరించిన నది రత్నసుందరికి భయపడు చుంటి నని చెప్పి యంతర్హితయయ్యె. ఇది కలయో యథార్థమో నిర్ణయించుటకు శ క్యము గాకున్నది. నిక్కమైన నచ్చెలి యంతట నెట్లు మాయ మగును. కలయైన న చ్చెలి యిడినముక్తాహార మిప్పటికి నెట్లు మెడలోనుండును. అని చెప్పిన విదూషకుం డును రత్నసుందరియందలి ప్రేమ తగ్గుట కేదియో యొకయారాటము దొరకెను గదా యని సంతసించుచు నీమెడలోని హారమే యాచెలి యిడిన దని భ్రమించితివేమో య ని పరిహసించుచుఁ ద్రిలోకసుందరుఁడ వగు నిన్నొకకామిని వరించుట బ్రమ యని నుడివేయుచు రాజుతోఁ గూడ మరల నావాసమందిరమును బ్రవేశించి గోడలోపల బంతియాడుచున్న యొకసాలభంజికం జూచి 'యొకదేవత యిచట నున్నది. చూతము రమ్మనుచు రాజు నీడ్చుకొని పోయెను. సచేతనవలె బంతియాడు బొమ్మనుజూచి రా త్రి నామెడలో హారమువైచిన పుణ్యరేఖ యిదియే యనుచు నాకంపమకక్రియఁ బరిపరి విధములఁ గొనియాడి నాల్గుదిక్కులకుం జూడ నెచటఁజూచిన నచట నట్టిసాలభంజి కలే కన్పట్టెను. మఱియు వింతవింతపనులఁ జేయుచున్న సాలభంజికల నిక్కపుఁగా మినులుగాఁ దలంచుచు లోపలికిం జొచ్చుటకుఁ దారి తెలియక యల్లాడుచుండ నాలో పలినుండి యీమాటలు వినఁ బడియె. 'చెలీ! పండినతాటియాకువంటి వదనమును గన్నీరు దొరఁగు నేత్రంబులు కేళీపద్మములు వాడఁజేయు నిట్టూర్పులును జూచిన నెవఁడో యొకసుందరుండు నీచిత్తమును హరించునట్లు తోఁచుచున్నది. నే నసత్య మాడిన యెడలఁ బార్వతీదేవితోడే; బూడిదలోఁ బొర్లాడునాఁటనుండి చెలికత్తెల మగుమాబోంట్లకు దాఁచుట మంచిదిగాదు.' అనుపలుకులు విని విదూషకుండు రాజా! వినువిను యేవియో యాకాశవాణి పలుకులు వినఁబడుచున్న వనిన 'నెవనినో వలచె నెప్పసిగ్గుపడు చెలిని చెలులు నిర్బంధపఱచుచున్నారు. ఇవి యీగోడచాఁటు మాట లే కాని యాకాశవాణిపలుకులు కా' వని రాజనుచుండఁ జెలులారా! అసత్యమేల యూహింప వె నెదనుమాటలు మరల వినఁబడినఁ జారాయణుండు రాజుంగాంచి యిట్లనియె. పండి తులు పంజరమునఁ [illegible] దేని[illegible]ని పక్షమునుఁ దెల్పు నెట్లు మన లెక్కఁ దుండఁ

జిగు రందుకొందురు. మూఢులు పనసతోఁటకాపరులవలె మూలముఁబడలక యే ఫల
ముఁ గొందురు కావున నేనెఱుఁగకపోయినను నామాటలకు వ్యాఖ్యానము చేసెద.
ఇవి నిన్నుగుఱించి చెప్పుమాటలే గాని సామాన్యజనవచనములు మాత్రము కావని
న రాజును గనిలేనిరత్నములవలె నున్నవని యచ్చెరువొంద మరల 'జెలియా! కాటు
కలేనికన్నులనుండి యిప్పుడు విడినముత్తెపుఁజిప్పలలోని ముత్తెములవంటి బాష్పకణము
లు జాఱి నేలవిచారించెదవు. రసముఁ గ్రుమ్మింగినబంగారమువంటి నీమేనిచాయఁ జూచుచు
నెట్లూరకుండఁగలము నిట్టూర్పులచేఁ గేళీపంకేరుహపలాశంబులు వాఁడిపోవుచున్నవి
శరీరదౌర్బల్యంబునఁ బోఁకమ్రాఁడియు నైక మ్రాఁడియు సడలిపోవుచున్నవి. ఇవి యన్ని
యుఁ జూడ విద్యాధరమల్లదేవునియం దాసవడియున్న దాన వని తోఁచుచున్నది.
చందురుఁడు గాక శేఫాలికాకుసుమంబు లింకెవ్వరు వికసింపఁ జేతురు, అనుమాటలు
వినఁబడిన విదూషకుఁ డీయుయ్యాల యూఁగునదియు బంతియాడునదియుఁ నవ్వున
దియు వ్రాయునదియు నీకుస్వప్నమునందుఁ గన్పట్టినకామినియే గాని వేఱుగాదు మ
నకుమాత్రము విధ్వసంచారితంబులగు సాలభంజికలవలె ననేకరూపంబులఁ గానవచ్చు
చున్న దని ప్రసంగించుచుండ మరల 'మృగాంకావళీ! దౌత్యముఁ జేయుమనుచుంటి
నా' యను మాటలు వినఁబడ 'నేను స్వప్నమున విన్నపే రిదియేసుమీ మిత్రమా' యని
రాజును గుతూహలపడ మరల 'జెలీ! నీవాకామినీమన్మథునొద్దికిం జనునప్పుడు చదువ
దగిన దని రెండుశ్లోకములు రచించితి వానియర్థమును సావధానముగ వినుము 'వినో
దార్థము మంచిగంధముచే వ్రాసిన చందురునిఁ బెదవికొఱికికొనుచుఁ దుడిచివేయుచు
న్నది. మదనుఁడు కుసుమబాణుఁడుకదా యని పూవులు త్రుంపివేయుచున్నది. కాని
యాఁడఁదగిన చందురునిఁ జిట్టిమిడుముచు నిందించుచున్నది ఓసుభగా! నీచేత నా బాలి
క కేవలము దూదికంటెఁ దేలికచేయఁబడినది. పుడిసిళ్ళం బట్టినఁ గాలునంతవేఁడిగల
చెమటనీరును తూముకాలువలఁ బోఁదగినంత కన్నీరును దీపముల నట్టెటుఁ గదల్పఁజే
యునంతటి నిట్టూర్పులును తెల్లపాఱిన మేనును గలదై రాత్రియంతయునీవు వచ్చెదా
రిలోనున్న కిటికీలో వెన్నెల పయిసోఁకకుండఁ జేతితో నివారించుకొనుచు
విరహనిమగ్నయై యున్నది' అనుమాటలు వినంబడఁ జారాయణుం డోనరేంద్రా!
నిక్కముగా నెనెఱుంగుదు బంగారుచతుష్కికలయందుండి బ్రహ్మరాక్షసులు మాట్లా
డుచున్నారు. మన మిచట నిలువరాదు పోదమురా యనునంతలో వైతాళికులు సా
యంసంధ్యాకాలమును దెలుప రాజు చారాయణద్వితీయుండై యచ్చోటువిడచి చని
సులక్షణ యనుదాసి నేకతమ పిలిచి యళీకవివాహంబునఁ జారాయణుండును మిగుల
లజ్జితుఁడై యున్నవాఁడు గావున మరల మేఖలం బరిభవించుటకు నేనొకయుపాయ
మాలోచించితి దానికై నీసహాయము కావలయునని బతిమాలి యిట్లుచెప్పెను. నీవిప్పు
డే యని యుపవనంబునందలి యశోకమెక్కి కూసెప్పుడ మేఖల యాదారిం బోవు

చుండ నేఁటివైశాఖపూర్ణిమనాఁడు నీకు వశ్యము చచ్చుగండముగలదని బిగ్గరగ నుడువుము. ఆమాటవిని మేఖల భయంపడుచు గండముతప్పిపోవునుపాయ మడుగును. అడిగిన నీవును గంధర్వవేద మెఱింగిన బ్రాహ్మణుని దక్షిణాతాంబూలములతోఁ బూజించి యతనికాళ్ళసందునుండి దూఱితివేని నీకాగండము తప్పునను మనియనిపిన నదియట్లొనరించెను. మేఖలయు మఱునాఁ డుదయంబున దేవితో నున్న రాజుగారిసమీపంబునకు వచ్చి జరగినసంగతి విన్నవించుకొనెను. రాజును నిదియొక బ్రహ్మాండమైనపనిగా పట్టి బ్రాహ్మణుఁడు మనచారాయణుఁడే యున్నాఁ డతనికిఁ గావింపు మని చెప్పి యంతిపురివదలి స్వప్నదృష్టకామినీజనవిషయకం బగువిరహంబున నున్మాదుండునుం బోలెఁ జారాయణునొద్దకుఁ జనుదెంచి యాయావిషయంబులు తలపోసికొనుచుండ నాఁడు వైశాఖపూర్ణిమ యగుటంజేసి దేవియు మేఖలయు సులక్షణయుఁ బూజాద్రవ్యంబులతోఁ గూడఁ జారాయణసహితుం డగురాజుపాలికిం జనుదెంచిరి. మేఖలయు మహాత్మా! నన్ను బ్రతికింపు మని శరణుఁజెందుచు నాపూజాద్రవ్యంబుల జారాయణుం బూజించియతనికాళ్ళసందునఁ దూఱి 'అమ్మయ్యో బ్రతికితి' నని సంతసించినఁ జారాయణుండో వృద్ధదాసీ! బ్రాహ్మణున కళీకవివాహ మొనరించిన ఫల మనుభవించితివిగదా యని యొకసక్కిమాడ మేఖలయుసిగ్గుచే నేమియు ననలేక యేడ్చిన దేవి 'చారాయణా! నాచెలి నిట్లు మోసపుచ్చుట తగునా చనువుగలవాఁడవుగదా యని యట్లొనరించితిమనఁ జనువుగలదిగదా యని యట్లు చేసితినని చారాయణుండనియె. ఇట్లన్యోన్యవాక్యోపవాక్యంబులం గ్రోధంబు హెచ్చ దేవి యీయపరాధమంతయు దనకురాజుచేసినగతిఁ దలంచుచు సపరివారయై లేచిపోయెను.

రాజును చారాయణద్వితీయుండై విరహాతిశయం బోర్వలేక యుపవనంబుచెంతకుం బోయి మలయానిలచంద్రాదుల దూఱుకుచు మరలి వాసమందిరంబున కరిగి యటఁ దొల్లిటియట్ల విరహసూచకంబు లగుకామినీవచనంబు లాలించియు నెచటం బోడగానక విసిగివేసారిమరల నుద్యానవనంబున నుండఁగఁ గళావతి చనుదెంచిన గాని దేవిపక్షముగలదానిఁగా నూహించి యనుకొనుచున్న రహస్యంబు దాఁపఁ గళావతి యి ట్లనియె. ఓరాజేంద్రా! ఏలనాయెడ నీరహస్యగోపనము? నీమెడనున్నముత్యాలహారము నాచేయార గ్రుచ్చినది కాదా యని మృగాంకావళిచరిత్ర యాద్యంతముఁ జెప్పి యార్యభాగురాయణుండు రత్నసుందరిచేతనే మృగాంకావళిం దమకుఁ బరిణయముఁ జేయింపఁ గలయుపాయ మొకటి నాకుపదేశించి పంపించె నేను దాని నొనర్చుటకై పోయెద నని రాజును వీడ్కొని రత్నసుందరిపాలికిం జని యి ట్లనియె. 'ఓదేవీ! భూపాలుండు చారాయణునిచే మేఖలయను నెపంబున నీకుం గావించిన లజ్జాకరమగుకార్యము విన్నదిమొదలు నామన మెరియుచున్నది. దానికి మనమందఱము కలసి యతని కొక ప్రత్యపకారముఁ గావింతము. ఏదనఁగా—మనయింట నున్న మృగాంకవర్మ

నొకచెలియలు గల దనియు దానిం దమకు నేఁటిదినంబునం బెండ్లిగావింతు మనియుఁ వార్త పంపుము రాజును దూరవిచారము లేనివాఁడుగావున నది నమ్మును పిదప మృగాంకవర్మనకు స్త్రీవేషము వేసి తీసికొనిపోయి పెండ్లిగావింతము మనమృగాంకవర్మకు స్త్రీవేషము మాఱినట్లు మఱియెవ్వరికిని మాఱదని దేవికే విశదము. అని చెప్పిన దేవియు నరేంద్రుని బరిభవించుటయే మదిలోఁ గోరుచున్న దగుటచే నట్ల కానిమ్మని తనపరిచారికలచే నట్లు రాజసన్నిధికి వార్తనంపించెను. రాజును నంతకుమున్న మృగాంకవర్మ మృగాంకావళి యనియెఱిఁగి యున్నవాఁడే కావున దేవి తలంచిన పని కన్యథాయొనరించుట శక్య మగునా యని యతికష్టములచే నొప్పుకొని నట్లొప్పుకొనియె. పిదప సపరివారముగా దేవి మృగాంకవర్మన కాఁడువేసము వేయించి సమస్తసంభారములతో రాజునకు వివాహముగావించి లాజహోమాదులను స్వయముగాఁ జేయించుచుండఁ జండవర్మనృపాలు నొద్దనుండి యుత్తరము తెచ్చిన దూతయు భాగురాయణుండును బ్రవేశించిరి. దూత తనతీసికొనివచ్చిన జాబు దేవి కిచ్చెను. దేవియుఁ బరివారముచే నదిచదివింప నిట్లుండె. 'మహాలక్ష్మిసమానురాల వగునో రత్నసుందరీ నేఁటికి నాలుగుదినములక్రింద నీకొక చిన్నతమ్ముఁడు గలిగె. ఇదివఱకు మీపురంబుననున్న మృగాంకవర్మ మృగాంకావళిగాని పురుషుఁడుకాఁడు. అప్పటికి పుత్రసంతానము లేనికతన నక్కన్యయే పుత్రుండని ప్రచురపఱచితిమి. అకన్నెం బెండ్లియాడినవాఁడు సార్వభౌముం డగు నని యొక మునివరంబు గావున దానికిఁ దగినవరునిఁ దెచ్చి పెండ్లిఁజేయు భారము నీదే' యని ఆయుత్తరమువిని దేవిగుండెలు జల్లుమన బ్రమ్మపడియె. భాగురాయణుండు తననీతిలత ఫలించె నని సంతసించె గతజలసేతుబంధన మేల యని మేఖల దేవినను నయించె. పరాభవింపఁ బూనిన వారికిఁ బరాభవమే కల్గు నని విదూషకుఁ డెత్తిపొడిచెను. మీవంటి పతివ్రతాశిరోమణులు యదృచ్ఛగఁ జేయఁబూనుకార్యములైనను ఫలించు నని దూత దేవిని నుతించెను. సమస్తజనులును దమరాజు సార్వభౌముం డగునని సంతసించిరి. ఇట్లావివాహశాల సంతోషపూర్ణమై యుండ విదూషకుండు భాగురాయణుం జూచి 'యోయభినవచాణక్యా! భాగురాయణ! నరపాలు నభివృద్ధిగోరి నీనీతిప్రభావంబున మృగాంకావళిని రాజునకుఁ బెండ్లిఁజేసితి వింకఁ గువలయమాలఁగూడఁ బెండ్లిఁజేయవలయు నని నదియు దేవిగారిపనియే యని మంత్రిపలుక దేవియు మంత్రి చెప్పినట్లు చేయవలదా యన్ని యనుమతింపఁ భాగురాయణుండు కువలయమాల హస్తమును నృపతిహస్తంబునం దుంచెను. అందఱును సంతోషసాగరంబునం దోప్పదోగిరి. విద్యాధరమల్లుండును రత్నసుందరీమృగాంకావళీకువలయమాలలతోఁ గూడి సర్వసుఖంబులనుభవించుచు చతుస్సముద్రముద్రితం బగుధరావలయంబంతయు సాధించి సార్వభౌముండై సమస్తసామంతనృపాలురుఁ గొల్వ సుఖంబుగ నుజ్జయినీపురం బేలుచుండె.

చండపాలుఁ డను నొక రాజు కలఁడు. అతఁడు దక్షిణాపథపతి పుత్రికను బెండ్లియాడెను. ఒకనాఁడు తనదేవియుఁ గపింజలుం డను వేడుకచెలికాఁడును విచక్షణ యనుదాసియుఁ దాను నొక వసంతకాలమునఁ బ్రమదోద్యానంబునఁ గూర్చుండి తదృతుసంపదను వర్ణించుచుండఁ దమకుం దోఁచినగతి దేవియుఁ గపింజలుఁడును, విచక్షణయు వర్ణించుచుండిరి. గపింజలుని కవిత్వమునందు దోసములు గలవనియు బాగు లేదనియుఁ గుక్షింభరుం డగు బ్రాహ్మణుండవు గావునఁ బూగుత్తుల నన్నపుముద్దలతోఁ బోల్చియు వెన్నెలను గడ్డపెరుఁగుతోఁ బోల్చియు వర్ణించితి వని విచక్షణ యాక్షేపింపఁగా నయ్యిరువురకును బెద్ద వాక్కలహము జరిగెను. ఆపోరాటమునందు రాజును దేవియు విచక్షణపక్షము వహించి రనుకోపముచేత వారినేమియు ననలేక విచక్షణను నాలుగు తిట్టి లేచిపోవుచు రాజదర్శనమునకై వచ్చుచున్న యొకకపాలికుం డగు భైరవానందుం డనుయోగితోఁ గలసి మరల రాజున్నచోటికిఁ గపింజలుఁడు వచ్చి భైరవానందుని యాగమనముం దెల్పిన రాజును భయభక్తులతో నెదురుగాఁ బోయి యాయోగిం దీసికొనివచ్చి యుచితాసనమునం గూర్చుండఁబెట్టి యోగీంద్రా! నీవు లోకాద్భుత మగుకృత్యములు చేయఁగల వని యొకవాడుక కలదు. దైవయోగంబున నాకు నీదర్శనము లభించినది. కావున నేదేని యొక యద్భుతమును జూపి నన్నుం గృతార్థుం జేయు మనినఁ గౌలాచారసంపన్నుం డగు నయ్యోగి యిట్లనియె. రాజా! స్వర్గమున నున్నదేవతల నిటకు రప్పింపుమనిన రప్పించెదను. ఆకాశమున నున్నచంద్రుని నాచేతఁ బెట్టుమన్నఁ బెట్టెదను. ఈప్రదేశ మంతయు మహారణ్యము చేయు మనినఁ జేసెద. లోకోత్తరసౌందర్యశాలిని యగు నీవుచూచిన స్త్రీరత్న మేదేశమం దున్న దానినైన నిటకు రప్పించెద నీయభిప్రాయమును దెల్పు మన రాజు కపింజలునితో నాలోచించి విదర్భనగరమందలి నేనుజూచిన యొకకన్య నిచ్చటికి రప్పింపు మనిన భైరవానందుఁడు తనచేతిలోని నెమిలికుంచె త్రిప్పి యాకన్యను రప్పించెను. రాజును దేవీకపింజలులతో నయ్యద్భుతకృత్యమునకు మిగుల సంతసించుచు నతనిని శ్లాఘించెను. దేవి కపింజలుంజూచి, నీ వాచిన్నదాని కులగోత్రనామాదులు తెలిసికొను మనిన వాఁ డామె నడుగఁగా నక్కన్యకారత్న మి ట్లనియెను:— 'విదర్భమను నొకపట్టనము కుంతలదేశమునఁ గలదు. వల్లభుఁ డనురాజు దాని నేలుచుండును. ఆయన భార్య శశిప్రభ యనునది. ఆయిరువురకును నేను గూఁతురను నాపేరు కర్పూరమంజరి యండ్రు' అని నుడువ దేవి యామెను దనపిన్నతల్లికూఁతుఁగా దెలిసికొని పరమానందములోఁ గౌఁగిలించుకొని తా నెన్నఁడుఁ జూడని తనచెల్లెలిని జూపించితి వని భై

రవానందుం బొగడి యిపుడే పంపక పదునైదుదినము లిక్కడ నీమె నాఁపవలయునని యతనిం గోరి నాచెల్లెలి కలంకారము గావింతును, నాకు సెలవిమ్మని రాజు నడిగి కర్పూరమంజరితో నంతిపురమున కేగెను.

భైరవానందుఁడును దేవితోఁ గూడ నంతఃపురమునకుఁబోయి యచట నివాసార్థముగ నొక యిల్లు పుచ్చుకొని దానిలో విచక్షణయన్న యగు సుకుమారిక పరిచర్యచేయుచుండ సుఖముగానుండి యొకనాఁడు దేవి మొగలిపువ్వు కావలె ననఁగాఁ దనప్రభావముచే నవ్వసంతఋతువునందు నొకమొగలిడొంకయందుఁ బుష్పముప్పుట్టించెను. దేవి సంతోషముతో దానిం గైకొని యందు రెండు రేకులను దనకుఁ బ్రేమాస్పదురా లగుకర్పూరమంజరి కిచ్చి తక్కినపత్రములచేఁ బార్వతిం బూజించెను. కర్పూరమంజరియుఁ దన కిచ్చినరెండురేకులలో నొక్కదానిచే గౌరిని బూజించి రెండవరేకుపై నపుడు రాజును దాను జూచినదిమొదలుకొని యాతనియం దభిలాష కలుగుటచే రహస్యముగా నతని కొక జాబు వ్రాసి విచక్షణచేతి కిచ్చి పంపెను. ఆవిచక్షణ కర్పూరమంజరిని జూచినది మొదలామెయందలి యనురాగముచేఁ దపించుచు నుద్యానవనమున నున్నరాజు సమీపమునకుం బోవుచు దారినడుమఁ దనకు విరోధి యగు కపింజలుం జూచి యతనితో సంధిచేసికొనినఁ గాని యికార్యము నెఱవేఱ దని యాయుత్తరముసంగతి వానితోఁ జెప్పి మంచిమాటలాడి యిరువురుం గలసి రాజుదగ్గఱకుఁ బోయిరి. రాజు సహజవిరోధముగల యగ్నియు నీరును బోలు మీ కీచెలిమి యెట్లు సంఘటించిన దని నవ్వుచు నడుగఁగా 'నీయుత్తరముచేతనే' యని కర్పూరమంజరి వ్రాసినమొగలిరేకును వారు చేతి కిచ్చిరి. చక్రవాకస్త్రీవలె నొంటిగా యింటనున్న దని గ్రైన దయలేక యొక్కయింట నున్నవాఁడ వయ్యును గన్నులనిండఁ జూచుట కగపడకపోయినను గడకంటం జూచుటకుఁ గూడఁ దటస్థింపకపోవుట నేఁజేసికొనిన పాపమని వ్రాసిన యాయుత్తరముఁ జదివి మిగిలిన రాగాతిశయంబున నాకర్పూరమంజరిరూపు మనమునఁ దలపోయుచు వర్ణించుచు మీదేవి యిటు లెక్కడ నంతిపురికిం దోడ్కొనిపోయిన పిదపటి వృత్తాంత మేమని యడిగిన విచక్షణ యిట్లనియె.

ఆ యంతిపురికిం దోడ్కొనిపోయి దేవియు ధూళిధూసరితం బగునామె నెమ్మేను దుడిచి సర్వాంగశృంగారముగా నలంకరించి రక్షాగృహంబున నుండఁబనిచి నన్నుం బరిచారికగా నంపించెను, నేనును దేవి నియోగంబునఁ గర్పూరమంజరికిఁ బరిచారికనయ్యుఁ జెలివలెఁ బ్రవర్తించుచును దేవరఁ జూచినది మొదలు దగులుకొనిన ప్రేమాతిశయంబునఁ బరితపించు నక్కన్యయునంబు భవదీయగుణవర్ణనాదికములచే గాఢాను

రాగంబుఁ గావించితి. ఈనాఁటిప్రొద్దున దేవిచే గౌరీపూజార్థ మీఁబడిన మొగలిపూ రేకులలో నొకట నీయుత్తరము వ్రాసి తమతావునకు నన్ననిపినఁ జనుదెంచుచు మార్గమధ్యంబునఁ గపింజలుం జూచి చెలిమి సంపాదించుకొని యిట కరుదెంచితి. నేఁటిసాయంసమయమున దేవి కర్పూరమంజరిచే డోలోత్సవముఁ జేయించును గావున దేవర కపింజలసహితులై రహస్యముగ నాయుత్సవముఁ జూడవలయు నని చెప్పి మరలి పోయిన వెనుకఁ గపింజలునితో రాజు మరకతపుంజ మను మేడమీఁదికిఁ బోయి కూర్చుండి కర్పూరమంజరి యుయ్యాలయూఁగుటఁ జూచుచు వర్ణించుచుఁ గపింజలుం జూచి తనమనోద్వేగంబును బరితాపంబున వెల్లడిచేయ విదూషకుండును శిశిరోపచారసామగ్రి తెత్తునని పోయి విచక్షణ కర్పూరమంజరికయి తీసికొనిపోవుదానిలోని సగము శిశిరపదార్థంబులు పుచ్చుకొని రాజుగారు మరకతపుంజము మీఁద నున్నారనఁగ విచక్షణయు 'నింకఁ గొలఁదికాల మచ్చటనే యుండుఁడు దేవినిదేశముచేఁ గర్పూరమంజరి యచటియుద్యానములోని లతాపాదపముల దోహదక్రియ చేయునిమిత్తము వచ్చు' నని చెప్పి పోయెను. కపింజలుండును నావార్త రాజుతో విన్నవించి రాజుం దోడ్కొని యాయుద్యానవనములోని యొకపొదరింట డాఁగియుండఁగా విచక్షణతోఁ గర్పూరమంజరియు నచటికివచ్చి కురువకవృక్షమును గౌఁగిలించుకొని తిలకవృక్షమును గాలితోఁదన్నినంత నవిపుష్పించినం జూచి రాజును జెలికాఁడును మిగుల సంతసపడుచు నావృక్షముల మెచ్చుకొనుచుండ వైతాళికుఁడు సాయంసంధ్యాప్రవేశముఁ దెలుపఁగా నెచటివా రచటికి నిష్క్రమించిరి.

వెన్నెలలో మరలఁ జెలికానిని రాజుపవనంబునం గలసికొని యొక్క కామిని తనసమీపమునకు వచ్చి తన్నుఁ గలువదండతోఁ గొట్టినట్లును దానిచెఱఁగు పట్టుకొనినంత విడిపించుకొని పోయినట్లును రాత్రి కలగన్నసంగతిఁ దెలుపఁగాఁ దాను 'రాత్రి గంగాతీరంబునం బరుండియుండఁగా నానీటిలోనికి దొరలి పడి శరత్కాలవర్షి యగుమేఘముచేఁ ద్రాగఁబడిన నీటితోఁ గూడఁ దాని కడుపులోనికిఁ బోయి స్వాతికార్తెయందు మరలవర్షించిన నీటిబిందువులతోఁగూడ సముద్రమునందలి ముత్తెపుఁజిప్పలలోఁ బడి యానీటిబిందువులతో ముత్తెమైతిని. తరువాత నాముత్తెపుఁజిప్పలను వలలవాండ్రు దేవి యొకసెట్టి కమ్మిరి సెట్టియు నవిపగులంగొట్టి యాముత్తెములన్నియు దండఁగ్రుచ్చి కాన్యకుబ్జనగరంబునకుం బోయి రాజునకమ్మఁగా నతఁడాదండ తనభార్యమెడలో వైచెను' అనికలగంటి ననఁగా రాణి యిది యంతయు నబద్ధము నీకలయు నాకలవంటిదే యనుటకై యిట్లు కల్పించితి' వనిపరిహాసించెను. రాజ్ఞకథ్రిష్టుంపె

గురాజును నాఁకలిగలబ్రాహ్మణుఁడును నశిక్షితురా లగుబాలరండయుఁ గామినీవియోగముగల్గ మానిసియు వంపలకొలఁది మనోరథంబులతో నాత్మను వృప్తిపఱచుకొనుచుందు రని మాటువలుకుచుండఁగాఁ గర్పూరమంజరియు విరహతాపంబున కోర్వక చెలితో నుద్యానవనమును బ్రవేశించి రాజుంజూచి చంద్రుఁడా మన్మథుఁడా లేక యిది యింద్రజాలమా యని యచ్చెరుపడఁ గపింజలుండు రాజుచేయి తనచేతంబట్టుకొని నిక్కమింద్రజాలమేయని యొదురువడెను. చెలియుఁ గర్పూరమంజరితో నెదురేగి రాజును గౌరవించు మనియె. రాజును గర్పూరమంజరిపాణిగ్రహణం బొనర్చి యాయుద్యానమునుండి భూగర్భద్వారంబున రక్షాగృహంబులోనికిం బోయియచటియుక్కుఁ దాళలేక మరల నుద్యానవనముం జేరునంతలో దేవి కీసంగతి చూచాయఁగాఁ దెలిసి రాజును వెదకుఁ డని భటుల నియోగింప వారు కోలాహలముఁ జేయఁగా నెచటివారచటికి లేచిపోయిరి. కర్పూరమంజరియు నాభూగర్భద్వారంబున రక్షాగృహంబులోనికిం బోవుచుండ దేవియుఁ జూచి యదిమొదలా గర్భద్వారముమూసి యారక్షాగృహము నలువంకల ననేకులఁ గావలియుంచెను. మఱునాఁడుదయమునఁ గపింజలునిచేఁ గర్పూరమంజరి వృత్తాంత మంతయుఁ దెలిసికొని దేవికీవృత్తాంత మంతయుఁ దెలిసిన దని భయంపడుచు దేవికిఁ గోపము లేకుండఁ జేయించి కర్పూరమంజరిని నాకుం బెండ్లిసేయింపు మని వెనుకటిభైరవానందుని శరణుఁ జెందెను, భైరవానందుండును రాజు కోరికి మనములో నుంచికొని దేవిచే సావిత్రీవ్రత మనియొక వ్రతముఁ జేయించుచుండఁగా దేవియు రాజుం జూడ రమ్మని సారంగిక యనుదాసి నంపించెను. రాజును జెలికానితో నావ్రతముఁ జూచుటకై మరకతపుంజము నధిష్ఠించి చూచుచుండఁగా భైరవానందుఁడు దేవిచేవ్రతముసంపూర్తిఁ జేయించి గురుదక్షిణగా లాటదేశాధిపతియగు చండసేనునికూఁతురు ఘనసారమంజరి యనునది కలదనియు దానిం బెండ్లాడినవాఁడు సార్వభౌముండగుననియు దాని నీభర్తకుం బెండ్లిచేయవలయు ననియుఁ గోరఁగా దేవియు భైరవానందుని యంచలి గారవముచే సమ్మతించి రాజునొద్ద 'కీరాత్రి నాచేత మీకొకకన్య వివాహముచేయఁబడును గాన దేవర రావలయు' నని మరల సారంగిక నంపఁగా రాజిదియంతయు భైరవానందప్రభావ మని తలపోయుచు దేవీభవనమునకు వచ్చెను.

దేవి భైరవానందునితో వివాహసామగ్రి సన్నద్ధపఱచి కన్యను దెప్పింపు మనవుడు కౌశికియు రక్షాగృహంబున నున్నకర్పూరమంజరి నటకుఁ దనప్రభావముచే రప్పించెను. దేవియు నదికర్పూరమంజరి యని భ్రాంతిపడి తానా రక్షాగృహమునకుం

బోవునంతలో మరల నీకర్పూరమంజరి నటకుఁ బంపించెను. దేవియు నటుఁ డనకల్లె
లిని జూచి వివాహముఁ జేయఁబోవుకన్యక కర్పూరమంజరి కాదని నిశ్చయించుకొని
యిటకు వచ్చునంతకు మరల నాకర్పూరమంజరి యోగిప్రభావముచే నిటకు వ
చ్చెను. దేవియు వివాహమునకుఁ గర్పూరమంజరిని గూడఁ దీసికొని రావలయునని త
లంచి భైరవానందునిం గోరిన నతఁడిదియే కర్పూరమంజరి యనియె. దేవియు నేనిప్పు
డు రక్షాగృహమునఁ జూచివచ్చితినే యని యాశ్చర్యపడుచు ఘనసారమంజరియేది యని
యడుగ నెట్టిదానా ఘనసారమంజరి యనఁగాఁ గర్పూరమంజరి కాదా నేను నిన్ను ద
క్షిణగాఁ గోరినది కర్పూరమంజరీవివాహమే యని చెప్పి కపింజలుని బురోహితునిఁగాఁ
జేసి దేవిచేఁ గర్పూరమంజరిని రాజునకు వివాహము చేయించెను. రాజును బురోహి
తునకు నూఱూరు లిచ్చి భైరవానందుని మిగుల సంభావించి యిరువురు భార్యలతోను
జక్రవర్తియై పుడమి యేలుచు సుఖముండెను.



కలహంసుఁ డనురాజు భూపరిపాలనముఁ జేయుచుండ నాతని మేనమామ యగుకమలాకరమహారాజును వంచించి మాయకాఁడైన బకోటుఁ డాతనికూఁతుఁ గమలినిని నామెపెంపుడుతల్లికొమరితను గూడ నెత్తుకొని యాకాశమార్గమునఁ బోయి మానసపురసమీపమున నున్నయచ్ఛోద మనుసరస్సున నొకతామరపూవులో నాయిద్దఱుబాలికల నుంచి (దాఁచి) యుందేని బోయెను. ఇట్లుండ నీసంగతి కలహంసప్రభువునకుఁ దెలియవచ్చి తనరాష్ట్రమున నెల్లలను బాలించునట్టియుఁ దనపట్టపుదేవి యగుసారసికా దేవిగారి తోడఁబుట్టువు నైనసారసునకుఁ 'తత్క్షణము నీవు పరివారముతో బయలుదేఱి మోసముచేసిన బకోటుని బట్టి పల్లార్చి యిరువురుబాలికలం దెచ్చి మామగారైనమహారాజులమనస్సునకు స్థిమితమును గలుగఁజేయు' మని యొకలేఖ వ్రాసి భ్రమరకు డనుసేవకునిచే నంపించెను.

అంతఁ గొన్నినాళ్ళకుఁ గలహంసమహారాజునకుఁ బ్రియుఁడును జిత్రవిద్యయు నింద్రజాలమును దెలిసిన కారండవుఁడనునొకఁడు దేశాంతరమునుండి యచ్ఛోదసరోవరసమీపమున నడచివచ్చుచు నాకొలనిలోని పద్మములయందుఁ బ్రీతిగలవాఁడై యొక్కతామరపూవును గోసి యింటికి వినోదముతోఁ దెచ్చి తనభార్య కిచ్చెను. ఒకపట్టణమందుఁ దానుజూచిన చక్కనికన్నియను బటమునందు వ్రాసి రాజుగారివేడుకచెలికాఁడును బ్రాహ్మణుఁడు నైనచక్రవాకున కిచ్చెను, తామరపూవును గారండవునిభార్య యొకనాఁడు రాజపత్నిం దర్శింపఁబోయి యామె కిచ్చెను. దేవిగారిచేతి కిచ్చినపుష్పము ముకుళించుకొని యున్నందున నక్కడిస్త్రీలలోఁ గొందఱెల్లో దానిని విప్పిరి. అపుడం దిరువురు సరసిజాక్షులుం గానఁబడిరి. వారిని సారసికాదేవి లాలించి చెలులారా! మీరెవ్వరు? ఎంవలివారు? తల్లిదండ్రులెవ్వరు? మీపేరులేమి? ఏకారణమున నిందుఁజొచ్చిరని యెంతయడిగినను జెప్పరైరి. అంతట నారాజభార్య కమలమునం దుండుటచేఁ గమలజయని యొకతెకును మృణాళిక యని యొకతెకును పేరులుంచి తనయొద్దనె వారల నిద్దఱి నుంచుకొని కమలజకు మృణాళికను జెలికత్తెయనుగా నియమించి నాట్యాదివిద్యలు నేర్పించి గోమునఁ బెంచుచుఁ దనపినతల్లికొమారితయును నామెచెలికత్తెయు నేమయిరో యనివిచారించుచుండెను.

ఒకనాఁటిరాత్రి కలహంసభూపాలుఁడు నిద్రించి స్వప్నమునం దొకకాంత కానఁబడి యామెతో నాతఁడు సరససల్లాపము లాడుచున్నట్లుండఁగాఁ గర్ణకఠోరము లైన తెల్లవాఱెను లెమ్మను మాగధస్తుతిపాఠములు వినఁబడి మెలఁకువ వచ్చెను. ఆకలయందుఁ గాన్పించిన లలనయందలి యనురాగమున విరాళిఁ బొందుచు నుద్యానవన

మునం దొకపూఁబొదయందుఁ గూర్చుండి తన చెలికాండగు చక్రవాకునిఁ బిలువనంపెను. రాజు నానతి ననుసరించి తొందరగా జక్రవాకుఁడు వచ్చుచు నయ్యా! కారండవుఁడు తానెక్కడనో యేదేశముననో చూచిన సుందరాంగి పటమును నాకిచ్చుచు దానిం గూర్చి చెప్పుచుండఁ జెలికాని యాజ్ఞయగువఱకును బోనైతిని. అని తన్ను బిలువవచ్చిన కంచుకితోఁ జెప్పుచు నడచి వచ్చుచుండెను. అపుడు కంచుకి 'అయ్యా! కారండవుఁడు పటమును గూడ వ్రాయఁగలుగునా? ఆపటమును మీరు మనరాజుగారికిఁ జూపఁ దెచ్చుచున్నారా? యని యడుగఁగా నాతఁడు చిత్రలేఖనము నేకాదింద్రజాలమును గూడఁ జేయఁగలఁడు. పటమును నేనిపుడు తెచ్చుచున్నాను. పద యని చక్రవాకుఁడు నడచుచు మధ్యాహ్నకాల మగుటవలన సూర్యకిరణతాపమున కోర్వలేనియవియుఁ బోలె నీడలు చెట్లక్రిందకుఁ జేరుచుండఁగాఁ గంచుకితోఁ గూడ రాజునీడ నాశ్రయింపఁ బోయెను. రాజును మన్మథవ్యథ నభినయించుచుఁ జక్రవాకునికై యెదురుచూచుచుండఁగా నాతఁడు వచ్చి చింతితకార్యసిద్ధిరస్తని దీవించి యిట్లుండుటకుఁ గారణ మేమని యడిగెను. కలహంసుఁడు సందేహింపక కలయందలి వృత్తాంత మంతయుఁ జెప్పి యుదయమున నాట్యశాలవద్దకు వచ్చునప్పటికిఁ జెలితోఁ గూడ నొకసుందరి తాను స్వప్నమునందుఁ జూచినయట్టిదే కానఁబడి తన్ను మహారాజనికనుసన్నతోఁ జెలికత్తె చెప్పఁగా మనస్సునం దనురాగరస ముప్పొంగ నమస్కరించి నాట్యాచార్యుని యనుమతిని లోనికిఁ బోయినదనియు నాకారణమునఁ దాను మన్మథవ్యథను బొందుచుంటి నదియుం జెప్పెను. అపుడు చక్రవాకుఁడు 'చెలికాఁడా! కారండవుఁడు వ్రాసియిచ్చిన యీచిత్రపటమునుం జూడు' మని యిచ్చెను. దానిఁ జూచి రాజు 'కారండవుఁ డీమె నెక్కడఁ జూచెనో' యనెను. 'రాజా! ఆతఁడు మానసపురమునుండి వచ్చుచు నచ్ఛోదసరస్సునం దొకతామరపూవును గోసి దానియం దీమెను జూచి ముడిఁగియున్న యాపువ్వును దనభార్యమూలమున సారసికాదేవిగారికిప్పించినాఁడు. అందీమె యెట్లు ప్రవేశించినదో యెవ్వరికినిఁ దెలియలేదు.' అని చక్రవాకుఁడు పలికెను. కలహంసుఁడు పటమును జూచుచుఁ దనకుఁ గమలజయందనురాగమును సూచింపఁగా దాని? సందర్భశుద్ధిగాఁ జక్రవాకుఁడు కారండవుఁడిచ్చిన పటమునందే కలహంసుఁడు కమలజ పాదములపైఁ బడినట్లు వ్రాసిచూపి సంతోషపెట్టెను. ఆపటమును దనకు వినోదార్థముగా నెపుడైన నిచ్చుమ దేవికంటఁ బడకుండ భద్రముచేయుము మని రా జాతనిచేతికే యిచ్చెను.

అంతఃపురమునందు సారసికాదేవి మృణాళికను పిల్చి 'ఓసీ! కమలజ చెప్పిన

వానిని గ్రహించుచు గురువులను గట్టిపెట్టక నాట్యము నేర్పుచున్నదా' యని య
డిగెను. మృణాళిక 'యమ్మా! యామె గ్రహించునేర్పును నాట్యమునందలినేర్పును
దామీరాత్రి ప్రత్యక్షముగాఁ జూతురు గదా యనెను. 'మృణాళికా! బకోటుఁడు ప
ట్టుపడినదో మిక్కిలి సంతోషంబున మహారాజుగారితోఁ గలసి నేను నాట్యాచార్యు
లయొద్దఁ గమలజ నాట్యమును జూచెదను. నేఁడా కుటిలబకోటునిఁ బరిమార్ప నుత్సా
హము పుట్టింప మహారాజులయొద్దకుఁ బోవము పద' అని దేవి నడచి వచ్చి రాజసద్మ
నముఁ జేయఁగా నామహాప్రభువు ప్రాణనాయికకు క్షేమమే కదా యని యారసెను.
బకోటుని యెడల మీరుపేక్షచేయుచున్నంతకాలము నాకు క్షేమమెక్కడిది' యని సార
సిక విచారించుచుండెను. అందులకు కలహంసుఁడు 'దేవీ! నీకుఁ బినతల్లిపెనిమిటియు
నాకు మేనమామయు నైన కమలాకరునకు ద్రోహముసర్చిన వానివిషయమై నేనెన్నడు
నుపేక్ష సేయుటలేదు. వానిం బరిమార్చుటకు నీతమ్ముని కాజ్ఞ యిచ్చి భ్రమరకునిఁ
బంపితినెను. ఆసమయమునందే భ్రమరకుఁడు వచ్చి సారసుఁడు బకోటునిఁ జంపెనని,
కలహంసనృపాలుని నెప్పటికేని రాజ్యమునఁ బ్రతిష్ఠించితిని, చారులను బంపి వెద
కించుచుంటిని గాని కమలినీవృత్తాంతము తెలియుటలేదు.' అని వ్రాసినయుత్తరము
ను రాజున కిచ్చెను. అంతట రాజును రాణియును సంతసించి భ్రమరకునికి బహుమా
నమిచ్చిరి. దేవి కమలజ యేమయ్యెనో తెలియకుండుటచే మనస్సు నిశ్చలముగా లే
దనెను. నరపాలుఁడు కమలినియే కమలజ కావచ్చునని లోననుకొని త్వరలోనె
నీవామె శుభమును వినఁగలవని యూరడించెను. మృణాళిక యాసంగతి వెల్లడి
చేయఁబోయి యుక్తసమయ మదిగాదని యూరకుండెను. సాయంసమయ మగుట
నపు డెవరివిడిదెలకు వారు పోయిరి.

అచ్చటఁ గమలజ కలహంసుని నాట్యశాలయొద్దఁ జూచినదిమొదలు వా
నిపై విరహమున నుండి యాతని కొకయుత్తరమును వ్రాసి మృణాళికచేతి కిచ్చియం
పెను. దాని నామె పట్టుకొని వెళ్ళుచుండ నొకచోటఁ జక్రవాకుఁడు తలక్రిందఁ
జిత్రపటమును బెట్టుకొని నిద్రించుచుండెను. అతని నామె చూచి సమీపించి తా
నుతెచ్చిన తాటియాకుపై వ్రాయఁబడిన యుత్తరము పండుకొనియున్న వానిబట్ట
కు వ్రేలఁగట్టి తలక్రిందిపటమును మెల్లగా సంగ్రహించి కమలజవద్దకుఁ బోవు
చుండఁగా నామె విరహానలమున నోపలేకయుండ నుద్యానవనమునకై పోవుచుం
డె మృణాళిక వెన్నంటి పిలిచి నేను గూడ నీతో వత్తునని యిద్దఱును నడచి పొ
దరుటిల్లుఁ జేరఁబోయిరి, నిద్రలోఁ గలతపడి చక్రవాకుఁడు లేచి తనపటమును

బోఁగొట్టుకొన్నందులకు దేవి యది చూచునేమో యని నగచుచుఁ దనబట్టను వ్రేలాడుచున్న లేఖను బామని భయపడి కత్తితో దానిని బాది యెంతకును విడువకుండుటచే నది పాము కాదని మెల్లగఁ దడవి తాటియాకుపై వ్రాసిన యుత్తర మగుట నది చూచుకొని యోపని తాను లేచునప్పటి కచ్చట మసలుచున్న మృణాళిక చేసినదని నిశ్చయించుకొని పోయి యాలేఖను రాజునకుఁ జూపెను. దానినిఁ జదివి యత్యానందమునొంది యెక్కుడుపరితాపమున రాజు 'సఖుఁడా! సమానానురాగమును సూచించుచు దూరమున నుండఁగనే పద్మమునకును సూర్యునకును వలె స్నేహము గల్పించుచున్న యిది యెక్కడిది' యని యడిగి యాతనివలనఁ దెలిసికొని కమలజను గూర్చి వ్యాకులపడుచుండఁ జక్రవాకుఁడు 'చెలికాఁడా! నాట్యమువలనఁ బుట్టుశ్రమను బోఁగొట్టుకొనుటకై ప్రతిదినమును రాత్రియందు మృణాళికను దీసికొని కమలజ యుద్యానవనమునకు వచ్చుచుండు నని విందును. కనుక నందుఁబోయి చూతము రమ్మని వెంటఁబెట్టుకొని చనియెను.

కమలజయును మృణాళికయును బోవరింటఁ గూర్చుండియుండఁ జక్రవాకుని తలక్రింద నుంచుకొన్నపటమును దెచ్చితినని మృణాళిక యామెకుఁ జూపించెను. కమలజ రాజును బటమునందుఁ దనపాదములపై వ్రాలుచున్నట్లు కని యిది మహారాజుల కుచితము కాదు లెండని కాళ్ళు ముడుఁచుకొనఁ జొచ్చెను. అంతటఁ బూవుటీరముచాఁటునకువచ్చి చక్రవాకునితోఁ గూడ నిల్లువంబడి విని రాజది యుచితమే నేను ధన్యుఁడ నైతి ననెను. అపుడామె 'యోసీ! మృణాళికా! నేనెంతబతిమాలినను వినుటలేదు. నీ వీయునను లేవఁదీయుము అని పటమని తెలిసికొని సిగ్గుపడి దాని లోనున్న యక్షరములను జదువుకొని 'మృణాళికా యిది నిజము కాదు. నన్ను పరిహాసముఁ జేయుట కిట్లు పన్నితివి. అని కోపముతోఁ బోవుచుండఁగా రా జెదుటఁ బడి 'మృణాళిక చేసినకపటము గాదు సత్యమే' యని దగ్గఱకు వెళ్ళెను అపుడు మృణాళిక వచ్చి 'చెలియా! ఇపుడుఁగూడఁ గోపమేగద! 'అని నృపాలునకును జక్రవాకునకును మ్రొక్కినది. కమలజయుఁ దొట్రుపడుచు నమస్కరించినది. అంతట నొకరినొకరు చూచుకొనుచుండ మృణాళిక 'యయ్యా! యీస్ఫటికశిలపైఁ గూర్చుండుఁడు.' అనిప్రార్థించెను అట్లు గూర్చుండి కమలజాకలహంసులు తమలోఁ దామొకరినొక్కరు విరహావేశమునఁ జూచుకొనుచుండ నాట్యసమయమగుట దేవిగారు మండపమునకు వచ్చినారు, కమలజకు వేషము వేయింపవలెను, సెలవిమ్మని మృణాళిక తీసికొనిపోయెను.

రాజు చక్రవాకునితోఁ గమలజ యేమిచేయుచున్నదో చూచిరమ్మని పంపిన నాతఁడు వోయి కారండవునితో మాటలాడి యొకమాయాకమలజను జేయించి తీసికొని యామెవలన రాజును సంతోషముతో వంచింపవలె ననుతలంపున మృణాలికను దోడు రమ్మని పిలుచుటకై పోవుచుఁ జిత్రఫలకము నెక్కడనో పాఱవైచితి నని విచారించుచు వచ్చుమృణాలికను గాంచి యామె వెనుకసంగతిఁ దెలిసికొని మాటలాడుచుండ మృణాలిక చక్రవాకునిప్రక్క నున్న మాయాకమలజను గాంచి 'కమలజా! గురువునొద్దనుండి యింతవేగ మేలవచ్చితి' వనెను. చక్రవాకుఁ డోసీ! యిదిమాయరూపము. దీనివలన రాజును సంతోషపెట్టవలెను గనుక నీవు క్షణమాత్రము సహాయముండవలె' నని యొప్పించెను మృణాలిక 'చక్రవాకా! దేవిగారు కమలజనాట్యోత్సవమును జూచి మహారాజులు సంతసింపవలయును గనుక వారిని దీసికొని రమ్మనవని యనుకొనుచున్నారు. మన మంతకుముం దీపనిఁ జేయవలయును. అని యిద్దఱు నాబొమ్మను దెచ్చి రాజు తత్క్రియురాలివృత్తాంతమును దెలిసికొనఁ గోరి నిరీక్షించుచుండఁగా సమీపించిరి. వారిఁ జూచి యేమయ్యె నని రాజుగా నడిగిరి. ఇంతామనె వెంటఁబెట్టుకొని వచ్చితి నని చక్రవాకుఁడు చెప్పి చూపెను. నీ వెట్లు తేఁగలిగితి వనిన 'నాట్యశాలయందు పరిజనముతో దేవిగారు కొలువుదీర్చియుండఁగా నాఁటుచాటునఁ బోయి గుమ్మముదగ్గఱ కట్టఁబడియున్న పెద్దకోఁతిని విప్పితిని. దానిచే నందఱు నన్నిదిక్కులకుఁ బరువెత్తిరి. మృణాలికయు నీమెయు నెచ్చటికో పోవుచుండిన నేనిందుఁదీసికొని వచ్చితి నని చక్రవాకుఁడు బొంకెను. అందులకు రాజు తనచేతికడియమును దీసి బహుమాన మిచ్చెను. తరువాత మృణాలిక నమస్కరింపఁగా రాజు 'చెలియా! నీసఖికిఁ గుశలమే నా యనిరెను (మాయా) కమలజ మృణాలిక చెవిలోఁ జెప్పినట్లు నటింప నామె 'రాజా! సారసికాధిరాజగారిపుత్రికచేతఁ దనకుఁ గుశలమే యనుచున్న' దనెను. నన్నిఁక గమలజాధిరాజ యని పిలువు మని రాజుగా రనిరి. కమలజ సిగ్గునఁ దలవంచికొని నట్లుండి యుండయును గావించియుండ మరల మృణాలిక చెవిలోఁ నేమో చెప్పుచున్నట్లు నటించిన నరపాలుఁడు మీచెలి యేమనుచున్న దనెను. అంతట నామె 'నరేంద్రా నాకు మారుపలుక సిగ్గగానున్నది. ఆ సిగ్గువీడ్చుటకు మహానుభావు లగుతమరే శక్తులనుచున్న' దని చెప్పెను. కలహంసమహారాజు సర్వోత్కర్షతో సమీపించి కౌఁగిలించుకొనఁ జూచిన మృణాలికయుఁ జక్రవాకుఁడును ఒకపక నవ్విరి రాజును బ్రీతిను యని భావించి సిగ్గుపడ యదియును గాంచిన వునిక ప్పా యే నని తెలిసి, యింక నిరాశ మెంతవలస్సుందెను చక్రవాకా! యనెను.

సంకెలలు కాళ్ళకుఁ దగిలించునట్లుండునని యాతఁడు బదులుచెప్పఁగా నిదనవిలా సగృహమునకుఁ బంపించెను.

సారసికాదేవి కమలజయొక్క నాట్యమును జూచుటకై భర్తను బిలువనం పించి వచ్చుచు మిక్కిలిసంతోషముగా 'ఓసీ! మధురికా! చక్రవాకసహితుఁడై ప్రాణనాథు లచ్చటనుండిరి. నెమ్మదిగ నడచివెళ్ళి కంఠము గవుంగిలించుకొనియెద నని చెప్పుచుండఁగనే మధురిక తొట్రుపాటుతో 'దేవీ! ఇదిగో నిచ్చట నేదో చి త్రఫలక మున్నది. దీనియందేమో వ్రాయఁబడియుండెఁ జూడుమని మృణాళికపాఱ వైచి వెదకుకొనుచున్న పటమునే యిచ్చెను. సారసిక చూచి యందుఁ గమలజపా దములపైఁ గలహంసమహాప్రభువు పడుచున్నట్లున్న వ్రాఁతవలన కోపముతో రా జునొద్దకు వచ్చుచుండెను. ఆసమయమున రాజు చక్రవాకునితోఁ జిత్రపటము దేవి కంటఁ బడకుండ భద్రపఱచితివి గదా యనఁగా నామాటనువిని యామె నాయొద్దనే యున్న దనిబదులు చెప్పుచు నెదుటనిలిచెను. రాజు మెల్లగాఁ జెలికానితో నింక నా కేమి యుపాయ మున్నదని దొంగిలించినసొమ్ముతో దొంగ దొరకిన నేమియుపాయ మో యదియే నీకును నని నవ్వుచు రహస్యముగాఁ జెప్పెను. కలహంసుఁడు భార్య తో 'దేవీ! వేఱొకలాగునఁ జింతింపకుము. కారండవుఁ డేదేశమునందో చూచివచ్చి న స్త్రీరూపమును వ్రాసెను. దానిక్రింద నపుడు చక్రవాకుఁడు నన్ను వ్రాసినాఁ డ నెను. ఈయక్షరము లెవ్వరువ్రాసిన వని యామెయడిగిన 'నీయందలి నాచిత్తమొ రులపై యేలపోవును. విరజాజి ననుసరించిన తుమ్మెద కొండగోఁగుకడ కేలపోఁజూ చును.' అనిచెప్పఁగా 'మధురికా పోవుదము రమ్ము. రాజా! నీకు నిద్రవపలతే' య ని కోపముతో సారసికాదేవి యఱుగఁజూచినఁ బట్టుకొని కలహంసనృపాలుఁడు క్ష మింపుమని పాదముల నందుకొనెను. 'కృత్రిమవినయముల కేమి, చాలు' నని పాద ములను వెనుకకుఁ దీసికొని యారాజపత్ని చనియెను.

సారసిక సీతాకళ్యాణనాటకమును జూడఁగోరి మృణాళికకు శ్రీరామవేషము ను గమలజకు సీతావేషమును వేయింప సిద్ధము గానుండఁగా నీసంగతి మృణాళిక రా జుతోఁ జెప్పి తనమగఁడు తనకు సంకెలలు తగిలించినాఁ డని మిషపెట్టి తేనఁడా నె బంధములు వేసికొని రామభద్రవేషమును రాజుకలహంసునకు వేసి కమలజకు జా నకీవేషము వేయించెను. రామరూపము దాల్చినకలహంసుఁడు కమలజ హస్తము ను బలుమాఱు నాట్యముపేరుచెప్పి గ్రహించుటఁ జూచి దేవి మహారాజనికనిష్టి భర్తగా రప్పుడు బతిమాలిన ప్రసన్నురాలైనట్లు నటించుచు నక్కడనుండి లేచి క

ళ్ళ తన్నిట్లు మగఁడు వంచించినాఁ డనియు దానికిఁ దానుగూడ నొకనెపము పన్ని యాతనిని వంచింపవలయు ననియు నెంచి కమలజకాళ్ళకు సంకెలలు వేయించి మధురికతో 'నోసీ! నీమగఁడు భ్రమరకునకుఁ గమలజవేషము వేసి యాతనితో రాజునకు వివాహము సేయుదము. అపుడు వారిని మనము వంచించినవార మగుదుము.' అని చెప్పెను. ఈమాటను మధురిక సంకెలగొలుసులు తెచ్చు కాంచనవికతో బ్రసంగవశమునఁ జెప్ప నది చక్రవాకునిభార్యవిని తనపెనిమిటి కంతయు విన్నవించినది. చక్రవాకుఁడు వేగముగ రాజునొద్దకు వచ్చి యీవృత్తాంతమంతయును జెప్పి యందుల కొకప్రతిక్రియను దాను రచించి భ్రమరకునిచేతి కొకయుత్తరము వ్రాసియిచ్చి యిది దేవి తనపినతల్లియుఁ గమలాకరమహారాజునకు భార్యయు నగుకమలాలయకు నిమ్మని చెప్పినదని యంపి మధురికయొద్ద కేగి 'యోసీ! క్షణమాత్రము నీవు కమలజకు నీమగఁడగు భ్రమరకుని వేసము వేయుము. తనయంతరంగమున దేవియా భ్రమరకుని నిజమైనవానిఁగా నెంచి మరల నీచేతఁ గమలజావేషము నాకృత్రిమభ్రమరకునకు వేయించి రాజునకు వివాహము చేసి వంచింపఁబోయి తానే మోసపోవును. అని చెప్పి యొప్పించి నరనాథునితో జరగఁబోవుసంగతిఁ జెప్ప నేగెను.

కమలజకుఁ గాళ్ళబంధములు వేయుమను దేవిసంగతి తొందరగా వచ్చి మృణాళిక రాజునకు విన్నవించెను. చక్రవాకుఁ డదివిని 'నీవు భయపడకుము. మఱకడనున్న మాయాకమలజను నీవు గొనిపోయి కట్టిపడవేయుము.' అని చెప్పి యట్లు చేయించెను.

మధురిక భ్రమరకునకు కమలజవేషము తీసివేయఁగనే నిజమైన కమలజ నచ్చటకుఁ దెచ్చిరి. అది దేవి భ్రమరకుఁడే యని సంతసిలి మధురికతో 'నీవు పోయి నా మాటగా నాథునితో మహారాజా! కమలజను సాముద్రికశాస్త్రజ్ఞులు చక్రవర్తిని యగునని చెప్పినందునను, మీకామెయందు నాట్యకాలమున ననురాగము కలిగినటుల నాకుఁ దెలిసినందునను బ్రాణేశ్వరులమనస్సు పతివ్రతలకు ముఖ్యమగుటను సపత్నివచ్చునను ననుమానము నైనను నేను వదలి యీపరిదోషసమయమునఁ గేళీమందిరమునఁ దమకామెను బెండ్లి సేయఁదలఁచితిని కాన దయచేయవలయు' నని పిలువుమని యంపెను. మధురిక యీవార్త మహారాజునకుఁ జెప్పెను. అతఁడును సంతసించుచు నేయున్నాఁడు గావున నీవు వెళ్ళి వచ్చుచున్నానని దేవితోఁ జెప్పు మని యామెను పంపి తానును జక్రవాకుఁడును గేళీ ప్రాసాదమునకు వచ్చుచుండిరి. అంతట రాజపత్ని మధురికవంకఁ జూచి 'యోసీ! నీమగని కమలజవేసము నందలిసేటు చూడవే' యనెను. 'అమ్మా! మహారాజు గండిని పాలని భ్రమపడినట్లు భ్రమరకునిఁ గమలజయనికొని

వంచింపఁబడుదు మోసమునని యది చేయి యడ్డము పెట్టుకొని చెప్పెను. కమలజ యీ మర్మమును గూడ సారసికాదేవి కనిపెట్టినదేమో యని భయపడఁ జొచ్చెను. మృణాలిక నీకు శుభమగు నని భయముఁ దీర్చెను. సారసిక రాజునకు నాతని చెలికానికి నెదురుగాఁ జని తోడితెచ్చి కూర్చుండఁబెట్టి చక్రవాకునితో 'నయ్యా! నేఁడు గమలజ.చ్చి మహారాజునకు వివాహము గావించెద' ననెను. 'అమ్మా! పతివ్రతలు చేయవలసినపని యిదియే. ఏలయాలస్యము చేసెదరు' అని యాతఁ డనిన దేవి లేచి కమలజను జేయిపట్టుకొని లోనఁ జిఱునగవుతో మహీపతిని సమీపించి యింతటినుండి యీ కమలజను నాతో సమానముగ జూడుమని కమలజ హస్తము నాయనచేతిలో నుంచెను. కలహంసమహారాజును భయము నొందుచుఁ గమలజచేయి పట్టుకొని యానందించెను. నాకన్నులు చల్లపడిన వని మృణాలికయు నేఁటితోఁ జరితార్థురాల నైతినని కమలజయు నానీతివృక్షము ఫలించిన దని చక్రవాకుఁడును రాజునకు మగవానిని బెండ్లి చేసి వంచించితి నని సారసికయు సమ్మోదము నొందసాఁగిరి.

దౌవారికుఁ డొకఁ డపుడు వచ్చి దేవితో 'నమ్మా! మీపినతల్లి కమలాలయాదేవి యొద్దనుండి లేఖను దెచ్చితి నని భ్రమరకుఁడు ద్వారముకడ నిల్చియున్నాఁడు, అని మనవిచేసెను. భ్రమరకుఁడే కమలజవేషధారి యనుతలఁపున నామె 'యిపుడు భ్రమరకుఁ డెక్కడనుండి యుత్తరముఁ దెచ్చెను? నీవు సరిగాఁ జూడక భ్రమరకుఁ డని పొరపడితివి' అనెను. దౌవారికుఁ 'డమ్మా! నేనాతని నెఱుఁగకపోవుటకుఁ గ్రొత్తవాఁడను గాను. సెలవేని వానిం దెచ్చి చూపెద' నని యెదుటికిఁ దీసికొని వచ్చెను. కమలజ యాతనిం జూచి దేవి యేమనుకొనునో యని భయము నొందెను ఇంక నింతకన్న నేమి సేయు నని మృణాలిక బెదురుదీర్చెను. మధురికతో సారసిక రహస్యముగా 'నిదియేమే మోసముఁ జేయఁబోయి మోసములో మునిఁగితిమి!' యనెను. చెఱసాలలోఁ గట్టివైచిన కమలజ మాయమైన దని కారండవిక వచ్చి చెప్పెను. విదూషకుఁడు పరిహాసముగా భ్రమరకునితో 'నేమీ నీవడక! ఉదయమున నిక్కడబయలుదేఱి వెళ్ళి మరల వచ్చితివి?' యనఁజొచ్చెను. భ్రమరకుఁడు దేవికిఁ దాను దెచ్చినయుత్తరము నిచ్చెను. అదియామె యిట్లు చదువ నారంభించినది. 'వత్సా! సారసికా! మా చారులు బకోటుఁడు హతుఁడైనవెనుక గమలినిని వెదకవచ్చి యామె చెలికత్తెతోఁ గూడఁ గమలజ యనుపేరుతో నీయొద్దనుండె నని చెప్పిరి. మిక్కిలి సంతసించితిని. జ్యోతిశ్శాస్త్రవేత్తలు కమలిని కొంతకాల మొకచోట నౌకరియాధీనములో నుండి తుదకుఁ జక్రవర్తిని యగు నని చెప్పిరి. కాఁబట్టి నీవెవ్వరికైన నొకమహారాజున కా

మెనిమ్ము' అని. ఆదిపదువుకొనిన వెంటనె కమలినిని గవుంగిలించుకొని 'యోసీ! నీవు నాచెల్లెలవు.' అని ప్రేమింప సాఁగెను. రాజు 'నామేనమామ కుమారితెయగా యీకమలిని' యని సంతసించెను. సారసిక వృణాళికతో నిది కమలిని యనినీవు నాతో నెందులకుఁ జెప్పలే దని యడిగిన 'నీమె కొన్నిదినములు పరాధీనురాలై యుండు నను శాస్త్రిజ్ఞులమాటను బట్టి నీయధీనమందుంచుట మంచి దని చెప్పలే' దనియె. దేవి యపుడామహోత్సవమును భ్రమరకుని మూలముననే తనపినతల్లికి విన్నవింపఁ బంపి తనభర్తయగు కలహంసునితో నింక మీకేమి ప్రియము గలదనిన నాతఁడు 'ప్రాణేశ్వరీ! నీవుప్రసన్నురాలవైతివి మేనమామరాజ్యము మరల వచ్చినది. బకోటునిఁ జంపించితిని మఱఁదలిని వివాహమైతిని. ఆపేక్షణీయ మేదియునునాకు లేదని చెప్పఁగా నందఱును సంతసించుచు నెనరివిడిదలకు వారు చని సుఖులై యుండిరి.

సమాప్తము.



చిదానందవనగరమును రాజధానిగా నిఖిలజగమును బాలించు నీశ్వరుఁ డనుప్రభువునకు మాయాదేవి యనురాణియందు మనస్సను కుమారుండు పుట్టెను. అతఁడు సమస్తజగములను సృజించుటకై ప్రవృత్తి నివృత్తులను నిరుగురుస్త్రీలం బెండ్లాడి ప్రవృత్తియందు దుర్మార్గు లగుమహామోహాదులను నివృత్తియందు సన్మార్గు లగువివేకాదులను గనియెను. ఆయిరుతెగలవారును బిత్ర్యమగు రాజ్యమునకై కౌరవపాండవులవలెఁ బోరితిగాని తండ్రికిఁ గలపక్షపాతమున మహామోహాదులు బలవంతులై వివేకాదులఁ దఱిమిరి. వృత్రాసురిని కోడినయింద్రునివలె వివేకుఁడును దనబలఁగముతో నెందోపోయి శత్రునికారకాలమును బ్రతీక్షించుచుండెను. మహామోహుఁడును నిష్కంటకముగఁ గాముఁడు క్రోధుఁడులోభుఁడు మున్నగు తమ్ములతో రాజ్యమేలుచుం గొలువుండి యొకనాఁడు చారులచే వివేకాదులక్కడక్కడఁ గనఁబడుచుండి రని విని వారిరూపుమాపుట కుపాయమాలోచింపుఁ డన నందు రతీసమేతుఁ డగుకాముఁ డిట్లనియె:— దేవా! నాకు మలయానిలము వసంతుఁడు పండువెన్నెల స్త్రీలు పుష్పలతలు మున్నగు బలముగలిగి యుండ వివేకుని జయించుట కేమిలెక్క. ఎంతటి చదువులునేరిచిన స్త్రీలకడకంటి చూపులు తగిలిన వెనుక నిలువవు. నా బాణములు పుష్పములేకాని ముల్లోకములు జయింపఁగలవి. బ్రహ్మేంద్రాదులు వావివరుసలులేక సంచరించునట్లు చేసిన నాయాజ్ఞకుఁ దక్కువారెంత యనిపలుక భయమంది భార్య యగురతి యిట్లనియె:— నాథా వివేకుఁడు మాత్రము సామాన్యుఁడా! యమనియమాసనాది మంత్రులతోఁ గూడినవాఁడు. అలఁతులపైఁబోలె సత్సహాయుఁడగు నాతనిపై దాడివెడలుటకు మిగులసాహసింప వల దనిన నాయికీ! నీవుస్త్రీస్వభావము చేనట్లు బెదరుచున్నావు. యమనియమాదు లెనమండ్ర పాలింటికిని మనస్త్రీలే మృత్యువులు. నారిం జూచుట యటుండనిమ్ము పేరువినినంతనె కలకనీటికొలను విడిచిపోవుహంసలవలెఁ బాఱిపోదురు. మాక్రోధుఁడహింసను నేను బ్రహ్మచర్యాదులను మాలోభుఁడు సూనృతాస్తేయులను గెలువఁజాలుదుము యమాదులెనమండ్రకును మనయధర్ముఁడే మృత్యువు. మనమువమాత్సర్యాదులకెదురేలేదుగదా! అని భయముదీర్పఁగా ‘నన్నదమ్ములై యుండియు మీలోమీకింతవైర మేలకలిగె’ నని ప్రశ్నించిన రతికిఁ గాముఁడిట్లనియె:— వనితా వైరమాత్రమేకాదు, మమ్ము వారు చంపఁజూచుచున్నారు. దురాశాపాశబద్ధుల మైనమేము రాఁబోవు కీడుమేల్లరయక పోరఁజూచుచుంటిమి ఇది యిట్లుండ వివేకున కుపనిషద్దేవియందు విద్యయను రాక్షసివంటి కూఁతురును బ్రబోధచంద్రుఁ డనుకొడుకును బుట్టుదు రనియు వారు తల్లిదండ్రుల సహోదరుల మ

మ్మఁగూడఁ జంపి వంశక్షయము చేయుదు రనియు నాకాశవాణి నుడివిన దని యొకపవంతికలిగె. ఆవిద్యాలలన పుట్టుటకై శమదమాదు లెదురు చూచుచున్నారఁట. అనిపలుకు భర్తపలుకులకు భయంపడి రతి పెనిమిటిం గౌఁగిలించుకొనియె. కాముం'డును నాగాఢాలింగనసౌఖ్యమునకుఁ జొక్కి 'తరుణి యూరకేయంటినిగాని మేము బ్రతికియుండఁగ విద్యయెట్లుపుట్టును' అనిబెదరుదీర్చిన ప్రాణనాథుంజూచి 'యార్యపుత్రా! కులనాశ మగు ననియెఱిఁగియు శమదమాదు లెదురుచూచుటకుం గారణమే' మని యడిగిన రతింజూచి కాముండు మరలనిట్లనియె. రెండు కఱ్ఱలొరయఁ బుట్టిన యగ్ని వనమంతయుఁగాల్చి తానుం జెడునట్లైగ్గులతోఁ బుట్టినఖలుఁడు కులముంగాల్చి తానుం గూలు' నని కాముఁడు పల్కుచుండ నాసభలోనికి దురాచారుం డను చారుఁడు వచ్చి విద్యాప్రబోధచంద్రుల యుదయమునకు విఘ్నము కలుగకుండ వివేకుఁడు శమదమాదులచేఁ బుణ్యతీర్థములయందు దైవప్రార్థనలు చేయించుచున్నాఁ డని విన్నవింప మహామోహుం డదరిపడి యావివేకహతకుని యారంభముమాన్పుమని దంభుఁడనువానిని బుణ్యక్షేత్రరాజ మైన కాశీనగరమునకుం బంపెను.

వివేకుఁడు మతియను భార్యాయుక్తుఁడై కూర్చుండియుండ సదాచారుం డను చారుండు వచ్చి 'రాజా! దేవరయు దేవియు నడ్డులేని విహారముగల రాగాదులచేఁ బీడింపఁబడియుఁ గులమంతయు నశింపఁజేయుటకై విద్యాప్రబోధులు పుట్టుటకై యత్నించుచున్నారను మాట విని మహామోహుఁడు మిమ్ముఁ బలుతెఱఁగులఁ జెఱపనలయుననితనమంత్రులకానతిచ్చె' నని విన్నవింప వివేకుండును మతింజూచి 'సఖీ! వింటివా మహామోహుని దుండగము, నాతండ్రి, యహంకారుని సహాయమున జగద్భర్తయుఁ దన జనకుఁడునైన యీశ్వరునిఁ గట్టిపెట్టి దానికంగీకరించె: తాతను విడిపించుటకై వీరినంపఱిం దునుమంజూచిన నేను దోషినఁట వారు మంచివారఁట, మంచిచెడ్డలెఱుఁగని గురువునుగూడ శిక్షింపవచ్చు నని పెద్దలు చెప్పుదురుగా! నేనెట్లు దోషినగుదును' అనిన 'సత్యప్రకాశుఁ డగునీశ్వరుఁడు మోహపాశముల నెట్లుతగుల్కొనియెనని మతియడుగ నట్టివాఁ డయ్యును మాయచేయు బూటకములలోఁ జిక్కి యీశ్వరుఁడు బోధము చెడియున్నాఁడు' అని వివేకుఁడు చెప్పెను. మేఘరేఖ యడ్డు వచ్చినను సూర్యునికాంతి తగ్గునా. మాయకు నింతపట్టు పరాత్పరుఁ డేలలోఁబడె నన వివేకుఁడు 'వారీ పిశాచములు పురుషుల నేమిచేయలేవు! వన్నెలు చిన్నెలు తరితీపులు జూపి తమదాసులఁగాఁ జేసికోఁగలరు. ఇది యిట్లుండ మాయయొక్క కపటము వినుము. నేను ముసలివాఁడను నాపురుషుఁడును సహజముగఁ బురాణపురుషుఁడు కావున

నీపరమేశ్వరపురమునకు నాకొడుకు మనసు నభిషేకించెద నని తలంచిన తల్లియభిప్రాయమెఱింగి మనస్సు తండ్రియొద్ద నెప్పుడు నుండువాఁడు గావునఁ దనకాపదవివచ్చున ట్లెంచుకొని నవద్వారములుగల పురముల నిర్మించి పెక్కురూపములఁ దానందుఁజొచ్చి తానే యీశ్వరుఁడననుకొనుచుండె. ఈమనస్సు పెద్దకొడుకగు నహంకారుఁడు పరమేశ్వరుం గౌఁగిలించుకొనఁగా నామనుమని పైఁగల ప్రేమచే నాతఁడు నాయిల్లిది నాబిడ్డలువీరు వీరు మమమలు నను సంసారస్వప్నములో మునిఁగియున్నాఁడనవుడు మతి 'యిట్టిమాయకుఁలోపడి నిన్ను దూరముగాఁ దోలి యీశ్వరుఁ డుండఁ బ్రబోధచంద్రు డెట్లుద్భవమందు' నని యడిగెను వివేకుఁడు బదులుచెప్ప సిగ్గుపడి మతికోపించు నేమోయని భయపడి యామెచే నీకెదురుమాటాడనని యనునయింపఁబడి యిట్లని చెప్పఁదొడఁగె:— నీవు విషయవిముఖురాలవై యవస్థాత్రియముఁజేరక క్షణమాత్రము దూరముగా నుంటివా చిరవియోగమున నున్న నీసవతి యుపనిషద్దేవిని శాంతి విష్ణుభక్తిమున్నగువారు సమాధానపఱచి నాయొద్దకుఁ దెత్తురు. ఆమెయందు విద్యయుఁ బ్రబోధుఁడును బుట్టి మనవంశకర్తకు బంధనములూడ్తురు. నే నిట్టిదుష్కార్యమొనర్చిన యీఖలులకు శిక్షయొనర్చెదను.' అని పలుక మతియందుల కీయకొనియె. పిదప వివేకుండును హరిభక్తి శాంత్యాదులఁ బిలిచి యుపనిషద్దేవిని దోడితెమ్మనియంపె.

విద్యాప్రబోధచంద్రుల యుత్పత్తికిఁ బుణ్యతీర్థములవెంట వివేకుని యనుమతిని శమాదులు చనియుండ వారి వంచింపఁ మోహుని హితులలోనొక్కఁడైనదంభుఁ డాశ్రమన్యాయములను బాడుచేయఁ గాశికానగరమునకేగి గృహస్థువలె నుండి యొక్కనాఁ 'డహాహా! నామహిమ! రాత్రులువారకాంతలను మరగి పవలు నిష్ఠపరులవలె జపములు చేయుచు దాంభికులు లోకమునుమోసగించుచుండిరి.' అని సతసించుచుండ దక్షిణ రాఢాదేశమునుండి యహంకారుఁ డానగరమునకు వచ్చి చూచి 'యాహా! యీత్రిదండులు ద్వైతాద్వైతపడవిలోఁబడిరి, యీ యవధాను లర్థము తెలియకుండ వేదము చదువుచుండిరి. ఈసన్యాసి తిండికై తలబోడిచేసికొనియెను; ఈ వీరు వెట్టియర్థములుదెల్పి వేదాంతముం బాడొనర్చుచుండ బౌద్ధులనేల నిందిపవయును! వీరెల్లరు దాంభికులై వృథాకనుమూసి తావళములుత్రిప్పుచు నోరుమెదల్చుచున్నారు; ఈయింటిలోనీర్కావిదోవతులు హోమధూమము కృష్ణాజినము నతిథులు కనఁబడుచుండెఁగాన నాకీ దినమున కిక్కడనిలువనీడ యగు నని దానిలోనికిం జొచ్చెను. వానింజూచి మట్టిబొట్లు దర్భలు తులసిదళములతో నొడలునింపుకొన్న దంభుఁడు శిష్యు

నకుసంజ్ఞచేసెను. వాఁడహంకారుని యొద్దకువచ్చి 'ధూళికాళ్లతో లోపలికిరావద్దు మీరెక్కడివారు, మీయాచారాదులు తెల్పుఁ' డని యడుగ 'నాబంగారుటిల్లు దక్షిణరాఢాపట్టణముననున్నది. నాకులశీలములు పవిత్రమైనవి. నాతండ్రిసంతానములో నేను శ్రేష్ఠుఁడ' నని యహంకారుఁడు వలుక రాగిచెంబుతోఁ బాదప్రక్షాళనకుదకమిచ్చి తర్వాత నాచమనోదకమిచ్చెను. కాళ్ళుగడిగికొని యాచమనముచేసి యతఁడు దంభునియొద్దకేగ 'నీచెమటబొట్లు నామీఁదికి గాలిచేవచ్చునుగాన దూరముగానుండుమని యహంకారునిపై దంభుఁడు కోపించెను. వానికోపమునకు నాచారమునకు నాశ్చర్యపడిన యహంకారునితో శిష్యుఁడు మాగురులకుఁగల మహత్త్వ పితృదేవతలలోను లేదు, రాజాధిరాజులు వారిపాదములకు మ్రొక్కుదు' రని పొగడఁజొచ్చెను. అపుడహంకారుఁడు దాంభికులకుఁగాని యీలోకయాత్రనడువదని యెంచి దగ్గఱనేపఱచియున్న దర్భాసనముపైఁ గూర్చుండెను. 'మాయాచార్యులవారి యాసనముమీఁద నీవుగూర్చుండుటకుఁ దగ' వని శిష్యుఁడు పలుక 'నాతల్లిపతివ్రతాలగుటచే నేను చంద్రికంటె నధికుఁడను, నాబావమఱఁది యల్లుని పుత్రిపై నిరాపనింద రాఁగా నాభార్యను విడిచి శుద్ధుఁడనైతిని. ఇట్టి నేనీదర్భాసనముపైఁగూర్చుండఁ దగనాయని యహంకారుఁడు తిరుగఁబాటుచేసెను. దంభుఁడు తానొకపుడు బ్రహ్మలోకమునకుఁబోవ మునీంద్రులు లేచినిలిచిరనియు బ్రహ్మ గోమయముతో శుద్ధిచేసిన తనతొడమీఁదఁ దన్నెక్కించుకొనియె ననియుఁబలుక 'నీవుచూచిన బ్రహ్మలు నింద్రులునంటివారిని వేలకొలఁది చూచితిని. నాకువారెంతమాత్రము లక్ష్యములేదు, నాసంగతి నీకేమితెలియునని యెదిరించు నహంకారుని పలుకులచేఁ నతఁడు తన తాతగారని తెలిసికొని మ్రొక్కి నేనునీ మనుమఁడను దంభుఁడనని యెను. అహంకారుఁడు వాని నాలింగనముచేసికొని బిడ్డా! నీతల్లిదండ్రులు తృష్ణాలోభు లెందున్నారు, నేను నిన్ను ద్వాపరాంతమునఁ జూచితిని వాఁడు నీవుపసివాఁడవగుటచే నిన్నానవాలు పట్టలేకపోయితిని. మనమోహునకు వివేకునివలన రాఁబోవునుపద్రవము నివారింపఁవచ్చితిని. వివేకుని జయించి మనరాజీపట్టనమును రాజధానిగాఁ జేసికొనవలెనని నేఁట రేపట్ల నిక్కడకు వచ్చు' నని చెప్పెను. 'ఇప్పట్టనమునందలి యజ్ఞానులకుఁగూడ నంతమున నీశ్వరుఁడు తారకోపదేశము చేయునుగాని కామక్రోధాదులతోఁగూడినవారి కదిదుర్లభము, కావున మోహునికి జయముగలుగుట దుర్లభమేయని దంభుఁడుచెప్పుచుండ మోహుఁడానగరమునకువచ్చినట్లు భేరినాదములు విని యిరువురు నావైపునకుఁజనిరి.

మహామోహుఁడు సభదీర్చి యందున్న సౌగతకాపాలిక క్షపణక బౌద్ధాదుల

ను జూచి 'వింటిరా యీప్రపంచము మూర్ఛపోయినది, తనువు నాత్మయును వేఱనుచు, ఆకాశపుష్పమునలెఁ జచ్చినవెనుక సుఖమనుభవింతు మని నమ్ముచున్నారు. ఈపంచభూతాత్మకమైనదేహమే జీవుఁ డనువారు నాస్తికులంట చచ్చినవెనుక నాత్మవేఱుగానుండుననువా రాస్తికులంట! కాలుసేతులు మొదలగు నవయవములు సమానముగా నందఱునుండి జాతులు వేఱెట్లువచ్చును, పౌరుషహీనులు పరదారాదులను హరించుట దోషమంచున్నారు! యుక్తులచే భేదముకల్పించి మూఢులను బలవంతులు మోసముచేయుచుండిరి. బలవంతులేదిచెప్పిన నదిచెల్లునుగాన మేమీమతము నమ్మము. లోకాయతికమేశాస్త్రము దండనీతియే విద్య ప్రత్యక్షమే ప్రమాణము పృథివ్యాదులై దేతత్త్వములు. మరణమేముక్తి పరలోకములేదు. ఇట్లువాచస్పతి చార్వాకునకుఁ గఱపెను. ఆచార్వాకుఁడు పెక్కండ్రు శిష్యవర్గముంగూర్చికొని యంతటను దనమతము నాటుచున్నాఁడు. నేనిచ్చట నున్నది తెలిసెనా యిక్కడకు వచ్చునని చెప్పుచుండ నాతఁడు వారణాసివచ్చి శిష్యులతోఁ దనమతము ప్రబలియుండుట చూపుచుఁ బ్రత్యక్షమైన కృషిగోరక్షణాదులకైనదండనీతియె మంచివిద్యయని తెలిసికొనలేక కొంద ఱు వేదములనునమ్మి మూఢులై కష్టపడుచుండిరి. వానిని నమ్ముటచేఁ గడుపునిండదు పరలోకమురాదు, అబద్ధములను లోకులకుబోధించును. ఆవేదములిట్లు చెప్పుచున్నవి:- యజ్ఞముచేసినవాఁడును ద్రవ్యమును నశించిన పిదప స్వర్గమువచ్చునఁట. అట్లయిన భస్మమైనవృక్షమునఁ బండ్లుపుట్టవలయును మృతినొందినవాఁడు శ్రాద్ధముచేఁ దృప్తిపొందునఁట, ప్రమిదెలోని దీపమాఱిపోయినపుడు చమురుపోసిన వెలుఁగునా! యజ్ఞములోఁజంపఁబడిన మేఁకను స్వర్గమువచ్చునఁట. అట్టిచో మేఁకనుజంపక తనతండ్రినే పశువునుగా నేలఁచేయరు! అనిచెప్ప శిష్యుఁడొకఁడు 'ఇట్టిచో నాకలములుతిని శరీరము నేల జనులు కృశింపఁజేసికొనుచున్నా' రని యడుగ మూఢులు ధూర్తులమాటలనునమ్మి చెడుచున్నారు; ఈజపతపసాదులన్నియు నొక్కసుందరిం గౌఁగిలించు కొన్నఫలమునకుఁ బోలవు. ఊకయున్నదని ధాన్యమును బాఱఁబోసినట్లు దుఃఖముతోఁగూడిన దని దుర్బలులు విషయసుఖములను విడుచుచున్నారు; 'అని శిష్యులకుఁ బోధించుచు మహామోహసభలోనికిఁ జని యాతనికినమస్కరించి కూర్చుండి 'దేవా! నీబంటు కలి నాకగపడియెను వేదశాస్త్రములను మాపి విరోధులంజంపి కాని తమదర్శనమునకు రాఁడఁట. ఆహా! ఏలిక యాజ్ఞనెఱవేర్చినబంటేబంటు. రాజమహిమయే సేవకునికిఁ జేవతెచ్చును. నీసెలవుపై నేనును గలియు వేదములఁ జెఱచుచున్నాము; ఉత్తరాపథమునందలివారు వేదములపేరే మఱచిరి. కొంచెమొఱఁగి యున్ననగ

వారి పొట్టకూటికాధారమైనదిగాని శాంత్యాదులకు సహకారికాదు. కనుక విద్యాప్రబోధచంద్రుల యుత్పత్తికల్లయనినమ్ము' మని మోహుని సంతోషపెట్టి మఱియు నిట్లనియె:— వేఱొక్కటికలదు, ఒక్కమహాత్మురాలయిన యోగిని కలిచేతఁ బీడింపఁబడుచుండినను దాని శిష్యులనయిన మేము తేఱిచూడలేకున్నాము, నీవే యద్దానినడఁపవలయు. అన విని మోహుఁడు అదివిష్ణుభక్తిదేవి, మొదటినుండియు నామీఁదఁ బంతగించియున్నది. చిన్నదైనను దానిం బట్టలేకుంటిని. మనక్రోధాదులముందు దానిపనియెంత! అది కొంచెపుదియని యుపేక్షచేయరాదు, కాలిలోఁగ్రుచ్చుకొన్నముల్లు చిన్నదైనను పరుణమునను దీయకున్నఁ జీముపట్టును. అని కామాదులకుఁ జెప్పి తత్ప్రయత్నముపై నుండెను.

ఇంతలోఁ బురుషోత్తమదేవాలయమునుండి మదమానులు, తల్లియుఁ గూఁతురునైన శాంతిశ్రద్ధలు వివేకునకుపనిషద్దేవితో సాంగత్యమునకు దౌత్యముచేయుచున్న'వారనియుఁ గాముని హితుఁడు ధర్ముఁడు వైరాగ్యాదులంగలసె ననియుజాబువ్రాసిపంపిరి. అదిచదువుకొని మోహుఁడు కోపించి, భయపడనేల, శాంతియెక్కడఁగలదు! బ్రహ్మవిష్ణుమహేశ్వరులే సరస్వతి లక్ష్మీగౌరులను విడువక యెల్లపుడు నశాంతులైయుండ నితరులకు శాంతియెక్కడిది! కాముఁడా నీవుధర్ముని నణచివేయుము, క్రోధలోభులారా మీరుశాంతినిగొట్టుఁడనినియోగించెను. అపుడుక్రోధుడు' దేవా! నాప్రభావమున దిక్కులు చీఁకట్లును జీవనము లచేతనములు నగుచుండఁగా విష్ణుభక్తి శాంత్యాదులెందు నిలుతురు! నేనాశ్రయించిన నరుఁడు నేర్చినవిద్య మఱచును, కన్నులుండి చూడలేఁడు, చెవులుండియు వినలేఁడనియు, లోభుఁడు నాప్రభావముచే లోగిళ్లు గజతురగాది వాహనవైభవము ధనము నెంతయున్నను నింకను గావలయుననియే కోరుదురుగదా యిఁక శాంతి పుట్టుట యెట్లనియుఁ గ్రోధుఁడు, నాప్రేరణముచే నీశ్వరుఁడు బ్రహ్మతల దుంచె నింద్రుఁడు వృత్రుం దునిమె, విశ్వామిత్రుండు వసిష్ఠముని పుత్రులం జంపె నితరులు శాంతినెట్లు పొందఁగలరనియుఁ బ్రజ్ఞలుకొట్టిరి. లోభుఁడు తన భార్యతృష్ణం జూచి నీవావేశించిన నరుఁ డొక్కటియున్న రెండుగోరును రెండున్నవాఁడు పది పదియున్న నూఱు నిట్లు కోటీశ్వరుఁడైనను గోరుచునేయుండును, అట్టిచో నొక్కనికిని శాంతియులవడదు. నీవేశాంతిని జంపెదవని హెచ్చరికచేసెను. క్రోధుఁడు తనభార్యయగు హింసను గాంచి నీసహాయమున నేనెందఱినైనఁ జంపెదను. గుడ్డిమింగువానికిఁ దలుపులప్పడము లైనఁ గావనునట్లు తల్లిదండ్రులను గూడఁ జంపఁదలఁచువాకుఁ దోఁబుట్టువులొక లెక్కకాదు. పిల్లపిల్లతరము దాయాదుల నూర్చినూతఁ

బోయుదునని ప్రగల్భములు పలికెను. వారినలువురను మోహుఁడు చూచి మీరున్న
ఫలము నాకు నేఁడగపడ వలయు, మనతో వైరముగొన్న శాంతిం జంపుఁడని ప్రోత్సా
హపఱచిపంపి యిట్లాలోచించుకొనియెను: శాంతిని జంపనక్కఱ లేదు, శ్రద్ధ
యందతిప్రేమము గలది కావున నామెనుబట్టి చెఱఁబెట్టితిమా యీయెడవాపువలన
శాంతికృశించి చచ్చును. శ్రద్ధం బట్టుకొనుటకు నాస్తికతతగిన దని విభ్రమావతిచే వార్త
యంపిన నామె రాజదర్శనమునకు బహుకాలమునుండి రాలేదు కావునఁగోపించునేమో
యని సందేహింప విభ్రమావతి నన్నుజూడఁగనే మోహుఁడు వెనుకటిదిమఱచి త
న్నేతానుమఱచును, భయపడక రమ్మనియెను. ' నాకుమహామోహుఁడు ప్రియమైన
మగఁడు మఱియు గామక్రోధాదులైన యావంశము వారంవఱు నన్ను విడువనికార
ణమున నిద్రాసుఖమెఱుఁగక యెఱ్ఱవాఱిన కన్నులతోనెట్లు మహామోహరాజు నె
దుటికిరాఁగలనని భయముతోడనే నాస్తికత వచ్చినంతనె రాజు చటాలున నాయు
వతిం గౌఁగిలించుకొని యనునయించి వివేకునితో నుపనిషద్దేవిని హత్తింపనెంచు శ్ర
ద్ధను బట్టి పాషండుల కప్పగించుమని నియోగించెను.

పిదప మిథ్యాదృష్టి (నాస్తికత) శ్రద్ధతోఁ గూటస్నేహము చేసివేదశాస్త్ర
ములలోఁ జెప్పఁబడినది శరీరనాశన కారణమేకాని నిజముకాదు గానినవలమోక్ష
మబ్బినను విషయసుఖ రహితముగాన నేమిప్రయోజనము! అని లెక్కలిబోధలు చే
సి చెవియొఁజెక్కు తెలియరాని దానింజేసి పాషండులకు సమర్పించెను. అవియోగ
మునకోర్వక శాంతి ' తల్లీ! ఉపనిషద్దేవితోడి యెడఁబాపును పాషండసహవాసమును
మామీఁదిఁ బ్రేమదూరమును శాస్త్రముఁబద్ధమను నమ్మికయు నీకెవ్వతెచేసినది! మా
లపల్లియలోని కపిలావువలెఁ బాషండనిలయములలో ఋష్యాశ్రమధర్మములు కులపర్వత
ములు పుణ్యతీర్థములు తపోనిష్ఠాత్ములనువిడిచి యెట్లుండిబ్రతుకఁగలవు, లేదు, నన్ను
విడిచియింతసేపు జీవింపదు కావున నగ్నిలోఁబడి చత్తునని యేడువసాగెను. సఖియై
నకరుణ యామె నోదార్చి ' మోహునకుభయపడి యేతాపసాశ్రమముననో డాగి
యుండును వెదకుదముర మ్మని తీసికొనిబయలుదేఱి మార్గములో నెందునుగానక శాం
తి యింక నెక్కడ తల్లి! యేయాశ్రమమునఁ గానరాదు, విధివశముతప్పింపలేము, సీ
తనురావణుఁడు వేదములను సోమకుఁడు హరించెను, అట్టివారికేతప్పినచో మాతల్లి
సంగతిచెప్పనేల, కానిమ్ము పాషండగృహములలో మాయమ్మనువెదకెద నని కరుణ
తోఁగలసి వెళ్లుచు మార్గములోనొక దిగంబరసిద్ధాంతుం జూచి వాఁడు మహామో
హునిచేఁ బంపఁబడినవాఁడని తెలిసికొని దిస్సమొలవానిం జూడఁగూడదని యొర

మొగమిడుకొని పోవుచు వీనివలనశ్రద్ధవార్త యేమైనఁ దెలియునేమోయని చాఁటునసిలిచి శాంతివినసాగెను. అపుడా దిగంబరుఁడు 'నవద్వారపురమున జీవుఁడున్నాఁడు వానిందెలిసికొనుటయే ముక్తి, నిర్మలముగాని యీదేహమునెంత కడిగినను శుద్ధముంకాదు గావున మునులను సేవించి వారుకోరినవన్నియుఁ జేయవలయును. అనితమయొద్దనుండు తామసీశ్రద్ధనూహించి శ్రద్ధాయనిపిలిచి రప్పించినీవెప్పుడును శ్రావకసంఘమును విడువకుమని నియోగించెను. ఆశ్రద్ధతనతల్లి యేమోయని శాంతిచూచికానందున బౌద్ధాలయములలో వెదుకవలెనని నడుచుచుండ నెదుట బుద్ధాగముఁడు పదార్థముల యందాత్మలేదు, అన్నియు క్షణభంగురములు సౌగతధర్మమున భోగమోక్షములు రెండును గలవు, వనవాసాదులగు నాలుగాశ్రమములతోఁ బనిలేదు నిత్యముసర్వసుఖము లనుభవించుచు నాత్మయస్థిరము గావున నొరులు తమకాంతలనడిగిన నిచ్చిసంతసింప వలె'నని శిష్యునకుబోధించుచు నిల్చి తనయొద్దనుండు బౌద్ధశ్రద్ధనుద్దేసించి శ్రద్ధాయనిపిలిచి 'నీవుపాసకులం గౌఁగిలించుకొమ్మనిచెప్పి మునుపటదిగంబరుం గలిసికొనసరియెను. ఈశ్రద్ధయుఁదనతల్లి కాదని శాంతిగ్రహించి వారివాదమువినుచుండెను.

దిగంబరసిద్ధాంతి బౌద్ధునిమతమున కచ్చెరువంది పదార్థములు క్షణవినాశనములనియు సర్వజ్ఞుఁడగు బుద్ధుఁడు తమకీమత ముపదేశించెననియుఁ జెప్పఁబడినవాక్యములకు క్షణవినాశనుఁడవగు నీవిట్లు మతప్రాబల్యమునకై తిరుగాడనేల సర్వజ్ఞుఁడనుబిరుచునవు నీగురువునకు వానిమాటలే ప్రత్యక్షమైన యెడల నీవునాకుదాసుఁడవని నేననువామాటలను బ్రత్యక్షముచేసికొన్న నేమియని వాదింప వారివారికిఁగలహముపెరిఁగి పిడివాదమునకు దిగిరి. ఇంతలో సోమసిద్ధాంతుఁడు వచ్చి త్రిమూర్త్యాత్మకుఁడగు భైరవుఁడేమాదేవుఁడు, శ్మశానములేయిండ్లు పుఱ్ఱెలేకంచములు ప్రేవులునరములునే కంఠహారములు సిద్ధాంజనమువలన నొకదానితోనొకటి వేఱైనను నీశ్వరునితో మాత్రము వేఱుకాదని కనుఁగొనుచుందుము.' అనిచెప్పుచు నిలువఁబడిన 'నీమతమెట్టిదని దింగబరుఁడడిగెను. కపాలపాత్రికలతోఁ గల్లుత్రాగుచు నరులను జంపి వారిరక్తమాంసములు భైరవప్రీతిగా హోమము చేయుదు'మని వాఁడుపల్కఁ బౌద్ధుడు భయంపడెను. జైనసిద్ధాంతి 'ఇంద్రజాలమునేర్చి నిన్నుమోసము చేసిన వాఁడెవ్వఁడురా' యని యాక్షేపింప 'భైరవునైంద్రజాలికుఁడందువా'యనికత్తిదీసి నఱుకునట్లుభయపెట్టి తనయొద్దనున్న కల్లుత్రాగించి తనతోనున్న రాజసశ్రద్ధను గౌఁగిలించుకొనునట్లుచేసి బౌద్ధుఁడును దిగంబరుఁడును వారివారిమతములు విడుచునట్లుచేసెను.

జైనునకుఁ గల్లుత్రాగునలవాటు లేక యొడలుదిరిగి క్రిందఁబడిన సోమసిద్ధాంతి తననోటి లోని తాంబూలపుఁదమ్మ పెట్టి సేదదేర్చి లేవఁదీసి మేమీమహిమవలన విషయసుఖము లనుభవించుచు నైశ్వర్యములను బొందెదము. ఎంతదూరమునందున్న స్త్రీనైనను దలంపుతోనే రప్పింపఁగల' మని నమ్మించుచు మనముగ్గరము నిపుడు మహామోహునిభటులము, విష్ణుభక్తియాదరమున మహాత్ముల హృదయముల యందున్న శ్రద్ధనుబట్టుకొనవలెను, ధర్ముఁడు నాచాయలనే యున్నాఁడఁట వివేకుని మనము గెలుచు కొనులాగుపొడకట్టుట లేదు. అయినను ప్రాణములున్నంత వఱకుఁబని చేయుట మానఁగూడదు. అని వారికిఁ జెప్పి తనమంత్రదేవతయైన భైరవిని శ్రద్ధనుబట్టి తెమ్మని పంపెను. ఆభైరవిపోయి శ్రద్ధనొకచేతితోను ధర్ముననొకచేతితోను బట్టి యాకాశమున కెగురనగ విష్ణుభక్తి యెఱిఁగి యదలించిన బెగడొంది భైరవివారిని విడిచి నేలఁగూలెను. ఈ వార్త శ్రద్ధచెలియైన మైత్రివిని శ్రద్ధకడకువచ్చుచుండ శ్రద్ధయేకనఁబడి తనపడ్డపాట్లుచెప్పుకొని మైత్రిం గౌఁగిలించుకొని మరలబ్రతికితినని సంతసించి యిట్లనియె: భైరవిచేనన్నిట్లు చేయించినాఁడని మోహునిపై విష్ణుభక్తికిఁ గోపమువచ్చి భాగీరథీసమీపమునఁ జంద్రతీర్థములో నుపనిషత్సంగమమునకై జపముచేయు వివేకునితో, నీవు కామక్రోధాదులను జయింపయత్నించుము. అపుడు వైరాగ్యుఁడు వచ్చును. నేనునువఱి యెఱిఁగి యమనియమాదులం గూర్చుకొని వచ్చి సహాయమొనర్చెదను. ఋతంభరాదులు ప్రబోధచంద్రోదయమునకుఁ బ్రయత్నించుచున్నారు. అని చెప్పుటకై పంపుచుండఁగాఁబోవుచున్నాను. అనఁగా మైత్రి 'నేను ముదిత కరుణ యుపేక్ష నలువురము వివేకున కభ్యుదయముగోరుచు మహాత్ములయుల్లములనుండఁ బోయెదమని యిరువురును జనిరి.

శ్రద్ధ చెప్పిన విష్ణుభక్తిదేవి సందేశమువిని వివేకుఁడు సత్కార్యములు చేయువారికి దైవము తోడుపడునని సంతసించి లోకులు మోహుని చేష్టలకులోఁబడి మోసపోవుచున్నా రని నగచి కాముని జయించుటకుఁ దనపరివారములో సమర్థుఁడైన వస్తువిచారుని బిలిచి చెప్పెను. ఆతఁడు లోకములో నిట్టిట్టిది యని యువతింబొగడి మాంసాస్థులచే నిర్మింపఁబడిన బొమ్మయని తెలియ లేక భ్రమపడుచున్నారు. పలు వేసములు వేసి భూలోకమునకువచ్చిన నరకముఁ జూచి దుర్మార్గుఁడైన మన్మథునిచే మోసపోవుచున్నారు. కామునిదుర్బుద్ధి యడంచెదను. అంటినవాఁడిపోవు శరములుగలవా

నిజయించుటకు నాకుబాణములే యక్కఱలేదు. స్త్రీలశరీరములోని యేహ్యమును పైటఁ బెట్టితినా కాముఁడు తనంతటఁదానే నశించును. వ్యాసప్రోక్తశాస్త్రములు పుణ్యతీర్థములునుండ తరుణియెక్కడ నిలుచును. వానికిఁబ్రధానాంగమైన వనితను దెగడి వానింజదిపెదననిన పిదప క్రోధుంజయింప క్షమను నియోగింప నామె క్రోధము గానున్నపుడు మందహాసముచేసియుఁ క్రూరభాషణము లాడునపుడు కుశలవార్తలడిగియు నెదుటనిలిచితినా క్రోధుఁడెందునిలుచును. వీఁడుచచ్చెనా మదమానమాత్సర్యాదులు వారేచత్తురని చెప్పెను. పిమ్మట లోభుని జయించుటకు సంతోషుని సిద్ధపఱచెను. ఆసంతోషుఁడు 'ఎవ్వరునడ్డుపెట్టని చెఱువులనిండనీళ్ళు చెట్లనిండఁబండ్లు నుండఁగా లోభులు ధనికులయిండ్ల నాశ్రయింతురు. ధనముగడించివడ్డికిచ్చిపెంచి యదిపోయినవెనుక విచారించుట మేలా! మొదట గడింపకుండుట మేలా! వెఱ్ఱులారా! మృత్యువు మీతోఁగూడఁ దిరుగుచున్నదిరా యని యందఱకు బోధించి లోభుని మడియించెననియెను. ఇట్లు వారివారిం జయించుటకుఁ దగిన వారివారిం బ్రేరేపించి యుద్ధసన్నాహముచేసి శుభముహూర్తమున వివేకుఁడు తేరెక్కి రణమునకు వెడలి చంద్రతీర్థమునుండి కనుఱెప్పపాటుకాలములో వారణాసినగరముంజేరి తమరాకయెఱిఁగి కామాదులు పడునలజడిగాంచుచు నాదికేశవాలయము లోనికి స్వామిదర్శనార్థమైపోయి యీతఁడేగదా మరణకాలమున నిక్కడిప్రాణికోట్లను దనలోనికిఁ జేర్చుకొనునని పొగడి గర్భమండపమున నివసించెను.

మోహుఁడును దగినసేనాసన్నాహము చేసికొనిన పిమ్మట రెండుతెగలవారును రంగస్థలమునకువచ్చిరి. అపుడు విష్ణుభక్తిజాలిగొని నేనువీరియుద్ధము చూడలేను, సాలగ్రామతీర్థమున నుందును. జరిగిన యుద్ధవివరమంతయు నాతోనీవువచ్చి చెప్పుమని శ్రద్ధకునియోగించి చనియెను. మహామోహుఁడు వివేకుని వలనఁ దనపరివారమంతయు నశింపఁ గాలూనసిమ్మలేక యెక్కడికో పాఱిపోయెను. కామాదులు దుర్మార్గులయినను వారుసహోదరు లగుటచేఁజావునకు దుఃఖముపట్టఁజాలక శ్రద్ధయీశోకము నాకు విష్ణుభక్తి దర్శనమునఁగానిపోదని యక్కడకుఁ బోయెను. అప్పటికి విష్ణుభక్తి వివేకుఁడు మోహునిచే నెట్లయ్యెనో యని విచారించుచు శాంతిమొదలగువారు చుట్టును ఖిన్నవదనలై యుండఁ గూర్చుండెను. శ్రద్ధవచ్చి విష్ణుభక్తికి మ్రొక్కి శాంతిం గౌఁగిలించుకొని యుద్ధవార్త యిట్లు చెప్పసాగెను:-

నీకోపమునకుఁ బాత్రుఁడైన మహామోహుఁడు తగినట్టు శిక్షనుబొందినాఁడు. ఉభయబలంబులును బొలికలన నిలిచినపుడు వివేకుఁడు నైయాయికునిచేత నీవీపట్టనమును విడిచి యెందైనఁబాఱి పోయి దాగికొనుము. లేకున్న నీప్రాణములు దక్క వని రాయబారమంపఁగా నతఁడు వినక కోపించి పాషండశాస్త్రాదుల వివేకునిసేన పైకిఁబంపెను. అదిగని సరస్వతి వేదపురాణేతిహాసాదులను శైవవైష్ణవ సౌరాగమాదులను సహాయముగాఁగొని వివేకునిసేనలో నిలిచెను. ఏకస్థానమునఁ బుట్టిన వారొకపుడు వైరైయున్నను విరోధులచే నపాయమువచ్చి నపుడు కలసికొనుట సహజముగాన నాసరస్వతికి ముందుభాగమున మీమాంసాదేవి సాంఖ్యన్యాయ కాణాదాదులతో వచ్చినిలిచెను. వీరందఱికిని జన్మస్థానము వేదమేకదా! నెత్తుటేర్లువాఱఁబోరి సదాగమాదుల భయంబునఁ బాషండచార్వాకాదులు మ్లేచ్ఛదేశముల నాశ్రయించిరి. దిగంబరకాపాలికాదులు పామరులైన యాభీరాదులతోఁ గలిసిరి. మీమాంస నాస్తికతర్కాదులనడంచెను. వస్తువిచారుఁడు కాముని సంతోషుఁడు తృష్ణాదులను దక్కినవారు తక్కినవారిని దెగటార్చిరి. మోహుఁడెక్కడికో పాఱిపోయెను. వివేకుఁడు విజయలక్ష్మీ కరగ్రహణమునకై పట్టణముం జేరెను. ప్రబోధచంద్రుఁడింకఁ బుట్టును గాని మనస్సు జీవించునట్లుతోఁచదు. పుత్రశోకమగ్గలమై యున్నాఁడు. అనిశ్రద్ధచెప్పఁగాఁ, గూఁకటివేఱుండఁగాఁ జివళ్లు త్రుంచినట్లు మహామోహునివిడిచి పరివారమునుమ్రించినారు. శత్రుశేషముండఁగూడదు. అనివిష్ణుభక్తి మనస్సు నూరార్చుటకై వేదాంతసరస్వతినిబంపెను. కామాదులగు పుత్రులకొఱకు హింసాదులగు కోడండ్రనిమిత్తము నసూయాదులగు కూఁతులకై యేడ్చి మూర్ఛవోయిన మనస్సునకు సంకల్పుఁడువచ్చి శైత్యోపచారములొనర్చి సేవదేర్చినంత దెలివివచ్చి ప్రవృత్తియను పెద్దభార్యనుబిలిచెను. పుత్రశోకముచే నామె మృతినందిన దనిపలుకు సంకల్పుని మాటలకగ్నిలోఁబడి తానుంజావ బ్రయత్నించు సమయమునకు సరస్వతియక్కడకువచ్చి 'యింత సాహసముచేయనేల యాఁడవారికిఁగాని యిట్టిచావు నీకుఁదగదు. పుట్టువునకుం జావునకెప్పుడును అంకెయనియెఱుఁగవా! నూఱుకల్పములు బ్రదుకు బ్రహ్మమొదలగు వారెయెందఱో గతించుచుండిరి. అట్టిచో పాంచభౌతికమైన దేహమునిలుచునా! బ్రహ్మనిత్యము • తక్కినదియనిత్యమని తెలిసినచో నీదుఃఖమంటదు. అని చెప్ప 'అమ్మా! నీమాటలువినియు లోనిసంతాపముచే వివేకమునుబొందఁ జాలకున్నా' నసిమనస్సు

పలుక 'వత్సా! నీకేకాదు, ఈభ్రాంతి స్నేహదోషమున సమస్తజీవులకును మోహసంపర్కమునవచ్చుచున్నది. ఇదియే యనర్థమూలము. నీవుమరణప్రయత్నముమానుము. పెంచుటకొఱకెన్నియో కష్టములుపడినవారు చచ్చిన విచారమ్మేలవొందెదవు!' అని సరస్వతి నుడువఁ 'గడుపునఁ గన్నవారు చచ్చిన నేడువకుండఁ జాలను, మఱియుఁ గడపట నీవర్ణనమైన కృతార్థుఁడనైతినేని నాప్రాణములు నిలువవు' అని వగచుమనస్సుతో సరస్వతి 'పిల్లి యింటికోడిని దినినప్పటిజాలి వేఱొకదానిందినినప్పుడుండని నడుమున నీవు గర్భవాసమునకై వగచెదవు. చిరకాలము పెనవైచి ముడివైచిన మోహగ్రంథివీడుటకును దుఃఖవ్రణము మానుటకును సచింతయేమందని, మునులుచెప్పిరి. ఇతరులకుఁ జెప్పరానిది నీవు దుఃఖములోనుండుటచే నీకుఁ జెప్పుచుంటిని, బ్రహ్మనుగాని హరినిగాని హరునిగాని త్రిమూర్త్యాత్మక పరమస్వరూపమునుగాని హృదయమునందుంచిన నీదుఃఖశాంతియగును. పిదప హృదయకమలమున నీవారశూకమువంటి రూపమునఁ గనంబడు శలాకయందు భావనశక్తి ముంగుచ్చుట, స్త్రీపురుషభేదము లేక కోటిసూర్యకాంతిని వెలుఁగు వెలుఁగుంగనుట మొదలగు బ్రహ్మోపాసనసాధనములనేకములున్నవి. ఈమార్గమవలంబించితివా జిహ్వకు జిడ్డంటని విధమున నిన్ను మోహము విడుచునని చెప్పిన పిమ్మట మనసు నిర్మలహృదయుఁడైన, వైరాగ్యుఁడు 'సృష్టికర్త కలువరేకుకంటెను బల్చనైన తోలొక్కటి శరీరముపైఁ గప్పకున్న పైనమూఁగు గ్రద్దలను నక్కలను దోలుకొనశక్యమగునా! ధనము దేహము భార్య మున్నగునవి దుఃఖకారణములని మూఢులెఱుంగలేరని పల్కుచు సమీపింప మనస్సుకౌఁగిలించుకొని 'కొడుకా! పుట్టినతోడనే నన్ను విడిచిపోయినందున నేను వెఱ్ఱివాఁడనై యుండి యిపుడు నిన్నుగాంచి తెలివినొందినాఁడను. అనిన వైరాగ్యుఁడు 'నీవట్లు తలఁపకుము దారిలో బాటసారులు సముద్రములో నావలను గలసికొని విడుచుండునట్లె బంధువులు తల్లిదండ్రులు మొదలగువారు సంసారములోఁ గూడి యెడఁబాయుచుందురు! ఇదియొక వింతకాదు. అని తెల్పఁగా మనస్సు వెనుకటికథలు జ్ఞప్తికిఁ దెచ్చుకొని యవియన్నియు నెండమావులనువలె భావించెను.

పిమ్మట సరస్వతి నీవు గృహస్థాశ్రమధర్మముఁను విడువకుము. సంసారయోగికి భోగమోక్షములు రెండును గలవు. కనుకనె యీశ్వరుఁడు మాయాదేవిని బ్రహ్మ సరస్వతిని విష్ణువు లక్ష్మిని వీడరు. నీవు నివృత్తిగృహిణిగా నుపనిషద్దేవీసహితుఁడ

యిన వివేకుఁడు యువరాజుగా శమదమాదులు పరిచారకులుగా విష్ణుభక్తి సహాయము గాఁగల మైత్రిమొదలగు సోదరీమణులకుఁ గనులపండువుగా నుండుము మరణమునొందిన వారికుదకక్రియలొనర్చి స్థిమితుఁడవై యుంటివా జీవుఁడును నిజప్రకృతింగూడును. అని చెప్పిచనియెను.

దివ్యచిత్తమున విష్ణుభక్తి యీవృత్తాంతము గ్రహించి శ్రద్ధను జీవునికడకును శాంతిని వివేకునికడకును బంపెను, జీవుఁడు శ్రద్ధను వివేకునిదీసికొని రమ్మనిపంపెను. వివేకుఁ డుపనిషద్దేవిని దీసికొనిరమ్మని శాంతిని బంపెను వారిరువురును మార్గమధ్యమునఁ గలసికొనిరి. సంతోషముగానున్న శ్రద్ధను శాంతి నీసంతోషమునకుఁ గారణమేమి నీవెందుఁబోవుచుంటివని యడిగెను. మోహాదిదుష్టవర్గనాశనముచే జీవేశ్వరుఁడు సంతోషముగా నున్నందున నేను నట్లుంటి నని శ్రద్ధపలికెను. అపుడుశాంతి జీవునకు మనసుపై నిపుడెట్టియభిప్రాయమున్నది? రాజ్యముస్వామియేయేలునా? మాయాదేవిపై నెట్టియభిప్రాయము గలిగియున్నాఁ' డనియడిగెను. పుత్రీ! చెఱలోనున్నవానికిఁ జెఱపెట్టి నతనిపై నెట్లుండునో యట్లీశ్వరునకు మనసునందున్నది. రాజ్యముతానేయేలును. మాయయే యనర్థకారణమని దానిని మొదటికేతునుమాడఁ జూచుచున్నాఁడు. నిత్యానిత్యచింతయను భార్యంగూడి వైరాగ్యుని స్నేహముచేసి యమాదులాసన్నవర్తులు శమాదులు పరిచారకులుగాఁగా నిష్కంటకముగా నేలుచున్నాఁడు. వైరాగ్యోదయమైనప్పటినుండి పురుషుఁడు బంధమూలంబని పాపమునకువలెఁ బుణ్యమునకు వెఱచుచున్నాఁడు. నిష్కామంబైనఁ గొంతసుకృతచింతకియ్యకొనును, ఇట్టి స్థితిలోఁ జీవునిగాంచి ధర్మఁడు తానుగృతకృత్యుఁడనని విడివడినాఁడు, మోహుఁడు పలాయితుఁడై వివేకున కుపనిషచ్చింత వదలింపఁజూచి మధుమతితో దూరదృష్టి దూరశ్రవణములను జీవునికడకనిపెను. ఆయింద్రజాలమువలన స్వామి దూరమునఁ గలిగినధ్వనివిని భూమిలోఁబాఁతఁబడిన నిక్షేపముగాంచి తలఁచినంతనె బహుదూరము నడచు శక్తియబ్బి యొకపట్టనముచేరి యందలి స్త్రీలుచేయునుపచారములకు లోపడి మాయావరణముకాఁబోఁగా సమీపవర్తియైన తర్కుఁడను మంత్రి యిది యింద్రజాలము దీనినమ్మకుమని చెప్ప మధుమతింధిక్కరించి స్వస్థానమునమండి వివేకునిబిలువనంప నేనేగుచున్నాను. అనిశ్రద్ధపలుక నేనుపనిషద్దేవింబిలుచుటకై యేగుచున్నానని శాంతిమపివిన నిరువురుంజనిరి.

ఈశ్వరుఁడు విష్ణుభక్తివలన క్లేశము మమత క్రోధము తృష్ణ సంసారపాశములు మున్నగు వానికిదొరకక సౌఖ్యముగానుంటినని సంతసించు సమయమున వివేకుఁడు శ్రద్ధతోవచ్చి పురుషునకు మ్రొక్కెను. 'నీవుమాకుపదేశకుండవు నీకుమేము మ్రొక్కవలయును, ధర్మమువిడిచి నష్టసంజ్ఞులై మున్ను మునీంద్రులు పుత్రులచే బోధింపఁబడినట్లు నీచేమేము మేల్కొంటిమి. కావననీవు గురువవు. అని స్వామి వివేకునిఁగొనియాడుచుండ శాంతిగీతాదేవికడ తర్కవిద్యాభయమున డాఁగియున్న విష్ణుభక్తికడకువెళ్ళి యింతకాలముపేక్షించియున్నాఁడని నీవు వివేకునిదూఱకుము, ప్రబోధోదయమును సహింపని మోహాదులొనర్చిన కుట్రలచే నింతజరగినది. నాపాట్లు నీవు వినలేదు. కుతంత్రములుచేసిన వారునశించిరి. ఒండుతలంపక పిలిచినపుడే వివేకునియొద్దకురమ్మని పిలిచికొనిపోవుచుండెను. ఆయుపనిషద్దేవి 'నాతో భగవద్గీత నీపెసిమిటియు జీవుఁడునడిగిన ప్రశ్నలకుత్తరములు చెప్పితివా నీకుఁ బుత్రుఁడు కలుగునని వాక్రుచ్చె సిగ్గులేకమగవారి మాటలకెట్లు సమాధానముచెప్పుదు' నని శాంతినడుగ 'నిదివఱకు విష్ణుభక్తి జీవునితో నిదియేచెప్పినది నీవువారిసందేహము దీర్పుమని చెప్పుచు సభలోనికిం దెచ్చిన నామెస్వామికి మ్రొక్కి వివేకునియట్లె జీవుఁడుపనిషద్దేవిని గొనియాడినయనంతరము వివేకునకు సమస్కరించి కూర్చుండఁ బురుషుఁ డిన్నాళ్ళెక్క డెక్కడనెట్లెట్లు గడపితివని యడుగ నతనికాయువిద యిట్లనియె:—

మఠములఁ రచ్చలు మొదలగు పలుచోట్లఁగడపితిని. పురాణార్థవేదులని వాదులని పెక్కండ్రు పరధనాపేక్షితులు నామాటలకర్థము తెలియక కొట్టుకొనిరి. పిమ్మట పుస్తకములకట్టలు మెండుగాఁగల యజ్ఞవిద్యయొద్దఁ గొంతకాలముండవలె నని పోయి 'యీప్రపంచమెవ్వనిలోఁబుట్టునో, పెరుఁగునో, నశించునో, ఎవ్వనిప్రకాశముచేఁగనఁబడునో పుణ్యాత్ములెవనివలన భవనాశనులగుదురో యట్టి యీశ్వరునాశ్రయించి యుంటి' నని నేనుబలుక 'నక్రియుం డగుపురుషున కీశ్వరత్వమెట్లువచ్చె నిది మాకసమ్మతము. నీవిచ్చటనుండఁ దలఁచితివేని గర్తయు భోక్తయునైన పురుషుని స్మరింపుమని యామె యాక్షేపించినది. అనవుడువివేకుఁడునవ్వి 'హోమధూమకలుషితయైన యజ్ఞవిద్య దుష్పాండిత్యము! ఇనుము సూదంటుఱాయిచేఁ గదలునట్లీశ్వరప్రేరితమై మాయ జగంబులు సృష్టించును, దీనింగలుషాత్ములు కానలేరు. కర్మలచే సంసారాంధకారము చెడునా! అట్లయినఁ జీఁకటివలనఁ జీఁకటిపోవలయును. స్వ

భావముచేఁ దమోమయంబగు జగంబెవ్వనిచేఁ బ్రకాశించునో వానింజెలియుటతప్ప
మృత్యువుం గెలుచు నుపాయములేదు. అనియెను. 'అమ్మా మఱియు యజ్ఞవిద్య యే
మన్న దని యీశ్వరుఁడడుగ నుపనిషద్దేవియిట్టులనియె:— ఓసి నిన్నుజూచి సాహి
తులు కర్మకాండవిడిచిపోదగుదురు కావున నీవుపొమ్మని నన్నుఁబంపెను. పిమ్మటమీ
మాంసయొద్దకేగి యజ్ఞవిద్యయొద్దనలె నని యుండఁదలఁచిన నామె తనశిష్యులంజూ
చి యీమెంగొన్నినాళ్లిచటఁ గర్మోపయోగార్థముండనిండనియెను. అంతఁ గుమారి
లుం డీయువిదయుపయుక్తకర్మఁడైన పూరుషుని బొగడదనియెను. రెండవాఁడు పు
రుషు లిరువురుకలరాయని ప్రశ్నింప నొక్కఁడు కాంతులుగలిగినవాఁడును వేఱొక్కఁ
డునిష్కాముఁడును గలఁడని కుమారిలుండనియె. పిమ్మట నేనుతర్కవిద్య కడకేగ
నక్కడివారు కుశంకలుచేసి పరమాణువులో విశ్వముపుట్టెనుగాని యీశ్వరునిలోఁబుట్టె
నంటివేమని నన్ను నిందించిరి. అనవుడు వివేకుఁడు పాపాత్ముగాండ్రైన తర్కవిద్య
లు మూఢులవలెఁ బ్రేలినవి, నిష్కళంకుడైన పూరుషునకు వికారమెక్కడి దనియెను.
మరల నుపనిషత్తిట్లుచెప్పినది:— పిమ్మట వారునన్ను గొట్టితఱుమ దండకారణ్యమా
ర్గమునఁబడిపరుగెత్తుచుండ హరిభృత్యులు తర్కవిద్యలం దన్ను తఱిమిరి, గీతకన్యవచ్చి
యమ్మాయని కౌఁగిలించి నీవు విచారింపకుము నిన్ను జిక్కుపఱచినవారిని స్వామిశిక్షిం
పకమానఁడని యాశ్వాసించెను; అని యామెచెప్పినదంతయువిని 'అమ్మా నీమాటల
వలన నేనే పురుషుఁడనైనట్లు తేలుచున్నది, యిదినిజమేనాయని స్వామియడుగ 'ఒ
క్కసూర్యుఁడె నీటిలోఁ బ్రతిబింబించి యిద్దఱుగాఁదోఁచినట్లు మాయవలన నీవు రెం
డుతెఱగులైతివిగాని భేదములేదని యాయతివనుడువ వివేకునడిగి తత్త్వమసీతి వాక్య
ములవలన నిశ్చయమని తెలిసికొని వారిరువురుచెప్పినవాక్యములు తలపోయుచుజీవుం
డుండ నిదిధ్యాసంబువచ్చి రహస్యముగ నుపనిషత్తుంబిల్చి 'వివేకునిసమీపవర్తినైననీ
గర్భమున విద్యయను కన్యయుఁ బ్రబోధచంద్రుఁడను పురుషుఁడునుగలరు. సంకర్షణవి
ద్యచే విద్యను మనస్సునసంక్రమింపఁజేసి ప్రబోధచంద్రుని స్వామియందుంచి వివేకుని
తో నీవునాయొద్దకురావలసినదని విష్ణుభక్తి చెప్పినట్లు చెప్పిపోయెను. ఉపనిషద్దేవి
యట్లేయాచరించినది.

పురుషుఁడు ధ్యానముననుండ విద్యపుట్టిమోహాదులంజంపెను. ప్రబోధచంద్రుఁ
డుద్భవించి సకలసంశయములనుండి యంతఱునేఁటినుండి విముక్తులగుదుగాక యంచువ

చ్చి పురుషునికి మ్రొక్కెను. వానిం గౌఁగిలించుకొని జీవుఁడు శాంతిశ్రద్ధాదులను మీమీ యిండ్ల మునివృత్తి నుండి సుఖింపుఁడని పంచెను. అంతట విష్ణుభక్తి వచ్చి మోహుని దుష్కృత్యము వలన బహుకాలమునకును నీదర్శనలాభము కలుగలేదని చెప్పి నీకృపవలన నిట్టివాఁడనైతినని జీవుఁడు కొనియాడిన పిదప సుజ్ఞానసింహాసనమున కర్తనినభిషేకించి వివేకుని మంత్రిం జేసిన * రమపురుషుఁడు నిరుపమానముగ సదానంద సామ్రాజ్యమేలుచుండెను.



* ఈశబ్దమునకే యీకథయందంతటను పురుషుఁడు, జీవుఁడు, స్వామి, ఈశ్వరుఁడు మొదలగు శబ్దములు వాడఁబడినవి.

మిథిలాపురమేలు జనకునకు యజ్ఞభూమి దున్నునపుడు సీతయను కన్యక దొరకెను. ఆమెను గూఁతువలెఁ బెంచినందున జనకునకు ధర్మపుత్రికయై జానకి యని పిలువఁబడు చుండె. మిక్కిలిచక్కని యక్కన్యయాడువచ్చినపిమ్మట, దేవతలప్రార్థన నంగీకరించి రాక్షససంహారమునకై శ్రీహరి దశరథునకుఁ బుత్రుఁడై యయోధ్యలో రాముఁడనుపేర నున్నాఁడనివిని యతనిమోహించినది. బలవంతుఁడు స్నేహితుఁడునైన రావణుఁ డొకవేళఁదన కిమ్మని యడుగవచ్చిన నొకనిపై మనసుదగిలిన తనముద్దుకూఁతును రెండవవాని కిచ్చుట కిష్టములేనియు రావణునకుఁ గోపమువచ్చు నని భయమునుగలజనకుఁడు, బ్రహ్మతోఁ బ్రతిఘటించి రెండవస్వర్గమును నిర్మించినవిశ్వామిత్రుని సీతను రావణుఁ డడుగకమున్న రామునకు వివాహముచేయు మని కోరెను. ఇంద్రాదులును రాక్షససంహారము రామునిచే మొదలుపెట్టించుమని యావిశ్వామిత్రునేకోరిరి. ఈయిరువురి కోరికలను నెఱవేర్చుటకై కౌశికుఁడు తానొకయాగము చేయుచున్నా ననియు నదిచూచుటకై నీవుసకుటుంబముగా రావలయు ననియు జనకునకు వార్తనంపెను. తత్క్షణము జనకుండును తమ్ముఁడగు కుశధ్వజు నింటనుంచి పురోహితుఁ డగుశతానందునితో సకుటుంబముగా విశ్వామిత్రునియాశ్రమమునకు వచ్చెను. కౌశికుఁడు తనయాశ్రమమునఁ జెలులతో విహరించు సీతకు రాక్షసబాధలేకుండునట్లు రాక్షసాంధంకరణము లనుమణికంకణములను జేతులకుఁ దొడుగుకొమ్మనియిచ్చి దశరథునిగూడ సకుటుంబముగాఁ బిలుచుటకై తానే బైలుదేఱివెళ్ళెను.

రావణుఁడును జనకునియొద్ద సౌందర్యవతియైన కన్యకయున్నదని విని యక్కన్యవిషయములగు వృత్తాంతములారసి రమ్మని ముందుశుకుని బంపి పిదప జానకిని దన కిమ్మని జనకు నడుగుటకే సారణుని బంపెను. మిథిలనుండి వచ్చుచున్నశుకుని దారిలో సారణుఁడు కలసికొని తానును రావణుని సెలవుననుసరించి వచ్చుచున్నకార్యను జెప్పఁగా శుకుఁడు 'సారణా! సీతరాముని యందెక్కువ యనురాగమును గలిగియున్నది రావణుఁ డడుగకముందె సీతను రామునకు వివాహము చేయుమని జనకుఁడు కోరఁగా విశ్వామిత్రుఁడు జనకుని సకుటుంబముగాఁ దనయాశ్రమమునకుఁ గొనిపోయి తానుదశరథరాములను దీసికొనివచ్చుటకై యయోధ్యకు వెళ్ళెను. జానకి రావణుని నెఱుఁగకున్నను లోకములన్నియు జయించినవాఁ డనుకథలు వినియెయుండును గావున మనము రామునిమీఁది యనురాగమును రావణునిమీఁదికిఁ ద్రిప్పవలయును. రాక్షసులు స్త్రీలను బలవంతముగా హరింతురనువాడుక కలిగియున్నందున మనరాజు రామవేషము దాల్చి సీతను హరించి లంకలోనికిఁ గొనిపోయినవో నతని

మైశ్వర్యముం జూచిన నామెయే వరించును. కావున విద్యుజ్జిహ్వునకుం గౌశిక వేషమును మనరాజునకు రామవేషమును వేసి జనకుని యొద్దకుం బంపవలయును. నేనీ వృత్తాంతము రాజుతో విన్నవింతును. నీవయోధ్యనుండి విశ్వామిత్రుండు రాకుండ మార్గము నిరోధింపం దాటకతోం జెప్పుమనియతనిం బంపి తాను లంకకుం బోయెను.

సారణుండును శుకుండు చెప్పిన యుపాయము చాలమంచి దని తలంచుచుండం దాటకయే యావైపునకువచ్చెను. ఆబిడను గాంచి సారణుండు మ్రొక్కి యెక్కడికివెళ్ళుచున్నావని యడిగిన నిట్లనియె:—విశ్వామిత్రుండు, తనచేయుయజ్ఞమునకు భంగముచేయకుండ మారీచాదులను వారింపుమని తనమేనగోడలికొడుకగు పరశురామునిచేత మనయేలికకు వార్తనంపెను. ఇరువురును శివభక్తులగుటచేం బరశురాముని మాట మనరాజును మన్నించి యజ్ఞభంగము చేయవల దని మారీచునితోం జెప్పుటకు నన్ను బంపంగా నేను బోవుచున్నాను. అనిన సారణుండు రావణుండు కోరకముందె సీతారాముల వివాహమునకై జనకుండు పన్నిన యుపాయము సుమీ యిది! యని తాటకతోం జెప్పంగా నామెయు నేను సీతను బల్మిని హరించుకొని వత్తునా యని యెనుగాని బలాత్కారముచే సీతకు రావణునిపై ప్రేమము కలుగదనియుం దనస్నేహితుండైన జనకునిట్లవమానించుట మనరాజున కిష్టముండదనియు నిదియునుంగాక రంభయిచ్చిన శాపమున మనప్రభువు స్త్రీలను బలాత్కారముగా హరియింపరా దనియు బదులుచెప్పెను. విశ్వామిత్రుం డయోధ్యనుండి దశరథుని సకుటుంబముగాం గొని వచ్చు మార్గమున రాత్రి నిద్రపోవుచున్నపుడు మారీచునిచేం జంపించితివా రావణుండు రామవేషమున జానకిని హరించునని సారణుండు తాటక కుపాయముచెప్పంగా నొకరిని వంచింపందలంచినవారికిం బ్రతివంచన యిట్లే చేయవలయు నేను నీవుచెప్పినపని తప్పక యొనర్తు నని తాటకయు బయలు వెడలెను. ఇందుజయము నిశ్చయము కాదు కావున మారీచునకుం దోడు సుబాహుండు మొదలగు మాయావులనుగూడం బంపుమాయనితాటకతోం జెప్పి సారణుండును లంకకుం బోయెను.

రావణుండును విశ్వామిత్రువేషముతో విద్యుజ్జిహ్వుండును లక్ష్మణవేషముతో సారణుండునురాంగా తానురామవేషము దాల్చి 'చీ! సీతకొఱకై త్రిలోకజేతనైన నేనీనీచమానవరూపమును ధరించితిని శివభక్తుండగు జనకుని యెదుటం బ్రతాపము జూప నిష్టపడక వానిపుత్రికై యీయకార్యముచేసి లజ్జామానములు పోంగొట్టుకొనుచున్నా'నని సిగ్గుపడుచుండ సారణుండు దమయంతికొఱకు కింద్రాదులు మానవరూపములు దాల్చలేదా! నీకు నీకిది నైచ్యముగా దని సరిపుచ్చెను. విద్యుజ్జిహ్వుండును దన

లో దమయంతి యింద్రాదులకు దొరకనట్లు సీత యీతనికి దొరకదు కాఁబోలు న నుకొని రావణునితో సీతరామునిపై మక్కువగా నున్నందునను స్నేహితుఁడగు జన కునియెడల నీవుప్రతాపముగఁబఱచనివాఁడ వగుటను మన కింతకంటె వేఱుపాయము లే దని చెప్పి విమానము మీఁదఁ గూర్చుండఁ బెట్టెను. నావలె నిదియును రహస్యవేష ముగా నున్నదని రావణుఁడు తలంచునట్లావిమానమును మబ్బులలో నెవ్వరికిని గనఁ బడకుండ సారణుఁడు నడిపింప గగనమున బయలుదేఱెను. కైలాసమునకు భుజాబ లమును దిక్పాలురకు బాణబలమును జూపించిననేను జనకుని కీమానవరూపమును గనఁ బడఁజేయుచున్నానని రావణుఁడు తలంచుకొనుచుండ సారణచోదితమగు విమాన ము కౌశికీతీరమునకు వచ్చెను. అంతట నక్కడ దిగి తాము తిరిగి వచ్చువఱకు విమా నమెవ్వరికి నగపడకుండ భద్రపఱచి తిరస్కరిణీప్రభావమునఁ దామెవ్వరికంటఁబడకుం డ లోకములోని జనుల మాటలన్నియు వినుచు రహస్యముగాఁ దిరుగుచుండిరి.

విశ్వామిత్రశిష్యుఁడును శతానందశిష్యుఁడు నైన సత్యవ్రతదేవవ్రతులు సమిదా హరణమునకైవచ్చిరి. జనకుఁడు కౌశికాశ్రమమున నింకనెన్నినాళ్లుండు నని దేవవ్ర తుఁ డడుగ విశ్వామిత్రుని యజ్ఞావభృథస్నానమువఱకునని సత్యవ్రతుఁడు చెప్పెను. మాయావులైన రాక్షసులు కాచుకొని యుందురుగదా యాగమెట్లుచెల్లునని దేవవ్ర తుఁడు ప్రశ్నింప 'ప్రతిస్వర్గముచే దేవతలుభయపడునట్లుచేసి క్రోధుఁడైన మాగురువు గారిని స్వయముగా విధాతవచ్చి చేయి పట్టుకొనెను. అట్టివానికి రాక్షసులేమిలెక్క యని కౌశికశిష్యుఁడుత్తరమిచ్చెను. సీతను జనకున కీయఁ దలఁచెననియు రావ ణుఁడుగూడ నడుగఁ దలఁచె ననియుఁ బ్రసంగము తెచ్చి రావణుఁడు బలశాలి, సుశీ లుఁడు త్రిలోకములు జయించినవాఁడు కైలాసమును బంతివలె నెత్తినవాఁడు దేవతల ను బందెవైచెను శివభక్తుఁడు గనుక తగినవాఁడని దేవవ్రతుఁడు చెప్ప 'రావణుఁ డెట్టి గొప్పవాఁడు? కార్తవీర్యుని కోడెను వాలిచంకలో నిమిడెనా' డను సత్యవ్రతుని పలుకులకుఁ గోపించి రావణుఁడు విశ్వామిత్రశిష్యుని దగడుచు శతానందశిష్యుని బొ గడుచు తన్నలుప్పఁడని చెప్పిన సత్యవ్రతుని పలుకులకుఁ దానే సమాధానము చెప్పుకొ నుచుఁ గౌశికాశ్రమముచేరి జనకుని జూడవలెనని నడచి నందనోద్యానమువలెనున్న యచ్చటి వినోదములఁ గాంచుచుండెను.

ఒక్కచో సీత రాత్రిస్వప్నములో రామునిగాంచి విరహవేదనచేఁ బొరలింట శీలవతి సుచరిత యను చెలులు వెంటనంటియుండ శైత్యోపచారములచే సేదదేర్చక దుః ఖించుచుఁ గలలోఁ జూచిన రూపము నే పటమునందువ్రాసి చూచి యానందించుచుం

డెను. అప్పుడు రావణుఁడు వారిమాటలు విని తిరస్కరిణీప్రభావముచేఁ గనఁబడకుండి వారెవ్వరో కనుఁగొనఁ దలఁచెను. కౌశికుఁ డిచ్చిన కంకణముల ప్రభావమున సీతకనఁబడదుకాని తక్కిన యిద్దఱు నగపడుచున్నారు, శరీరము కానఁబడకుండ వినఁబడు సీతపలుకులు విని రావణుఁడు మునీశ్వరుల యాశ్రమవ్యవహారముల కచ్చెరుపడుచు నామె యెవ్వతెయో విరహోత్కంఠిత యనిగ్రహించి చెలులసంభాషణవలన సీతయే నని యెఱిఁగి పటములో నామె వ్రాసిన దెవ్వరినో యనునూహతోనుండి తాను గాదను దుఃఖమును ముమ్మరముగానుండ క్రమముగా వారిసంభాషణయే సీతతనకగపడని కారణము దెలుప నెట్లయిన జానకిచేతికంకణములు హరింప సారణు నుపాయమడిగెను. సారణుఁడు బ్రాహ్మణవేషము వేసికొని 'నేనయోధ్యావాసుఁడను బ్రాహ్మణుండను మార్గాయాసమునొందియున్నాను నన్నునీడకుఁ బిలిచి నీదవేర్పవలయు'నని యాస్త్రీలున్నచోటికేగి నీవృత్తాంతమేమని వారడుగ దశరథపుత్రుఁడు రాముఁ డని యుండువాఁడు వానికి నేను స్నేహితుఁడననుమాట సీతవిని రాముఁడిప్పుడు లేఁడా యతని కేమియాపదవచ్చె నని తొట్రుపడుచున్న నోరెండినవానివలె సారణుఁడూరకుండెను. దాహముత్రాగి రామునివృత్తాంతము చెప్పుమని జానకి మంచినీరు దప్పింప స్త్రీలిచ్చిననీరు త్రాగరాదని యేమేమో మోసముచేయ సారణుఁడు తిలపెట్టెను. సీతకు భయమెక్కుడై 'ఎవారైనను రాముని శుభవార్త చెప్పిరేని యీ నాచేతినున్న మణికంకణము లిచ్చెదనని పలుకఁ దానువచ్చినదందులకే కావున 'నేఁట రేపట రాముఁడు విశ్వామిత్రునితో నిక్కడకువచ్చుచున్నా' డని చెప్పినతోడనె సీతకంకణములు తీసివాని కిచ్చుచుండఁగా 'నత్రిమహర్షి యనసూయతో వచ్చినాఁడు వారికి నమస్కరించుటకై రావలయు' నని జనకుఁడు సీతయొద్దకు వార్తయంపఁ దొందరగా నామె చిత్రఫలకము నక్కడ మఱచి తండ్రియొద్దకుఁ బోయెను. కడియములుతీసి సారణునకిచ్చుచుండఁ జేయియును దిరిగిపోవుచుండ వేణియును మాత్రమే రావణుఁడు చూచెను. సారణుఁడు చిత్రఫలకమును మణికంకణములును రావణున కిచ్చెను.

అయోధ్యనుండి విశ్వామిత్రుఁడు దశరథుని సపుత్రబాంధవ పరివారముగాఁ దీసికొని వచ్చుచుండ మధ్యమార్గమునఁ దాటకయడ్డువడ నది రాక్షసియైనను స్త్రీయని రాముఁడు సంశయింపఁ బొదిలోనిబాణము తనంతటనెపోయి సంహరించి మరలవచ్చి చేరెను. సుబాహుఁడు మాయాజాలము పన్ని మబ్బులచాటునున్నను రామబాణము వానిం దెగటార్చినది. మారీచుని నొక్కశరము సముద్రములోఁ బడునట్లు నూ

కొమమ విసిరివైచినది. కరాళుఁడు తప్పించుకొని పాఱిపోయి సముద్రములోఁ బడిన మారీచుఁడు జీవించియుండెనో లేదో యని మహేంద్రపర్వతముపై నెక్కి చూచుచుండ మారీచుఁడు సముద్రములోనుండి బైటఁబడి వచ్చుచుండెను. వారిద్దఱును గలసికొని వారివారిపరాభవమును రామబాణశక్తియుఁ జెప్పుకొని యిట్టిస్థితిలో రావణుఁ జూడఁబోఁ గూడదు రాముని సంహరించునుపాయము లాలోచింపవలయునని యిరువురును విశ్వామిత్రాశ్రమమునకు రెండుక్రోసులదూరములో విడిసియున్న రాముని యొద్దకు వెళ్ళిరి. మార్గశ్రమచే బడలి నిద్రించు తండ్రినిగాని తమ్ములనుగాని లేపక తానొంటరిగా రాముఁ డుదయమున ధనుర్బాణములు పట్టుకొని యడవిలోనికి వెళ్ళెను. అదిచూచి యతని చెలికాఁడు పింగళుఁడు కొంతపరివారమును సహాయముగా వెళ్ళుమని పంపి వెనుకఁ దాను నెమ్మదిగా నడచుచుండెను. మారీచుఁ డాసమయమునఁ గరాళునకుఁ బింగళవేషము వేసి తాను విశ్వామిత్రశిష్యుఁడు కాశ్యపరూపముఁదాల్చి మాయాసీతను జెలులను బుట్టించి ముందుఁగొంతదూరములోనుండి కరాళునితో నీవెట్లయిన రాముని నాసమీపమునకుఁ దీసికొని రమ్మని చెప్పెను. అపుడు కరాళుఁడు 'చెలికాఁడా! నన్నడవియేనుఁగు పట్టుకొన్నది. రక్షింపు' మని యఱచెను. ఆరోదనము పింగళుఁడే చేసినట్లు రాముఁడు తలఁచి 'వచ్చుచున్నాను నేనేనుఁగు నిదిగో సంహరించుచున్నా' నని మాఱుపలుకుచు నావైపునకుఁ బోయి యొకరాతిమీఁదఁ బింగళునివలె మూర్ఛపడియుండ సమీపించి యుత్తరీయముతో విసరి సేదదేర్చెను. కరాళుఁడు 'సఖుఁడా! అడవియేనుంగు పట్టుకొని లాగి సింహగర్జనమువంటి నీకేకవిని నన్నిక్కడ విడిచి పాఱిపోయినది. నీవెంట వేడుకచూడ వచ్చి యిట్లయితిని' అని దుఃఖించెను. రాముఁడు 'నెచ్చెలీ! నీవుగజముచేఁ జంపఁబడిన యెడల నేను మృతుఁడనే యగుదు' నని పలుక 'నీవిట్లనకుము స్వప్నమునందు సీతకు నీవగపడి నందున మోహమగ్నురాలై చివురుఁబొన్నన నున్నట్లును గౌశికఋషి మీయిరువురికిఁ బెండ్లిచేయయత్నించుచున్నాఁడనియుఁ గాశ్యపుఁడు నాతోఁ జెప్పినాఁడు. అని సీతపై రామునకు మోహముబాగుగఁ గలిగించి మారీచుఁ డింకను మాయసీతను దేకున్నాఁడేమి యని కరాళుఁ డెదురుచూచుచుండఁ గొంతదూరమున మాయావనితలు 'చెలీ తామరతూండ్లు దెమ్మని', కేకలువేసిరి. 'నన్ను విశ్వామిత్రులు యాగముచూచుటకై పిలిచికొని వచ్చుచున్నట్లు పూజ్యకాశ్యపవచనము నాలకించితి. సీతతోవివాహమెట్లు జరగునని కరాళునడుగ నతఁడు 'విశ్వామిత్రుఁడిట్లు మిష చెప్పినాఁడ'ని యనియెను. ఆపలుకులు కాశ్యపవేషధారియైన మారీచుఁడువి

ని ‘రాముఁడు వీని బూజ్యకాశ్యప యనుచున్నాఁడు, వీఁడు ‘విశ్వామిత్రుని మిష యనుచున్నాఁడు, కావున రాముని యొద్దనున్నవాఁడు కౌశికుని మిషవలన నన్ను మోసపుచ్చుటకై పింగళరూపమును ధరించిన కాశ్యపుఁడే యని యెంచెను. కరాళుఁడు తనకు మారీచుఁడు కనఁబడక తామరతూండ్లు తెమ్మనియుఁ దెచ్చితినని యు మాయావనితలు పలుకు నవి మారీచమాయకాదని తలంచి రామునితో నివివనదేవతల పలుకులనియెను. మారీచుఁ డదివిని ‘వీఁడు కరాళుఁడే యైనచో సీతచెలులి ట్లనుచున్నారనక వనదేవతలని యేలచెప్పును! కాశ్యపుఁడే యిట్లువేసము వేసినాఁడు, కరాళునిమాయ కౌశికుఁడెఱిఁగి లక్ష్మణునిచేఁ జంపించె నని వగచి యిందులకుఁ బ్రతీకారముగ నీరామకాశ్యపులను జంపవలయు నని యత్నము చేయుచుండెను. రామకరాళులు చెట్టుచాటుననుండి యా స్త్రీలను జూచుచుండిరి. మారీచుఁడు సీతనగపఱచెను. కరాళుఁడు మారీచమాయ యగునో కాదో యను సందేహముతో రాముని మఱికొంతసమీపమునకుఁ గొనిపోయి యచ్చట మారీచుం గానక లక్ష్మణుఁడు చంపి యుండె నని నిశ్చయించి యపుడు విచారింపక ‘సఖా! రామభద్రా! పరస్త్రీలను జూడరాదు వేఱొకతావునకుఁ బోవుదము రమ్మనియెను. రాముని మనస్సును మళ్ళించిన కరాళునిపై మారీచుఁడు కోపించి కాశ్యపుఁడేకాని వీఁడు కరాళుఁడు కాఁడనితోఁచి వానింజంపఁ జూచి మాయాజానకిని చెలులను వారిద్దఱి సమీపమున నగపడునట్లుచేసెను. ఇట్టి సౌందర్యవతులు మారీచమాయవలననే కలిగిరికాని మఱియొకటి కాదని కరాళుఁడపుడు నిశ్చయించుకొనెను గాని మారీచునకు మాత్రము కరాళుఁడు చచ్చెననియె నిశ్చయము కలిగెను. కరాళుఁడు ‘రామా! విశ్వామిత్రాశ్రమ మిక్కడికి సమీపమగుటచే వీరుసీతయును జెలులు నగుటకు సంశయములే’ దన రాముఁడు కాశ్యపుఁడు చెప్పినాఁడన్నట్లు చివురుఁబొన్నవనుండుటఁ బట్టి యదినిజమనియే నమ్మెను.

అపుడునిజమైన కాశ్యపుఁడును బింగళుఁడు నిద్దఱును రాముఁ డేవైపునకువెళ్ళెనో యనివెదకుచుఁ జెఱియొక దారినివచ్చుచుఁ గాశ్యపుఁడు దూరమున రామునిజూచి యచ్చోటికి వచ్చుచుండెను. వానిఁగాంచి మారీచుఁ డనుభ్రమతోఁ గరాళుఁడు ‘రామా! సీతావృత్తాంతమెఱిఁగిన కాశ్యపుఁడచ్చోటనున్నాఁడు వానిందోడితెత్తు’ నని వెళ్ళెను. కరాళుఁడావలకుఁ బోఁగా మారీచుఁడు పింగళవేషధారియైన కాశ్యపుఁ డావలకు వెళ్ళినాఁడు కావున నే నీకాశ్యపవేషముచే రాముని మాయసీతతో నగ్నిలోఁబడఁ ద్రోయఁగల ననిసంతసించుచు రాముని యొద్దకు వచ్చిన సతఁడుకాశ్య

పుఁడేనా యని సంభావించెను. ఆమాటకు మారీచుఁడు నన్నానవాలుపట్టెనా యని భయపడియు నామాయఁ దెలిసికొనలేదని గ్రహించి యీమె జానకియే యనియెను. రాముఁ డది విని పింగళుఁడు నట్లే చెప్పినాఁ డనెను. పింగళుఁడునట్లే చెప్పినాఁడను రాముని మాటలో నింతవఱకీతనితో నున్నవాఁడు పింగళుఁడేకాని కాశ్యపుఁడు కాఁడనియుఁ గరాళుని లక్ష్మణుఁడు చంపెననియు నెంచి 'పింగళుఁ డెందుఁ బోయె' నని మారీచుఁడడిగెను. రాముఁడు వీరిరువురకును సంభాషణము జరగలేదాయని సంశయించి 'నీయొద్దకే వెళ్ళినాఁడు పాపము మరల నతనిని వనగజము పట్టుకొనలేదుగద' యనియెను. తన్నుజూచుటకే వెళ్ళియుండినందున నతఁడు పింగళరూపధారి యగు కరాళుఁడే యని సంతసించి యావనములో గజములులేవని మారీచుఁడు చెప్పెను. అంతట నిజమయిన కాశ్యపుఁడు సీతారూపమునుగని 'యేమిది! సీతవిశ్వామిత్రాశ్రమములోనున్నది. ఇక్కడ నగ్నిరగుల్కొనుచున్నది. విరహార్తిచే నీమె యీనిప్పులలోఁ బడును గాఁబోలును, రాముఁడుగాని పింగళుఁడుగాని కనఁబడువఱకు నేనీచెట్టుచాఁటున నుందునని యట్లుచేసెను. ఇంతలో నిజమైన పింగళుఁడు రాముని వెదకుచు వచ్చి శరశరాసన పాణియగు రాముంగాంచి సమీపమున నున్న మారీచుని గాశ్యపుఁడే యనితలఁచి సమీపమున కేగుచుండెను. మారీచుఁడు వానింజూచి కరాళుఁడని సంతసించి రామునితో 'బింగళుఁడు వచ్చినాఁడనియెను. రాముఁడు వానింజూచి 'చెలికాఁడా నీవు చెప్పినమాట నిజమే' యనెను. మారీచుఁడు కౌఁగిలించుకొని 'కరాళా! బ్రతికియున్నావా' యని రహస్యముగాననియెను, పింగళునికి వారిద్దఱిమాటను సంపర్భింపక సమీపమున సీతను జూచి సంశయించుచుండెను. మారీచుఁడు వాని ముఖవైఖరిం బట్టి 'వీఁడు పింగళుఁడేకాని కరాళుఁడు కాఁడని భయమందెను. భయకలితుఁడగు మారీచునిజూచి పింగళుఁడు 'వీఁడుకాశ్యపుఁడుగాఁడు కనుకనే నాతోరహస్యముగాఁ గరాళా బ్రతికియుంటివా యని పలికెను; యిదియంతయు మాయ 'ఓరామా! ఇదిరాక్షసమాయసుమీ! యనియెను. రాముఁడు మారీచుని గాశ్యపుఁడేయని నమ్మి 'యిదియేమి యీతఁడిట్లనుచున్నాఁడని యడిగెను. మారీచుఁడు 'వీఁడేరాక్షసుఁడు పింగళవేషముతో నీమాయాజాలమును బన్నినాఁడని రామునితోఁ జెప్పెను. నేను నిజముగాఁ బింగళుఁడనే, వీఁడే మాయావియైన యసుర కనుక జాగ్రతగానుండు' మని యెంతచెప్పినను పింగళుని మాటలు రాముఁడు వినలేదు. అంతటమాయాజానకి 'హా నాకిది దుర్లభముగదా! మునివగమచుంపె మారీచుఁడు 'సీతకోరికఁ దీర్పవలయు' నని రాముఁగోరెను. అంత

లోనొక చెలి సీతను 'విశ్వామిత్రుఁడు నీప్రియుని దీసికొని రాఁగలఁడు గాన నీకిది దుర్లభముకా' దని యోదార్చెను. రాముఁడామాటలకు సంతోషింపఁ బింగళుఁడు మాయమాటలు నీవునమ్మవలదని చెప్పఁదొడఁగెనుగాని మారీచప్రోత్సాహముచే 'నేనీపింగళవేషధారి యగు రాక్షసుని మాటలు విశ్వసింపనని రాముఁడు సీతవంకఁ గనుఁగొనుచుండెను. వేఱొక్కచెలి 'నిన్న రావణుఁడడిగినాఁడని భయపడనక్కఱలే దనియెను. ఆవాక్యమును నిజమైన కాశ్యపుఁడు విని 'దశగ్రీవుఁడింకను జనకునడుగ లేదు కావున నీమాటయబద్ధము మాయయని యెంచుకొనుచుండెను. ఎన్నివిధములను దాను నిజమైన వాఁడననియుఁ దక్కిన దంతయు మాయయనియు రామునకు నచ్చఁజెప్పలేక పింగళుఁడు 'రాఘవా! యిందలిజనమును బాగుగఁ బరిశీలించుమని కోరెను. రాముని యొద్దనుండి కాశ్యపుని దోడితెత్తునని వెళ్ళిన పింగళరూపధారి యగు కరాళుఁడు నిజమైన కాశ్యపుని దగ్గఱకు వెళ్ళెను. కాశ్యపుఁడు కరాళుంగాంచి పింగళుఁడనుకొని 'రాముఁడు నీకగపడెనా' యనియడిగెను. కరాళుఁడు 'రాముఁడు నాకగపడెను, నీవుపదేశించినరీతిఁగా నన్నడవియేనుఁగు పట్టుకొన్నదని దూరముగాఁ దీసికొనిపోయినా' నని మారీచుఁడను భ్రమచేఁ గాశ్యపునితోనన నాయసందర్భపు మాటలకుఁ గాశ్యపుఁడు 'వీఁడుమాయావి' యనిగ్రహించియు 'రాముఁడిప్పుడెందున్నాఁ' డనియెను. 'సీతనుగాంచుచు మామిడి చెట్టుక్రింద నున్నాఁడనియెను. 'సీతయేయని నీకెట్లు తెలిసిన' దని కాశ్యపుఁడన 'నేను నీమాయవలన జరగుచున్నట్లెఱుఁగుదును నాయొద్దదాఁపవల' దని కరాళుఁడు నవ్వసాగెను. 'అన్నన్నా! రాముని మాయలోఁబడవైచి మోసముచేయుచున్నారుగదా! యని కాశ్యపుఁడు లోనవిచారించుచు ఖిన్నవదనుఁడు కాఁగా 'తల్లియైన తాటక మృతినొందెననియు రాముఁడు పరాక్రమముగలవాఁడనియు వగవకుమని కరాళుఁ డోదార్పఁ జొచ్చెను. ఆపలుకులలోఁ గాశ్యపుఁడు వానిని రాక్షసునిగా నెఱిఁగి భయపడి నేను మారీచుఁడనుగాను రక్షింపు మనఁగోపగించి కరాళుఁడు వానికంతము నలుమఁజొచ్చినఁ దప్పించుకొని కాశ్యపుఁడు రామునియొద్దకుఁ బరుగెత్తి 'మారీచహితుఁడైన యీరాక్షసుఁడు నన్ను బాధించుచున్నాఁడని మొఱ్ఱవెట్ట రాముని సమీపమున నున్నమారీచుఁడు దగ్గఱనున్న కాశ్యపుని నన్నుఁ జూడుము, వీఁడు మాయాజాలము నేర్చిన రాక్షసుఁడు సుమీ యనిచెప్పెను. కరాళుఁడు వచ్చిముందునిలువఁగా రాముఁడు మారీచునితోఁ 'గాశ్యప! పింగళుఁడు వచ్చెను జూడుమనియెను. మారీచ కరాళులు తమలోఁదాము గుర్తుపట్టుకొని యెదుటనున్న పింగళకాశ్యపులు రాక్షసులనియు మాయాసీతనుగల్పించి నిన్ను

మోసముచేయుచున్నారనియు బోధించి రాముని నమ్మించి పింగళకాశ్యపులవాక్యములు నిరాకరించునట్లు చేసిరి.

అపుడు పింగళుఁడు 'రామచంద్రా! మేమేనిజమైనవారము. నీవుకాశ్యపుఁడని నమ్మిన రాక్షసుఁడు నాతో రహస్యముగాఁ గరాళాయనినాఁడనియుఁ గాశ్యపుఁడు " రామా! పింగళరూపము దాల్చిన యసురుఁడు నాతో నీతల్లితాటక చని పోయినదని వగవకుమని పలికె' ననియుఁ జెప్పి జాగ్రతగా నుండుము, రాక్షసులెవ్వరో నీచెలికాండ్రెవ్వరో తెలిసికొని మఱి యేపనియైన నొనర్చుమనిరి. రామునకిద్దఱు కాశ్యపులు నిద్దఱుపింగళులును నెదుటనుండుటచే నందెవ్వరు న్యాయమైనవారో తెలిసికొనలేక యీయాపదయెట్లు నివారణమగునని యాలోచించుచుండ మారీచమాయవలన నొకస్త్రీవచ్చి 'తానడిగినను జానకిని దనకు జనకుఁ డీయనందు రావణుఁడు జనకునిసంహరించి సీతనపహరించుటకై యిటువచ్చుచున్నాఁడని యెలుఁగెత్తి యేడ్చెను. మాయసీతభయపడిన దానివలెఁ బరుగెత్తిన రాముఁడు జానకీ భయపడకుము, నేనిపుడెక్కుపెట్టినబాణము రావణుం గూల్చునని పలుక మారీచుఁడు భయమందెను. కాశ్యపుఁడా మగువ మాటలు నమ్మక రామాయిదియంతయు నసత్య మనియెను. కరాళమారీచులొకరినొకరు చూచుకొనుచుండ మాయసీతపరుగెత్తి మండుచున్న యగ్నియొద్దకుఁబోయి వెనుక చెలులేడ్చుచున్నను వినక యందుఁ బడెను. పుష్పశయ్యపైనుండు సీతను రాముఁడు కణకణలాడు నిప్పులలోఁ జూడలేక మారీచకరాళులు పక్షపాతబుద్ధితో నోదార్చుమాటలు వినకుండఁ 'గత్తిని బోలియున్న యీఱాయిపైనెక్కి నా ప్రాణముఁ బోఁగొట్టుకొందు' నని యొకశిలయెక్కుచుండ, నిఁక రాముఁడు చచ్చునని సంతోషముతో మారీచుఁడు కరాళుఁడు వద్దనినను వినకుండ 'తాటకం జంపినపాతకి రాయి యెక్కుచున్నాఁ' డని కేకలు వేయసాగెను. కాశ్యపుఁ 'డో రామా! నీచెలికాని పలుకు వింటివా' యన నతఁడు తిరిగిచూచెను. మారీచకరాళులు లేడులై పరుగెత్తుచుండిరి. అతని పాదముంచిన రాయి యహల్యయై నిలువఁబడి తనవృత్తాంతము చెప్పి నిన్నువంచింప రాక్షసులీమాయగావించి పరాభవమునొంది మృగరూపములతోఁ బాఱుచున్నారు కావున వారిని జంపుమన 'నమ్మా నీవలన నేను నాస్నేహితులను బ్రదికించుకొన్నా' నని పరువిడి కనఁబడిన కరాళునిజంపి తిరిగివచ్చెను. అహల్య నీవుత్వరలోనె సీతను బెండ్లియాడి రాక్షసవధమొనర్పఁగలవని దీవించి చనియెను. రాముఁడు పింగళకాశ్యపులం దీసికొని మార్గములోనున్న పరివారముతోఁ గలసి మధ్యాహ్నమునకు విడిదకువచ్చెను.

రావణుఁడు, జనకుని హజారముకడకేగి 'విశ్వామిత్రుఁడు రామలక్ష్మణులతో వచ్చియున్నాఁ' డని ద్వారపాలకులచే వార్తనంపెను. జనకపురోహితుఁడైన శతానందుఁడువచ్చి స్వాగతమిచ్చి మనుజరూపములతోనున్న రాక్షసులనులోనికిం దీసికొనియేగెను. ఉచితాసనములం గూర్చున్న పిదప జనకుఁడు విద్యుజ్జిహ్వునకు నమస్కరించెను. 'దేవతలచే మ్రొక్కులుగొనుచు మందోదరికైన మ్రొక్కని నేనీజనకునకెట్లు మ్రొక్కుదు' నని సంశయించుచు రావణుఁడు మ్రొక్క దీవించి 'మునిపుంగవా! ఈయిరువురియందు రాముఁ డెవ్వఁడు లక్ష్మణుఁ డెవ్వఁడని యడుగ విద్యుజ్జిహ్వుఁడు మేఘశ్యాముఁడు రాముఁడనియు బంగారువన్నెవాఁడు సౌమిత్రియనియుఁ జెప్పెను. సీతతనకు లభించినట్లును దాటకదారిలో రామునిసంహరింతుననియు రాక్షసరాజు సంతసించుచుండెను. విశ్వామిత్రా! యిఁకమీ యజ్ఞప్రయత్నము మీరుచేయుఁడు వివాహప్రయత్నము నేను జేసెద' నని జనకుఁడనియెను. శతానందుఁ డూర్మిళను లక్ష్మణునకీయఁ దగుననియెను. కుశధ్వజుని యనుమతిపై భరతశత్రుఘ్నులకు మాండవీశ్రుతకీర్తుల నిచ్చుటకుఁ గూడ జనకుఁడు సమ్మతించెను. రావణుఁడు 'జానకినాకు దొరకినట్లే సారణునకూర్మిళ ప్రాప్తమైనది ఇఁకనిద్దఱిని భరతశత్రుఘ్నవేషములతోఁ దీసికొనిరాలేదుగదా' యని విచారించెను. కన్యలను కౌశికునకు మ్రొక్కుటకు రమ్మని జనకుఁడు పిలిపించెను.

యముఁడు, తననగరమునకు రాముఁడు తాటకను సుబాహుని కరాళుని వారిపరివారముతోఁ గూడఁ బంపినాఁడని యింద్రునిపేర జాబువ్రాసెను. దానిపై రావణుఁడిపు డేమిచేయనున్నాఁడో తెలిసికొనిరమ్మని చిత్రాంగదుఁ డను గంధర్వుని లంకకింద్రుఁడుపంపెను. ఆగంధర్వుఁడు రాక్షసవేషముతో నక్కడికేగెను. రావణభార్యయగు మందోదరి పనికత్తె యాతనింజూచి కరాళుఁడను భ్రమతో 'నీవు బ్రతికియున్నావా! నీభార్యగృధ్రముఖి నీవుమృతినొందినావని యేడ్చుచున్నదనెను. ఆరాక్షసస్త్రీ వానికొక ప్రసంగమార్గము చూపినందున దానిననుసరించి 'యీమరణవార్త నాయువిద కెవ్వరు చెప్పి' రని యడిగెను. లేడిరూపముతో రాముని బారినుండి తొలఁగి మారీచుఁడు వచ్చి రావణునితోఁ జెప్పఁదలఁచియు తేఁ డగపడనందునఁ బ్రహస్తాదిమంత్రులతోఁ దాటకాసుబాహుకరాళులమృతిం జెప్పి తనతల్లిని జంపినరామునకుఁ బ్రత్యుపకారముచేయఁ జాలక గోకర్ణక్షేత్రమునకుఁ దపంబు చేయనేగెను. అందువలన నీప్రాణములు పోయినట్లు నీయిల్లాలికిం దెలిసె' నని రాక్షసి చెప్పెను. చిత్రాంగదుఁడు 'మారీచునకు రావణుఁ డేల కనఁబడలేదు?

ఇపు డెందున్నాఁడో తెలుపుమన నామె 'యిది రహస్యము దీనిం జనకుని పక్షమువారు వినరాదు; మందోదరి యడుగఁబంపినందు నేను గోరఁగా విద్యుజ్జిహ్వునిభార్య మాయావతి విద్యుజ్జిహ్వుఁడును రావణసారణులును విశ్వామిత్ర రామలక్ష్మణరూపములతో జనకుని యొద్దకేగిరని చెప్పినది, నిష్కారణముగా నేఁడు గృధ్రముఖికి నీవు ప్రతిక్రియ యుండుట నీకంటెముందుగా నేఁగి చెప్పి బహుమానముం బొందెద' నని పరుగెత్తె 'నీ వేలతొందరపడెదవు కరాళుఁడఁగాను నేను విభీషణానుచరుఁడనన నారాక్షసి కరాళుఁడు వచ్చినట్లెంచుకొని మందోదరి కడకుం జనెను. చిత్రాంగదుఁడు జనకుఁ డున్నకోటికివచ్చి గగనమున నిల్చియే రావణుఁడు విద్యుజ్జిహ్వునకు విశ్వామిత్రవేషమును సారణునకు లక్ష్మణవేషమును వేసి తాను రామవేషముతో వచ్చియున్నాఁడు, జాగ్రతగా వర్తింపవలయు నని పలికి స్వర్గమునకుఁ జనియెను. గగనవాణివాక్యమువలనను, శతానందుఁడు రావణాదులు గుసగుసలాడుకొనుట కనిపెట్టియును వీరు రాక్షసులేయని నిర్ణయించెను. జనకుఁడును దెలిసియుండియే విద్యుజ్జిహ్వుని 'మునీంద్రా! యిదియేమి' యనియడుగ నతండు 'మాయావులైన రాక్షసులిట్లు చేయుచున్నారు, కనుక మేమిందుండరాదు పోయెదము ఆవచ్చు రామాదివేషములు దాల్చిన రావణుఁడు మున్నగువారిని బూజింపుము. కాని వానికి జానకినిచ్చెదనని మాత్రము చెప్పకుము. అని లేచి రావణసారణులతో నివలకువచ్చి తిరస్కరిణీ ప్రభావముచే జనకసభకే మరలఁజని యుండెను. గగనమునుండి మాటలాడినవాఁడింద్రపరిచారకుఁడని శతానందుఁడు జనకునకు దెల్పుచుండఁగా విశ్వామిత్రుఁడు రామునకు జృంభకాదిబాణములను సమంత్రకముగా నుపదేశించి సీతపుట్టుకయు జనకునియొద్ద హరచాప ముండుటయు లక్ష్మణుఁడడుగుచుండఁ జెప్పుచు జనకుని సభయొద్దకు వెళ్ళి ప్రతీహారిచే జనకునికిఁ దమరాక దెలియఁబంపెను. శతానందుఁడాతని యనుమతిపై నచ్చి స్వాగతమిచ్చి లోనికిఁ దోడ్తెచ్చిన సుఖాసీనులైరి. జనకుడు విశ్వామిత్రునకును రామలక్ష్మణులు జనకశతానందులకును వందనములు చేసినపిమ్మట విశ్వామిత్రుఁడు, రాముఁడు తాటకా సుబాహులు మున్నగు రాక్షసులను సంహరించుట మొదలగు నతని పరాక్రమము నుగ్గడింపఁ జాటునుండి రావణాదులు విని దుఃఖింపసాగిరి. జనకుఁడు నిజమైన విశ్వామిత్రుఁడును రామలక్ష్మణులును వీరో లేక నింతకుమున్ను వచ్చినవారో, తెలిసికొనలేక విద్యాధరగరుడగంధర్వ రాక్షసాది దేవయోనులకు వంపశక్యముగాని తనయింటనున్న హరచాపము నెవ్వఁడెక్కుపెట్టునో వాఁడు సీతకుఁబతి' యనిపలికెను. అదివిని విశ్వామిత్రుఁడు మీకు మా

యందు నమ్మకము లేనట్లున్నది. మాకంటెముందే మిమ్ము రాక్షసులు మోసపుచ్చి యుందురు. మీకీసందేహమేల ధనస్సును దెప్పింపుఁ డనియెను. వెండికొండ నెత్తిన నాభుజాబలమున కీవిల్లెంతటిదని రావణుఁడు గర్వించుచుండ శతానందుఁడు పూజించి యెనిమిది చక్రముల బండిమీఁద నేనూఱుగురు జనులచే నీడ్పించి చాపమును దెప్పించెను.

జనకుని యాజ్ఞచే నలుగురు కన్యలును మునీంద్రునకు మ్రొక్కవచ్చి యొకయోరనిల్చిరి. సీత చెల్లెండ్రతో మాటలాడుపలుకులు చెవిని బడి రాముఁ 'డీమధురాలాపమెవ్వరిదో' యని సంతసముతో వినుచుండెను. శ్రుతకీర్తి నేఁడు రాముఁ డీయువతిని బరిణయమగు, స్వప్నగతుఁడైనప్పటినుండి మాయక్క యెక్కుడు పరితాపము నొందుచున్నది. నేఁటితోనంతయు నొడ్డెక్కునని నవ్వుచుండ రాముఁడు చాప మందిపుచ్చుకొని యెక్కుడంబోవ నడిమికిఁ బెళుక్కున భీకరనినాదముతో విరిగెను. శతానందుఁడు జనకునకీ రెండవమాఱువచ్చిన ముగ్గురును విశ్వామిత్ర రామలక్ష్మణులని నిశ్చయించి చెప్పెను. విద్యుజ్జిహ్వుఁడు రాముని సారబలమున కచ్చెరుపడెను. సారణుఁడు రావణుని ప్రయత్నము వృథయయ్యెనని వగచెను. రావణుఁడు తనవంశస్థులను జంపి సీతనపహరించిన రాముని ముందుఁ జంపి పిదపజనకుని గెడపెదనని పట్టుపట్టెను సారణుఁడు రావణునితో నేనిపుడే వీరిని భ్రమింపఁజేదను సెలవిమ్మన విద్యుజ్జిహ్వుఁడు రావణసారణులతో 'రాముఁడు బాహుబలబాణబలము కలవాఁడు. మనము తొందరపడరాదు, రాముఁడెట్లుచచ్చునో సీతయెట్లుదొరకునో యాలోచింపవలయు' నని వారిని విమానముమీఁద లంకకుఁ గొనిపోయెను.

జనకుఁడు రాముని దగ్గఱకుఁ బిలిచినంతట సీతమొదలగు కన్నెలు వచ్చి విశ్వామిత్రునకు మ్రొక్కిరి. వివాహమునకై పురమలంకరింప నియోగించి జనకుఁడు స్వస్త్రీజనముతో దశరథునకెదురేగి తీసికొనివచ్చి విడియించి మహావైభవముతో నాలుగు వివాహములు నొనరించెను. విశ్వామిత్రయాగమును నిర్వర్తింపఁ బడెను. కోడండ్రను గొడుకులను వెంటఁబెట్టుకొని దశరథుఁ డయోధ్యకుఁ జనుచుండ రావణుఁడు పరశురామునితో 'నీగురుని విల్లు రాముఁడు విరిచి నిన్నవమానపఱిచెను. కానవానిని జంపు' మని కోపముపుట్టింప నతఁడు దారికడ్డుగావచ్చెను. రాముఁడు పరశురాముని చేతిలోని విల్లందుకొని దానితోడన వానిశక్తికొంత తనలోనికిఁ బ్రవేశింప స్వర్గమున కాతఁడు కట్టినమెట్టులు నతికి భంగపఱిచెను. పిమ్మట రావణుఁడు విద్యుజ్జిహ్వాదులను గొందఱిని సాకేతమునకంపెను. వారు దశరథుఁడు రామునకుఁ బట్టాభిషేక

ముచేయఁ దలఁచినపుడు మంథరయను దాసియందును కైకేయీ దశరథులయందును ప్రవేశించి మంథరచే కైకను నీకుఁదొల్లి పతియిచ్చిన రెండువరములలో నొక్కటి నీకొడుకు భరతునకుఁ బట్టముగట్టునట్లును రెండవది రామునరణ్యవాసము పదునాలుగేండ్లు చేయించుమని కోరినట్లు చేయించి కైక కోరగనే దశరథుని సమ్మతిపడునట్లొనర్చిరి. తండ్రియాజ్ఞాప్రకారము రాముఁడు వనవాసమునకై జటావల్కలములుధరించి పోవుచుండ సీతాలక్ష్మణులుగూడ వెంబడించిరి. రాక్షసావేశముతొలఁగి దశరథుఁడు పుత్రవియోగముచే మృతినొందెను. భరతుఁడీవార్త రామునకువిన్నవింపనేగి తానుగూడ వనముననేయుందుననఁ దనపాదుకలిచ్చి బతిమాలిభరతుని బంపివేసిన నతఁడయోధ్యలో నుండనొల్లక సమీపమునున్న నందిగ్రామమున నివసించెను.

రావణుఁడు, ప్రభుమంత్రోత్సాహశక్తులను దొలఁగించి నాఁడను కావున రాముఁడు నాకువశ్యుఁడని తలఁచి వనములో నున్నయతనింజంపుమని విరాధుని, సీతనెత్తుకొని రమ్మని తనచెల్లెలు శూర్పణఖను బంపెను. విరాధుఁడువచ్చి కోకిలరూపము దాల్చి పర్వతాగ్రమున రామునితో విహరించు సీతంగాంచి యిట్లుతలఁచెను. 'రావణుఁ డీరాముని సంహరించుటకు నన్నంపెను. రావణుఁడు బలిఖరుఁడు లవణుఁడు వీరొకరికంటె నొకరు బలవంతులు. వారందఱికంటెను నేను బలశాలిని. కేకసియంపలిగౌరవముచే నేనీరావణుఁడె రాజగుటకు సమ్మతించితినిగాని సీతను హరించుటకు మాత్రమొప్పుకొనను నేనేయామెను బరిగ్రహింపవలయును.' అనియెంచి మోహాంధుండై, యిట్లయిన రాముఁడు సీతను విడిచి దూరము పోయియున్నపుడు జానకిని హరింపవలెననియుఁ దానురామవేషమువేసిన యెడల సీతదొరకుననియునెంచి వేషము వేయుట కొక్కపొదలోనికిం జేరెను. శూర్పణఖవచ్చి భరతపక్షిరూపమున రాముంజూచి వానియాకారమునకుం జొక్కి యతనితోఁ గ్రీడింప మనసుపుట్టి యాకోరికై సీతావేషమునలనఁ గానితీఱదని యట్లుచేయుటకొకపొదరిల్లు చొచ్చెను. రాముఁడు సీతతోఁ బర్వతాగ్రమునుండి నేనువనవాసముచేయుచున్నను నీవుండుటను దమ్ముఁడు లక్ష్మణుఁడుసహవాసముగా నున్నందునను నాకేవిచారమునులేదని చెప్పుచు విరాధుఁడు డొంకలోఁ జొచ్చుటచూచి యారాక్షసుఁ డెవ్వఁడో యేలపొదలోఁ దూఱెనోయన జానకి యింకొకవంకఁజూచి రాక్షసుఁడుగాఁడు రాక్షసియే యీదములోఁ దూఱుచుండెనని శూర్పణఖను నిరూపించెను. కానీ! వీరేమిచేసెదరో కనుఁగొందమని సీతారాములు చూచుచుండ లక్ష్మణుఁ డారాక్షసులనుగాంచి బాణబాణాసనపాణియై వారి వెనుకనొక చెట్టుచాటుననుండెను. విరాధుఁడు రామవేషముతో

పై టెక్కిరాఁగా లక్ష్మణుఁడు తనయన్నగారు పర్వతాగ్రమున నగపడుచుండుటచే సీతఁడు రాక్షసుఁడని నిశ్చయించి విల్లెక్కుపెట్టుకొనియుండెను. అంతట శూర్పణఖ జానకీవేషముతో వచ్చెను. అదియును మాయయే కదాయను నమ్మకముతో లక్ష్మణుఁడుండ విరాధుఁడు శూర్పణఖను సీతయని భ్రమపడెను, శూర్పణఖ విరాధుఁడే రాముఁడని నమ్మి దూరదూరముగాఁ దాను బూవులుకోయనేగసాగెను. వీరిద్దఱును లోననొకరినొక రెత్తుకొనిపోవలయునని యేర్పఱచుకొనిరి. విరాధుఁడు శూర్పణఖ యొద్దకేగి యోజానకీ! పూవులుగోసి శరీరమునేల యాయాసపెట్టుకొందువు, చాలయలసితివి, నీకొఱకు నేనుగోసెదనని పలుక నది యాతఁడు రాముఁడు తనమాయవలన వీనిం దూరముగాఁ గొనిపోయి యిష్టభోగము లనుభవింపవచ్చు నని తలఁచి 'ప్రాణనాథా! యీయడవి కావల మంచి పుష్పములున్నవి, నాకింకను బూవులుకోయు వేడుకతీఱలేదు కనుక నక్కడకేగి కోయుదము రమ్మని వానిం గొనిపోయెను. విరాధుఁ డీమెయేసీత నాకునిరభ్యాంతరముగా దొరకినది గగనమునకెత్తుకొని పోవచ్చునని సంతసించుచుండెను. లక్ష్మణుఁడు వీరివెంటనంటియే పోవసాగెను. రామునెత్తుకొని పోవలయునను నూహగలరాక్షసి యొకవృక్షమునఁ దనకందనికొమ్మనున్న పూవులు విరాధుని దనవీఁపుమీఁద నెక్కికోయుమనియెను. సీతనెట్లయిననెత్తుకొని పోవలయుననియున్న విరాధుఁడు, శూర్పణఖను నీవేనావీఁపుమీఁద నెక్కి కోసికొమ్మని వంగెను. ఈయుపాయము బాగుగనె యున్నదని యామెవాని వెన్నెక్కి కాళ్ళతో గట్టిగఁబట్టుకొని నంతటనె విరాధుఁడు మీఁదికెగిరెను. అన్యోన్యాభిలాషలుగలవారిరువురు నొకరికొకరు సహాయముగా నాకాశమునకెగిరి. అప్పుడెదురుగా లంకలోని తనయన్నయైన సంపాతి యొద్దనుండి వచ్చుచున్న జటాయువు చూచి 'ఓరీ! ఏనీచుఁడురా జానకినెత్తుకొనిపోవుచున్న' దని యఱచిన వారిద్దఱును జుట్టచుట్టుకొని నేలఁబడిరి. సీతావేషముచే నన్నుమోసపుచ్చిన యిదియొక రక్కసి కాకున్న నేనెగురునపుడు నన్నుబాపములతో మీఁదికెత్తఁగలుగదుగదాయని విరాధుఁడును నన్నుమోసపుచ్చుటకై యెవ్వఁడో రాక్షసుఁడువచ్చెనుగాని, కాకున్ననరుఁడు (రాముఁడు) మీఁదికెగురలేఁడని శూర్పణఖయు ననుమానపడి యొకరినొకరు నీవెవ్వరని యడిగికొని యిరువురుం దెలిసికొని సిగ్గుపడిరి. వారిమాటలవలన లక్ష్మణుఁడు, విరాధుఁడు శూర్పణఖయు నని తెలిసికొని 'నిన్నుజంపెదను దురాత్మా' యని వానిం బట్టుకొనియెను. వెంటనేవాఁడు రాక్షసరూపముదాల్చి త్రిశూలముత్రిప్ప జటాయువువచ్చి వీని విడువకువిడువకుమనిన లక్ష్మణుఁ డాతనిం జంపెను. శూర్పణఖ మాయ

విడిచి 'అయ్యో! విరాధుఁడా రామునిజంపవచ్చి నీవేమృతుండవైతివా! సీతను హరింపవచ్చి వ్యర్థురాలనై నేను మాయన్నయొద్దకెట్లుపోదు నని యేడువ నామాటల యర్థముంగనిపెట్టి సౌమిత్రి యామెముక్కును జెవులును గోసివిడిచి జటాయువుతోఁ గూడ రాముని జూడఁ బోయెను. వీరొనర్చిన పనియంతయు రాముఁడు చూచిపర్ణశాలయొద్దికి సీతతోవచ్చెను. అందఱునక్కడగలసికొని జరగినసంగతియంతయుఁ దెలియఁ జెప్పుకొనిరి. విరాధుని దమ్ముఁడు చంపినందునఁ దక్కిన రాక్షసులను నేను జంపెదనని రాముఁడు వంతువేసికొనియెను. శూర్పణఖముక్కిఁడితనము గాంచికోపించి ఖరుఁడు రామునపై దండెత్తివచ్చెను. అపుడురాముఁడు సీతనులక్ష్మణుని పర్ణశాలయందుంచి కవచముదొడిగికొని ధనుర్బాణములు ధరించి వెళ్ళి సైన్యయుతముగ ఖరునిజంపెను. జటాయువు కుంజవత్పర్వతముమీఁదికేగెను.

పిమ్మట రావణుఁడు మారీచుని బిలిపించి మాయలేడి వేసమువేయించి సీతను భ్రమపెట్టి రాముఁడును లక్ష్మణుఁడును బర్ణశాల విడిచిపోయినంతట భిక్షుకవేషముతో సీతనుహరించి మార్గములో జటాయు నడ్డుపడి యుద్ధముచేయవానిం గొట్టి లంకకుఁబోయి యశోకవనములో జానకినుంచి రాక్షసస్త్రీలను గాపుంచెను. రాముఁడు పర్ణశాలలో సీత యగపడనందున వెదకుచుఁ గ్రమముగా ఋష్యమూకముఁ జేరి సుగ్రీవునకు స్నేహితుఁడై వాలింజంపెను. ఆవార్త విభీషణాదులు విని రావణునితో నీవెవనిబలవంతుఁడనినమ్మి రాముంజంపఁ గిష్కింధలోఁ గాపుంచితివో వానిని రాముఁడు సంహరించెను గావున సీతనిఁక రామునకు సమర్పించుట యుచితమని చెప్పఁదలఁచిరిగాని యతఁడు సీతను బ్రార్థించి యామె సమ్మతింపనందున విరహాతురుఁడై యంతఃపురములోనుండి రాజ్యపాలనముమాని మంత్రులకగపడకున్నందున మాటలతో నతనికిఁ దెలియఁ జేయలేక సీతనుగానక రాముఁడు వెదకుట మొదలు వాలివధవఱకు శుక్రాచార్యునిచే నాటకము చేయించి యప్సరసలచే వేషములువేయించి యాడింపఁబోయి రావణుని నాటకముఁ జూడ రమ్మని ప్రార్థించిరి.

రావణుఁడు కౌశికాశ్రమములో సంపాదించిన రాముని పటమును రాక్షసాంధకరణకంకణములును విద్యుజ్జిహ్వుని చేతికిచ్చెను. అతఁడు వానిందనభార్య మాయావతికిఁ దాఁచెను. అంత రాముని పటమును విభీషణపుత్రికయగు ననలపట్టుకొనివెళ్ళి చెట్టుక్రిందఁ గూర్చుండి విచారించుచు సీతనోదార్చుచుండెను. ఇప్పుడు నాటకము జరగుచున్నదని యాయనలయేవిని పటమును మాయావతికిచ్చి కంకణములం

దెచ్చి రాముని జూడలేకున్నను రాఘవేషమును జూచినదైనఁ గొంతయూఱడిల్లునని సీతకొకకంకణముదొడిగి తానొకటి తొడిగికొని సీతను నాటకస్థలమునకు దీసికొనివచ్చెను. పుంజికస్థలరామవేషము ధృతాచి లక్ష్మణవేషమును వేసి నాటకము ప్రారంభించి సీతను వెదకుచున్నట్లు నటింప రావణుఁడు 'సీతను నేను హరించిన పిమ్మట రాముఁడెట్లు సంచరించెనో తెలిసికొనవలెనని తలంచువాఁడను. నేఁడీ నాటకము బాగుగా మొదలుపెట్టఁబడినది' యని సంతసించెను. సీతయనలయొద్దఁ గూర్చుండి నిజముగా రాముఁడట్లు తన్ను రావణుఁడపహరించిన పిదప నాగతిని విలాపించినాఁడు గావచ్చునని వేషధారియైన రాముని నటనంగాంచి దుఃఖించుచుండెను రాముఁడును లక్ష్మణుఁడును జానకిని బహువిధముల వెదకుచు సీత పెంచిన యేనుఁగుపిల్లను నెమిలిపిల్లనుగాంచి విషాదము నొందుచుఁ బుట్టలఁ జెట్టుల గట్టుల నడుగసాగిరి. అపుడక్కడిలేడిపిల్లలు కొన్ని తలలెత్తి బెదరిబెదరి దక్షిణదిక్కునకుఁ జూచుచుండ 'నేలయివియిట్లు చూచుచున్నవి. సీతయీవైపుననున్నదేమో' యని దక్షిణదిక్కున వెదకుసమయమున రావణుని దెబ్బలచేఁ బడియున్న జటాయువగపడెను. అతఁడు రావణుఁడు సీతనెత్తుకొనిపోయిన సంగతియుఁ దానట్లగుటకుఁ గారణమును దెలిపి మృతుఁడయ్యెను. లక్ష్మణుఁడాజటాయుకళేబరము నొకయేటియొద్దున దహనముచేసి వచ్చుచుండ రావణునిచే రామవధార్థముంచఁబడిన యక్కడి కబంధుఁడను పొడవుచేతులమొండెము పట్టుకొని లాగంజొచ్చెను. 'అన్నయ్యా! నన్నిసత్త్వములాగుచున్నదని కేకవేసి రాముఁడు తనయొద్దకు వచ్చునప్పటికే వానిం దెగనేసెను. స్థూలశిరుఁడను మునిశాపమునఁ గబంధుఁడైన లక్ష్మణునచే మోక్షమునొందిన యాతఁడు గగనమున నిలిచి 'రాఘవులారా! మీరీపంపానదియొద్దునఁ బడి ఋష్యమూకగిరిచేరి సుగ్రీవునితో స్నేహముచేసి వానియన్న వాలిం జంపి యన్నరాజ్యము తమ్మునకిచ్చితిరా జానకిని వెదకి మీకామెను దిరుగఁ బొందునుపాయమాతండు చెప్పునని పోయెను.

ఆమార్గమును బట్టి దాశరథులు పోవుచుండ భిక్షువేషధారియై హనుమంతుఁడు వారియొద్దకువచ్చి సంభాషించి సుగ్రీవుని కడకుఁ గొనిపోవుచుండ మార్గమున కడ్డుగనున్న పర్వతనిభంబగు దుందుభికళేబరమును బదియామడ దూరము కాలితో నెగఁజిమ్మి సప్తతాళములను రాముఁడు నఱకెను. హనుమంతుఁడాతని బలసంపదకు మెచ్చి యీతఁడువాలింజంపఁగలఁడని నమ్మెను. ఆంజనేయుఁడు నెమ్మదిగా రామలక్ష్మణులతో వచ్చుటఁగాంచి సుగ్రీవుఁడును మంత్రియూథముగాఁ నెదురువచ్చిప్రెము

క్కడను హనుమంతుఁడే యొకరినొకరికెఱిఁగించిన పిమ్మట రాముఁడు చెలికాఁడా 'రావణునిగాని వానిపట్టనమునుగాని యెఱుఁగుదువా' యని యడిగెను. ఎఱిఁగియుం డియు నీశ్వరశాపకారణమున నెఱుఁగననిచెప్పి యొకనగలమూట తమకుదొరకిన దనియు నది యొకస్త్రీ గగనమార్గమునఁ గొనిపోఁబడుచుఁ బడవేసెననియుఁ జెప్పి యిచ్చెను. ఆనగలు సీతవియగుట రాముఁడు గుర్తుపట్టెను. అంతట వాలికి వీరి రాక తెలిసి యుద్ధమునకురాఁగా 'భరతుని యనుమతిని వనమందలి దుష్టులసంహరించుట న్యాయము. ఇతఁడు తమ్ముని భార్యను హరించినవాఁడు కావున దండనకర్హుఁ డని వాలింగూల్చి సుగ్రీవునకుఁ బట్టముకట్టెను.

ఈప్రకారముగా నగపఱచిన నాటకమునుగాంచి రావణుఁ డేదిసజమైన నగుఁగాక వాలివచ్చుట యబద్ధమనిన శుక్రాచార్యులు రచించిన నాటకములో నెంతమాత్రము నసత్యముండదని ప్రహస్తుఁడు చెప్పఁగా వాలింగూర్చి దుఃఖించి యిపుడు రాముఁడేమిచేయుచుండునో చూచిరండని శుకశార్దూలు లనువారిఁ బంపెను. వారంతయు విచారించి కపులను సీతను వెదకుటకు నానాదిక్కులకు సుగ్రీవుఁడు పంపెననియు నందలి హనుమంతుఁ డనునొకకోఁతి సముద్రముదాఁటి లంకకు వచ్చుచుండె ననియు రావణునితోఁ జెప్పిరి. ఏయుపాయమొనర్చిన లంకలోనికాకోఁతిరాలేదో యాయేర్పాటులు చేయుటకు లంకకు సెలవిచ్చి రావణుఁడంతఃపురమున కేగెను. కానిహనుమంతుఁడు నిరాటంకముగా లంకఁజొచ్చి సీతను వెదకి లంకాపట్టనముగాల్చి మరలసముద్రముదాఁటి కిష్కింధకువచ్చి సీతకుశలవార్త రామునితోఁ జెప్పెను. అనంతరము సముద్రబంధనముచేసి దానిమీఁదుగా కపిసేనను లంకకు నడపించి రాముఁడు సర్వరాక్షసులతో రావణుంగూల్చి విభీషణునికి రాజ్యమిచ్చి మరలిరాఁబోవునపుడు సీతను బరిగ్రహించుటకనుమానించెను. ఆసంశయము జానకి యగ్నిఁజొచ్చి 'యీమెపవిత్రురాలని యగ్నిదేవునిచే ననిపించి తీర్చిన పిపద శూర్పణఖ యచ్చటికివచ్చెను. ఆమెంగాంచి చెలులు నీవు ముక్కిడిదానవు సీతాప్రయాణసమయమురావలదని తఱిమిరి. అట్టి పరాభవమాయసుర సహింపక రామలక్ష్మణు లేవిధముననుదమకు దొరకక రావణాదులు ప్రాణములు పోఁగొట్టుకొన్నను దనశక్తి కొలఁదివంచనచే భరతశత్రుఘ్నులనైనఁ జంపవలెనని ప్రయత్నించి రామునిజయవార్తయు నాగమనవార్తయుఁ జెప్ప నందిగ్రామమునకు వచ్చు హనుమంతునికంటె ముందుగ బైలుదేఱెను.

అక్కడభరతుఁడు శత్రుఘ్నసహాయుఁడై రాజ్యమేలుచు గుహుఁడువ్రాసిన యుత్తరమువలన సీతారావణాపహృతయైన దని తెలిసికొని రామునకుఁ దోడు వెళ్ళుట

కు రాజులవంపఁ బిలిచెను. అంతలో మరల గుహుఁడు వ్రాసినయుత్తరము వలన సుగ్రీవుఁడు స్నేహితుఁడైనందున లంకలో సీతను గనిపెట్టి యందుఁ జొచ్చి రావణుం జంపి సీతను మరలఁ గొనియె నని విని రాజలోకమును వారివారితావులకుఁ బంపివేసి భరతుఁడు 'తమ్ముఁడా! యుద్ధము చేయకుండ రాజుల నేల పంపివేసితి' వని యడుగ 'గుహుని రెండవ యుత్తరము వచ్చిన పిదప యవసరము లేదు గదా' యని శత్రుఘ్నుఁడు మనవి చేయ 'శత్రుఘ్నా రామవియోగముచే నేనొకప్పుడు పరాకుగా నున్నను నీవు కనిపెట్టియుండుము. ఈవిషయమునే నేనును గొంతవిన్నాఁడను. ఒకమాఱు కొందఱు గగనచారులు 'వాలి తెగినను రాక్షసులు సంహరింపఁబడుచుండుటచే నింద్రుఁడు దుఃఖము నొందలేదనియు నద్భుతముగా సముద్రము నూఱామడ కట్టిరనియు వింటిని. ఇదియునుంగాక యొకనాఁడు వీచినచండమారుతమునకు శంకించి యిదియేమని వసిష్ఠు నడుగ రామసఖుఁడైన పింగళుం బనుప రామరావణయుద్ధము లోనికేగి చూచివచ్చి గరుత్మంతుని ఱెక్కలగాలియని చెప్పినాఁడు. అని చెప్పుచుండ శూర్పణఖ యోగినీరూపముతో నక్కడకువచ్చి నాపేరు పర్ణాది, సుగ్రీవుని భార్యదాసి కూఁతునను స్నేహితురాలను, సుగ్రీవుని హనుమంతుని నంగదుఁడు మొదలైనవారిని జంపి రాక్షసులు భరతుఁడు పంపినాఁడని మానవవేషములతో రామలక్ష్మణులను నమ్మించి సుఖనిద్ర నుండఁగా గొంతులు కోసిరి. సీత యురిపెట్టుకొని మృతినొందినది సుగ్రీవునిభార్య యగ్నిఁబడినది. హితులు మడియుటచే నేను హిమవత్పర్వతమునకుఁ బోయి తపంబు చేయవలెనని యచ్చోటు విడిచి వచ్చితిని నావుడు భరతశత్రుఘ్నులు విచారింపసాగిరి. అపుడామె వారినింతకుమున్నెఱుఁగనిదానివలె 'నయ్యో మీరు వినరాని దానిం జెప్పితినని కల్లవగపుఁ జూప భరతుఁడు నేఁటితోఁ బదునాలుగు వత్సరములయి రాముఁడు వచ్చుదినము వచ్చినదని సంతసించు నాకిట్టివార్త వినఁబడినది. నేనిఁకఁ జేయవలసినది యగ్నిప్రవేశము తప్ప వేఱులేదని నిశ్చయించి శత్రుఘ్నుని రాజ్యభారము వహింపుమని చెప్పెను. కాని యాతఁడును భరతునికంటె ముందుగనే రామునితో లక్ష్మణుఁడేగ నేనేమని జీవింతును! కాఁబట్టి నేనునగ్నిలోనే పడెద నన నిరువురకు నదియే కర్తవ్యమగుటం గాష్ఠంబులు పేర్చి యగ్ని ప్రజ్వలింపఁజేసి దానిలోనం బడనుండి శూర్పణఖను 'నీవీవార్త వసిష్ఠునితోఁ జెప్పు'మని పంపిరి. ఆయన్నదమ్ములిరువురు నిఁక మడిసెదరను నమ్మకముతో రాక్షసి వసిష్ఠునితోఁ జెప్పంబోయిన దాసివలెఁ బోయెను.

మిథిలాపురమున నున్న జనకునకు సీతను రావణుఁ డెత్తుకొనిపోయె నన్నవార్త తెలిసి 'ఓయీ! శివభక్తుఁడా! నాకు స్నేహితుఁడవై యపకారమాచరించితి

వని రావణసంహారమును దుఃఖించుచు వచ్చుచుండె నతనిం జూచెను. నగ్నిలోఁబడఁ బోవని భరతశత్రుఘ్నులు నిలిచిరి. జనకుఁడువచ్చి పర్ణాదిని చెప్పినవాక్యములను విని మూర్ఛపోయి తెలిసి నీనిమిత్తము సిద్ధముచేసికొనిన యగ్నిలో నేను బడెదనని సిద్ధ పడెను. అప్పటికి హనుమంతుఁడువచ్చి వారిసాహసముచూచి యిదియేల? రాముఁడు రావణకుంభకర్ణాదులను లక్ష్మణుఁ డింద్రజిత్తు మున్నగువారిని సంహరించి సీతను వెంటఁగొని విభీషణసుగ్రీవాంగదాదులతో విమానముపైన మహావైభవముతో వచ్చుచుండె నని యోదార్చెను గాని కిష్కింధలోనుండివచ్చిన యోగిని పర్ణాదిని పలుకు లబద్ధములు కావని భరతుఁడుపలుకఁ గిష్కింధలో నష్టపేరుగల యోగిని యొనతెయులే దనియు నదియొకరాక్షసి కావచ్చు ననియు హనుమంతుడు చెప్పుచుండఁగా రాముఁడు వచ్చి జనకునకు సీతాలక్ష్మణసహితముగ మ్రొక్కెను. భరతుఁడు రాముని పాదములమీఁదఁబడెను విశ్వామిత్రవసిష్ఠాదులచటికి వచ్చిరి. పిమ్మట యాజ్ఞవల్క్యాదులుగలిసి శుభవస్త్రాలంకృతుఁడైన రామునకయోధ్యలోఁ బట్టాభిషేకముచేసిరి. విశ్వామిత్రుఁడు తన్నింద్రాదులు కోరినందున రామునిచే రాక్షససంహారముచేయించి మరలసుఖముగా నయోధ్యలోఁ బ్రవేశపెట్టితి నీతఁడు చిరకాలము రాజ్యమేలుఁగాక యని సంతసించుచు జనియెను. సమస్తజనులకు సౌఖ్యకరముగా రాముఁడు పదునొకండు వేలవర్షములు రాజ్యపాలనముచేసెను

సంపూర్ణము.

10957